THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204373
UNIVERSAL LIBRARY

TT72 [illegible]
VAGA
వెంకటకవి, జకులారాజు
ఆంధ్ర కామందకము.
1950.

OUP—391—29-4-72—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 72 V46A Accession No. T 759

Author వెంకటకవి, జకకెహ్యం.

Title ఆంధ్ర గ్రామం దకము 1950

This book should be returned on or before the date last marked below

# MADRAS
# GOVERNMENT ORIENTAL SERIES

**Published under the Authority of**

**The Government of Madras.**

Post Graduate Library
College of Arts & Commerce, O. U.

General Editor:

**T. CHANDRASEKHARAN, M.A., L.T.,**

Curator,

Government Oriental Manuscripts Library, Madras

*No. XLVII:—*

## ఆంధ్ర కామందకము

**జక్కరాజు వెంకటకవి విరచితము.**

TANJORE SARASWATI MAHAL SERIES 14.

# ANDHRA KAMANDAKAMU

BY

JAKKARAJU VENKATAKAVI

Post Graduate Library
College of Arts & Commerce. O. U

Critically edited with Introduction and notes

BY

Sri VETURI PRABHAKARA SASTRI,

Reader in Telugu,

S. V. O. Institute, Tirupati.

PUBLISHED BY

S. GOPALAN, B.A., B.L.,

*Hon: Secretary,*

for the Administrative Committee,

T. M. S. S. M. Library, Tanjore.

1950.

Price Rs. 2-8-0.

PRINTED AT
THE "RATHNA PRESS,"
TIRUPATI.

# PREFACE.

We are publishing in the following pages a rare Telugu work on the Science of Government or Politics available in the Saraswathi Mahal Library. It is entitled KAMANDAKA NEETI SASTRAM, and its author is one ZAKKARAJU VENKATA KAVI who lived about 1584 A. D. KAMANDAKA wrote on the subject of statecraft after KAUTILYA, and his work contains tributes to the famous CHANAKYA, who is described as having "churned the nectar of the science of Polity from the Ocean of Political Sciences". KAMANDAKA himself is an authority on the subject acknowledged by Sanskrit, Telugu and Tamil writers from ancient times. The author of this Telugu work closely interprets his thoughts and says in his concluding verses that his work is a translation of KAMANDAKAM.

The theme of this book is bound to appear quaint to us in these days of democracy. Many of the chapters like those on army, war and the machinery of Government are necessarily far too out of date for the present times. But the book contains utterances of value for all times on questions like the qualification of rulers, ministers and ambassadors, friendship, and on how to influence others. A book of this kind can not avoid being sophisticated by focussing attention on the ruler's duties rather

than his rights; and by insisting on high moral standards for the leader of men, its author escapes from the doubtful distinction earned by Machiavelli.

There is a melancholy interest attaching to this publication. Its distinguished Editor, Sri V. Prabhakara Sastri, Reader in Telugu, S. V. O. Institute, Tirupathi, breathed his last just after finishing this edition. He has placed us under a deep debt of gratitude by taking up this work. His massive scholarship in Sanskrit and Telugu is well-known and his contributions to Telugu literature are varied and rich. He took very keen interest in the Saraswathi Mahal Library and knew its Telugu section inside out. His death is a great loss to us just at a time when we have commenced to publish our Telugu works.

We have no doubt that his able edition of this work will rouse keen interest among Telugu scholars.

We are grateful to the Government of Madras for the timely help given to us to publish this and other works in our Library.

Tanjore,
1950.

**S. GOPALAN,**
*Hon : Secretary,*
T.M.S.S.M. Library Committee.

# General Editor's Introduction to the Madras Government Oriental Series.

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like philosophy, Medicine, Science, etc., early in May 1948. Important manuscript Libraries in the Madras presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Saraswathi Mahal Library, Tanjore, alone complied with this requ st. This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, Madras were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made. The Government in their Memorandum No. 34913/48-10, Education dated 4-4-1949 constituted an expert committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publications. The following are the members of the Committee :—

## The Name of Personnel of the Committee Constituted for Selecting Manuscripts for Publication.

1 Sri T. M. Narayanaswami Pillai, M.A.,B.L.
2 ,, R. P. Sethu Pillai, B.A., B.L.
3 ,, C. M. Ramachandra Chettiar, B.A., B.L.
4 ,, R. Krishnamoorthy, (Kalki).
5 ,, Dr. N. Venkataramanayya, M.A., PH.D.
6 ,, M. Ramanuja Rao Naidu, M.A.
7 ,, V. Prabhakara Sastri.
8 ,, N. Venkata Rao.
9 ,, H. Sesha Ayyangar.
10 ,, Masti Venkatesa Ayyangar.
11 ,, M. Mariappa Bhat, M.A., L.T.
12 ,, Dr. C. Achyuta Menon, M.A., PH.D.
13 ,, C. Kunhan Raja, M.A., D. PHIL.
14 ,, A. Sankaran, M.A., PH.D., L.T.
15 ,, P. Rama Sastri.
16 ,, S. K. Ramanatha Sastri.
17 ,, Dr. Abdul Haq, M.A., D. PHIL, (Oxen).
18 ,, P. D. Joshi.
19 ,, S. Gopalan, B.A., B.L.
20 ,, Afzul-u-Ulma Hakim Khader Ahamed.
21 ,, T. Chandrasekharan, M.A., L.T.

The members of the Committee formed into Sub-committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kanada, Malayalam, Marathi and Islamic languages. They met during the month of May 1949

at Madras and at Tanjore to examine the manuscripts and make a selection. The recommendations of the Committee were accepted by the Government in G. O. No. Mis. 2745 Education dated 31-8-1949 and they decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES", and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras-5, as the General Editor of the publications. The following manuscripts have been taken up for publication during the current year.

**'A' From the Government Oriental Manuscripts Library, Madras.**

## TAMIL

1. Kappal Sastram.
2. Anubhava Vaidya Murai.
3. Atthana Kolahalam.
4. Upadesa Kandam.
5. Colan Purva Pattayam.
6. Konga Desa Rajakkal.
7. Sivajnana Dipam.
8. Sadasiva Rupan, with commentary.

## TELUGU

1. Sangita Rathnakaramu.
2. Aushadha Yogamulu.
3. Vaidya Nighantu.
4. Dhanurvidya Vilasamu.
5. Yoga Darsana Vishayamu.
6. Khadga Lakshna Siromani.

## SANSKRIT

1. Vishnarayaniyam.
2. Bhargava Nadika.
3. Hariharacaturangam.
4. Brahma Sutra Vritti, Mitakshara.
5. Nyayasiddhanta Tatvamrutam.

## MALAYALAM

1. Garbha Chikitsa.
2. (a) Vasthulakshanam.
   (b) Silpasastram.
   (c) Silpavishayam.
3. Mahasaram.
4. Kanakkusaram.
5. Kriyakramam.

## KANNADA

1. Lokopakara.
2. Rattamata.
3. Dikshabodhe.
4. Asvasastram.
5. (a) Aushadhgalu.
   (b) Vaidya Vishaya.
6. Sangita Ratnakara.
7. Supasastra.

## ISLAMIC Languages.

1. Jamil-Al-Ashya.
2. Tibe-E-Faridi.
3. Tahquiq-Al-Buhran.
4. Safinat-Al-Najat.

## 'B' From the Tanjore Maharaja Serfoji's Saraswathi Mahal Library, Tanjore.

### TAMIL

1. Sarabendra Vaidya Muraigal (Diabetes.)
2. Do. (Ear Nose, Throt, Head.)
3. Konganar Sarakkuvaippu.
4. Tiruchitrambalakovaiyar with padavurai.
5. Sarabendrar Vaidya Murai (Anaemia).
6. Talasamudram.
7. Bharatanatyam.
8. (a) Pandikeli Vilasam Natakam.
   (b) Pururava Chkravarthi Natakam.
   (c) Madana Sundara vilasa Natakam.
   (d) Percy Macqueen's Collection in the Madras University Library of Folklore.
9. Ramayyan Ammnai.
10. Sarabendra Vaidya Murai (Asthma, Cough and other lung diseases).

### TELUGU

1. Kamandaka Nitisaramu.
2. Taladasapranadipika.
3. (a) Raghunatha Nayaka Abhyudayamu.
   (b) Rajagopala Vilasamu.
4. Ramayanamu by Katta Varadaraju.

## MARATHI

1. Natyasastra Sangraha.
2. (a) Book of Knowledge. Vahi
   (b) Folk songs.
   (c) Doradharun Veni Padhati.
   (d) Aswasa Chatula Dumni.
3. (a) Pratapasimhendra Vijaya Prabandha.
   (b) Sarabendra Theerthavali.
   (c) Lavani.
4. Devndra Koravanji.
5. Bhakta Vilas.
6. Sloka Badha Ramayana.

## SANSKRIT

1. Aswasastra with Tricolour illustrations.
2. Rajamriganka.
3. Chikitsamritasagara.
4. Geetagovinda Abhinayam.
5. (a) Chola Champu.
   (b) Sahendra Vilasa.
6. Dharmakutam - Sundara Kanda.
7. Jataka Sara.
8. Vishnutatva Nirnaya Vykakhya.
9. Sangita Darpana.
10. Beeja Pallava.

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next four years.

Some of the manuscripts taken up for publication are represented by single copies in the library and consequently the mistakes that are found in them could not be corrected by comparing them with other copies. The Editors have, however, tried their best to suggest correct readings. The wrong readings are given in round brackets and correct readings have been suggested in square brackets. When different readings are found, they have been given in the foot-note or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of Publication although there is a drive for economy in all the departments. My thanks are due to the members of the Expert Committee who spared no pains in selecting the manuscripts for publication. I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the press. The various Presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs.

MADRAS,<br>1950.

**T. CHANDRASEKHARAN,**<br>*General Editor.*

# ఉపోద్ఘాతము.

ఆర్యసారస్వతమున నుపవేదములలో రెండవది యర్థవేదము అర్థసంపాదనరక్షణక్రమముల నుపదేశించునది గాన నిది యర్థవేద మనఁ బరఁగెం. ఇందు రాజధర్మములును అర్థార్జన రక్షణక్రమములును గల బ్రహ్మ లక్షయధ్యాయములుగాను, రుద్రుఁడు 50000, స్కందుఁడు 25000. ఇంద్రుఁడు 12000, వాల్మీకి 6000, బృహస్పతి 3000, శుక్రుఁడు 1000 అధ్యాయములుగాను గ్రంథము రచించిరఁట. భయంకరములగు నీ పెద్ద గ్రంథములు తిన్నఁగా భుజింప నవకాశము చాలని మనకాలమువఱకు రాక నశించిపోయినవి. వీనిని సంగ్రహించి భారద్వాజుఁడు 700 అధ్యాయములుగాను, గౌరశిరుఁ డనుముని 500 అధ్యాయములుగాను, వ్యాసుఁడు 300 అధ్యాయములుగాను నర్థశాస్త్రములు రచించిరఁట. అవియుఁ బైవాని గతియే చెందినవి. అర్థవేదము సంగ్రహరూపముగాఁ బదునాలుగువేల శ్లోకములతో రచింపఁబడినదఁట. అందీ విషయములు నిరూపింపఁబడినవి.

"చతుర్దశ సహస్రాణి హ్యర్థవేదః ప్రమాణతః
యత్రైవాష్టాదశాధ్యాయాః సంతి ప్రత్యక్షసిద్ధిదాః
కల్పాధ్యాయో రసాధ్యాయః ప్రయోగాధ్యాయ ఏవ చ
ధాతుధ్మానక్రియాధ్యాయో రత్నాధ్యాయ స్తథైవ చ
త్రపుసీసజయాధ్యాయో లోహాధ్యాయ స్తతః పరమ్
మూషామృల్లోణతగరాధ్యాయో వాదజయ స్తతః
హేమసంపాదనాధ్యాయః సిద్ధాధ్యాయోఽఖిలార్థదః
మూలికాశోధనాధ్యాయః పుటాధ్యాయో మహత్తరః

నాగాభ్రచంద్రికాధ్యాయో యోగాధ్యాయోऽర్థదాయకః
కాలపాకక్రియాధ్యాయః సింభిన్నాధ్యాయ ఏవచ
విక్రియాకరణాధ్యాయ ఏతే సర్వార్థదాయకాః"

అని యామళాష్టకతంత్రమున నున్నది.

అర్థశాస్త్ర మనునామముతోనే వీనిలో రాజనీతి ప్రధానముగాఁ జెప్పఁబడియె. శుక్ర బృహస్పతి విశాలాక్ష బాహుదంతి భీష్మోద్ధవ చాణక్య ప్రభృతులు విస్తరముగా రచించిన రాజనీతిశాస్త్రములలోఁ జాణక్యునికౌటిలీయముమాత్రమే మన కిప్పుడు లభించుచున్నది. బార్హస్పత్యసూత్రము లని యిటీవల ముద్రిత మైనదియు లఘుచాణక్య సూత్రము లనుగ్రంథమును సారరహితములు నాధునికములు నని మా యభిప్రాయము. శుక్ర బృహస్పతుల గ్రంధములకు శుక్రనీతిసారమనియు, బార్హస్పత్యనీతిసార మనియుఁ జాణక్యుని కౌటిలీయమునకుఁ గామందక నీతిసార మనియు గ్రంథములు గలవు.

కౌటిలీయము[1] కేవలము రాజనీతిని దెలుపును. ఇది పదునైదధికరణములుగా 180 అధ్యాయములలో రాజవిద్యావినయగృహాత్మరక్షణములును, అధ్యక్షులవిధానమును (దుర్గము, పట్టణములు, కప్పము, సుంకము, కోశము, శాసనము, గోవులు, గజాశ్వములు, భోజనశాల, ముద్ర మొదలగువిషయములపై నధికారు లధ్యక్షులు), వ్యవహార స్వరూపమును తత్పరిష్కారమును, రాజ్యములో నుండునంతశ్శత్రుశోధనము, సేవకాది పరిపాలనవిధి, ప్రజాసంపత్తును, దేహసంపత్తును, యానాసన సంశ్రయణద్వైధీభావసంధివిగ్రహ స్వరూపములును, ప్రజాపురుషసేనా మిత్రరక్షణావ్యసనము, దండయాత్రాక్రమము, యుద్ధప్రకారము, సంఘ విధియు, బలవజ్జయోపాయక్రమము, దుర్గలాభోపాయము, ఇంద్రజాల మాయాక్రమములును వరుసగా వివరింపఁబడినవి.

1. ఇది "కౌటలీయ" మని వ్రాఁతప్రతులలో గలదు.

దీనిపై బౌద్ధభిక్షువు ప్రభామతి యను టీకను, శంకరాచార్యులు జయమంగళను, మాధవమిశ్రయజ్వ నయచంద్రికను, భట్టస్వామి ప్రతిపద పంచికను వ్యాఖ్యానములుగా రచించిరి. వానిలోఁ గొంత కొంత భాగ ములు లభించుచున్నవి. భిక్షుమాధవులవ్యాఖ్యానములు మంచివి. భట్టస్వామిది హీనరచనము. అయినను ద్రవిడులును గేరళులును దమ తమ భాషలలోనికి దీని ననువదించికొనిరి.

కౌటలీయార్థశాస్త్రముకన్నను చాణక్షీయ మను నర్థశాస్త్రము ప్రాచీనగ్రంథము. అర్థశాస్త్ర గ్రంథములలో నెల్ల మిక్కిలి చిన్న గ్రంథ మీచాణక్షీయమే. ఇందు విషయము సూత్రరూపమునను, వాక్యరూపమునను సంగ్రహశ్లోకరూపమునను రచింపఁబడియున్నది. కొన్ని క్లిష్టస్థలములందుఁ బ్రాచీనసంప్రదాయార్థములకుఁ బూర్వపక్షసు వాదదూషణరూప విమర్శనలతోఁ గూడినసమీక్ష యను నాల్గవరూపము గూడ నున్నట్లు తెలియ నగుచున్నది. కౌటలీయమున నీ సమీక్షారూప విమర్శన ముండుటచే సులోధమై చాణక్షీయగ్రంథము నణఁగఁ ద్రొక్కి ప్రజాదరణమునకుఁ బాత్రమైనది. ఇట్టి సూత్రరూపరచనలు మనప్రాచీనుల ప్రతిభావిశేషములఁ జాటుచున్నవి. ఈ చాణక్షీయము రాజ్యాంగములకు సంబంధించిన విషయముల నఱువదియేదింటిని గుఱించి తెలుపుచున్నది. ఇందు ప్రథమపటలము ఉద్దేశరూపమున నీ యఱువదియేడు విషయములఁ బేర్కొనుచున్నది. ద్వితీయపటలమున నఱుపదివిషయములు మాత్రము లభ్యము లగుచున్నట్లు తెలియుచున్నది. మిగిలినది లుప్తమైనది. అందు ప్రథమపటల మిట్లున్నది.

శక్యమేకశరీరేణ నీతిమార్గానుసారిణా ।
వ్యవసాయద్వితీయేన సర్వాం జేతుం వసుంధరామ్ ॥

అథాతః పురుషార్థసాధన మర్థశాస్త్రం ప్రవక్ష్యామః -

తద్యథా — 1. సప్తప్రకృతయః 2. సప్తవిధా ప్రవృత్తిః 3. సప్తవ్యస నాని 4. సప్తక్షమాకాలాః 5. తిస్రో విద్యాః 6. చత్వారో భోగ

సంగ్రహాః 7. త్రయో విజిగీషవః 8. చతుర్విధా రాజప్రకృతిః
9. షట్త్రింశద్గుణో రాజా 10. పంచవింశతిగుణోఽమాత్యః
11. షడ్వింశతిగుణః సేనాపతిః 12. ద్వావింశతిగుణో రాజాధ్యక్షః
13. షోడశగుణో దూతః 14. ద్వాదశగుణో సాంవత్సరికః
15. ఏకాదశగుణః పురోహితః 16. పంచాదశగుణో వైద్యః
17. నవగుణో నాగరికః 18. దశగుణోఽంతఃపురపాలకః
19. ద్వాదశగుణం మిత్రం 20. షడ్గుణా యాత్రా 21. వింశతివిధం
దుష్టలింగజ్ఞానం 22. అష్టాంగా బుద్ధిః 23. అష్టాంగా సేనా
24. అష్టౌ కోశవిధానాని 25. ఏకాదశేంద్రియాణి 26. త్రివిధో
మంత్రః 27. చత్వారో మంత్రగుణాః 28. త్రివిధం మంత్రఫలం
29. పంచాంగో మంత్రః 30. సప్తవిధో మంత్రభేదః 31. చతుర్దశ
విధ ఉపజాపః 32. పంచవిధః శత్రురుపహంతవ్యః 33. చత్వారో
నిర్యాణకాలాః 34. ద్వౌ విగ్రహకాలౌ 35. చత్వారః సంధాకాలాః
36. ద్వౌ పంచవర్గౌ 37. పంచ త్రివర్గాః 38. ఏక ఏకవర్గః 39. చత్వా
రోఽర్థసాధనోపాయాః 40. చతుర్విధారంభవృత్తిః 41. చతుర్వి
ధోఽర్థానుబంధః 42. చతుర్విధో నిచయః 43. పంచ దుర్గాణి
44. దశవిధా దుర్గసంపత్ 45. వింశతివిధం దుర్గవ్యసనం 46. పంచ
చత్వారింశద్గుణా జనపదభూమిః 47. చతుర్విధం త్యాగస్థానం
48. చతుర్విధా భృత్యసంపత్ 49. చతుర్విధా పురుషపరీక్షా 50. సప్త
విధా కార్యవిప్రతిపత్తిః 51. ద్వివిధ ఉపసర్గః 52. ద్వివిధమనుష్ఠానం
53. అష్టవిధః శత్రుః 54. ద్వాత్రింశద్గుణః షాడ్గుణ్యసముద్దేశః
55. వింశతివిధం దుష్టప్రశమనం 56. షడ్విధం బలం 57. అష్టౌ
యుద్ధాని 58. అష్టౌ సంగ్రామభూమయః 59. చతస్రో వ్యూహ
ప్రకృతయః 60. పంచ వ్యూహాః 61. సప్తదశ వ్యూహభేదాః
62. ఏకాదశానీకస్థానాని 63. ఏకాదశసు స్థానేషు సేనా రక్షితవ్యా,
ఏతేష్వేవ స్థానేషు పరబల మభిహంతవ్యం 64. షడ్విధం విషం

65. ఏకాదశవిధః స్కంధావారనివేశః 66. చతుర్విధా బుద్ధిః
67. ద్వివిధ ఆచారః

ఇతిబార్హస్పత్యేఽర్థశాస్త్రే ప్రథమః పటలః

ఈ బార్హస్పత్యమందలి విషయసంగ్రహమును బట్టి కౌటిలీయాది గ్రంథముల కిది మూల మని తెలియుచున్నది. బార్హస్పత్య విషయమే కౌటిలీయమున విపులముగ వివృతమై యున్నదని రెంటిని బరిశీలించిన వారికిఁ దప్పక గోచరింపఁ గలదు.

సంస్కృత వాఙ్మయమున నర్థశాస్త్రగ్రంథములు పెక్కు లుండె డివి. వాని యిరదృష్టవశమున నవి యన్నియు నశించినవి. బ్రహ్మ, బృహస్పతి, శుక్రుఁడు, విశాలాక్షుఁడు, ఇంద్రుఁడు, మొదలగువారు రచించిన గ్రంథరాజములు కానవచ్చుటలేదు. లబ్ధములగు గ్రంథ ములలోఁ బార్హస్పత్య కౌటిలీయములే ప్రశస్తములు.

కౌటిలీయక ర్త కౌటిల్యుఁడను నామాంతరముగల చాణక్యుఁడని పలువు రందురు. ఆ చాణక్యుఁడు మౌర్య సామ్రాజ్య చక్రవర్తియగు చంద్రగుప్తుని మంత్రియై యుండుటచేతను, చంద్రగుప్త చక్రవర్తి క్రీ. పూ. 325 నుండి 298 వఱకు రాజ్యమేలె నని యుండుటచేతను నీ కౌటిలీయము క్రీ. పూ. నాల్గవ శతాబ్దపుగ్రంథ మని నుడువవచ్చును.

పదవశతాబ్దమువాఁడగు భోజుఁడును అర్థశాస్త్రమునఁ గృషిసల్పిన ట్లతని నీతిభూషణ మనుగ్రంథము తెల్పుచున్నది. అందర్థశాస్త్రవిషయము నంతను 1. వినయ 2. వార్తా 3. వ్యవహార 4. రక్షా 5. మంత్ర 6. ఉపాయ 7. విక్రమ 8. యుద్ధ 9. ఉపనిషత్ 10. ప్రశమస్కంధము లని పది విభాగములుగా రచించె నని తెలియుచున్నది. కాని యా గ్రంథము లభ్య మగుటలేదు.*

* ఇందుఁక శ్రీరామకృష్ణకవిగారు ఉపవేదములు అనుపేర రుధిరోద్గారి సం॥ ఆంధ్రపత్రికలో ప్రకటించిన వ్యాసమునుండి విషయము గ్రహింపబడెను.

పై విధముగఁ బరిశీలితములైన ప్రాచీన రాజనీతిమూలగ్రంథములకుఁ దరువాతఁ గౌటిలీయార్థశాస్త్రమునకు సంగ్రహకారికా రూపమైన కామందకనీతిసారము సంస్కృతమున వెలసినది. ఇది క్రీ. శ. 4-వ శతాబ్దమునకుఁ బూర్వముదియు 1-వ శతాబ్దమునకుఁ దర్వాతిదియు నని చరిత్రకారులు గుర్తించిరి. ఏతత్కర్త కామందకుఁడు. ఆతని చరిత్రమేమియుఁ దెలియరాదు. ఈ కామందకము 38 ప్రకరణములు గలది. కౌటియార్థశాస్త్రము ననుసరించియే యిది రచితమైనను నిందుఁ గౌటిలీయమున గలవిషయములు గొన్ని కానరావు. కౌటిలీయమున లేని విషయములు నిందుఁ గొన్ని గలవు. ఈ విషయమున "రాజపుత్రుని విద్యాభ్యాసపద్ధతిని నిర్ణయించు సందర్భములో నతఁడు (కౌటిల్యుఁడు) 'అధ్యక్షులనుండి వార్తను, వక్తృప్రయోక్తలనుండి దండనీతిని నేర్చుకొనవలె' నని చెప్పియున్నాఁడు. ఇతనికి నితర గ్రంథకర్తలకుఁ గల భేదమిదియే. కామందకాదు లిట్టి వ్యవహారానుభవము గలిగినవారు కారు ఇతరులు వ్రాసిన గ్రంధముల వివేకదృష్టితో విమర్శించి స్వాభిప్రాయములఁ గొన్నిటిని జేర్చి కామందకుఁడు లోనగువారు నీతిశాస్త్రముల రచించిరి. కనుకనే వారిపుస్తకములందు సందర్భానుచితములగు ప్రశంసలుకూడ నక్కడక్కడఁ గన్పడుచుండును. కౌటిల్యుఁ డట్లుగాక సందర్భోచితముగను వ్యవహారానుకూలముగను వ్రాసియున్నాఁడు."*

ఈ గ్రంథ మనుష్టుప్శ్లోకాత్మకమైనదైనను వ్యాఖ్యానిరపేక్షముగా నర్థముకానిది. దీనికి జయమంగళ యనియు, మఱొకటియు వ్యాఖ్యలు గలవు. తిరువాన్కూరు ముద్రణాలయమువారు ప్రకటించిన జయమంగళావ్యాఖ్యానముతోడిముద్రణమే యున్నవానిలోఁ బ్రశస్తమైనది. ఇప్పటికి 100 ఏండ్లకుముందు తదకమళ్ళ వేంకటకృష్ణారాయలను గొప్ప

* కౌటిలీయార్థశాస్త్రము - ఉపోద్ఘాతము — శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య ఎం. ఏ. గారు.

విద్వాంసులు ఈ కామందకమునుఁ దెనుఁగు టీకతోఁ దెనుఁగు లిపిలో ముద్రించిరి. తిరువాన్కూరు ముద్రణమునకును దీనికిని గొన్ని భేదము లున్నవి. కృష్ణారావుగారి తెలుఁగుటీక ప్రశస్తమైనది. వారిపద్య కామందకము నెఱుఁగరు.

### ఆంధ్రకామందకము — రాజనీతిగ్రంథములు

ఈ కామందకమును క్రీ. శ. 1400 పూర్వకాలముననే యెవ్వరో పద్యకావ్యముగాఁ దెనిఁగించిరి. అందలి పద్యములు పెక్కులు మడికి సింగన సకలనీతి సమ్మతమున నుదాహృతము లై యున్నవి. సకలనీతి సమ్మతమున మడికిసింగన యీ క్రిందివాని నాంధ్రరాజనీతిగ్రంథములను బేర్కొనినాఁడు. అవి ముద్రామాత్య పంచతంత్రీ బద్దెభూపాల చాణక్య ధౌమ్యవిదుర ధృతరాష్ట్రబలభద్ర కామందక గజాంకుశ నీతిసార నీతి భూషణ క్షేమేంద్ర భోజరాజవిభూషణ పురుషార్థసార భారత రామాయ ణాది మహాకావ్యంబులు పురాణేతిహాసంబులు కందనామాత్యు నీతితారావళి లోకోక్తి చాటుప్రబంధంబులును. వీనిలోఁ బెక్కుగ్రంథములు నష్టము లైనవి. సింగన ఆయాగ్రంథములలోని పద్యములను బెక్కింటిని తన గ్రంథమున నుదాహరించికొనినాఁడు. అందు బద్దెననీతి యొకటి మాత్రమే యిపుడు లభించుచున్నది. సకలనీతిసమ్మతమును బోలె శ్రీరామకృష్ణకవిగారే తొలుత నీబద్దెననీతిం బ్రకటించిరి. సకలనీతి సమ్మతమున నుదాహరింపఁబడిన ప్రాచీన కామందక పద్యములు కొన్ని యిచటఁ జూపుచున్నాఁడను.

ఉ॥ స్నానవిలేపనాభరణచారుసముజ్జ్వలగాత్రుఁడై శుభ
స్థానము నాత్మదత్తవసనస్ఫుటమూర్తియు నైనదేవులన్
స్థానము సేర్చి వారి సదనంబుల కేఁగక చేయుచు న్నిజా
ధీనమనస్కుఁడై సతులలీఫులు నమ్మకయున్కి యొప్పగున్ ॥

(సకలనీతిసమ్మతము. పద్యము 288 ; ఆంధ్రకామందకము: అ. 3. ప. 138.)

సీ॥ గురువులఁ బ్రణమితవరభక్తియుక్తుల
సద్భావచేష్టల సజ్జనులను
సుకృతకర్మంబుల సురల భూసురులను
మృదులమనోవృత్తి మిత్రజనుల
బాంధవజనుల సంభ్రమచేష్టితంబులఁ
గామినీజనములఁ బ్రేమములను
దాసజనంబులఁ దగుప్రసాదంబుల
నితరుల దాక్షిణ్యచతురవృత్తి

గీ॥ నాత్మవశ్యులఁ గావించి యన్యకర్మ
నింద సేయక సత్కర్మనిష్ఠఁ దగుచుఁ
జారుకారుణికత్వము సర్వలోక
మధురవాక్యము గలవాఁడు మనుజవిభుఁడు ॥

(స. స. పద్యము 158, ఆం. కా. అ. 2. ప 57, 58)

సీ॥ భుజగము విషమును బొందఁగాంచి కూయును
శుకభృంగరాజశారికలు వెఱచి
లలిఁ జకోరములకన్నులు విరాగము లగుఁ
గ్రౌంచంబు చాల మదించి తిరుగు
విషదర్శనంబు గా వెసఁ జచ్చుఁ గోకిల
గ్లాని జీవంజీవకమున కొదవు
వీనిముఖంబున వెసఁ బరీక్షితములై
తనరిన యన్నము ల్గానఁగవలయు

ఆ॥వె॥ జనవిభుండు గడుఁ బృషన్మయూరావళి
తద్గృహంబునం దుదారలీల
విడువవలయుఁ బెంచి వెస దానిఁ బొడఁగన్న
పాము దనకుఁ దాన పఱచుఁగాన ॥

(స. స. ప. 257.; ఆం. కా. అ. 3. ప. 99.)

సీ॥ భద్రసేనుఁడు నిజపత్నియింటికిఁ జన
నతనితోఁబుట్టిన యతనిఁ దునిమెఁ
దల్లిమంచముక్రింద నల్లన యడఁగి తాఁ
బుత్రుండ వారూషుఁ బొడవడంచె
లాజలు విషమున నోజించి తేనియ
యని కాశిరాజుఁ దివ్వనిత యడఁచె
గరళాక్తమేఖలాఘనమణి సౌవీర
భూపు వైరంత్యు నూపురముచేత

గీ॥ జాతుషంబగు శస్త్రంబు జడ నిడికొని
రమణి తానొక్కరితె విదూరధుని జంపు
లెఱిఁగి నమ్మక సతియింటి కేఁగఁ జనదు
కెరలి శత్రులపయిఁ బ్రయోగింపవలయు.
(స. స. ప. 287, ఆం. కా ఆ. 3. ప 140)

చం॥ అరిపపు శత్రుసర్గముపు నాతనిబంధుసుహృద్విభేదముల్
బురధనసైన్యసంపదలపోఁడి మెఱుంగుట కృత్యపక్ష వి
స్తరపరిసంగ్రహం బపనిజానపదాటవికంబు సాధ్యముల్
దిరమిడి యుద్ధసారము విధిజ్ఞత యన్నివి దూతకర్మముల్ ॥
(స. స. ప. 362 ఆం. కా ఆ. 5. ప 77)

సీ॥ బాలుండు వృద్ధుండు పటుదీర్ఘరోగియు
నిల నిజజ్ఞాతిబహిష్కృతుండు
భీరుకుండును గడు భీరుజనుండును
లుబ్ధుండు మఱియును లుబ్ధజనుఁడు
సతతవిరక్తప్రకృతియైన నృపతియు
విషయరసాసక్తవిరళమతియు
మఱియును బహుచిత్తమంత్రుండు దేవతా
బ్రాహ్మణనిందాపరాయణుండు

గీ॥ దైవహతకుండు దైవచింతనపరుండు
వ్యసనదుర్భిక్షకుఁడు బలవ్యసనపరుఁడు
లలి నదేశస్థబహుశాస్త్రవుఁడును గాల
యుక్తుఁడును సత్యధర్మవియుక్తమతియు.
(స. స. ప. 526.)

కం॥ ఈ యిరుపదువురతోడన్
బాయక విగ్రహముసేసి పైకొనుటయు వా
రేయెడ మాన్కొనక బల
శ్రీ యుతి వశవర్తు లగుచు సిరి యిత్తు రిలన్.
(స. స. ప. 527; అం. కా. అ. 4. ప. 79)

సీ॥ దక్షిణానిలముఁ బ్రదక్షిణాగ్నియు నధ్వ
సంతతోత్సాహంబు సాధువాద
చారుమంగళపాఠకారవంబు సుహృష్ట
పుష్టజనంబును బొలుపుమిగుల
నతిమనోహరముగా నరసి చెప్పినశుభ
కలితలక్షణములు గలిగియున్న
యట్టివేలంబు ప్రఖ్యాతమై పొలుపొందు
నతిశుభమై యుండు నధికశత్రు

ఆ॥వె॥ జయము గలుగునట్టి చందంబు... .
నందగ విపరీత మయ్యెనేని
యపజయంబు నొందునట్టి చందము లెల్ల
వెలిఁగి నృపతి నిశ్చయింపవలయు ॥
(స. స. ప. 819, అం. కా. అ. 7. ప 99.)

ఉ॥ ఒక్కటఁ గూటయుద్ధమున నుక్కఱ శత్రు వధించినన్ జయం
బెక్కుడు గల్గి పాప మొకయించుక పొందదు నిశ్చయంబు పే
రుక్కున ద్రోణసూనుఁ డుఱ కొక్కుమెడ న్నడురేయి నిద్రమైఁ
జొక్కిన పాండునందనులఁ జూచి వధింపడె సౌప్తికక్రియన్ ॥
(స. స ప. 954; ఆం. కా. అ. 8. ప. 50.)

## ఆంధ్రకామంధక నీతిసారము — గ్రంథరచనము.

ఇది ప్రాచీనకామందకమంత రసవంతము కాదేమో కాని శబ్దశుద్ధియు విషయ వైశద్యమును, ఉత్తమరచనము మున్నగు సుగుణములతో నొప్పుచున్నది. ఇం దాంధ్రదేశపు రాజనీతి సంప్రదాయములు కొన్ని గలవు. ఆంధ్రదేశపు రాజనీతిపరిభాషాపదములు కొన్ని యచ్చటచ్చటఁ గలవు. రాజనీతిశాస్త్ర పరిశోధకులు వానినెల్ల నుద్ధరింపవచ్చును. రాజ్యములే పోవుచున్న యీ కాలములో నీ రాజనీతిగ్రంథములు చరిత్రకారుల శాస్త్ర నిర్మాణ క్రమాది చరిత్ర పరిశీలనమున కేగాని రాజ్యాంగ ప్రయోజనమున కుపకరింపవు. కాని లోకవ్యవహారజ్ఞానము వీనివలన విశేషముగా లభింపఁగలదు.

## కృతికర్త — గ్రంథరచనాకాలము.

మ॥ రమణీయంబుగ శాలివాహశకవర్షంబుల్ గతంబై సహ
స్రము నేనూఱును నాఱునై వెలయఁగాఁ బ్రౌఢిం దెనింగించి కౌ
ర మహిం దిమ్మయవేంకటాద్రివిభుపేరన్ వేడ్కఁ గామందకీ
యము శ్రీ వేంకటరామకృష్ణులు స్వభాన్వబ్దంబునన్ రూఢిఁగా ॥

అను నాశ్వాసాంత పద్యమునుబట్టి యిది రామకృష్ణ కవులచే రచితమని తెలియుచున్నది. కొందఱీ గ్రంథము రామకృష్ణ కవులను జంటకవులచే రచితమని యందురు గాని యందు

కాధారము కానరాదు. ఆశ్వాసాంతగద్యముఁ బట్టి యది యొక్కని పేరే యని తెలియనగును. పై పద్యమున బహువచన ముండుట పూజార్థము కావచ్చును.

## కృతిపతి.

ఈ కామందకకృతి నందికొనినది కొండ్రాజు వెంకటాద్రిరాజు. ఈతఁడారవీటి వంశస్థుఁడగు కొండ్రాజుతిమ్మరాజుకుమారుడు. తెనాలిరామకృష్ణునిపాండురంగమాహాత్మ్యమునకుఁ గృతిపతియగు విరూరి వేదాద్రి మంత్రికి యజమానియగు పెద సంగభూపాలు నకుఁ జెల్లెలికుమారుఁడు.

ఈ వెంకటాద్రి రెట్టమత మనెడిజ్యోతిషగ్రంథమునుగూడ నంకిత మందినాఁడు.

మ॥ కపటారాతి విభంజనోద్ధతమతీ! కర్ణాట సింహాసనా
ధిపతి ప్రాప్తరమాధురీణ! కరుణాబ్ధీ! కంతుసౌందర్య! కా
శ్యప సద్గోత్ర పవిత్ర! నమ్రతరవాచాసైపుణీ నిర్జితా
హిప! కామందకకావ్యనాయక! కవీంద్రేష్టార్థ సంధాయకా!॥

రెట్టమతము.

ఆంధ్రకామందకగ్రంథమునఁ బ్రథమాశ్వాసాంతమున

కం॥ శ్రీ చంచద్భట్టరు చి
క్కాచార్య వరార్య శిష్య యతులిత శౌర్య
ప్రాచుర్యధుర్య గుణర
త్నాచల జయలలిత ధైర్య నయవినయనిధీ॥

ఆం. కామందకము ఆ 1. ప. 65.

అని వెంకటాద్రి సంబోధింపఁబడియున్నాఁడు. ఈతఁడు భట్టరుచిక్కాచార్యులకు శిష్యుఁడు. ఈ భట్టరుచిక్కాచార్యులకుఁ బలువు రాంధ్రకవులు శిష్యులుగా నుండిరి. చాతుర్వాటికా మాహాత్మ్యము, ఆనందకాననమాహాత్మ్యము మొదలగు ప్రబంధములను రచించిన లింగమకుంటతిమ్మకవియు, తెనాలి రామకృష్ణకవియు నీతని శిష్యులే. ఈ విషయమును వారికృతులందలి పద్యములు తెల్పుచున్నవి.

కం॥ గురురాయపట్టభద్రుని
నరిహరు శ్రీరంగనాయకాంశభవుఁ భ
ట్టరు చిక్కాచార్యుల మ
ద్గురులఁ దలఁచి యకుగులకు నతుల్ గావింతుఁ ॥

లింగమకుంట రామకవి.

సీ॥ శ్రీ వైష్ణవ హితుండఁ జిక్కయ భట్టరు శిష్యుఁడ.

లింగమకుంట తిమ్మకవి.

కం॥ వాక్కాంతాశ్రయభట్టరు
చిక్కాచార్యుల మహాత్మ శ్రీ గురుమూర్తిఁ
నిక్కపు భక్తి భజించెద
నిక్కావ్యకళాకలాప మీడేరుటకుఁ ॥

పాండురంగ మాహాత్మ్యము.

ఈ వెంకటాద్రినరేంద్రుఁడు కామందక సప్తమాశ్వాసారంభమున నిట్లు సంబోధితుఁడయ్యెను.

కం॥ శ్రీ మదహోబల నృహరి
స్వామి పునస్థాపన ప్రశస్త జయాంకా
రామపద భక్తివర వి
ద్యామహ కొండ్రాజు వెంకటాద్రి నరేంద్రా ॥

అం. కా. 7. ఆ. ప. 1.

అని యుండుటచే నీ వెంకట్రాజు అహోబలస్వామి భక్తుఁడై యానృసింహదేవాలయము నుద్ధరింపఁ బ్రయత్నించి నట్లు తెలియ వచ్చుచున్నది. ఈ విషయమే రెట్టమతగ్రంధమునందును

సీ॥ శ్రీమదహోబలస్వామిమహారాజ్య
రక్షకుం డగుచు నేరాజు వెలయు
నభిరామకామందకాఖ్య సత్కావ్యర
త్నమునకు నేరాజు నాథుఁ డయ్యె
నెరయూరి పురవరాధీశాది బహుబిరు
దాంకుఁడై యేరాజు యశము గాంచె
జానకీనాయకచరణసంసేవన
ప్రౌఢిచే నేరాజు ప్రబలు సిరుల

గీ॥ నతఁడు కొండ్రాజుతిమ్మభూపతివరేణ్య
తనయపెదతిమ్మరాజవతంస గర్భ
వార్ధిచంద్రుండు సత్కులవర్ధనుండు
సతతవిభవుండు వెంకటకృష్ణవిభుండు ॥

అని కలదు.

ఈ వెంకట్రాజు అహోబలము నుద్ధరించె ననుటకు అహోబల మహాద్వారమున శాసనప్రమాణమున్నది. '

" శుభమస్తు. శ్లో. దేవశ్రేణీశిరోరత్నం దైత్యద్విపఘటాంకుశమ్।
జయతు శ్రీనృసింహస్య దేవదేవస్య శాసనమ్ ॥

స్వస్తిశ్రీ జయాభ్యుదయశాలివాహనశకవర్షంబులు 1506 అగు నేటి తారణ సం॥ వైశాఖశుద్ధ ౧౪ శ్రీమద్రాజాధిరాజ రాజ పరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీవీర శ్రీరంగరాయ దేవమహారాయలు గారు పెనుగొండనగరమందు వజ్రసింహాసనారూఢులై పృధ్వీ సాంమ్రాజ్యము చేయుచుండఁగాను శ్రీమద్వేదమార్గప్రతి

ష్ఠాపనాచార్య సర్వతంత్రోభయ వేదాంతాచార్యులయిన శ్రీ శఠ గోపజియ్యంగారి కార్యకర్తలయిన రాచప్పగారున్ను శ్రీ అహో బలస్థానంవారున్ను కాశ్యపగోత్ర అపస్తంబసూత్ర యజు శాఖాధ్యాయులయిన సూర్యవంశోద్భవులయిన మూరురాయర బసవశంకర గుత్తిహన్నిబ్బరగండ యెరయూరి పుర వరాధీశ్వరులయిన శ్రీ మన్మహామండలేశ్వర కొండ్రాజు తిమ్మరాజుగారి పౌత్రులయిన తిమ్మరాజుగారి పుత్రులయిన వేంకటరాజు దేవమహారాజులుంగారికి యిచ్చిన శిలాశాసన క్రమ మెట్లన్నను, ప్రాక్ బహుధాన్యనామ సంవత్సరాన నిభరామ వారు హండేవారిని కూడుకొని సీమ యంతా రాచూరా పట్టి అహోబలస్థలానకు వచ్చి అహోబలం అంతా పాడుసేసి అహో బలస్థలం అయిదు ఆరుఏండ్లు తమ వశంచేసుక ఆక్రమించి నడస్తూవున్న నిమిత్యం శ్రీ అహోబలేశ్వరులు సన్యాసం ప్రసాదించిన ఆదిమమైన శఠగోప జియ్యంగారికి ఏదోతరమై శ్రీ పురుషోత్తమ ఆళ్వారుల ప్రతిష్ఠసేసి ముకుందదేవునిచేత పూజగొని రామానుజదర్శనోద్ధారకులైన శ్రీ పరాంకుశమహాముని శిష్యులయినటువంటి శ్రీ మచ్ఛఠకోపస్వామివారిస్థలం యీతీరున అయిననిమిత్తం శ్రీరంగరాయ దేవమహారాయుల సముఖానతాము మనవిచేసి మీరు యీతీరున రత్నసింహాసనారూఢులై వుండిన్ని మీకులస్వామియైన అహోబలేశ్వరునిస్థలం తురకలు.

ఈశాసనములోని వేంకటరాజుదేవమహారాజులుంగారు మన కామందక కృతిపతియగు వేంకటరాజే।

## ముద్రణము.

తంజావూరు సరస్వతీ మహలులోఁ దప్పులమయముగాఁ దాటా కుప్రతి యొకటియే కలదు. దానికి ప్రతి వ్రాయించి తత్పుస్తక శాలాధికారులు మాకుఁ బంపిరి. మక్కికి మక్కిగా వ్రాసిన వ్రాత యగుటచే దానిని దిద్ది ముద్రణమున కిచ్చుటకు సాధ్యము కాదయ్యెను. అందుకై ముద్రణార్థముగా అధికపరిశ్రమమున నవీన ముద్రణపు లిపిరీతిచొప్పున ఛందోగణయతిభ్రంశరహితముగా వేఱొక ప్రతి వ్రాయింపవలసె. ఎట్లో ప్రతి వ్రాయించి సందిగ్ధస్థలములను తంజావూరికిఁబోయి మాతృకతో సరిచూచి దిద్ది యింకను దిద్దఁగుదురని స్థలములను సంస్కృతమూలమును జూచి పూరించియును, అందును గుదురనిదాని సుచితరీతిని గ్రొత్తగా రచనముచేసియును గ్రంథమును బూరించితిని. తంజావూరినుండి పుస్తకము నాకు వచ్చినదాదిగా నిట్లు ముద్రిత మగునంతదాఁక జరిగిన నిర్వాహములో నాకుఁ గుడిభుజమై నాసహోద్యోగి విద్వాన్, సాహిత్యశిరోమణి, చిరంజీవి పంగనామల బాలకృష్ణమూర్తి M. A. B. O. L. కడచిన వేసంగిసెలవులలో నాకెంతేని తోడ్పడెను. తంజావూరి సరస్వతీమహల్ పుస్తకాలయ కార్యదర్శి శ్రీ యస్. గోపాలన్ B. A. B. L. గారును, నీ ముద్రణమును తిరుపతి రత్నా ప్రెస్‌లోనే సాగించుటచే నాప్రెస్‌వారును మాకుఁజాలఁగా ననుకూలించి యెంతేని తోడ్పడిరి. పైవారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఈ కామందకకృతి యాంధ్రులయాదరము పడయఁ గలదని, తంజావూరి సరస్వతీమహల్ లైబ్రరీలోని యముద్రితాంధ్ర గ్రంథము లెల్ల సుముద్రితములై వెలయఁగల వని యాశించుచున్నాను.

తిరుపతి. }
1—8—50. } వేటూరి ప్రభాకరశాస్త్రి.

# విషయ సూచిక


| | పుట |
|---|---|
| **ప్రథమాశ్వాసము** | |
| కృత్యారంభము | 1 |
| షష్ఠ్యంతములు | 1 |
| రాజప్రభావము | 3 |
| రాజ్య స్వరూపము | 5 |
| నయప్రకారము | 5 |
| వినయప్రకారము | 6 |
| ఇంద్రియ జయప్రకారము | 7 |
| ఇంద్రియేంద్రియార్థస్వరూపము | 8 |
| ఇంద్రియ నిగ్రహము లేనివానికి ఫలము | 9 |
| స్త్రీవిషయ కామమునందలి దోషము | 10 |
| విద్యావృద్ధసంయోగము | 12 |
| **ద్వితీయాశ్వాసము** | |
| విద్యావిభాగము | 15 |
| వర్ణాశ్రమ వ్యవస్థ | 18 |
| దండమాహాత్మ్యము | 21 |
| దీనజన రక్షణము-సజ్జనలక్షణము | 22 |
| దుర్జనసంగతి | 25 |
| మధురవచో విచక్షణత్వము | 26 |
| మహాత్ములవర్తనము | 28 |
| సప్తాంగ పరిరక్షణము | 29 |
| పురోహితగుణకథనము | 35 |
| మంత్రిపురోహితుల కార్య ప్రయోజనము | 36 |
| రాష్ట్ర సంపత్స్వరూపము | 37 |
| గ్రామలక్షణము | 38 |
| కోటలక్షణము | 38 |
| భండారము | 40 |
| బలము | 40 |
| మిత్రలక్షణము | 41 |
| మిత్రుల భేదములు | 41 |
| **తృతీయాశ్వాసము** | |
| స్వామ్యనుజీవివృత్తప్రకరణము | 45 |
| అనుజీవివర్తనము | 47 |
| విరక్తరాజలక్షణము | 51 |
| కంటకశిక్షణ ప్రకరణము | 60 |
| రాజపుత్రరక్షణము | 62 |
| ఆత్మరక్షితక ప్రకరణము | 64 |
| విషపరీక్ష విధానము | 64 |
| **చతుర్థాశ్వాసము** | |
| మండలయోని ప్రకరణము | 75 |
| కౌలీన్యాది విజిగీషు గుణములు | 76 |
| మండలస్వరూపము-తద్భేదములు | 77 |
| ద్వాదశ రాజమండలము | 79 |
| మండలచరిత ప్రకరణము | 81 |
| సంఘధర్మ స్వరూపము | 84 |
| మిత్రమండల వర్తనప్రకారము | 87 |
| సంధివికల్ప ప్రకరణము | 90 |
| సంధికర్తలగువారు | 96 |
| విగ్రహ వికల్ప ప్రకరణము | 103 |
| యానప్రకరణము | 110 |
| ఆసన ప్రకరణము | 112 |

| | పుట |
|---|---|
| ద్వైధీభావ ప్రకరణము | 115 |
| సమాశ్రయ ప్రకరణము | 116 |

## పంచమాశ్వాసము

| | |
|---|---|
| మంత్రవికల్ప ప్రకరణము .... | 120 |
| మంత్రాంగములు .... | 126 |
| కార్యసిద్ధిసూచకములు | 128 |
| మంత్రిమండల వృత్తము | 129 |
| దూతభేదములు | 131 |
| చారలక్షణము | 135 |
| సంస్థగూఢచారలక్షణము | 136 |
| సంచారగూఢచారలక్షణము | 137 |

## షష్ఠాశ్వాసము

| | |
|---|---|
| ఉత్సాహ ప్రశంసాప్రకరణము | 142 |
| ప్రకృతికర్మ-రాజచర్య | 145 |
| మంత్రిచర్య | 149 |
| రాష్ట్రిచర్య | 149 |
| దుర్గచర్య | 149 |
| బలచర్య | 150 |
| సుహృచ్చర్య . | 151 |
| ప్రకృతివ్యసనములు | 151 |
| రాజవ్యసనము . | 152 |
| మంత్రివ్యసనము | 152 |
| భండారవ్యసనము | 153 |
| రాష్ట్రివ్యసనము . . | 153 |
| దుర్గవ్యసనము | 154 |
| బలవ్యసనంబులు | 154 |
| పరిక్షిప్తాదిబలలక్షణము . . | 155 |
| బలవ్యసన పరిహారవిధానము | 157 |
| మిత్రవ్యసనము . | 158 |
| సప్తవ్యసనవర్గ ప్రకరణము . | 159 |
| సప్తవ్యసనములు . | 160 |

| | పుట |
|---|---|
| వాక్పారుష్యము | 160 |
| అర్థదూషణము | 161 |
| మృగయావ్యసనము | 162 |
| వేటయందు షడ్గుణములు | 163 |
| జూదము | 166 |
| స్త్రీవ్యసనము . | 168 |
| పానము | 169 |

## సప్తమాశ్వాసము

| | |
|---|---|
| యాత్రాభియోక్తృప్రదర్శనప్రకరణము | 172 |
| దండయాత్రావిధానము | 174 |
| కోపద్వైవిధ్యము .... | 176 |
| కార్యవ్యసనంబులు | 178 |
| సప్తవిధ పక్షలక్షణము | 179 |
| అనురాగి సహాయలక్షణము . | 179 |
| సద్వృత్తసహాయలక్షణము | 180 |
| ఆత్మగుణముల నుద్యోగాదులశ్రేష్ఠత | 180 |
| శక్తిత్రయ స్వరూపము | 180 |
| దండయాత్రాకాలదేశాదులు | 182 |
| దండయాత్రా సమయములరాజవైఖరి | 184 |
| సర్వావర్జనోపాయము | 185 |
| స్కంధావారనివేశనప్రకరణము | 188 |
| రాజాభిరక్షణకై సైన్యావస్థానము | 190 |
| జాగ్రదవస్థిత్యావశ్యకత . | 191 |
| కంటకాదిభూదూషణము | 191 |
| ఉత్తమాదిభూభేదములు | 192 |
| నిమిత్తజ్ఞానప్రకరణము - అపజయ సూచక నిమిత్తములు ... | 192 |
| విజయసూచక నిమిత్తములు .. | 193 |
| ఉపాయవికల్ప ప్రకరణము . | 195 |
| సప్తవిధోపాయములు . | 196 |
| సామస్వరూపము | 198 |

| | పుట |
|---|---|
| పంచవిధ సామప్రకారములు | 197 |
| సామప్రయోగ విధానము | 197 |
| దాన ప్రకరణము | 198 |
| అభిమాని ప్రకారము | 202 |
| భీతవర్గ ప్రకారము | 203 |
| క్రుద్ధవర్గ ప్రకారము | 203 |
| భేదోపాయములు | 205 |
| ఆర్యగుణములు | 207 |
| మాయా ప్రకారములు | 208 |
| ఇంద్రజాల ప్రకారము | 209 |
| **అష్టమాశ్వాసము.** | |
| సేనావివరము | 212 |
| షడ్విధబలప్రకారము | 212 |
| సేనాపతి ప్రభావము | 219 |
| ప్రయాణవ్యసన రక్షణ ప్రకరణము | 222 |
| కూటయుద్ధ ప్రకారము | 224 |
| క్షయస్థానవృద్ధులు | 228 |
| చతురంగబల ప్రయోజనప్రకారము | |
| గజకర్మ | 229 |
| రథకర్మ | 229 |
| అశ్వకర్మ | 229 |
| పదాతికర్మ | 230 |
| చతురంగబలములనేలలు | 231 |
| వాజిభూమి | 231 |
| రథభూమి | 231 |
| నాగభూమి | 232 |




# ఆంధ్ర కామందకము

## ప్రథమాశ్వాసము

కం॥ *అర్జున హార శరదభ్రి య
శోర్జునపతి లంక మల్లికార్జునవరజ
న్మోర్జితు నుతియింపం దగు
నర్జుననిభు లంకమల్లికార్జున విభునిన్॥ 1

* * *

కం॥ ఈ రీతిఁ బుత్రమిత్ర
శ్రీరాజితుఁ డగుచు రాజసేవితచరణాం
భోరుహుఁడై వేంకటధర
ధీరపుణుఁడు వెలయు విజయనిత్యోర్జితుఁడై॥ 2

### షష్ఠ్యంతములు

కం॥ ఏవం విధగుణలక్షణ
కావార్ధి వసుంధరాతలాధ్యక్షునకున్
శ్రీవినుతకటాక్షునకు మ
హోవైభవభోగజిత సహస్రాక్షునకున్॥ 3

కం॥ ధాటీఘనఘోటీఖుర
పాటితసమదారికోటిపక్షక్షితికిన్
లాటీవరభోటీ క
ర్ణాటీ సంగీతకీర్తి నామోన్నతికిన్॥ 4

* వ్రాఁతప్రతిలోనున్న యీ పద్యము గ్రంథస్థమగునో కాదో తెలియదు లిపికారుని పద్యమేమో.

కం॥ కంధరగురుసింధురవర
బంధురతరదానసలిలపటునిర్ఝరసౌ
గంధ శ్రీసంవాసిత
సింధురతరంగునకు నయవిశిష్టాంగునకున్॥ 5

కం॥ పురహర గిరిధర శరహరి
సురకరి గురుతరలసద్యశోహారునకున్
వరసీరాకరధారా
ధర *(వాహస్థైర్యధైర్య) తతసారునకున్॥ 6

కం॥ తెంకణచోళద్రావిడ
కొంకణ భూపాలదత్తఘోటీపేటీ
సాంకవతతికిం దిమ్మయ
వెంకటజనపతికి నీతివిలసితమతికిన్॥ 7

వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పం బూనిన కామందక నీతిశాస్త్రంబను మహాప్రబంధంబునకుం గ్రమం బెట్టిదనిన. 8

శా॥ శ్రీమంత్రాఢ్యుఁడు విష్ణుగుప్తుఁడు వచశ్శ్రీయుల్లసిల్లన్ ఘనం
బై మించంగ నొనర్చినట్టినయశాస్త్రార్థంబు కామందకుం
డా మోదంబున సంగ్రహించి నయకావ్యంబై తగన్ జేసె నీ
భూమిన్ సర్వహితంబుగా ఋజువుగా భూపాలయోగ్యంబుగాన్॥

వ॥ అవ్విధం బెట్టి దనిన. 10

కం॥ శ్రీమంతుఁడు గుణవంతుఁడు
ధీమంతుఁడు నైన రాజదేవుఁడు వెలయన్
దా మంతుకెక్కె యాజ్ఞన్
భూమిస్థలి నిత్యమార్గమున నిల్పె దయన్॥ 11

* (...... .. .   .. )

## రాజప్రభావము

సీ॥ అఖిలదిక్పాలురయంశముల్ దనయందె
మిళితమై దీపించ మించురాజు
సకలవర్ణంబు లాశ్రమములు మర్యాద
విడువకుండ నొనర్చి నడపురాజు
బలవంతు లెందు దుర్బలుల నొంచకయుండఁ
జేసి నిచ్చలును బోషించురాజు
భువనశత్రువులను బొలియించి ప్రజలకుఁ
జాలఁ గోరిక లీయఁ జాలు రాజు

గీ॥ పాపములు పుణ్యములు సేయు ప్రకృతు లెఱిఁగి
నిగ్రహానుగ్రహంబులు నెఱపురాజు
తాన ధూర్భారమంతయుఁ దాల్చురాజు
ధరను బ్రత్యక్షదైవతం బరయ రాజు॥ 12

ఉ॥ శ్రీలు చెలంగు వైభవము నెందు జయం బొనఁగూడుఁగీర్తియుం
జాలఁగఁ గల్గుఁ దేజము పొసంగు జగంబులు మెచ్చ నెందు భూ
పాలుఁడు సద్గుణోన్నతుల వాసిలినన్ గుణ మెచ్చుకుందులన్
లీల వహించి కాదె ధరణీవిభుఁ డౌటయు బంటు లౌటయున్॥

కం॥ అనిశము బుధసమ్మతుఁడగు
జనపతి దా హేతువగును జగ మలరించన్
గనుఁగవ కింపెసఁగెడు శశి
వననిధి నలరించి మించువైఖరి నెంచన్॥ 14

కం॥ లాలించి ధర్మగతిఁ బ్రజఁ
బాలించి మదారివీరపట్టణము లిలం
గూలించి మించురాజును
మేలెంచి విధాత యంచు మెచ్చుజగంబుల్॥ 15

కం॥ ప్రోఢ యయి ప్రోచురాజును
గూడనినాఁ డెల్లజగము గొదవ వహించున్
ప్రోదయగు పీలికానిం
గూడని యల యోధజాదఁ గూడన్ జూడన్॥ 16

గీ॥ రాజునందు మించు రక్షణంబందును
బేరములును గృషియుఁ బెంపు మీఱు
వానిఁ జెఱచు నపుడె మానవలోకంబు
బ్రతికి బ్రతుకకుండుపగిది నుండు॥ 17

కం॥ మానవపతి లోకమునకు
వానవలెం బ్రాపు దాపు వాన యుడిగినన్
దా నొకగతి మను లోకము
మానవపతిఁ గూడదేని మల్లట గుడుచున్॥ 18

కం॥ రాజు ప్రజను రక్షించును
రాజును బ్రజ ప్రబలఁజేయు రాజు ప్రబలినన్
రాజిల్లు సిరులు గావున
బూజను లెవ్వేళ రాజుఁ బూజింపఁ దగున్॥ 19

కం॥ నీతిగతిన్ వర్తించిన
భూతలపతి ధర్మకామములు నర్థము దా
నేరటిఁ జెందుం బ్రజతో
నాతెఱఁ గెడలినను బ్రజయు నతఁడు నొగులరే॥ 20

కం॥ నహుషుఁ డధోగతిఁ బడియెన్
మహితంబగు ధర్మ మెడలి మహి జనకుఁడు దా
బహుతరసంపదఁ జెందఁడె
బహుకాలము మున్ను ధర్మపథనిశ్చలుఁడై॥ 21

ఎ॥ అట్లు గావున. 22

కం॥ ధర్మము ముందర నిడికొని
ధార్మికుఁడగు నృపతి యర్థతతిఁ జెందఁ దగున్
ధర్మమున వెలయు రాజ్యము
ధర్మమునకు నెందు సంపదయు ఫలము గదా॥ 23

రాజ్య స్వరూపము

గీ॥ రాజు మంత్రియు రాష్ట్రదుర్గములు కోశ
మును బలంబును జుట్టంబు ననఁగ నలరు
నంగములు గల్గ నదియె రాజ్యం బటంచ్రు
దలఁప నది సత్త్వబుద్ధిచేఁ దనరుచుండు॥ 24

కం॥ అనిశము నుత్సాహంబునఁ
దనరుచు సత్త్వంబు చెంది తనబుద్ధిబలం
బున నీతి యెఱిఁగి రాజ్యం
బునకై యత్నంబు సేయఁబోలును బతికిన్॥ 25

కం॥ న్యాయమున ధనము గూడం
జేయుట యది రక్షణంబు సేయుట ప్రబలం
జేయుట సుపాత్రదానము
సేయుట యన నాల్గు గతుల క్షితిపతిసదకల్॥ 26

నయ ప్రకారము

సీ॥ నయము విక్రమము నున్నతిఁ జెంది యుత్సాహి
యై సిరిఁ జెందుట కడరవలయు
నా నయమును వినయమె మూలముగ నుండు
నా వినయమె యింద్రియములవిజయ

మఱి శాస్త్రనిశ్చయుఁ బొందినఁ జేకూరు
నా శాస్త్రనిశ్చయం బందెనేని
శాస్త్రార్థసిద్ధులు సంభవింపఁగఁ జేయు
నందుచే సంపదఁ జెందు నెందు

గీ॥ వినయ మందినఁ బ్రజలచే వినుతిఁ గాంచు
వినయమే సుగుణంబుల వెలయఁ జేయుఁ
గావున వినయ మెప్పుడు గలుగ వలయు
నీతిమార్గం బెఱింగిన నృపవరునకు॥ 27

సీ॥ శాస్త్రంబు ధృతియుఁ బ్రజ్ఞయును సామర్థ్యంబుఁ
బ్రతిభ మాటలనేర్పుఁ బ్రౌఢిమంబు
ధారణాశక్తి యుత్సాహంబుఁ గడు గట్టి
తనము నాపదలకుఁ దాళికొనుట
పావనత్వంబుఁ బ్రభావంబు మైత్రియు
నీగి సత్యంబు మే లెఱుఁగుటయును
శమము సత్కులమును దమము శీలంబును
వినయంబు నయమును విక్రమంబు

గీ॥ నాదిగాఁ గల సుగుణంబు లధికసంప
దలకుఁ గారణములు గాన ధరణినాథుఁ
డిట్టి సద్గుణగణముల నెనయ వలయు
దనమనంబున సిరిఁ జెందఁ దలఁచెనేని॥ 28

## వినయ ప్రకారము

గీ॥ మునుపుఁ దా వినయముఁ జెంది వెనుక వినయ
పడలఁగాఁ జేయవలయును నరవరుండు
దనప్రధానులఁ దనబంట్లఁ దనదుసుతులఁ
దనప్రజల నెందుఁ గ్రమముతో జనులు పొగడ॥ 29

కం॥ అనురక్తులైన మంత్రులఁ
దనరి ప్రజ నమ్మనుపఁజాలి తనమది శిక్షిం
చినయట్టి రాజవర్యుఁడు
ఘనమగు సిరి ననుభవింపఁగా నేర్చు నిలన్॥ 30

## ఇంద్రియ జయప్రకారము

గీ॥ అరుల నొంపుచు విషయంపుటడవిలోన
బరువులెత్తెడి నింద్రియభద్రదంతి
జ్ఞాన మనుపేరఁ దగు సంకుశంబుచేత
దనకుఁ గైవసముగఁ జేసికొనఁగవలయు॥ 31

వ॥ అది యెట్లన్నను జీవాత్మప్రయత్నంబువలన స్రక్చందన వనితా విషయంబులనుం జెందెడికొఱకు మనంబుతోఁ గూడఁ గూడుచు నుండు, దన్మనంబును భోగ్యవస్తువుల మీఁది లోభంబునఁ జక్షురాదీంద్రియంబులను జెంది వానిం బ్రేరింపుచు నుండు, నయ్యింద్రియంబులు నయ్యర్థంబులం గ్రహించుచు నుండు, నా జీవాత్మతోడం గూడినప్పుడు మనంబువలననే ఝట్టి ప్రవర్తన సంభవింపుచు నుండు, విజ్ఞానంబును హృదయంబును జిత్తంబును బుద్ధియును మనఃపర్యాయంబు లనం బరగుచుండు, నిట్టి జీవాత్మ గలుగుటకు ధర్మాధర్మంబులు నిచ్ఛా ద్వేషంబులు సుఖదుఃఖంబులుం బ్రయత్నజ్ఞాన సంస్కారంబు లనునట్టి తొమ్మిది గుణంబులు గుఱుతు లగుచు నుండు, నయ్యింద్రియంబులకు నర్థంబులతోడి సంబంధంబు గలిగియు నొక్కమాటున సజ్ఞానంబులు సంభవించకుండుట యెద్ది యదియ యణుమాత్రం బగు మనంబు గలదని తెలుపుటకు గుఱు తగుచుండు వెండియు. 32

కం॥ ఎఱుఁగఁబడు నర్థములపై
గుఱియై తనఁ బొదముసట్టి కోరిక లెల్లన్
మెఱసిన మనంబుక్రియలని
నెఱవుగఁ దెలియంగ వలయు నేర్పరు లెంచన్॥ 33

## ఇంద్రియేంద్రియార్థ స్వరూపము

సీ॥ చెవి చర్మ మక్షులు జిహ్వయు ముక్కును
నను నివి బుద్ధీంద్రియంబు లైదు
శబ్దంబు మఱియు స్పర్శంబు రూపంబు ర
సము గంధ మనెడి విషయము లైదు
పాణి పాయువు గుహ్యపాదంబులును వాక్కు
నివి యైన దలఁపఁ గర్మేంద్రియంబు
లాదాన ముత్సర్గ మానందమును గతి
యాలాపమును వీని కైదు క్రియలు

గీ॥ దగు మనసు నాత్మ రెండు నంతఃకరణము
లగుచు నివి యప్రయత్నంబు నంది కూడ
గ్గలుగు నీ రెంటివలన సంకల్ప మెప్పు
డిట్టి మార్గంబు నరవరుం డెఱుఁగ వలయు॥ 34

గీ॥ తనువు బుద్ధీంద్రియంబు లర్థంబు లెందు
బాహ్యకరణంబు లనఁగ నేర్పడి తనరుచు
నవియు గలుగుట దెలియంగ నగును గోర్కె
సరణిచే నిశ్చయజ్ఞానసరణిచేత॥ 35

కం॥ ఇల బాహ్యాంతఃకరణం
బులు మెలఁగుచు నుండు యత్నములు ముందరగాఁ
గల యత్నము లుడుగుటచే
గలుగుఁ గద మనోజయమ్ము గలవారలకున్॥ 36

గీ॥ ఇట్టి లింద్రియజయముచే నెపుడు మనసు
నాత్మయం దొనఁగూర్చుచు నాత్మహితము
నేర్పుతోఁ జేసికొనఁదగు నీతి, దుష్ట
నీతి నెఱుఁగుచు ధరణిలో నృపవరుండు॥ 37

## ఇంద్రియ నిగ్రహము లేనివానికి ఫలము

కం॥ లీలఁ దనమనసుఁ గెలువం
గా లేని మహీవిభుండు గడు శౌర్యముచే
వేలావలయితధరణీ
పాలుర నేరీతి గెలుచుఁ బ్రాభవ మెసఁగన్॥ 38

కం॥ హరియింపుచుఁ జేతలతుద
విరసములై యుండునట్టి విషయంబులచే
నరపతి బోధితుఁడై తాఁ
గరికరణిం గట్టుపడుచు గాసిం బడదే॥ 39

కం॥ వినుటయుఁ గనుటయు వాసనఁ
గొనుటయుఁ జవిఁగొనుట యంటికొనుటయు నీమై
దును దా మొకటొకటియ ప్రా
ణిని జెఱుపఁగఁ జాలు ధారుణీస్థలియందున్॥ 40

వ॥ అది యెట్లన్నను. 41

సీ॥ కసవులు దిని శుద్ధి గని దవ్వుగా దాఁటు
లేళ్ళు ఘంటలమ్రోఁతవల్లఁ జెరుట
తరువులఁ బెకలించు గిరివంటి కరి పెంటి
ముట్టుచే మ్రోఁకునఁ గట్టుపడుట
దీప్తమై కనుపట్టు దీపంబుఁ గనువేడ్క
మిడుతలు దానిపైఁ బడి మడియుట
కనరాకఁ గడు లోఁతుఁగల నీట నుండు మ
త్స్యంబు గాలపుబెరచవిఁ బొలియుట
గీ॥ మదముఁ గ్రోలంగఁబోయి బెట్టిదము లగుచు
నదరు గజముల చెవులతాఁకుడులచేతఁ

రేఁటిదాఁటులు నొగుబుటల్ దెలిసి నరుఁడు
విషయములమీఁద నాసక్తి విడువ వలయు॥ 42

గీ॥ విషసమములైన విషయముల్ వేలువేల
నొనరిచి యొకటి చెఱుపఁగా నోపు మనుజుఁ
డైదు విషయంబులను జెందునట్టి మనుజుఁ
డెంచి చూడంగ నెటుల జయించి యుండు॥ 43

వ॥ ఇట్లయియుండియును వెండియు. 44

శా॥ చాలం గాంక్షలు మాని భూవిభుఁడు నిచ్చల్ సౌఖ్యమందం దగున్
లీలన్ వేళనె భోగ్యవస్తువులచే లేకుండినం గామినీ
జాలంబున్ సరసత్వమున్ విభవమున్ సౌందర్యమున్ శత్రుభూ
పాలోత్తంసులఁ ద్రుంచుటల్ సిరులు సంపాదించుటల్ వ్యర్థముల్॥

గీ॥ ధర్మమున నర్థ మొనరు నర్థమునఁ గామ
మలరుఁ గామంబుచేత సౌఖ్యంబు గలుగు
నట్టి ధర్మంబు నర్థంబు నడఁచి విభుఁడు
కామ మొందుట మృతినొందఁ గడఁగి కొనుట॥ 46

## స్త్రీ విషయ కామమునందలి దోషము

ఉ॥ సంతస మావహింపఁగల చంద్రనిభాస్య యటన్న పేరు వి
న్నంతనె యెంతవానిహృదయంబు తరంగితమై కరంగఁగా
వింతవిలాసముం బొరయ ప్రేఁకపు గుబ్బలు మేలిచూపులుం
గుంతలముల్ జెలంగు నల కొమ్మలఁ జూచిన నేమి చెప్పఁగన్॥

చం॥ వలపుల సొంపు కెంపు జిగివన్నియ వాల్గడకన్నులం గనం
గలకల మంచు మించు మృదుగద్గదభాషలు, నేకతంపు చ
ర్యలు వెలలేని మెచ్చుల యొయారి తుటారి మిటారి యొప్పులుం
గల కలవాణి యేనరునిఁ గాఁకలఁ బెట్టదు గుట్టు ముట్టఁగన్॥ 48

కం॥ జడదారిమనసునై నన్
గడు రాగముఁ జెందఁ జేయుఁ గాంతామణి యే
యెడ సంజప్రొద్దు చందురుఁ
గడు రాగముఁ జెందఁ జేయుకరణిన్ ధరణిన్॥ 49

ఉ॥ ఎంతయు మందయానముల నెంచగ మించి ప్రసన్నలీలలన్
సంతస మందఁ జేయఁగల చంద్రనిభాస్య లదెట్టివేళ భే
దింతురు నేర్పుతోడ నతిధీరుల నైనఁ గ్రమంబుచేత నీ
రెంతయుఁ గొండలం బలె మహీస్థలియందుఁ దలంచి చూడఁగన్॥

గీ॥ మానమును గ్రోధలోభముల్ మదగుణంబు
కామమును హర్ష మనుచుండఁ గలిగినట్టి
వైరిషడ్వర్గ మడఁపగా వలయు రాజు
వీని విడిచిన సౌఖ్యంబు వెలయుఁ గాన॥ 51

సీ॥ ధరఁ గోరికలవల్ల దండాఖ్యుఁ డనురాజు
మెఱయఁ గిన్కను జనమేజయుండు
నధికలోభంబున నల పురూరవుఁడును
వాతాపి హర్షంబు వదలకుండి
మానంబువలన దశాననదైత్యుండు
దంభోద్భవుండు మదంబువలనఁ
జెడుటయు మఱి వీని విడుచుటవలన, నా
భాగమహీపతి పరశురాముఁ

గీ॥ డంబరీషాదు లిల నేలినట్టిక్రమము
తెఱఁగి నేర్పరియగు ధారుణీశ్వరుండు
శత్రుషడ్వర్గ మడఁచిన సంతతంబు
జనులు వినుతింప నేలు నీ జగతి వెల్ల॥ 52

## విద్యావృద్ధ సంయోగము

కం॥ ధర సుజనసమ్మతంబగు
చరితంబున ధర్మ మర్థసంగతిన్ స
ద్గురునాశ్రయించి విద్యల
నిరవుగఁ బతి చదువఁ దగు జితేంద్రియుఁ డగుచున్॥ 53

ఉ॥ విద్యలు చెందగా వలసి వేడుకతో గురునాశ్రయించుటన్
విద్యలు చెందు టెల్ల సరవిన్ వినయంబును బెంచుఁ బూన్కిమై
విద్యలఁ జెంది సద్వినయవృత్తిఁ జరించుట యల్ల ప్రభా
వోద్యతలీల నాపదల నొందక వర్ధిలు నందుకై ధరన్॥ 54

కం॥ జనపతి యోగతిఁ బెద్దలఁ
గని మని సేవింప సుజనగణసమ్మతుఁడై
దనరుం గుజనులు ప్రేరే
చినయెడ నేకార్యములను జెందక యుండున్॥ 55

కం॥ సతతంబుఁ గళలఁ జెందిన
క్షితిపతి యభివృద్ధిఁ జెంది చెలఁగుచు నుండున్
సతతంబుఁ గళలఁ జెందుచు
సితపక్షమునందుఁ జెలఁగు సితకరుమాడ్కిన్॥ 56

వ॥ అట్లు గావున. 57

కం॥ గురుఁ గొలువ వలయు విద్యా
గరిమను కులగురువువల్లఁ గలిగినవిద్యల్
ధర ధనము నయము దానం
బరమతములు దెలియు నందు ఫలసిద్ధి యగున్॥ 58

చం॥ జగమునకంతె వేతె యయి చాల స్వభావముచేత నుద్ధతిన్
దగు ధరణీపతిత్వము సదా వినయంబునఁ గూడఁ జేయఁగా

నగుఁ గడు బల్మినైన వినయంబునుమీ నయసిద్ధి యందుఁ దా
మిగులఁ బ్రధానమై వెలసి మించు వహించు నుదంచితస్థితిన్॥

ఉ॥ ఈగతి నీతిరీతిఁ దగి యెల్లపురుల్ వినయంబుతోఁ గడున్
ధీగరిమం జెలంగు జగతీపతి దా నరదేవసేవితం
బై గణనీయ మున్నతమునై తగు శ్రీయుతమౌ పదంబు సు
ద్యోగము మించఁగాంచును మహోన్నతమేరుశిఖాగ్రముం బలెన్॥

గీ॥ అధికుఁడైన వినయ మందకుండినఁ దన
పగఱచేతఁ జిక్కువడుచు నుండు
నల్పుఁడైన వినయ మందియుండినఁ దన
పగఱఁ గడిమి చిక్కుపఱిచి గెలుచు॥ 61

చం॥ జనులకుఁ గొల్వఁగాఁ దగును జాలఁగ రాజు వినీతుఁడైనచో
వినయమె భూషణంబు పృథివీపతికిన్ వినయంబుఁ జెంది మె
ల్లని కరచర్య దానము విలాసము గల్గిన భద్రమూర్తియై
తనరు గజేంద్రుచందమునఁ దాఁ జెలువొందు నరేంద్రుఁ డున్నతిన్॥

ఉ॥ నీతియు విద్య గల్గు ధరణీపతికిన్ వినయంబు భూషణం
బై తగు నందువల్లఁ బ్రజ లందరు వేరుదు రందుచే రిపుల్
భీతిలి కొల్వఁ జొత్తు రరిభీకరుఁడై తగనేని సర్వధా
త్రీతల మేలు నేలుటలఁ దేజము సంపద కీర్తి చెల్వగున్ ॥ 63

శా॥ శ్రీమద్రామకృపాకటాక్షకలితశ్రీయుక్త యుక్తక్రియో
ద్దామాచారవిశేష శేషవిలసద్భాషాసుధాధార ధా
రామంజుక్రమ ఘోటికా ఖురపుట ప్రక్షుణ్ణ విద్వేష ప
ద్మాక్షీనాయకలోక శోకవినుతాంభోజాప్త వంశాగ్రణీ॥ 64

కం॥ శ్రీ చంచద్భట్టరు చి
క్కాచార్య వరార్య శిష్య యతులిత శౌర్య
ప్రాచుర్యధుర్య గుణర
త్నాచల జయలలిత ధైర్య నయవినయ నిధీ॥ 65

పంచచామరము

ధరా ధరాధిరాజ రమ్యధైర్య వీర్య శౌర్య భా
సురాసురాగ నాగ పూర్ణ సోమ ధామ కీర్తిమే
దురాదురాసదోగ్రజన్య ధూతభీతశత్రుభూ
వరావరాంగ మంజువాక్య వైఖరీ ధురంధరా॥ 66

గద్యము :— ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాదలబ్ధ సారసారస్వత భారద్వాజస గోత్ర చిక్కరాజ యెత్తినామాత్య పుత్ర సుకవిజన విధేయ శ్రీరామకృష్ణ భక్తివైభవ భాగధేయ వేంకట నామధేయ ప్రణీతంబైన కామందక నీతి శాస్త్రంబను మహాప్రబంధంబునందు రాజప్రభావంబును, నయవినయ మనోజయ ప్రకారంబును విద్యావృద్ధసంయోగ ప్రచారంబును నన్నది ప్రథమాశ్వాసము.

# ఆంధ్ర కామందకము

## ద్వితీయాశ్వాసము

కం॥ శ్రీరామచంద్రచరణాం
భోరుహసేవాధురీణ బుధవినుతసుధా
ధారామరాళకీర్తివి
హారా కొండ్రాజువేంకటాద్రినరేంద్రా ॥ 1

వ॥ అవధరింపుము. 2

### విద్యావిభాగము.

గీ॥ నృపతి తెలియంగవలయు నాన్వీక్షకియును
త్రయియు వార్తయు మఱియును దండనీతి
యేని ఆదివినవారిచే నీనిక్రియల
నలరువారలచే వినయంబుఁ జెంది ॥ 3

వ॥ అది యెట్లన్నను నీనాల్గువిద్యలచే సకలమగు జగంబు విలువు టకుం గారణం బగుచు నుండు నెందియు నాన్వీక్షకి త్రయీవిద్య యందలిభేదం బగుటచేసి త్రయీవార్తాదండనీతు లివి మూఁడు విద్యలే యని మనుమతంబువారు పల్కుచుండుదురు. లోకం బర్థప్రధానంబు గావున వార్తయు దండనీతి యను నివి రెండు విద్యలే యని గురుమతంబువారలు పల్కుచుండుదురు. సర్వ విద్యారంభంబులు దండనీతియందు నుండుం గనుక దండనీతి యొకటియ యని శుక్రమతంబువారు పల్కుదురు. వేఱువేఱ

వీనికిఁ బ్రయోజనంబులు గలుగుటంజేసి యాన్వీక్షికీత్రయీవార్తా దండనీతు లనం గలుగు నాలుగువిద్యలు ననునది యీ కామందుక మతంబునకు సమ్మతంబు. 4

సీ॥ ఆన్వీక్షకీవిద్యయం దెఱుంగఁగఁ దగు
నాత్మస్వరూప మాద్యంతముగను
ధర్మస్వరూపం బధర్మస్వరూపంబు
నల త్రయీవిద్యయం దమరుచుండు
నర్థంబుతెఱఁగు దురర్థంబుతెఱఁగును
వార్తచేఁ దెలియంగవలయు నెపుడు
మఱి దండనీతియం దెఱుఁగంగవలయును
నీతివిద్యలును దుర్నీతివిధము
గీ॥ దండనీతిని బాయుచోఁ దక్కినట్టి
విద్య లవి మూఁడు మంచివై వెలసియుండి
యైన విఫలంబులగు లేనియటుల దండ
నీతి నొందిన విభున కిన్నియు ఫలించు॥ 5

కం॥ జనవిభుఁడు దండనీతిఁ
దనరినఁ బద నెఱుఁగువారు దక్కినవా రె
ల్లను జదువుచుంద్రు విద్యల
ననిశం బాసక్తి మించ నంచితమతులై॥ 6

## వర్ణాశ్రమ వ్యవస్థ

గీ॥ ధరణి వర్ణాశ్రమముల కాధారమైన
యట్టివిద్యల రక్షించునట్టి యధిపుఁ
డఖిలవర్ణాశ్రమములవా రాచరించు
పుణ్య మాఱవపాలు దాఁ బొరయు నంద్రు॥ 7

సీ॥ ఇల సుఖదుఃఖంబు లెఱిఁగించుకతమున
నాన్వీక్షకీవిద్య యాత్మవిద్య
యగు దానిచేఁ దత్త్వ మరసినవాఁ డెందు
దుఃఖంబు సుఖమును దొలఁగఁ ద్రోయు
నల ఋగ్యజుస్సామములు త్రయీవిద్యయా
ననువుగా నెఱుకతో నందు మెలఁగు
నతఁ డిహపరములనందును మఱియును
న్యాయమీమాంసలు నంగములును

గీ॥ ధర్మశాస్త్రపురాణవేదములు నెపుడు
ధరణిలోపలఁ ద్రయి యనఁ బరగు వార్త
(*నాఁ దనరుచుండుఁ బశుపాలనంబు గృషియుఁ
బణ్యమును వీనిచే లోకపాలనమగు॥) 8

సీ॥ (*ఈవృత్తులను లోక మెల్ల వర్తించుట
వార్త జీవన మన వరలుచుండు)
ఆశిక్షణముఁ జేయ నధిపతి దండనా
మము నొందు నతనిసన్మార్గమునను
బోధించునది నీతి పొందుగా నిందుచే
నీతిశాస్త్రము దండనీతి యయ్యె
నాదండనీతిచే నఖిలలోకోపకా
రములైన విద్యలరక్షణంబు

గీ॥ నాత్మరక్షణమును జేయనగును విభున
కటులఁ బరిపాలనము సేయునట్టిరాజు
రా జనఁగ మించి సకలధరాతలంబు
నేలుఁ బ్రజ మెచ్చ విఖ్యాతలీలతోడ॥ 9

* ( ...........) * (..................... .. )

గీ॥ ఎందుచేతను బురుషార్థ మెఱుఁగఁబడు వి
వేకులకు నందు కలరును విద్యపేరు
విద్య యను శబ్దమును బ్రభవింపఁజేసి
యమరు విద ధాతు వదియు జ్ఞానార్థకంబు ॥ 10

సీ॥ యజనంబు దాన మధ్యయనంబు నివి విప్రు
లకు రాజులకు వైశ్యులకు సమములు
సత్ప్రతిగ్రహము యాజనము నధ్యాపనం
బును విప్రులకె ధర్మములు దలంప
శస్త్రజీవనముఁ బ్రజారక్షణంబును
క్షత్రియధర్మముల్ ధాత్రిలోనఁ
బణ్యంబుఁ గృషియును బశుపాలనంబు ని
మ్మహిని వైశ్యులకు ధర్మం బటంద్రు

గీ॥ క్రమముతోడుత నిట్టి వర్ణముల సేవ
సేయుటయు శూద్రధర్మ మీ సేవ కారు
చారణుల్ సేయు పనులును జగతిలోన
ననిశముగా వీరి కెల్ల జీవనము లంద్రు ॥ 11

సీ॥ గురునింట నుండుట గురుఁ గొల్చుటయు హోమ
ములు సేయుటయు వ్రతములు సలుపుట
చదువుట ముప్పొద్దుఁ జన్నీళ్ళ మునుఁగుట
భిక్ష యెత్తుట ప్రాణభీతియందు
గురుఁ బాయకుండుట గురువు లేకుండిన
గురుసుతుం దనతోడఁ గూడిచదువు
వాని నల్లనఁ గూడి వర్తించుటయు బ్రహ్మ
చారిధర్మంబులు చదువవచ్చు

గీ॥ దనుక దండంబు ముంజియుఁ దాల్చి జడల
నంటి యైనను మతి ముండుఁ దగుచు నుండి
యైనఁ దగి బ్రహ్మచారి దా నాశ్రమాంత
రంబు దనయిచ్చఁ జెందు నర్హం బటంద్రు ॥ 12

సీ॥ అగ్నులఁ బూజించి యతిథుల నర్చించి
దేవతలకుఁ బితృదేవతలకుఁ
గ్రమమున నారాధనములఁ జాల నొనర్చి
యిరుప్రొద్దు దానమ్ము లెపుడు చేసి
ధర్మశాస్త్రముల వేదముల యర్థంబుల
సంతతంబును వేడ్కఁ జదివి తెలిసి
తమతమయర్థముల్ తప్పక జీవనం
బులు చేసికొనుచు దీనులను బ్రోచి

గీ॥ సత్యమున మించి నిజకులసతులఁ బర్వ
వర్జమైయుండఁ గూడి సద్వర్తనమున
మెలఁగనేర్చుట యాదిగాఁ గలుగునిదియ
మహి గృహస్థుల కెల్ల ధర్మం బటంద్రు ॥ 13

సీ॥ జడలు దాల్చుటయును బుడమిఁ బరుండుట
మూఁడువేళల నీళ్ళ మునుఁగు టెప్పు
డజినముల్ గట్టుట యగ్నులఁ గొల్చుట
యతిథిజనంబుల నరయు చెందు
నడవుల నుండుట యలకందమూలముల్
నివ్వరికూళ్ళను నీళ్ళఁ బండ్లు
జీవనంబులు గాఁగఁ జేసి వర్తించుట
తేతేలపూజలు సేయుటయును

గీ॥ బ్రహ్మచర్యంబు విడువక పరగు తెంచి
యొరులు దానంబు లిచ్చిన నొల్లకుంట
మదిని బ్రహ్మానుసంధాన మహిమఁ గనుట
ధరణి వనవాసులకు నెల్ల ధర్మ మండ్రు ॥ 14

సీ॥ అనిశంబు సకలమైనట్టి యుద్యోగముల్
విడుచుట భిక్షంబుఁ గుడుచుటయును
చెట్లక్రిందట నునికి చేయుట ద్రోహంబుఁ
దొరరక సకలజంతువుల సమత
గనుట యెద్దియుఁ బుచ్చుకొనకయుండుట ప్రియం
బును నప్రియంబుఁ గైకొనకుడుగుట
పలుకుల నియమంబుఁ గఱుగుట సుఖదుఃఖ
ముల వికారములేక మెలఁగుటయును

గీ॥ ధారణాధ్యానములు బ్రహ్మచారి యగుట
యెందు బాహ్యాంతరశుచిత్వ మందుటయును
భావశుద్ధియు నింద్రియప్రకరజయము
నాది యైనవి ధర్మముల్ యతుల కెందు ॥ 15

గీ॥ హింస మానుటయును నిర్జితేంద్రియత్వ
మొప్పుఁ గరుణయు నిజమాడునేర్పు శుచిత
సకలవర్ణాశ్రమములవారికిని గల్గి
యుండఁగాఁదగు ధారుణీమండలమున ॥ 16

సీ॥ వర్ణాశ్రమంబులవారికి ధర్మముల్
స్వర్గంబు మోక్షంబు సమకొనంగఁ
జేయు నీధర్మంబు లేయెడ లేకున్న
సంకరంబందు నీజగతియందు

ధారుణీవిభుఁ డిట్టిధర్మంబు లెల్లను
నడపింపగాఁ గర్త న్యాయలీల
నతఁడు లేకుండిన నడఁగును ధర్మంబు,
ధర్మంబు లేకున్న ధరణి చెడును

గీ॥ సకలవర్ణాశ్రమంబులజాడ లెఱిఁగి
వానిధర్మంబు లెల్లను వరుస నాచ
రించఁగాఁజేసి వాని రక్షించునట్టి
ఘనున కిహమును బరమును గలుగు నెందు॥ 17

కం॥ ఈలీలను ధర్మంబులు
పాలించినయట్టిరాజు ప్రబలుచు నుండుఁ
మేలుగ నటుగావున భూ
పాలుఁడు దగునాజ్ఞచేతఁ బ్రజ నేలఁదగుఁ॥ 18

దండమాహాత్మ్యము

ఆ॥ అధికదండనమున నళికిపోదురు ప్రజ
లల్పదండనమున నళుక రెందు
నిటులుగాకయుండ నిలనేలుపతి యుక్త
దండనంబె కలిగియుండవలయు॥ 19

కం॥ జనపతి తగుదండనమున
ననిశము ధర్మంబు కామ మర్థము చెందుఁ
ఘనమైన దండనముచే
మునుగోపము రాదె యడవిమునులకునైనఁ॥ 20

చం॥ కడు భయ మందఁజేయక జగంబును శాస్త్రము మెచ్చ నాజ్ఞయె
క్కుడు సిరిఁగోరి సేయఁదగు క్రూరతమై భయ మిచ్చు నాజ్ఞచేఁ
దొడరుచునుండు దోషములు దోషమె కల్గినయేని యెయ్యెడఁ
బొడమును హాని యట్లగుట బ్రోవఁదగుం దగునాజ్ఞచేఁ బ్రజఁ

ఉ॥ ఒక్కఁ ధనమ్ముకై సోదరి యొక్కరుఁ దొక్కరి నాక్రమించుటన్
మిక్కిలి భిన్నమార్గమున మించిన యీ జగమందు నాజ్ఞయే
చక్కని లేక యుండునెడఁ జాలగ హింసలు పుట్టి పెద్దమీ
లొక్కటఁ జిన్నమీలఁ దినునోజలు రాజిలుచుండు మెండుగన్॥

గీ॥ కామలోభాదికంబులచేఁ గైకొనంగఁ
బడుచు నరకంబులోపలఁ బడి మునుఁగుచు
నుండు లోకంబులను నీతియుక్తివిభుఁడు
నిలుపు దండంబుచేతనే నేర్పు మెఱసి॥ 23

చం॥ అరయ స్వభావలీల విషయంబుల కెందు నధీనమై పర
స్వరవనితాధనంబులకు బారలు సాఁపుచు నుండునట్టి యీ
ధరణి జనంబు మట్టుపడి దండభయంబున మంచివారిచే
నిరతము సన్నుతిం గనుచు నిర్మలమార్గముఁ జెందుఁ బొందుగన్

ఉ॥ జంటల యాసలం బరవశంబగు లోకమునందు మంచివాఁ
డుంట విచిత్ర మాజ్ఞఁ దగియుండు కతంబున యుక్తవర్తనన్
నెంటరు లోకమాజ్ఞలనె నిక్కమెకాఁ గులకాంతయుం బతిం
గుంటిని గొంటునుం దెవులుకొంటును బేదను బాయకుండుటల్॥

శా॥ ఈచందంబు లెఱింగి శాస్త్రగతి మున్నెంతే విచారింపుచున్
నీచత్వంబులు మానుచున్ నియతుఁడై నిల్పొంది దండంబుచే
నేచక్రేశుఁడు భూప్రజన్మెలఁపుఁ దానెవ్వేళ నాభూపతిన్
వే చెందున్ సిరులబ్ధిలోమగుద కందేనిల్పు నేర్లుంబలెన్॥ 26

దీనజన రక్షణము — సజ్జన లక్షణము

కం॥ అల సమవర్తియనగ నా
జ్ఞలు సేయుచు ధర్మమార్గచతురుం డగుచున్
నలువవిధంబున భూజన
ముల రక్షింపంగవలయు భూపతి యెందున్॥ 27

కం॥ దీనజన రక్షణంబును
దానగుణంబును శమంబు దయయును సత్యం
బూనిన ప్రియవాక్యంబుల్
మానితమైనట్టి సజ్జన వ్రతమెందున్॥ 28

కం॥ ఘనమగు దయతోడుత నా
తని యులమటఁ దనదిగాఁగ దలఁపుచుఁ గడుదీ
నుని రక్షింపఁగవలయున్
జనపతి దనుమెచ్చి యఖిలజనము నుతింపన్॥ 29

కం॥ అనిశము దుఃఖసముద్రం
బున మునిఁగెడు దీనజనుని బ్రోతురు దయ నే
జనములు వారలకంటెను
ఘనులగు సజ్జనులు లేరుగా భువనమునన్॥ 30

కం॥ మిగుల ననాథులు నార్తులు
నగుపేదల నూఱడించి యాదుకొనంగాఁ
దగు వారిమీఁద దయనిడి
జగతీపతి ధర్మమార్గ సంస్థాపకుఁడై॥ 31

గీ॥ సకల జంతువులను జంపకుండుట యొద్ది
యదియ పరమధర్మమంచుఁ బ్రాజ్ఞు
లిటులగానఁ బతి యహింసకుఁడై దీన
జనులఁ బ్రోవవలయు ననుదినంబు॥ 32

కం॥ తనసుఖమునకై యెవ్వం
డనదలఁ బీడించు నాతఁడాతని కోపం
బనుపేరిటి యనలముచేఁ
గనుగొనఁగాఁ గమలతున్నె కట్టియ పోలెన్॥ 33

కం॥ కించిత్సుఖమునకై లో
భించి దయంగుంచి మించి పెద్దలఁగడు మె
ప్పించునె మంచికులస్థుం
డెంచక యిది పాపమనక యిమ్మహిలోనన్ ॥ 34

కం॥ పూనినయట్టి మనోవ్యథ
చే నలఁగుచుఁగడుఁ దెవుళ్ళచేఁదలఁకుచు రే
పో నేఁడో చెడు మెయికిం
గానెవ్వఁడు దీనుఁ జెఱుపఁ గదఁగును ధాత్రిన్ ॥ 35

కం॥ ఆయాసార్జితధనముల
నాయెడ నొకక్షణము రమ్యమై యెవ్వేళన్
ఛాయామాత్రంబై తగు
కాయంబుల నీరుబుగ్గగతిఁ జూడఁదగున్ ॥ 36

కం॥ బలుగాలి దూది ప్రీలెడు
నలమేఘసమూహమట్టు లలరెడు విషయా
రులచేతఁ జిక్కుపడుదురె
పలనెఱుఁగు మహాత్ములైన వారలుధరలోన్ ॥ 37

కం॥ తొలఁకెడి జలములలోపలి
కలువలచెలికాని నీడగతి సకలప్రా
ణుల బ్రతుకు చంచలం బని
తలఁచి విభుఁడు మంచిపనులె తాఁ జేయఁదగున్ ॥ 38

కం॥ జగ మెండమావులకు సమ
మగు క్షణికంబగు నసారమగు నంచును రా
జగువాఁడు ధర్మసుఖములఁ
దిగులుటకై సుజనుపొందె తాఁ జేయఁదగున్ ॥ 39

కం॥ ఎన్నఁగ సుజనులు గొల్వఁగ
నున్నమహీపతులు మిగుల నొప్పుదు రిలలో
నున్నము చేసినమేడలు
పున్నమ వెన్నెలలచేతఁ బొలుపగు మాడ్కిన్ ॥ 40

గీ॥ సుజనజనులచేష్టితము భూప్రజకు మోద
మొసవు లీలను గలువల పొసగఁ బోదలు
సరసులును జంద్రకళలు వసంతవనము
సంతస మొనర్పలేవుగా సంతతంబు ॥ 41

దుర్జన సంగతి

కం॥ దోసంబనక తపింపం
గా సుజనులఁ జేయునట్టి ఖలసంగతి రా
జేసరణి నైనఁగానీ
వేసవి మరుభూమివోలె విడువన్ వలయున్ ॥ 42

కం॥ కులమును శీలము చదువును
గల సుజనులలోనఁ జొచ్చి ఖలుఁడేఁచును వి
చ్చలు హేతువు గలుగకె యిం
గల మెండినచెట్ల నేర్పుగతి నెచ్చోటన్ ॥ 43

ఉ॥ సారెకు వాగ్విషంబు వెదఁజల్లుచు వక్రగతిన్ మెలంగుచున్
గ్రూరత సాధుమంత్రములకున్ భయ మందక యెట్టివేళయం
దూరక చిట్టబుస్సుమను చుండెడు దుర్జనసర్పసంఘముల్ స
ద్ధరణి రెండునాలుకలు దాల్చి సమ్యోగముల్ ఫలింపుచున్

కం॥ బుసకొట్టుటచే నెగసిన
విసపుపొగ న్నల్లనైన వేణిమోములచే
గసరెడి పాముల పొందులె
పొసఁగున్ దుర్జనులతోడి పొందులవంటెన్ ॥ 45

ఉ॥ పిల్లికిఁగూడందిచ్చిన
గోళ్ళం జేఁజివ్వుకొనుచుఁ గూడుం దినుచు
న్నెల్లవిధంబుల సుజనుని
వల్లనె పోషణము గాంచి వానినె చెఱచున్ ॥ 46

కం॥ ఇలలో ధూర్తజనంబుల
పలుకులు ములుకులటు నొంచుఁ బరజనమర్మ
స్థలములఁ గదుఁ దీవ్రములై
బలువగలం జూపఁ జాలి భయదము లగుచున్ ॥ 47

చం॥ మనమున నెంతయుంగినుక మందటిలన్ సరిఁగోరి రేసి తా
రనిశము సజ్జనావళుల కంజలి పూనుదు రట్టు లంతకం
టెను గసుపట్టె నంజలి ఘటింపఁ దగున్ ధర దుర్జనాళికిన్
వినయగుణంబు మించగ వివేకులు లోకమునందుఁ బొంటుగన్॥

మధురవచో విచక్షణత్వము

కం॥ లోకమున కెల్ల మోదము
జోక యొనర్పంగ నోపు చుట్టలికంబున్
లౌకికమై తగు మాటయుఁ
గైకొనఁగా పలయు జగముఁ గదు గెల్చుటకై ॥ 49

కం॥ తేనెలు చిలికెడి పలుకులు
మానవపతి పలుకవలయు మహిజనమునెడన్
దానెంత యావిగలదొర
యైనన్ నిష్ఠురముఁ బల్క నది భయమందున్ ॥ 50

గీ॥ రొమ్ము మొత్తినపగిది జనమ్ము మిగుల
నెట్టిపలుకుల వెతపడు నట్టి పలుకు
పలుకఁగా రాదు కడుబుద్ధిఁగలుగు నృపతి
యధికమగు వెతచెందిన యప్పుడైన ॥ 51

కం॥ చుట్టలయెడఁ బగతులయెడ
గట్టిగఁ బ్రియ మాడవలయుఁ గడుఁ బ్రియములఁ గ
న్పట్టినదొర కేకలఁ దగి
నట్టి నెమలిలీల నేరి కాప్తుఁడు గాఁడే ॥ 52

కం॥ కేకుల కేకలు కోకిల
కాకలి రాచిలుక కులుకు కలికి పలుకులున్
జేకుఱఁ జేయవు ముద మీ
లోకమునకు సుజనుపల్కులుం బలె నెపుడున్ ॥ 53

కం॥ దయ విశ్వాసము మర్యా
దయు సుగుణాసక్తిఁ గలిగి ధన మీయఁదగున్
నయగతి ధర్మముకొఱకై
ప్రియభాషల నమృతరసము పెరుగుచు నుండున్ ॥ 54

గీ॥ ప్రజఁ దను నుతింప నధికసంపదల మించి
పలుకఁ దేనియ వెల్వారఁ బలుకుచుండ్రు
వెలఁగి సత్కార మెవ్వరు చేయుచుండ్రు
వారె నరులై చరించు దేవతలు భువిని ॥ 55

కం॥ పావనుఁడై యాస్తికుఁడై
దేవతలం గొలువవలయు దేవతలబలెన్
భూవిభుఁడు గురులఁ గొలుపఁ
గావలెఁ దనవలెనె మిత్రుఁ గనుగొనవలయున్ ॥ 56

కం॥ సురలను సత్కర్మముచే
గురులను మ్రొక్కుటలచేతఁ గువలయపతి స
త్పురుషుల సుచరిత్రముచేఁ
బరితుష్టులఁ జేయఁదగు శుభం బొదవుటకై ॥ 57

కం॥ మానినుల భటులఁ బ్రేమను
దానముచే బంధుమిత్రతతి బహుమానం
బూనుటచే దాక్షిణ్యము
చే నితరులఁ గైవసంబు సేయఁగ వలయున్ ॥ 58

మహాత్ముల ప్రవర్తనము

సీ॥ ఒకరికాంతల నెంద నొనరింపకుండుట
పెద్దలయెడ దయఁ బెట్టుటయును
నిజధర్మముల నెల్ల నిచ్చఁ బాలించుట
యందఱియెడఁ బ్రియ మాడుటయును
కలిమి యెంతగఁగల్గి గర్వించకుండుట
యొరుల సంపదలకు నుడుకమియును
బంధుజనంబులఁ బాయక యుండుట
తనవారితోడుత నెనసియుండు

గీ॥ టెనసి వారల మనసురా మనుచుటయును
బరులఁ బరితాపములు బుట్టఁ బలుకకుండు
టఖిలజనములు వినుతింప నలరుటయును
వసుధ నివియె మహాత్ముల వర్తనములు ॥ 59

చం॥ చెలిమి దలిర్ప నింటి కెదసేయని చుట్టము వచ్చెనన్న ద
వ్వుల కెదురేఁగి వేడుకఁ గవుంగిటఁ జేరిచి యాదరించి తాఁ
గలిగినకొద్ది నిచ్చి యధికంబగు ప్రాణమునందు వంచనన్
గలుగక యోర్పు గల్గి యుపకారమె చూపుట సాధుకృత్యమౌ ॥

ఉ॥ ఎల్లెడ ధర్మయుక్తులయి హెచ్చరికం దగ సంచరించు నా
తొల్లిటివారిమార్గములు ద్రోయని మంచిగృహస్థువెల్లవ
ర్తిల్లెడు నట్టి మార్గమిది దీన మెలంగెడు నట్టివారికిన్
మొల్లముగాఁగఁగల్గు నిహముం బరముం బరిపూర్ణకీర్తులున్ ॥ 61

ఉ॥ నిచ్చలు నిట్టిమార్గమున నిల్పినబుద్ధి దలిర్చు వానికిన్
నిచ్చలమైన శత్రువును నెయ్యపుఁ జుట్టముగాఁగఁ బొందుఁదా
నెచ్చట నిల్లుగావున మహీపతి మచ్చర మూర్చి యీజగం
బిచ్చ వశీకరింపఁదగు నింపగు సద్వినయంబు పెంపునన్ ॥ 62

ఉ॥ ఎక్కుడు గర్వమొందుపతి యెక్కడ భూప్రజ నెల్లఁగూర్చుటా
గెక్కడ యైన నింపు లెనయించెడి పల్కులఁ బల్కి ప్రాళ్ళచే
మిక్కిలి చుట్టిపట్టినను మీరక నిల్కడఁజెంది వారుఁ దా
నొక్కడనైననుం గడవకుండుచుఁ గైవసమౌదు రెంతయున్ ॥

వ॥ ఇది మధురవచనప్రకారం బింక సప్తాంగంబు లెఱింగించెద. 64

## సప్తాంగ పరిరక్షణము

గీ॥ రాజు మంత్రియు రాష్ట్రదుర్గములు కోశ
మును బలంబును జుట్టము లనఁగఁ దనరి
యొకటి కొక్కటి కుపకార మొనరఁ జేయు
నట్టి సప్తాంగమును రాజ్య మనఁగఁ దగును ॥ 65

కం॥ ఒక యంగము లేకుండిన
వికలంబై రాజ్యమెంధు వెలయదు గానన్
సకలాంగంబులు గలుగన్
బ్రకటింపుచుఁ బతి పరీక్షఁ బరికింపఁ దగున్ ॥ 66

కం॥ మును దా గుణసంగతుఁడై
జనపతి దరువాతఁ బూని సకలాంగములన్
ఘనముగఁ బరీక్ష సేయన్
జను ఘనమసుజేశులెల్ల సన్నుతిసేయన్ ॥ 67

కం॥ ఓజఁ దెలంగని వానికి
రాజత్వము బూని నిలుపరా దట్లగుటన్
రాజిత గుణగణములచే
రాజిలు నరవరుఁడు నొందు రాజత్వంబున్ ॥ 68

ఉ॥ చెందక చెంది నిల్కడలఁ దెందక యుండెడు రాజసంపదన్
నెందును సద్గుణావళులఁ దెందిన యట్టి మహీతలేశునన్
సందిసుమంతలేక తగి సన్నపు సున్నపు గారకట్టుచే
నందములౌ తటాకములయందు జలంబులు నిల్చుపై పడిన్॥ 69

వ॥ అందు రాజ గుణలక్షణము. 70

సీ॥ మేలెఱుంగుట కులశీలముల్ సత్యంబు
సత్త్వంబు ప్రాయ ముత్సాహగుణము
మొగమోటమును వేగమునఁ బనుల్ సేయుట
బుద్ధియుఁ దృఢభక్తి వృద్ధసేవ
మెఱి లోకువైన సామంతులు గల్గుట
ఘనులైన భటులచేఁ దనరుటయును
ధర్మంబు దానంబు ధర్మసహాయంబు
గలిగి ముందరి కార్యములు నెఱుఁగుట
ఆ॥ దనకుఁ దగిన కార్యమునఁ బ్రవర్తించుట
మోసపోవురీతి మొనయ కుండు
టాదియైన సద్గుణావళి గలరాజు
మిగులఁ బ్రజకుఁ జేరఁ దగినవాఁడు ॥ 71

సీ॥ బలిమి ప్రౌఢిమయును దలపును వాక్చాతు
రియు నాయకత్వ మింద్రియజయంబు
నాజ్ఞాధరుండయ్యు నలరుటయును వైరి
దగిలివచ్చిన నిల్వఁగలుగు టెందు

సలశిల్పమార్గముల్ దెలియుట దుష్టశి
క్షణము శత్రునివేశఁ గనెడి శక్తి
సంధివిగ్రహముల చందంబు లెఱుఁగుట
దేశకాలంబుల తెఱఁగు గనుట

గీ॥ గుప్తమంత్రుఁడగుట గూడఁబెట్టెడి నేర్పు
గలిగి వెచ్చపెట్టఁ గలుగుటయును
మఱియుఁ గ్రోధలోభమదములు చపలత
విడుచుట ధర భూమివిభుగుణములు ॥ 72

సీ॥ విన నిచ్చగించుట వినుట యర్థమును గ్ర
హించుటయు మఱి ధరించుటయును
నూహలచేత నపోహంబుచే నిశ్చ
యించుటయును దత్త్వ మెఱుఁగుటయును
బుద్ధిగుణంబులే పొలుపొందు మఱియును
దక్షతయును శీఘ్రతయును గినుక
శౌర్యము ననఁగ నుత్సాహలక్షణములే
యివి గల్గువాఁడె మహీవిభుండు

గీ॥ త్యాగమును సత్యమును శుచిత్వంబుననఁగ
నమరుచుండును మూఁడు మహాగుణంబు
లిట్టి మూఁడు గుణంబుల నెసఁగు నట్టి
జనపతిని దానె చెందును షడ్గుణములు ॥ 73

సీ॥ మఱియును బ్రమాన్పాటు మచ్చరంబును దుర్జ
నత్వంబుఁ బరపీడనంబు నీర్ష్య
కల్లలాడుటయును గరువంబు మానుట
ప్రియదర్శనంబు శక్తియుఁ గలుగుట

ఏనుతగాంభీర్యుఁడై వృద్ధోపసేవియై
యలరుట మంచిమాటలఁ బలుకుట
సరసత సద్గుణజాలంబుపై నను
రాగంబు గలుగుట రాజగుణము

గీ॥ లిట్లు తగు నాత్మసంపద నెసఁగి నీతి
సరణి నినుమంతయును మీఱి చనక లోక
చర్య లెల్లను గనుఁగొంచు జనులఁ దండ్రి
చాడ్పునను బ్రోచువాఁడెపో జనవిభుండు॥ 74

ఆ॥ ఎట్టి గుణము లంది యేనీతి నడచినఁ
బ్రజలు దన్ను జేరి భక్తిఁగొల్తు
రట్టి గుణము లంది యారీతి నడుపఁగా
వలయు రాజు భూమివలయమందు॥ 75

ఉ॥ ఎందును దుర్గుణుండగు మహీపతియైనను మంచిబంట్లఁ దాఁ
జెందిన సద్గుణుండగుచు శ్రీల వహించును గాక దుష్టులం
జెందిన రాజు పాములను జెందిన గందపు మ్రానుఁబోలెఁ దా
నిందితుఁడై జనంబులకు నిచ్చలుఁ జేరగరాక యుండఁడే॥ 76

కం॥ పరమపవిత్రులఁ గులజుల
సరసులఁ బ్రజ నెల్లఁగైవసముగా నిచ్చల్
ధర మెలఁగు క్రోధరహితులఁ
బరిజనములఁ జేయవలయుఁ బార్థివుఁ డెందున్॥ 77

వ॥ అందు

కం॥ చెడుగులగు గడుసుమంత్రుల
కడు సన్మార్గంబు లడుగఁగాఁ జేసి పతిం
దొడిఁబడఁ జెఱుతురు గనుకె
య్యెడ మంచిప్రధానుతోడ నెనయఁగ వలయున్॥ 78

కం॥ నిజముగ సిరిఁ జెందినచో
సుజనుల భుజియింపఁజేయఁ జొప్పడు పతికిన్
నిజముగ నటువలె సుజనులు
భుజియింపని సిరులు వ్యర్థములు ధరలోనన్॥ 79

కం॥ కులమును బావనతయు వడి
గలతనమును దండనీతి గడుఁ బనిఁగొను నె
ప్పులు ననురాగముఁ జదువును
గలవార లమాత్యజనులు గావలెఁ బతికిన్॥ 80

కం॥ తరుణులయెడ ధర్మమునెడ
నిరవగు నర్థమ్మునెడఁ బరీక్షితుఁడు సదా
పరిశుద్ధుఁ డనఁగఁ బరగున్
ధరణీపతి యట్టి మంత్రిఁ దానేలఁ దగున్॥ 81

సీ॥ కడు మహోత్సవవేళఁ బొడగను వేళలఁ
గనుపట్టి నిచ్చిన కాన్కయంద్రు
భూజనంబులచెంతఁ బొరసిన యదియెల్ల
బొరలడి యనుపేరఁ బరగుచుండు
పగిది రొక్కములోనఁ బట్టి భక్షించిన
*యది పట్టుబడియనఁ బరగుచుండు
నితరుల కార్యంబు లీడేర్చుటకు లోన
లాఁతుగాఁ బట్టిన లంచ మండ్రు

గీ॥ వీనిఁ బొరయని మంత్రిగా విభుఁడు తెన్న
యెఱిఁగి యుపధా విశారదు నరయవలయు
నట్టి మంత్రియుఁ బ్రజలకుఁ గొట్టుగాక
పతిహిత మొనర్చి యతనిచే బ్రతుకవలయు॥ 82

---

* యది.

సీ॥ మతియుఁ జెప్పినవెల్ల మఱవక చతురుఁడై
పనులయం దాసక్తిఁ బరగు, ఱెండు
నొఁగాము లెల్ల నూహాపోహ లొనరించి
యిది తప్పదని నిశ్చయించి కొనుట,
నిశ్చయించినవెల్ల నెమ్మది మఱవక
చెంగి మంత్రంబు రక్షించి కొనుట,
దేశకాలజ్ఞుఁడై తెలివితోడుతఁ గార్య
సిద్ధులఁ గ్రమ మొప్పఁ జెందుటయును
గీ॥ నృపతి మఱచినపని దానె యెచ్చరించి
మంచి మార్గంబుచేతఁ గావించనేర్చు
టాదిగాఁగల్గి యుండెడు నట్టి వెల్ల
ప్రాజ్ఞులగువార్ధు మంత్రి సంపద యటంద్రు ॥ 83

సీ॥ కులశీలబలములు గలిగి స్వదేశస్థుఁ
డై నృపతికి వశుఁడైన వాఁడు
కనుగల్గి కటుమాటకారియై ప్రోడయై
యుత్సాహియై యుక్తి నొనరువాఁడు
చపలత ప్రమాన్పటు జాఱఁజేసినవాఁడు
బదలికలకు నోర్చి పరగువాఁడు
పావనత్వంబుఁ బ్రభావంబు శౌచంబు
నిలుకడ సత్యంబు గలుగువాఁడు
గీ॥ సత్త్వమును మైత్రి ధారణాశక్తిఁ గలిగి
ప్రజ్ఞ యారోగ్యమును దృఢభక్తిఁగలిగి
శిల్పము లెఱింగి వైరముల్ సేసికొనని
వాఁ డమాత్యవరుండు గావలయుఁ బతికి ॥ 84

వ॥ మఱియును. 85

## పురోహిత గుణకథనము

ఆ॥ దండనీతియందుఁ ద్రయియందు మిగులంగ
నూహ గలుగ వలెఁ బురోహితునకు
నతఁ డథర్వవేదగతిచేత నెప్పుడు
శాంతి పౌష్టికములు సలుపవలయు ॥ 86

గీ॥ మఱి పురోహితులందును మంత్రులందు
శాస్త్రదృష్టియుఁ బనుల యెచ్చరికె లనఁగ
గలుగు నీరెండు గుణములు దెలియవలయు
నది యెఱుఁగువారితోఁగూడి యధిపవరుఁడు ॥ 87

సీ॥ స్వజనంబుచేఁ గులస్థానముల్ పనులందు
దృఢచిత్తుఁ డౌటయుఁ దెలియవలయు
జ్ఞానసంపదయు దక్షతయును బ్రతిభయు
నల యలంకృతులందుఁ దెలియవలయు
ధారణాశక్తి సత్యముఁ బ్రగల్భత కథా
యోగంబులను గనుఁగొనఁగవలయు
మైత్రి శౌచము భక్తి యాత్రితయము వ్యవ
హారంబులం బట్టి యరయవలయు

గీ॥ ధైర్య మనురాగయుక్తి కృత్యములయందు
నిలుకడయుఁ గ్లేశముల కోర్వఁ గలుగుటయును
గడు ప్రభావంబు నుత్సాహ గౌరవంబు
నాపదలవేళ మంత్రియం దరయవలయు ॥ 88

సీ॥ సత్యంబు బలమును సద్వర్తనంబును
దెవులు లేకుండుట దెలియవలయు
సహవాసులైనట్టి జనులచే మఱియును
శుభరూపుఁడగుటయు క్షుద్రుఁడగుట

వైరంబు లేకుండ వర్తింప నేర్పుట
వెఱపును జపలత విడుచుటయును
బ్రత్యక్షగతిచేత భావింపవలయును
గానుపించని గుణగణము లెల్ల
గీ॥ కార్యములచేత నెప్పుడుఁ గనఁగవలయు
నట్టి క్రియలకు ఫలముచే నరయవలయు
నిన్నిరీతుల లెస్స పరీక్ష చేసి
మనుపవలయును మంత్రుల మనుజవిభుఁడు ॥ 89

### మంత్రి పురోహితుల కార్య ప్రయోజనము

కం॥ నరపతి దుర్వర్తనమునఁ
జరియించిన మాన్పవలయు సచివజనంబుల్
నరపతియు సచివవాక్యము
గురువాక్యముపోలె నెన్నికొని నడవఁదగున్ ॥ 90

కం॥ జనపతి యెచ్చరి కెడలిన
మనుజులు గడుఁ జెడుదు రితఁడు మది నెచ్చరికన్
దనరిన మనుజులు బ్రతుకుదు
రినుచేఁ దామరలగుంపు లింపొందుగతిన్ ॥ 91

కం॥ అలరెడుమతి నుద్యోగము
గలిగిన యాయాయి కార్యకర్తలచే ని
చ్చలు రాజు దెలియునట్లుగఁ
దెలిపించుచు మంత్రి దాను దెలియఁగవలయున్ ॥ 92

కం॥ జనపతి యనీతి నడచిన
ననిశము వారించువారె యతనికి హితులౌ
జనులును గూరిమి బంధువు
లనుంగుఁజెలికాండ్రు గురువులై తగువారల్ ॥ 93

కం॥ దా మతి చదివిన రాజును
గామాంధుండగుచు నుండుఁ గడు నృపమహిమన్
గామాంధుఁడైన జనపతి
యేమిటఁ జెడుపనులు బూనఁ డీమహిలోనన్? ॥ 94

గీ॥ కామమున మదంబున నహంకారమహిమ
నంధుఁడై జాతి పడఁబోవునట్టి పతికి
చుట్టములు మంత్రులును జెప్పినట్టి నీతి
దండమై యుండు నెపుడుఁ గైదండ యగుచు ॥ 95

కం॥ జనపతి కామాతురుఁడై
గనుచుండియుఁ గానలేఁడు గావున నతనిన్
నెనరగు చుట్టపు వెజ్జులు
వినయాంజన మిడుచు మాన్పి వెలయింపఁ దగున్ ॥ 96

కం॥ మదయుతుఁడు దుర్నయుండై
పొదలెడు నృపుఁగొలుచు మంత్రి పొందపకీర్తుల్
చెదరని మదమునఁ బొదలెడి
మదమేనుఁగు దిద్దలేని మావంతుగతిన్ ॥ 97

## రాష్ట్ర సంపత్స్వరూపము

కం॥ భూమిగుణంబున రాష్ట్రము
దా మించును రాష్ట్ర మెంత దనరినయేనిన్
భూమిపతికి మంచిది యెం
తే మహి యటుగాన మంచిదియె కావలయున్ ॥ 98

సీ॥ కరపట్టణములపై గనులు ద్రవ్యంబులు
జలములు ధాన్యముల్ చాలఁ గలిగి
యావులకును మంచివై మనోహరములై
మేలైన యూళ్ళచే మించఁ గలిగి

వారణంబులఁ బొల్చు వనదేశములు గల్గి
 *పీళ్ళ త్రోవలచేత నేల త్రోవ
చే, నేటికాల్వలచే నొప్పు భూములు
 నరనాయకులకును సిరు లొసంగు
గీ॥ మొరములును తౌడు *కొడపలు ముచ్చులంట్లు
చెట్టు మిట్టలుఁ బుట్టలు వెట్టఁదనము
గుండ్లు ముండ్లును బాముల దండ్లు గల్గు
వసుధ యెవ్వేళ సంపద లొసఁగ లేదు ॥ 99

## గ్రామ లక్షణము

సీ॥ తనకును జీవనం బొనఁగూర్చి శత్రు బా
 ధల కోర్చి భూగుణంబులఁ దనర్చి
జలము లూరెడిచోట్లు గలిగి గట్లకు నుక్కు
 పట్టులై కోమట్లు బనులవారు
గాఁపు లుద్యోగముల్ గాంచి దున్నెడువారు
 గడుఁ గల్గి యనురాగ గరిమఁ జెలఁగి
పశు సంతతులుగల్గి బహుదేశ జనులచే
 నాకీర్ణమగుచు ధనాఢ్యమగుచు
గీ॥ అరయ ధార్మికోపేతమై వ్యసని మూర్ఖ
నాయకుఁడు గల్గు దేశంబు నరవరుండు
బహుళయత్నంబునను వృద్ధిపఱచి ప్రోవ
వలయుఁ బతియందు సంపదల్ వెలయుఁగాన ॥ 100

## కోట లక్షణము

సీ॥ చెలువమై విరివియౌ సీమ చాలఁగఁ గల్గి
 చెఱకు రాజనములచేలు గల్గి
కలువలు దామరల్ గల యగడ్తలు గల్గి
 వనములు గొండలు గనులు గల్గి

* కరపులు.

కోటలు నున్నతగోపురంబులు గల్గి
మేడల వాడల మించుగల్గి
కపురంబు గస్తూరి గల్గు పేటలు గల్గి
కరితురగాదు లగ్గలము గల్గి
గీ॥ యేర్లు మిట్టల గట్టుల నెన్నఁగల్గి
ధీరులును శూరులును గలవారు గల్గి
కవులు జాణలు గాంతలు ఘనులు గల్గి
సిరులు గల రాజధాని వసించవలయు ॥ 101

కం॥ జలమును ధనమును ధాన్యము
గలుఁగును మందరుల కోర్వఁగల దుర్గము గా
వలయుఁ బతికి లేకుండిన
నల గాలిం దూలు మేఘ మనఁగాఁ దూలున్ ॥ 102

కం॥ జలదుర్గము గిరిదుర్గము
స్థలదుర్గము వనముచేతఁ దగు దుర్గము ను
మ్మలి గల దుర్గము దుర్గం
బులుగాఁ బాటింపవలయు భూపతి యెందున్ ॥ 103

కం॥ జలములు ధాన్యము లాయుధ
ములు రసవర్గములు యోధముఖ్యులు యంత్రం
బులు గల్గి రక్షణముచే
నలరెడు దుర్గంబు దుర్గమనఁ జెలువొందున్ ॥ 104

గీ॥ తొలఁగిపోఁ దోట్లు గల్గిన దుర్గములును
మడుఁగులును గల్గి తుప్పరేగడలు గల్గి
యలరు భూములు సిరులు గావలసినట్టి
నృపతి కురదుటఁ దగునంద్రు నీతివిదులు ॥ 105

### భండారము

సీ॥ ఆదాయ మధికమై యల్పవ్యయముఁ గల్గి
సారె వెచ్చించినఁ దీఱపోక
ముత్తెముల్ రత్నముల్ మొదలుగాఁ గల్గిన
సకలవస్తువుల కాశ్రయము నగుచు
నాప్తులై యుండెడి నధికారులును గల్గి
ధర్మంబుచే నూర్జితంబు నగుచు
తరతరంబులనుండి తగ నూర్జితంబులై
పొగడొంది దేవతాపూజఁ జెంది
గీ॥ పరగు భండార మెందును బలముఁ బ్రోచు
కొఱకు ధర్మార్థములను జేకూర్చుకొఱకుఁ
గడవగారాని యాపదల్ గడచుకొఱకు
రక్షణము సేయవలయును రాజవరుఁడు ॥ 106

### బలము

సీ॥ మేటియై పెద్దలనాటి మూఁకలు గల్గి
బహువిధ యోధులఁ బలసి వివిధ
యుద్ధంబులకు నోర్చి యొనఁగూడి వశ్యమై
తనచేత నెపుడు జీతములు గాంచి
వడిగల తనమునఁ గడుఁ బ్రసిద్ధి వహించి
యన్ని కైదువుల నేర్పగ్గలించి
పూజగాంచిన గుఱ్ఱములు నేనుఁగులు గల్గి
బలమైన రాచవారలఁ జెలంగి
గీ॥ నేర్పరులు గల్గిపోటజ్జ నేర్చి యెట్టి
పమలయందును మొనలందు బదలికలను
జెంద కెయ్యెడ భేదంబుఁ జెందకుండు
బలము గలుగంగ వలయు భూపతికి నెందు ॥ 107

## మిత్ర లక్షణము

సీ॥ కులవంతుఁడై సత్త్వగుణము గల్గినవాని
బహుసహాయజ్ఞుఁడై పరగువాని
శూరుఁడై ఘనదానశూరుఁడై తగువాని
మంచిమాటలచేత మించువాని
సిరిగల్గి ఖేదంబుఁ జెందకుండెడివాని
ననురక్తుఁడై దక్షుఁడైనవాని
సౌమ్యుఁడై శుచియునై జ్ఞానియైతగువానిఁ
దరతరంబునఁ జెల్మిఁ దగిన వాని
గీ॥ నెచ్చమైఁ గూడ వేగంబె వచ్చువాని
నెందు సమసుఖదుఃఖుఁడై యెనయువాని
నాపదలయందు వదలని యట్టివానిఁ
దనకు మిత్రునిగాఁ జేయఁ దగును బతికి॥ 108

కం॥ తనయందు నెట్టివేళల
ననురాగము గల్గియుండు టదె సంక్షేపం
బున మిత్రలక్షణంబగు
మనుజేంద్రుం డిట్టివిధము మదిఁ దెలియఁ దగున్॥ 109

## మిత్రుల భేదములు

గీ॥ ఔరసులు నందు సంబంధులైనవారు
కడఁగి దేశక్రమాగతుల్ క్రమముతోడ
రక్షణముఁ జెందువారును రాజునకును
బలుదెఱంగుల మిత్రులు దెలియవలయు॥ 110

వ॥ అది యెట్లన్నను. 111

సీ॥ మేనమామలసుతుల్ మేనత్తసుతులును
మేనయల్లుండ్రును మేనమామ
లును దల్లిచెల్లెలి తనయులు నాదిగా
నౌరసమిత్రులై యలరి యింక
రల్లుండ్రు బావలు నాలితోఁబుట్టువుల్
సంబంధమిత్రులు జగతి నెన్న
గడిరాజు నవ్వలికడనుండఁ దగువారు
దేశక్రమాగతుల్ దెలిసి చూడ

తే॥ నాపదలయందుఁ దనచేతఁ బ్రోవఁ గనుచు
మెలఁగువారలు రక్షితమిత్రులగుదు
రిట్టి నలువురు మిత్రుల నెఱిఁగి చాల
మైత్రి గావింపఁ గాఁదగు మనుజవిభుఁడు ॥ 112

కం॥ దూరమున నెదురుకొనుటయు
సారెకు సమయమున నీయఁజాలుట మనసుల్
చేరికగా మాటాడుట
కూరిమితో మిత్రుఁ గూర్చుకొను చందంబుల్ ॥ 113

కం॥ ఇలఁ దనకు మంచిమిత్రుఁడు
గలుగుటకున్ ఫలము ధర్మకామార్థంబుల్
గలుగఁదగు నీతివర్గము
గలిగించని మిత్రు విడువఁగాఁ దగుఁ బతికిన్ ॥ 114

కం॥ మునుమునుపు గొంచెమై నడు
మను బ్రబలుచుఁ బోవఁబోవ మఱిమఱి ఘనమై
యొనరుచు నెడనెడఁ గూడక
మొనసి యసన్మైత్రి వెలయు నేఱుంబోలెన్ ॥ 115

కం॥ ధీర యీప్రకృతిగుణంబుల
బరగిన మతికెక్కి నిక్కి బవరమ్ములలో
నరిపతులఁ గూల్చి పొల్పుం
గరువలి మేఘములఁ గూల్చు కరణిన్ ధరణిన్ ॥ 116

కం॥ జనపతి యీరాజ్యాంగము
లనువొందఁగఁ గూడి నిచ్చలాదర మెచ్చన్
జనపదము లేలఁగాఁ దగు
ఘనమగు తత్పాలనమునఁ గడుసిరిఁ జెందున్ ॥ 117

ఉం॥ అమరెదు లీల నీప్రకృతులందు వసింపుచు నంతరాత్మ ని
క్కము సచరాచరంబగు జగంబున నిండినరీతి భూవిభుం
డమరుచు నున్నయీప్రకృతులందు వసింపుచు నేర్పుమీఱ ని
క్కము సచరాచరంబగు జగంబును నేలు మహాప్రభావుఁడై ॥

చం॥ క్రమమున నిట్టిరీతిఁ బలుకం దగి యొప్పెడు రాజ్యమెంచఁగా
సమరను నిల్కడై ధనమునై ధరణీపతి కట్టి రాట్యము
త్తముఁడగు మంత్రి గల్గినను ధర్మముఁ గామము నర్థసంపదన్
సమధికలీలచే నొసఁగి సంతతకీర్తులు నిల్పుఁ బొల్పుగన్ ॥

శా॥ శ్రీవాణీశయసారధీరసుకవిశ్రేణీనుతాచార వి
న్యాసన్యాయక్రమపాలనోర్జితనయవ్యాపార దీనావన
ప్రావీణ్యాంచితసద్విచార వినయప్రారంభణాకార సే
తువిభ్రాజిదయాప్రసార విలసత్సప్తాంగరాజ్యస్థిరా ॥ 120

కం॥ శంకరనుత రఘువరపద
పంకజ భృంగాయమాణ పావనహృదయా
కొంకణ కోలాహల బిరు
దాంక మహాసమరవిలస దయనిశ్శంకా ॥ 121

మాలిని॥ చతురగుణవిశేషా సత్యభాషావిభూషా
యతులితగుణధానా యాశ్రితాంచన్నిధానా
శ్రుతిపథయుతచర్యా శూరసంస్తుత్యశౌర్యా
సతతజయవిహారా సంగమాంబాకుమారా ॥ 122

గద్యము :— ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాద లబ్ధ సారసారస్వత భారద్వాజసగోత్ర జక్కరాజ యెఱ్ఱనామాత్యపుత్ర సుకవిజన విధేయ శ్రీరామకృష్ణ భక్తివైభవ భాగధేయ వేంకటనామధేయ ప్రణీతంబైన * కామందుక నీతిశాస్త్రంబున విద్యావర్ణాశ్రమ పాలన ప్రభావంబును దీనజనరక్షణంబును సజ్జనలక్షణంబును మధురవచో విచక్షణత్వంబును సప్తాంగపరీక్షణంబును నన్నది ద్వితీయాశ్వాసము.

* కామందక

# ఆంధ్ర కామందకము

## తృతీయాశ్వాసము

కం॥ శ్రీదేవచోళవంశమ
హోదధిపరిపూర్ణచంద్ర యురువిక్రమ సీ
తాదయితచరణసేవా
త్యాదర కొండ్రాజు వెంకటాద్రి నరేంద్రా ॥ 1

వ॥ ఆకర్ణింపుము. 2

### స్వామ్యనుజీవివృత్తప్రకరణము

కం॥ వినయంబు మంచినడవడి
యును సిరులును జేరఁ దగిన యుత్తమగుణముల్
దనరంగఁ గల్పవృక్షం
బనఁదగు పతిఁ గొలువవలయు ననిశము భృత్యుల్ ॥ 3

మ॥ కొనియాడం దగునట్టి సంపదలు గైకోవచ్చుఁ గాలాంతరం
బున నైనన్ ధర నెట్టివానివలనన్ మోదంబులో నట్టివా
నిని జాలంగ ధనంబు లేనియపుడు న్మేలెంచి కొల్వందగున్
ఘనతన్ సజ్జనసేవ్యుఁడై చతురుఁడై కన్పట్టినన్ బంట్లరున్ ॥

కం॥ కుటిలాత్ముఁ గొల్చి సిరిఁ గాం
చుటకంటెను నూరకుంట సుగుడివనం దా
కటఁ జిక్కి స్రుక్కి తగ నె
చ్చటనైనను నిల్చి మొద్దుచందం బొందన్ ॥ 5

కం॥ అనిశము నీతివిరోధము
నన మెలఁగుచు బుద్ధిలేని నరుఁ డరిసిరులన్
ఘనముగఁ బ్రబలఁగఁ జేయుచుఁ
దనకుంగల సిరులతోడఁ దాఁ గడు నొగులున్ ॥ 6

కం॥ చతురుఁడు నవికారుఁడు ని
శ్చితమతికార్యుండు యత్నశీలుఁడు నగు భూ
పతి వేళ యెఱుఁగ నేర్చిన
సతతము దమ నెలవునం బొసంగఁగ నిల్చున్ ॥ 7

కం॥ అప్పుడు మీఁదట శుభమై
చొప్పడు పని బదరియైనఁ జొప్పడు సేయున్
దప్పక లోకవిరుద్ధము
లెప్పుడు సేయంగవలవ దెచ్చటఁ బతికిన్ ॥ 8

కం॥ అడుసునఁ గలిసిన నువ్వుల
వడిసిన నూనియయు వడుసు వాసనచేతన్
జెడునటుల సకలగుణములఁ
బుడమిం గూటువగుణంబె పొదువుచు నుండున్ ॥ 9

కం॥ చదలేటి జలములైనను
నుదధిం దగఁ గలసెనేని యుప్పనివ ట్లో
నది యెఱిఁగి కుపతిఁ గొలుచుట
విదితముగా విడువవలె వివేకుల కెల్లన్ ॥ 10

కం॥ మతియుతుఁడు బడవియైనను
క్షితి దైన్యములేని బ్రతుకుఁ జెందఁగవలయున్
ధృతిమీఱ నట్లు నడచిన
యతని మహీవిభుఁడు మెచ్చు నంతఃకరంబున్ ॥ 11

ఉ॥ కనుఁగొనఁ బొల్చి నిల్కడలఁ గైకొని సజ్జనసేవ్యుఁడై కడుం
ఘనత వహించి పుణ్యములు గాంచి నుతించగ మించునేలికన్
వినయము నీతిమార్గము వివేకము కల్మిని గల్గఁగోరుచున్
జనములుగొల్వఁగాఁజనుఁద్రిసంధ్యమవంధ్యమువింధ్యముండలెన్

కం॥ చెందంగరాని వస్తువు
లందుసు యత్నమ్ము సేయ నవి సిద్ధముగాఁ
జెందుం గావునఁ దాఁ జే
యందగు యత్నము వివేకి యగువాఁడెందున్ ॥ 13

కం॥ అనిశము వినయము విద్యయు
ఘనమగు శీలాదికంబుఁ గైకొనవలయున్
దనమతి జనపతి యనుగతి
దనరఁగ సేవించువాఁ డుదారప్రౌఢిన్ ॥ 14

అనుజీవి వర్తనము

సీ॥ కులము విద్యలు శిల్పములు నుదారత్వంబు
నలరు సత్త్వము నిల్క డంది తగుట
యందమౌ దేహంబు నారోగ్యమును బుద్ధి
వడిగలతనముఁ బావనత గలిగి
పర్తనత్వంబును ద్రోహంబు భేదంబు
నత్యాశయును గల్లలాడుటయును
చపలత ప్రమాదంబు పరతయుఁ బోఁ ద్రోచు
నతఁడు సేవ యొనర్ప నర్హుఁ డెందు

తే॥ నోపిక దిటంబు గల్గుట యొప్పిదంబు
సంతసంబును శీల ముత్సాహ మాప
దలకుఁ గ్లేశములకు నోర్వఁగలుగుటయును
వన్నెఁ దెచ్చును నీచసేవకుల కెల్ల ॥ 15

సీ॥ ఒకచోటఁ గూర్చుండి యుండుట పదరుట
మాయలు గ్రౌర్యంబు మచ్చరంబుఁ
బెద్దల నదలించి ప్రేలుటయును దంబు
జడత వంచనయును విడువవలయు
జనపతి పీఠంబె కనుఁగొనవలయు ది
క్కులు సారెకును జూడవలదు మఱియు
నన్యోన్యమును మాటలాడక యతనిము
ఖావలోకనము సేయంగవలయు

గీ॥ నచట నెవ్వార లున్నవా రనిన నేన
టంచుఁ జని పని యానతిమ్మంచుఁ బలికి
యతఁడు చెప్పిన పని యోపినటుల వేగఁ
జేయవలె వేడ్కతో ననుజీవిజనము ॥ 16

సీ॥ తనయందుఁ బ్రేమ యెంతయుఁ గల్గి యుండెడు
నధిపతిచిత్తంబునందుఁ దగిలి
యతఁడాడినట్టి వాక్యము నిర్వహింపుచుఁ
బలుకగావలె మంచిపలుకు లెపుడు
పతి నియోగించినపట్టుల నొరులలోఁ
గలది గల్గినయట్లు పలుకవలయు
సుఖగోష్ఠివాదముల్ చూపుచో రాజులో
నది యెఱింగియు నడ్డమాడ వలదు

గీ॥ దెంత నేరుపు గలిగిన యేనిఁదా వి
వేకి యగువాఁ డహంకృతి విడువవలయు
వెల్లవిరియైన మాటయు విభునితోడ
వలయు మెల్లనె తెలుప సేవకుల కెల్ల ॥ 17

సీ॥ వినయంబుఁ జేకొని వినుతింపఁ దగుప్రయో
జనము నందలి పతిచతురిమంబు
నాపదల్ చెందినయప్పుడు నేరని
పదకలు విడువక నడచునపుడు
కార్యభారంబులు గదపునప్పుడు తన్ను
నడిగిన శుభవాక్య మాడవలయు
నెపుడు పథ్యంబును హితవుగా నిజమాడ
యుక్తంబు ధర్మోపయుక్తరీతి

తే॥గీ॥ నెట్టివేళల నమ్మనియట్టిమాట,
మఱియు సభ మెచ్చనటువంటి మాట, కర్ణ
కటువగుచుసుండు మాట, యే కదలనైన
నాడఁగా రాదు సేవకుండైన యతఁడు ॥ 18

సీ॥ అధిపతి యేకాంత మతని రహస్యంపుఁ
బనుల నెవ్వరితోను బలుకరాదు
ద్వేషంబు నాశంబు తెగులు నెవ్వేళలఁ
దనమది నైనను దలఁపరాదు
సుదతులలో వారిఁ జూచువారలతోడఁ
బాపకర్ములతోడఁ బరులతోత
జనులతో రాజుచేతను నిరాకృతిఁ గన్న
వారితో నేకాంతవర్తనములు

ఆ॥వె॥ వారి తోడిపొందు వర్జింపఁగాఁ దగు
నధిపు వేషభాషలందు గలయఁ
బూని మెలఁగరాదు బుద్ధిచేఁ దనరెడు
సేవకులకు నెల్ల క్షితిఁ దలంప ॥ 19

7

సీ॥ తగుసమయంబును దగినవేషంబును
దగుచోటు గైకొని ధరణిపతికి
దినదినమును బొడఁగనుచుండఁగాఁ దగు
నతని సోదరులకు నాత్మజులకు
జనవరులకు మ్రొక్కి సర్వసమ్మతుఁడునై
దేశకాలంబులు దెలిసి యొరుల
పనిని వహించి నేర్పరుల దక్షులఁ గూడి
తనపనులను జేసికొనఁగ వలయు

గీ॥ నీల్గుటయు నావులించుట (నేర్పు పొగడు) *
కొనుట నిందించుటయుఁ దగ్గికొనుట యుమియు
టయును గడు బెట్టుగా నవ్వుటయును విడిచి
భూవిభుని గొల్వఁగాఁ దగు సేవకుండు॥ 20

కం॥ ఘనమగు సంపదచేతఁ
గనుపట్టిన వారలైనఁ గడునేరుపు గ
ల్గిన బంటులు విరసింపం
జనదు ధరాధీశుసుగుణసంఘముతోడన్॥ 21

కం॥ ఈరీతి సద్గుణంబుల
చే రంజిలి యర్థసిద్ధిచేఁ దగి మహిమో
దారుఁడగు విభుని సిరి చే
కూరుటకై విశ్వసింపఁ గొలువఁగవలయున్॥ 22

కం॥ పనులయెడ మిగుల నేర్పరు
లన వినుతికి నెక్కి నృపతి యనురాగమునన్
దనరుట యటు గాకుండుట
ననువుగఁ గనవలయు నింగితాకారములన్॥ 23

* (......................)

## అనురక్త రాజలక్షణము

సీ॥ కనినఁ బ్రసన్నుఁడై కనుపట్టుటయును మా
టాడిన నాదరమంది వినుట
దగ్గఱఁ గూర్చుండుటకుఁ జోటు విడుచుట
కడువేడ్కఁ బరిణామ మడిగి వినుట
యేకాంతములయందు నేకాంత మగుకొల్వు
లందు సందేహంబుఁ జెందకుండు
టతఁడు చెప్పిన పల్కు లతనికై చెప్పిన
పలుకు లెప్పుడు నింపు గలిగి వినుట

గీ॥ మెచ్చఁగలవారిలో నెల్ల నెంచుటయును
మించి వినుతించుతఱి సంతసించుటయును
బరరి యహితంపుఁ బలుకులు పలికినపుడు
నలుగమియు గుఱుతులు రక్తి గలుగుటకును॥ 24

కం॥ తలఁచుట గుణములఁ బొగడుట
బలికినఁ బని సేయుటయును బదలుట వినినన్
బలుమఱు వగచుట ప్రబలిన
నలరుటయుం గరుణ గలుగునధిపుగుణంబుల్॥ 25

## విరక్త రాజలక్షణము

సీ॥ మిగులంగ నద్భుతం బగునుపకారంబు
లొనరించి నప్పుడు నూరకుండు
టతఁడు చేసినపను లన్యులు గావించి
రనుట వైరుల రేఁచు టతని చేతఁ
గడు నుపేక్షించుట కార్యంబుపట్ల నా
సలఁ బెట్టి ఫలము లొసంగకుంట
యుంచుక మంచి పల్కొసఁగింప నర్థంబు
చేత నిష్ఠురముగఁ జేయుటయును

ఆ॥వె॥ కుపితు నట్టులుంట కోపహేతువు లేక,
తెలిఁ బ్రసన్నుఁడయ్యు మేలయు ఫలము
లిడక యున్కి, రక్తిహీనుఁ డౌవిభునకు
గుఱుతు లండ్రు నీతి నెఱుఁగువారు ॥ 26

సీ॥ చేరంగఁ జనుదెంచి శీతంబు లడిగినఁ
జూచి వేగిరమున లేచి చనుట
మర్మముల్ నాటంగ మాటాడుటయు రహ
స్యమునందు సందేహ మందుటయును
లెసి నేరములు గల్పించి దూషించుట
శీతంబు దిగఁద్రొబ్బి చేరుటెంటు
ననుకూలగతి నిజమైన మాటాడిన
నాయెడ దల్బుల పేయుటయును

గీ॥ గడఁగి మాటాడ నడుమనే కాదనుటయు
శయనమందును యత్నంబు సమకొనంగఁ
బోయి సేవించినను నిద్రఁ బోవురీతి
నుండుటయు గుర్తు రక్తి లేకుండుపతికి ॥ 27

కం॥ సంతతమును గలగుణములు
చింతింపక దూషణంబె చేయుట కోపా
క్రాంతుఁ డయి వేఁడిచూపుల
నెంతయుఁ జూచుటయు గుఱుతు లిటపెడయుటకుఁ ॥ 28

గీ॥ ఇట్టి లక్షణములచేత నెపుడుఁ గరుణ
గలుగుటయు లేకయుండుట దెలిసి బంట్లు
కరుణ గల్గిన పతిఁ గొల్వఁ గరఁగపలయు।
గరుణ లేకున్నఁ గొలువఁగాఁ గాదు పతిని ॥ 29

కం॥ ఆపదవేళలఁ జెఱుగై
దీపించిన రాజునైన దిగవిడువఁగ రా
దాపదవేళనె యేలికఁ
గాపాడినవాఁడు మిగుల ఘనుఁడు దలంపన్ ॥ 30

కం॥ అలమటలు లేనివేళల
మెలఁకువ శౌర్యంబుఁ జూపి మించరు సుజనుల్
బలువగు నలమట వేళనె
మెలకువ శౌర్యంబుఁ జూపి మింతురు సుజనుల్ ॥ 31

కం॥ వినుతింపఁ దగి ప్రమోదం
బనువుగ ఘటియింప నధికు లగువారికిఁ జే
సిన యుపకారము లల్పము
లన వెలసియు నధికశుభము లొదవంజేయున్ ॥ 32

కం॥ జనపతి యనుచితగతి నడ
చిన మాన్పుట మంచిపనులఁ జేసినయెడఁ దా
రును గూడుట సద్వర్తన
మనఁ దగు మిత్రులకు బంటులగు వారలకున్ ॥ 33

కం॥ మానినులఁ దగుల, మద్యం
బానుట విడకున్న, జూద మాడెడు నెడలన్,
మానుపవలె భూమిపతిన్
మానితగతిఁ దగునుపాయమార్గంబులనేన్ ॥ 34

కం॥ చేయంగ రానికార్యము
చేయంగాఁ జూచు విభునిఁ జేయకయుండన్
జేయందగుఁ దా రటువలెఁ
జేయని నరు లతఁడుఁ దారుఁ జెడఁ బొందుదురే ॥ 35

కం॥ నయమును వినయము భక్తియు
భయము వెలయ నయ్యె యనుచు భటుఁడు "జయాజ్ఞా
పయ దేవ నాథ జీవే
తి" యథార్థోక్తులను జనపతినిఁ గొల్వఁ జనున్ ॥ 36

కం॥ తన విభుని మనసు రాఁ గొ
ల్చిన యట్టిద మంచినడక సేవకులకుఁ జె
ప్పినయటులఁ జేయునాతఁడు
తన వశముగఁ జేసికొనఁడె దానవునైనన్ ॥ 37

కం॥ బల ముత్సాహము బుద్ధియుఁ
గలఘనుల కసాధ్య మెద్ది గల దీధరణిన్
తల పెఱిఁగి తిరిగి తీయని
పలుకులు గలవారి కెందుఁ బగఱయుఁ గలఁడే ॥ 38

కం॥ ఎలమి గలతల్లి యైనను
నలుగదె తాఁ గూడువెట్టునపు, డటుమొగమై
యల బుద్ధి విద్య చెందని
యలసులపై నల్పతోషులగు వారలపైన్ ॥ 39

కం॥ ఎవ్వరు శూరులు పండితు
లెవ్వరు సేవాప్రకార మెఱిఁగి కొలుచు వా
రెవ్వరు వారిదె సుమ్మీ
యివ్వసుధావరుల కలిమి యెంతయుఁ దలఁపన్ ॥ 40

కం॥ అరయఁగ నప్రియుఁ డైనను
నిరతము ప్రియుఁడగుచుఁ దనరు నృపతుల కెందున్
ధర బుధులు చెప్పినటువలెఁ
జరియింపఁగ నెంచినట్టి సజ్జనుఁ డెలమిన్ ॥ 41

ఉ॥ మించుగ తీవనం బొసఁగి మేఘుని లీలఁగ నెల్లవారిఁ బో
షించఁ దగున్ మహోన్నతులఁ జేకొని మానవనాథుఁ డిట్లు పో
షించఁగ లేనిరాజులను జేరరు భూప్రజ లెందు లోకమం
దంచలు నీళ్ళులేక తగునట్టి కొలంకులఁ బాయుకైవడిన్ ॥ 42

కం॥ కులమును శౌర్యంబును వి
ద్యలు శీలము నిట్టివెల్లఁ దలఁపరె యయ్యం
గలవానినె గుణహీనునిఁ
గులహీనునినైనఁ జేరి కొలుతురు భృత్యుల్ ॥ 43

కం॥ ఇయ్యనివారలఁ గొలువరు
నెయ్యముతో నిచ్చువారినే కొల్తురు పా
లియ్యని యావులఁ జేరునె
పెయ్యయు దమ తల్లులైనఁ బ్రేమముతోడన్ ॥ 44

కం॥ వేళఁ దలంపక ధరణీ
పాలుఁడు దనుఁ జేరి కొలుచుబంట్లకు వారం
జాలిన పనికొలఁదిని దా
వాలాయము జీత మీయవలయున్ వేడ్కన్ ॥ 45

కం॥ కాలము దేశముఁ బాత్రముఁ
జాలంగా నెఱిఁగి యియ్యఁ జను జనపతి దా
నాలాగున నీ నేరని
పాలసుఁ దగురాజు నిందపాలై పోవున్ ॥ 46

కం॥ అనిశంబును సుజనులు కా
దనెడి యపాత్రవ్రయంబు లవి గానివి రా
జున కెందు నేమి ఫలమగుఁ
దనభండారంబె చెడుట యెక్కుడుగ నెందున్ ॥ 47

కం॥ కులమును బ్రాఁతతికము వి
ద్యలును స్వభావంబు శూరతయును వయోవ
స్థలు దెలిసి యాదరింపక
వలయుఁ బతి మహాత్ములైన వారల నెల్లన్ ॥ 48

కం॥ మనసరులగు సత్కులజుల
జనపతులు తిరస్కరింపఁ జన దెవ్వేళన్
ఘనముగఁ దిరస్కరించినఁ
దను నొవ్వఁగఁ జూతు రొంటె తను విడుతు రిలన్ ॥ 49

కం॥ ఇలఁ బేదలైన వారిం
గొలఁదిగఁ గలవారి సాధుగుణయుతులైనన్
బలియింపవలయు వారల
బలిసినఁ బతి సిరుల మిగులఁ బ్రబలింతు రిలన్ ॥ 50

కం॥ కులము గుణంబును గలవా
రల నీచుల సమత నడపరా దధిపతి కి
య్యలఁ దారతమ్య మెఱిఁగిన
సలరుచుఁ బేదైనఁ గొలుతు రతనిన్ భృత్యుల్ ॥ 51

కం॥ గాజును మణిసమముగఁ గను
రాజును బ్రజపట్టు లేనిరాజును గొలువం
దేజంబు లేనిరాజును
రాజనుచుం గొలువ రంద్రు రసికులు ధాత్రిన్ ॥ 52

చం॥ అనుపమలీలఁ గల్పతరువందును బోలె మహాత్ము లెల్ల నే
జనపతిఁ జేరి సౌఖ్యమునఁ జాలఁగ మింతు రతండు సంపదన్
ఘనత వహించి సన్నుతులఁ గైకొనుచున్ బ్రతుకొందు నెట్టిచో
నెనయుచు సజ్జనుండు ఘటియించుటెకా సిరికిన్ ఫలం బిలన్ ॥

కం॥ చెలులును బ్రాజ్ఞులుఁ జుట్టం
బులు నాప్తులు గలసి మెలసి భోగింపక ని
ష్ఫలమై దలమై చెలఁగెడు
కలిమియుఁ దానేల యట్టి ఘనతయు నేలా ॥ 54

కం॥ కలకాలఁదిఁ బంచిపెట్టుచుఁ
జెలికాఁడునుబోలె సంతసిలఁ బలుకుచు భృ
త్యులు గలుగ నడచు దొర కీ
యిల యెంత జగత్త్రియంబు నేలఁగ వచ్చున్ ॥ 55

చం॥ మునుపె పరీక్షసేసి నయమున్ బ్రియమున్ దగ నాప్తులైన స
జ్జనముల నాయపెట్టువెద సంతతముం దగ నిల్పి వారిచే
ననువుగ రాజపద్యుఁడు ధనాఢ్యులఁ గూర్చుట యొప్పు నీరముల్
దనకిరణాళిఁ బీల్చుచు ముదంబునఁ జెందెడు భానుఁడుం బలెన్ ॥

కం॥ తొలుత నధికారితనమున
నలపది యావంక తెలిఁగి యత్నము ధనముం
గలిగి శుచులైనవారల
నిలపేఁ దాయాయి పనులయెడ నిల్పఁదగున్ ॥ 57

ఉ॥ మంచితనంబువారి జనమండలి మెచ్చినవారి లంచ మా
సించనివారి యత్నములు సేయుచు నుండెడివారిఁ దాఁ బరీ
క్షించినవారి నేరుపులఁ జెందినవారి నిజంబుచేఁ గడున్
మించినవారి భూవిభుఁడు నిల్పఁదగుం బనులందుఁ బొందుగన్

కం॥ ఏపను తెలిఁగినవారల
కాపనులనె చెప్పి సేయుమనఁ దగుఁ బతి తా
రూపాది విషయములకై
యేపట్టున నింద్రియముల నెసఁగించుగతిన్ ॥ 59

చం॥ కొలుచుకొటారులందు నృపకుంజరుఁ డెంతయు నాప్తు నిల్పి తాఁ
గలయఁ గనుంగొనన్ వలయు గల్గినయాయము కొద్ది వెచ్చముం
దెలిసి యొనర్పఁగాఁదగు మదింపక యెందును భూమిభర్తకుం
గొలుచుకొటారులే కదయకుంఠితజీవనహేతువుల్ మహిన్ ॥

చం॥ చెఱువులు గట్టుటల్ గృషులు సేయుట వాడల లెక్కఁ జేయుటన్
కరులను బట్టుటల్ గనులు గైకొనుటల్ వనదుర్గసేతువుల్
పొరయుట బేరమాడుటయు భూస్థలి నిట్టివి యష్టవర్గ మా
నరపతి వీనిఁ గూర్చుటకు నమ్మినవారలఁ బంపగాఁ దగున్ ॥ 61

కం॥ ఇలతేఁ దివ్యవహారము
వలసం గడుఁ లేరలైనవారలు ప్రబలం
గల రా యా వ్యవహారం
బుల వారల కడ్డపాటు వోఁ జేయఁదగున్ ॥ 62

గీ॥ క్రంపగొట్టించి సేద్యముల్ గలుగఁజేసి
పైరు దలకొనఁ గాపాడఁ బంచి ఫలము
గలుగుచో దండయుక్తిని గాఁచియుండఁ
జేయఁగాఁదగు నటులైన సిరులఁ జెందు ॥ 63

ఉ॥ వైరులచేత దొంగలగువారలచే నధికార్లచేత భూ
మీరమణుండు లోభమున మించుటచేఁ జనవర్లచేత ని
ద్ధారుణికిన్ భయంబులగు దా నిటులైదువిధంబు లౌభయం
వారసి వేళయందె ఫలమందుట మేలు త్రివర్గవృద్ధికై ॥ 64

కం॥ బలసి యెదురొడ్డి గరువం
బులు గల యధికారిజనులఁ బుండ్లనుబరెఁ దో
నిలతేఁడు చీల్చివేయఁగ
వలయుం గడు ధూర్తులైనవారలు వెలపన్ ॥ 65

కం॥ జనపతియం దిల్వంతై
దనరిన యపకారమైనఁ దాఁ జేయఁగడం
గిన జడుఁడుఁ జెడును జితిం
గనుఁగొని పడి మిడుత మడియుకరణిన్ ధరణిన్ ॥ 66

ఉ॥ భూవలయంబునన్ విభుఁడు పోషణ మెందు నొనర్ప లెస్సగా
నావులు పాలు పిండుగతి నన్నిటఁ బ్రోది చెలంగఁ జేసినన్
దీవలు పూవు లిచ్చుగతి ధీరతఁ జేకొని ప్రోచెనేని తాఁ
గాపడె నన్నియర్థములు గన్పడ నిత్తురు వేడ్కతోఁ బ్రజల్ ॥ 67

శా॥ భండారం బొనఁగూర్పఁగా వలయు భూపాలుండు యత్నంబుచే
నిండారన్మదియందు నాప్తుఁ జతురున్ నిల్పందగున్ గీర్తి బ్ర
హ్మాండంబంతయు మీఱనీపరెఁ ద్రివర్గాపేక్షతో వేళలన్
దండారం జితలోపుఁడై మిగుల నుద్దండప్రతాపోన్నతిన్ ॥ 68

మ॥ తనకుం గల్గినకల్మియంతయును దా ధర్మార్థమై వెచ్చపె
ట్టిన భూపాలునిలేమియున్ మిగులఁగా టీవుల్ ఘటించుం ధర
త్రిని చేచేలకునై కళల్వరుసతో దీపించఁగా నిచ్చు చం
ద్రునినిర్పేదతనంబువోలె జగదాహ్లాదప్రభావోన్నతిన్ ॥ 69

కం॥ ఇతరులఁ గరు నమ్మక యే
గతిఁ గార్యం బొనరు నటులఁగా నమ్మఁదగున్
క్షితిపతికిం దలఁప 'బృహ
స్పతే రవిశ్వాస' యనెడి శాస్త్రముకల్మిన్ ॥ 70

ఉ॥ నమ్మఁగ రాక యుండెడుజనమ్ముల నమ్మఁగఁ బోల దెట్టిచో
నమ్మఁగ నర్హులై తగుజనమ్ములనైనను దాను మిక్కిలిన్
నమ్మఁగరాదు నమ్మిన ఘనమ్మగు సంపద వారిసొమ్మ యౌ
నిమ్మహిఁ గాన రాజులకు నెవ్వరి నమ్మఁగరాదు నెమ్మదిన్ ॥ 71

ఉ॥ ఎట్టి యుపాయమార్గముల నిమ్మహిలోన జనంబు చిత్తముల్
గట్టిగఁ గానుపించు వెలిఁ గన్పడువస్తుసమూహ మట్లు తా
నట్టి యుపాయమార్గముల నందఱిచిత్తము లెంచి చూచుచు౯
నెట్టన యోగిరీతి ధరణీధవుఁడుం జెలువొందఁగాఁ దగున్ ॥ 72

మ॥ తనచారిత్రముచేత నెట్టియెడ మోదం బందుచు న్మించుభూ
జనులుం బంట్లును గల్గి దుర్నయగతిం జాలింపుచుం దేనియల్
సెలుకం బల్కుచునుండు భూమిపతి దా శీలంబు నేర్పొందు నా
తృవిపై నెంతయు రాజ్యభార మిడిన౯ బొల్పొందుఁ దేజస్వియై॥

కంటకశిక్షణప్రకరణము

ఉ॥ సంతత మాదరంబునఁ బొసంగుచు లోకమునందు వేదమం
దెంతయు నేర్పుతో మెలఁగి యెయ్యెడ నేర్పరులై నసజ్జనుల్
సంతసమంది కొల్వఁ దనసద్గుణముల్ గనుపట్టుచుండ బా
హ్యాంతరరాజ్యచింత వసుధాధిపవర్యుఁడు సేయఁగాఁ దగున్ ॥

గీ॥ దేహ మాంతరరాజ్యంబుఁ దెలిసి చూడ
బాహ్యరాజ్యంబు రాష్ట్రమై పరగు నొకటి
కొకటి కాధారమై రెండు నుండుఁ గాన
యిట్టి రెండును నయవిదు లేక మంత్రు ॥ 75

కం॥ బలు వగురాజ్యాంగంబులు
గలుగుట రాష్ట్రంబువలనఁ గనుక ధరిత్రీ
తలనాథుఁడు యత్నముతో
నలువుగ రాష్ట్రంబుపాలనము సేయఁదగున్ ॥ 76

కం॥ జనముల రక్షించుటయే
జనపతికి౯ ధర్మ మట్టిసద్ధర్మము ని
ల్పును జనపతితను వటుగనఁ
దనతను వనిశంబు బ్రోవఁదగు వాయమునన్ ॥ 77

కం॥ ధర్మార్థం బగుహింసలు
ధార్మికులై మునులఁ బోలి తగురాజులు ము
న్నిర్మలులై యొనరిచి రిది
ధర్మము గావున వధింపఁదగు పాపాత్మున్ ॥ 78

కం॥ జనపతి ధర్మముఁ దప్పక
ధన మార్జింపంగవలయు ధర్మముకొఱకై
జనులను బీడింపుదు రే
జను లనిశము వారిచేఁత శాసింపఁదగున్ ॥ 79

కం॥ ఎట్టిది మెత్తురు సజ్జను
లట్టిదెపో ధర్మ మనఁగ నలరుం ధరలో
నెట్టిది మెచ్చరు సజ్జను
లట్టిదియ యధర్మ మనఁగ నలరుచునుండున్ ॥ 80

కం॥ జనపతి సుజనుల మర్యా
దనె మెలఁగుచు వినయమునను ధర్మ మధర్మం
బును దెలియుచుఁ దా భూప్రజ
లను బ్రోవఁగఁ దగును దూష్యులం దునుమఁదగున్ ॥ 81

వ॥ అవ్విధం బెట్టిదంటేని. 82

గీ॥ అధిపు చనవరులగుచు రాజ్యంబుఁ జెఱుచు
పాపకర్ముల మూఁకలై పరగువారి
నొక్కఁడొక్కఁడుగా నేని నుండువారి
దూష్యులని పల్కుదురు నయధుర్యులెందు ॥ 83

వ॥ అట్టి దూష్యజనంబులం జనంబు లెవ్వరు నెఱుంగకుండ ధనంబుచేతనైనను గైదువులచేతనైన నుపాంశుదండ ప్రకారంబున దండింపవలయు నొండె, లోకశత్రువులని సకలజనంబులచేత నిందనొందించి ప్రకాశదండంబుచేతనైనను జంపవలయు నందు నుపాంశుదండప్రకారంబు. 84

సీ॥ దూష్యుని గుట్టున దోత్తేరగాఁ బంచి
పొడగని పొమ్మని పొంకపఱచి
వానరాకుండెడుకై యుపుల్ గలవారి
నతని పిఱుంద రా ననువుపఱచి
తనకు నమ్మిక గలద్వారపాలకుంచే
దూష్యునిబంటులఁ దొలఁగఁ ద్రోలి
లోపలిచావడిలోనికి రప్పించి
యతనిఁ జంపగ నంపు నాయుధముల

గీ॥ వారిచే నెన్న నేరముల్ వాని కెఱుక
పడఁగ నొనరించి లోకంబు బ్రతుకవలసి
సిరుల మిక్కిలి నభివృద్ధిఁ జెందవలసి
వానిఁ జంపించవలయు భూవల్లభుండు ॥ 85

ఆ॥వె॥ అధికదండనమున నలికిపోదురు ప్రజ
యల్పదండనమున నలుకకుండ
రిటులఁ గాకయుండ నిల నేలుపతి యుక్త
దండనంబె సలిగ యుంచవలయు ॥ 86

క॥ తలకొలిపి మొలకపైరుల
బలియంగాఁ జేయ నవియు ఫలమిచ్చుగతిన్
చెలిమిఁ దగఁ బ్రోవ పేశా
బలమొసఁగఁగ నేర్తు రెండు బ్రజయుం బతికిన్ ॥ 87

రాజపుత్రరక్షణము

కం॥ పదు నర్థలోభములచేఁ
గొడుకు లెదిరి విభునిఁ జెఱుపఁగోరుదు రనుటన్
కొడుకుల మనుపఁగవలయుం
బడమి జనంబులును దాను బొదలుట కెంతున్ ॥ 88

కం॥ మదయుతులు నిరంకుశులై
కొదవ వెడలినరాజతనయకుంజరము లెం
దఱయు నయి పరిభవించినఁ
జదువరె తోఁబుట్టునైన జనకుని నైనన్॥ 89

కం॥ ఏకడల మత్తులై తగ
రాకొమరులు మెలఁగుచుండురాజ్యముఁ ద్రోహిన్
జేసుట దుర్లభం బగుఁ
గైకొని పులివాతఁ బడినకంత యసంగన్॥ 90

కం॥ తముఁ ద్రోచువారినైనను
దమకముతోఁ గొదువ గలుగుతఱిఁ దెలుపుటే రా
కొమరులు ధనిలోపల నెం
హాముకాచములరీలఁ జాల నాలుక లిసుచున్॥ 91

కం॥ వినయము గలుగుచు మెలఁగఁగఁ
వినయుల శిక్షింపవలయు ధరణీపతికిన్
వినయులు గాకుండినతన
తనయులచేఁ గులము బలము నిలముం జెడదే॥ 92

కం॥ వినయము గలుగుకులస్త్రీ
తనయుని యువరాజు సేయఁ దగు నెయ్యెడలన్
వినయము లేనికుమారునిఁ
బసుపడ మదగజములీల బంధింపఁదగున్॥ 93

ఆ॥వె॥ ఓజ గేడ నైన రాజపుత్రుని వెళ్ళఁ
దోలఁ దగదు వెళ్ళఁ దోలెనేని
యతఁడు గడుఁ బ్రయాస మంది శత్రువు లైన
జనులఁ గూడి యతనిఁ జంపుఁ గాన॥ 94

కం॥ ఘన మగు ఛాయలు గలుగుట
యును ఛాయలు లేకయునికి యూర్ధ్వముగాఁ బై
కొనురేకలు నుఱుగొందుట
లనిశము విషయుక్త మగుపదార్థముగుఱుతుల్ ॥ 105

కం॥ జలములయెడ మధువునఁ గో
యిలఛాయలఁ జెంది పాల నెఱుపై దధిలో
పల రసముల నలుపై విష
ములు గలసిన పైకి రేక మొనయుచు నుండున్ ॥ 106

కం॥ ఉడుకక యుండుట మాడుట
గడుఁ జిముడుట నల్లఛాయఁ గలుగుట పుటి య
ప్పుడ వాడొందుట విషముల
నిడునార్ద్రపదార్థములకు నివి చిహ్నంబుల్ ॥ 107

మ॥ భువిలో నెందినయట్టివానికి విషంబుం జెందినన్ సూక్ష్మజం
తువు లెల్లం బడి చచ్చుఁ జేరువకు రాఁ దోద్రోసగుం ఛాయ మా
ర్దవయుక్తంబులు గట్టివౌ మఱి మృదుత్వం బొందుఁ దా గట్టివ
స్తువు వేగంబ నలంగి తుందుమురులౌ దోషాశ్రయత్వంబునన్ ॥

సీ॥ కప్పడంబుల రత్నకంబళంబులయందుఁ
బొగవన్నె మచ్చలు పొడమియున్న
చారంబు తెగుటయుఁ దగిన నూఁగునకును
రోమంబునకును జాఱుటలు గల్గు
మఱి లోహమునకును మణులకు నల్లని
యడుసుఁ బూసినయట్లు దొడరుటయును
కాంతిసంతతియును గౌరవం బుడుగుట
సామర్థ్యమును సుఖస్పర్శ మడఁగు

సీ॥ దారిగాఁ గల్గియుండెడునట్టివెల్ల
సుఖుతు లసుచుండు విషములఁ గూడెనేని
యిన్నివిధముల విషమిడు టెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 109

చం॥ పలుకులు కొంకి మ్రాన్పడుట, పల్మరు దొట్రిలి నాల్గుదిక్కులన్
గలయఁగఁ జూచుటల్,జెమట గ్రమ్ముట కంపము బుట్టు టావులిం
తలు మొగమెండి నల్లఁబడి తారుటలుం గడుఁ జంచలించుటల్
వెలుచఁదనంబునన్ విషముఁ బెట్టిన వానికిఁ జిహ్నముల్ మహీన్॥

కం॥ నీరును మధు వౌషధములు
నారసి యొనరించువాని కవి మున్నిడి తా
నేరుపుతోఁ గొనవలయును
భూరమణుఁడు ప్రతిదినంబు భోజ్యాదులతోన్ ॥ 111

కం॥ తొలుతఁ బరీక్షింపుచు ము
ద్రలు బెట్టినభూషణములు దావుల పూవుల్
గలపంబులు మొదలైనవి
యెలమిఁ గిలుగు బంట్లు బతికి నీయఁగ వలయున్ ॥ 112

కం॥ తనకుం బరరాజులు పని
చినవస్తువు లెల్ల వేగఁ జేకొన కెందున్
మునుపె పరీక్షింపుచుఁ గై
కొనఁగాఁ దగు నాత్మహితముఁ గోరెడిపతికిన్ ॥ 113

కం॥ మిగులఁగ నితవరులగుచున్
దగునాప్తులు బ్రోవవలయు ధరణీవిభునిన్
బగవారివలన దన వా
రగువారలవలసి హాని యదరక యుండన్ ॥ 114

గీ॥ పల్లకుల నందలంబుల భద్రకరుల
గుఱ్ఱముల నీని తెన్నఁగా గుఱుతు తెలిఁగి
మెఱిఁగినటువంటివారు దే నెక్కవలయు
నాత్మరక్షణ మొందుట కవనివిభుఁడు ॥ 115

కం॥ దొర మిక్కిలి యిరుకట మగు
తెరువున నెవ రెఱుఁగకుండు తెరువున నెచ్చోఁ
నరుగుట కొఱగా దందురు
ధరలోపల నీతిశాస్త్రతత్పరు లెల్లన్ ॥ 116

కం॥ కనుగొనినపనుల నితవరి
తనమున బ్రాతికమునను దగువారి నెం
దును మంచివారిఁ దెలియుచు
జనపతి యేర్పఱచి యునుపఁజాలుఁ దనచెంతన్ ॥ 117

గీ॥ ధార్మికులు గానివారలఁ దా నెఱుంగు
దోసకారుల నవమానితులను బరుల
వలన వచ్చినవారిఁ గ్రూరుల నెఱింగి
దూరమునఁ బాయవలయును దొరల కెల్ల ॥ 118

గీ॥ అరులయోడలఁ జెదరఁగ నడ్డపెట్టఁ
బడెడునోడ బరీక్షింపఁబడనిపిరి
రంధ్రి గలయోడ పెనుగాలిఁ గుదియునోడ
బ్రాఁతయోడయు నెక్కఁగాఁ బతికిఁ దగదు ॥ 119

ఉ॥ నరపతి వెట్టవెట్టగు దినంబులఁ గ్రీడలు సల్పఁ దొల్పుచున్
నరసులఁ బెద్దమీలను మొసళ్లను వీడఁగఁ జేసి యాప్తతం
బరగిన సైన్యముల్ దనుఁగనన్ దగనుండ నొనర్చి కాచునా
చరములతో హితుల్ సతులు దాను వినోదము మోద మందఁగన్ ॥

ఉ॥ కానకుఁ బోక చేరువునఁ గన్పడి కంటకశుద్ధి నొందును
ద్యానమునందు జవ్వనము నందుటకుం దగులీల భోగముల్
మానవనాథుఁ డొందఁదగు మారునిచేత మదించి యెంతయుఁ
దానటు మోసపోక లలనావలనాకలనాభిరాముఁడై ॥ 121

గీ॥ ఉచితమై పోవ రావచ్చియుండి యాప్త
రక్షితంబగు నడవికి రాజు లక్ష్య
మెఱుఁగుటకు నల్పభోజనం బెసగువేఁట
కరుగఁదగు నుత్తమంబగు హయము నెక్కి ॥ 122

ఉ॥ దిట్టుట గల్గి శుద్ధిగని దే యనిసంత సమీరు మీరుచుఁ
ముద్దులు గుల్కుతేజి నృపముఖ్యుఁడు వేడుకతోడ నెక్కి ము
న్నొద్దిజనంబు గావలిగ నుండెడుకానకు వేఁట పోఁదగుఁ
వద్దియు నాప్తసీమకును దాఁ జలలక్ష్యనిరీక్షణార్థమై ॥ 123

చం॥ అరసి సమీపకాననము నైనను గంటకశుద్ధి చేసి భూ
వరుఁడు నిజాప్తులైనపరివారము లాయితపాటుతోడ రా
నరుగుట యొప్పు నందు బలువై తగుకానల నిక్కమైనచో
నిరతము నుండరాదు నృపనీతిరహస్యవిచారశాలికిన్ ॥ 124

కం॥ తనతల్లి యింటికైనను
జనపతి యెచ్చరికతోడఁ జనగాఁదగుఁ గా
వున నడవికి జనియెడిచోఁ
దనరఁగ నెచ్చరికె లేక తగునా యరుగన్ ॥ 125

గీ॥ ధూళిఁ జల్లుచు విసరెడి దొడ్డగాలి
కాలమందును జడివానకాలమందు
మండువేసవియందును మబ్బులోస
నరుగరా దెందు సుస్థిరుఁ డైనపతికి ॥ 126

చ॥ కలకల ముల్లసిల్ల నల కట్టికవా రిరుపంకి సందడిన్
దలగ నొనర్చి దూరముగఁ దారు భజింప బలంబుపెంపుసొం
పులు దగ రాజవీధులనె పోవుచు వచ్చుచు నుండఁగాఁ దగన్
జెలఁగి నిజోన్నతుల్ జనులు చెంతలఁ జూడ నృపాలమౌళికిన్॥

క॥ ఇలతోఁ దుత్సవముల యా
త్రల మూఁకలయందు నేఁగుతఱి సందడు ల
గ్గల మగుచోట్లకుఁ బోరా
దలవున వేగిరము చను టయముగా వెంటన్॥ 128

క॥ తలపాఁగలు నరచట్టలు
గలిగిన మరుగుజ్జు లన్నగాండ్రును వేదిం
గొలిచి తిరుగఁగా మెలఁగన్
వలయును జనపతియుఁ బనదు నగములలోనన్॥ 129

కం॥ తల పెఱుఁగుచు శుచిభావము
గలిగిన లోపలియమాత్యగణము శస్త్రా
గ్నులు మఱి విసములు వెలిగాఁ
గలక్రీడలఁ బ్రొద్దు గడపగాఁ దగుఁ బతికిన్॥ 130

మ॥ తమసన్నాహముచేఁ దనర్చ పనులం దక్షత్వముం జేర్చి యు
త్తము లౌవారలు సమ్మతింప మెలఁగన్ దా నెంతయు న్నేర్చి ని
త్యము సంతఃపురమందుఁ గామజనముల్ ధాత్రీపతిం గాప యు
క్తముగన్ లోనినగళ్ళ సుందరతతీ నిక్కంబు వైనెయ్యంబునన్॥

చ॥ ఎనుబదియేండ్లసత్పురుషు లేఁబదియేడులు గల్గునింతు లిం
టను జతనంబు మీఱు మదితోడుత సంతిపురంబులోని కా
మినుల శుచిత్వముం గనుచు మెల్పుకవ వచ్చుచుఁబోవుచుండు నా
జనముల దా రెఱుంగఁ దగు సంతతమున్ నరనాథుపంపునన్॥

మ॥ జలకంబాడి మిటారి కుచ్చెలలు మించన్ వల్వముల్ గట్టి యిం
పులతోఁ దళ్కుదళుక్కనన్ మెఱయుసొమ్ముల్ బూనితావుల్ గుబుల్
కొలుపన్ గంధముఁ బూసి క్రొవ్విరులు చెక్కుల్ నిక్కఁగాఁ దాల్చి చెం
తలఁ గొల్వందగు వారకాంతలు మహీనాథుం బ్రమోదంబునన్ ॥

శా॥ రాణింపం జలకంబు దీరిచి యొయ్యారంబై మిటారించు పై
టాణీ సేలలు గట్టి క్రొవ్విరుల దండల్ చుట్టి భూషాళి వి
న్నాణం బొప్పఁగఁ బెట్టి కప్పురపు గంధస్ఫూర్తి గన్పట్టి మేల్
జాణల్ గాణలు నై నవారవనితల్ రాజేంద్రుఁ గొల్వందగున్ ॥

కం॥ వెలి దిరిగెడి తొత్తుల స
త్కుల జోగులఁ గపటజనులఁ గూడి చరించన్
వలదు నృపునంతిపురమున
మెలఁగెడు వారెల్ల మిగుల మెలఁకువతోడన్ ॥ 135

కం॥ కొనిచను పదార్థములు స
ర్విన పసులుం దెలివిఁ బడగఁ జెప్పుచు యత్నం
బనువొందఁగ రాఁ బోఁ
జను సంతిపురంబులోని జనముం డెల్లన్ ॥ 136

చం॥ కనుఁగొని సంత సంతికొనుఁగాన తెపుల్ గలవారిఁ జూడ కెం
మిను నొకపాటి నొప్పులను మాలెడు బంటులఁ జూచి యాదరం
బెనయఁగఁ బ్రోవఁగాఁ దగు మహీతలభర్తకు నెంచ నార్తిలో
జనములఁ బ్రోచుకంటెను ప్రశస్తతరం బగుధర్మమున్నదే॥ 137

మ॥ తొలుతం దా జలకంబుఁ దీర్చి చలువల్ దోడ్తో విరుల్ సొమ్ములుం
గలపం బందుచు దేవియుం జలకమున్ గావించి రాఁ జల్వలుం
గలపంబుల్ మణిభూషలున్ విరులు జోకం దానె యిప్పించి నే
ర్పులఁ గూడం దగు రాజు పెంపెసఁగఁ బ్రాపున్ సొంపుఁ గల్పించుచున్ ॥

కం॥ తనయింటనుండి జనపతి
తనదేవినివాసమునకు దా నరుగంగా
జనదు మఱి యెంతప్రియుఁడై
తనరిన వనితలను నమ్మఁ దగ దధిపతికిన్ ॥ 139

సీ॥ భార్యయింటికిఁ జని భద్రసేనుఁడు తొల్లి
యాపెతోఁబుట్టుచే హతుఁడగుటయు
నాలిగృహంబున కరిగి కారూశుండు
తన తనూభవునిచేతనె పొలియుట
ప్రియురాలు విసముతోఁ బేలా లొసంగిన
వేగంబె కాశికావిభుఁడు పడుట
జడలోన దాఁచుకుండెడు కత్తిఁ దెలియక
రమణిచేతనె విదూరథుఁడు చెడుట

గీ॥ యటుల గరళాంజనముఁ బూసి యద్దమందె
మేఖలయు నీయఁ జారూప్య మేదినీశు
లవనిపై రూప్యసంవీరు లగు టెఱింగి
యధిపుఁ డతివలయిండ్లకు నరుగరాదు ॥ 140

కం॥ వనితలచే విసములచే
జనపతి యటు మోసపోక శాత్రవతతులన్
వనితలచే విసములచే
ననిశము దా మోసపుచ్చు టర్హం బెందున్ ॥ 141

కం॥ పరమాప్తజనులచేతనె
నరవరుభార్యలు సురక్షణముఁ జెందుదు దా
దొరకుం గైవసములు గా
దొరకున్ భోగైకయుక్తితో నిహపరముల్ ॥ 142

కం॥ ఇనుమడి ధర్మము గోరుచుఁ
దనకార్యము లెల్లఁ గూడఁ దీర రాజు క్రమం
బున మహితాహారుండై
యనుపొందగ సుచితరాత్రులం దింపొందన్ ॥ 143

చ॥ మనుజవిభుండు కార్యగతి మాపు విచారము చేసి పొల్పొ
చ్చిన ప్రజ నంచి లోనిగృహసీమల వామలు సేవఁ జేయఁగా
ననుపమకేళి నాయుధమునం దసి చేతఁ జెలంగి నిద్రపో
వను దన వాత్తుపైన బరిచారులు నూరెల గాచియుండగన్ ॥

ఉ॥ మేయిరసీతమార్గమున మేల్కొనియుండెడు రాజు నగ్గిసన్
మేదినిలో జనంబు లెలమిన్ సుఖవృత్తిని నిద్రఁగాంతు రే
వాడును లేక మత్తుఁడయి పార్థివుఁ డూరకె నిద్రపోయినన్
బోదముఁ జెంది భూమిజనముల్ సుఖవృత్తిని నిద్రఁగాంతురే ॥

చ॥ ఎటులను రాజరాజ్యముల నెల్లను రక్షణమంత్రము మానుచెం
దటుగను నెట్టివేళల ధరాధిప పట్టుఁడు నీతియుక్తుఁడై
యటులనె బ్రోచుచుండి నెఱయం బరిపాలన మాచరించినన్
జటుల నిజప్రతాపమున శత్రులఁ గెల్చుచుఁ బొల్చు సంపదన్ ॥

మ॥ విలసితరాజధర్మయుత విశ్రుత భృత్యవితానపాలనా
తులిత మనీషదూష్యజనధూర్తవిఖండనదక్ష సద్గుణా
కలితనూతసంపదధికస్థిర యాత్మసురక్షణక్రమో
జ్జ్వలరిపుమౌళిరత్నరుచిజాలమనోజ్ఞపదాంబుజద్వయా ॥

కం॥ భూసుత లక్ష్మణ చర్యా
శ్రీనియత నిజానుజన్మచినతిమ్మమహీ
శానపరత సంసేవిత
భూనయ సుగుణాభిరామ తేజోధామా ॥ 148

పంచచామరము :— సరోరుహాప్తవంశసంగ సంగరాంగణాగ్రనా
ధరామరోల్ల సద్రమానిదాన దానవైభవా
స్ఫురత్కరాగ్రజాగ్రదుగ్రభూరి ధారసాదప
త్కరాళచండ ఖడ్గదండదండితారి మండలా ॥ 119

గద్యము :— ఇది శ్రీమన్మదన గోపాలవరప్రసాద లబ్ధసార సారస్వత
భారద్వాజసగోత్ర చక్కరాజ యెఱ్ఱనామాత్యపుత్ర సుకవిజన
విధేయ శ్రీరామ కృష్ణభక్తివైభవభాగధేయ వేంకటనామధేయ
ప్రణీతంబైన కామందక నీతిశాస్త్రంబున స్వామ్యను జీవివృత్తి
లక్షణంబును, కంటక శిక్షణంబును రాజపుత్రరక్షణంబును నాత్మ
రక్షా విచక్షణత్వంబును నున్నది తృతీయాశ్వాసము.

# ఆంధ్ర కామందకము

## చతుర్థాశ్వాసము

కం॥ శ్రీకర రఘురామ గుణా
నీకస్తుతిచతుర నీతి నిర్ణయ నిపుణా
కోకహిత వంశతిలకసు
ధాకర జక్కరాజ వెంకటాద్రి నరేంద్రా ॥ 1

వ॥ అవధరింపుము. 2

### మండలయోని ప్రకరణము

గీ॥ బలము భండారమును గల్గ పార్థివుం డ
మాత్యులను మంత్రులను గూడి హితుల లెన్సఁ
గా విచారింపవలయు దుర్గమున నుండి
మహిమ నెంపొందుచుండెడు మండలముల ॥ 3

కం॥ పరిపూర్ణమండలుండై
ధర రంజిలఁ జేయుతుహినధాముని మాడ్కిన్
బరిపూర్ణమండలుండై
సతతము విజిగీషుఁడైన నృపతి వెలయున్ ॥ 4

కం॥ జనపతి విశుద్ధమండల
మున మెలఁగిన రథికుఁడంచమున నెల్లపుడుం
దనరు సవిశుద్ధమండల
మున మెలఁగి రథంబు చక్రమంబలె నెలఁగున్ ॥ 5

వ॥ ఇట్టి విజిగీషు వైనట్టి రాజునకు నమాత్యుండును రాష్ట్రంబును దుర్గంబును భండారంబును బలంబును నియ్యైదును బంచప్రకృతు లని నీతిజ్ఞులైన వారలు పలుకుచుందురు. మఱియును బృహస్పతిమతంబువారలీ పంచప్రకృతులకు రాజును మిత్త్రుం డునుంగూడ సప్తప్రకృతులం గలిగినది రాజ్యంబని పలుకు చుందురు ఇట్టి ప్రకృతులతోడం గూడికొని మహోత్సాహుండై యున్నిటియందును నభ్యాసంబు గలిగినవాఁడై శత్రువులం గెలువ నిశ్చయించినరాజు విజిగీషు పదంబరగునట్టి విజిగీషువైన రాజెట్టివాఁడనిన. 6

## కౌలీన్యాది విజిగీషు గుణములు

సీ॥ కులమును బుద్ధియుఁ గలిగి యుత్సాహియై
చిత్తజ్ఞుఁడై వృద్ధసేవి యగుచు
కడు నియ్యనేర్చి ప్రగల్భుఁడై సత్యంబు
వదలక పనులందు జడతలేక
వెలుఁగక వినయంబు గలిగి స్వతంత్రుఁడై
దేశకాలజ్ఞుఁడై దిటము గల్గి
యుచితము నెఱిఁగి మాటాడఁగా నేరిచి
దక్షుఁడై గుప్తమంత్రంబు గలిగి
గీ॥ మిగులఁ బోటరియై భక్తి మే లెఱింగి
పాపకర్ములు గాకుండు బంట్లు గల్గి
శాస్త్రదృష్ట నిజాచార చతురుఁడైన
యతఁడు విజిగీషు పండ్రు మహాత్ములెల్ల ॥ 7

సీ॥ బహుళరాజ్యాంగుఁడై బవికలను గెల్చి
జాడ్యంబుఁ జపలత జాఱవిడిచి
చతురుఁడై దత్తయై వసను కోపముగల్గి
శరణాగతులను వత్సలతఁ బ్రోచి

ఒంపనాపూర్వకవాక్యముల్ పదరుచు
సలమటలకు నోర్చి బలిమిగవెగి
సారకార్యజ్ఞుఁడౌ దొరఁ గెల్చు దొరయగు
గుణము లన్నియుసుఁ జేకూడెనేని

గీ॥ కడుఁ బ్రతాపగుణంబైనఁ గలుగవలయుఁ
దెలిసి చూడఁ బ్రతాపంబు గలుగువాని
నఖిలశత్రులు వెఱతు రియ్యవనిలోన
మృగపతికి నోడి యొదిఁగెడి మృగములనఁగ ॥ 8

కం॥ అతుల ప్రతాప నిధియగు
పతి సేకొనుచుండు నెపుడు బలువగు సిరి నీ
క్షితిఁ గాపున నుత్సాహము
గతిచేతఁ బ్రతాపగుణమె కైకొనవలయున్ ॥ 9

కం॥ ఇల సేవార్థప్రీతిం
గలహించిన శత్రు పనుచుఁ గనఁ బడు సందున్
బలపజ్జిగీషుగుణముల
సలరిన తెడిదంపుఁ బగతుఁడంద్రు నయజ్ఞుల్ ॥ 10

గీ॥ పెఱికి సోమరి క్రూరుఁడు పిసిఁడి చంచ
లుండు మూఢుండు సత్యహీనుండు మోస
పోపునాతండు యోధులఁగావరించి
పటుపనశఁడును సాధ్యుండు పరుల కెందు ॥ 11

మండలస్వరూపము తద్భేదములు

వ॥ ఇంకియు మండలస్వరూపం బెట్లన్నను బరాశరుండు విజిగీషు
నరియు నన్యోన్యజయేచ్ఛ గలవారగుటం జేసి వీర లిరువురకు
నేకప్రకృతియ గాపున నీప్రకృతియ మండలంబు ...

చుందు, వెండియు నతండే విజిగీష్వరులకు భేదం బగుటం జేసి వీరలిరువురు దొరల గలయది మండలంబని పలుకుచుండు. మఱికొన్ని మతంబులవారు విజిగీష్వరి మధ్యము లనియెడి మువ్వురు దొరలంగల యది మండలంబని పలుకుచుందురు. మఱియు మయమతంబువారు విజిగీష్వరి మధ్య మోదాసీను లనియెడి నలువురు దొరలం గల యది మండలంబని పలుకుచుందురు. మఱియుఁ గొన్నిమతంబులవారు విజిగీషునకు వెనుకటి పార్ష్ణిగ్రాహాక్రందు లిరువురును ముందరి యరి మిత్రు లిరువురునుం గూడి విజిగీషుపతోడ నేవురు దొరలంగలయది మండలంబని పల్కుచుందురు. మఱియుఁ బులోమేంద్రుఁడు విజిగీ ష్వరి మిత్రపార్ష్ణిగ్రాహ మధ్య మోదాసీను లనియెడి యాఱ్వురు దొరలంగలయది మండలంబని పల్కుచుండును. మఱియుఁ గొన్నిమతంబులవారు విజిగీష్వరి మధ్యమోదాసీను లనియెడి నలుగురు దొరలకును నలుగురు మిత్రులం గూడి యెనమండ్రు దొరలం గలయది మండలంబని పల్కుచుందురు. మఱియుఁ గొన్ని మతంబులవారు విజిగీషునకు ముందరి యరిమిత్రాదు లేవురును వెనుకటి పార్ష్ణిగ్రాహాదు నలువురును విజిగీషువును గూడి పదువురు దొరలం గలయది విజిగీషు మండలం బను పేరఁ బ్రసిద్ధంబుగాఁ బలుకుచుందురు. మఱియు శుక్రమతంబు వారిట్టి విజిగీషుమండలంబు రాజులు పదునరును మధ్యమోదాసీను లిరువురునుం గూడి పన్నిద్దరు దొరలఁ గలయది యగుటం జేసి ద్వాదశ రాజమండలంబునకే తొలుతఁ జెప్పఁబడిన యమాత్యాది పంచప్రకృతి భేదంబుల వలనను స్వామ్యాది సప్తప్రకృతి భేదంబుల వలనను విజిగీష్వరులకుఁ గార్యంబువలన నయ్యెడి నుభయామ్యుభయ మిత్ర

భేదంబులవలనను సన్నియుఁ బ్రత్యేకంబుగాఁ గూడుకొన మున్నూట యిరువది నాలుగు మండలంబుల పర్యంతంబు గలిగిన మండల భేదంబులు బహుప్రకారంబులుగా బహుమతం బులవారలు పలుకుచుందు రయినను సకలమతసమ్మతంబును సకల లోకప్రసిద్ధంబును సకలలోక విజ్ఞాతంబునైన యది యీ ద్వాదశ రాజమండలంబేయగు నదియెట్లనిన. 12

## ద్వాదశరాజ మండలము

సీ॥ అరియును మిత్రుండు నరిమిత్రుఁ డవ్వల
సహిత మిత్రామిత్రుఁ డహితమిత్ర
మిత్రుండు ననఁగ భూమీపతులైదుగు
రల విజిగీషువు నగ్రమునను
వెనుకఁ బార్ష్ణిగ్రాహుఁ డనియెడు నాతండు
నాక్రందుఁ డనురాజు నవలి వంక
యందుఁ బార్ష్ణిగ్రాహకాసారుఁ డాక్రంద
కాసారుఁడన నల్వు రవనినాథు

గీ॥ లరిజిగీషులభూములయందనుండు
మధ్యముఁడు వారిచెంతను మనుపఁ గల్గి
యతనుదాసీనుఁ డన్నిట ఘనుఁడు దీనిఁ
దెలియద్వాదశ రాజమండల మటండ్రు ॥ 13

గీ॥ మతియు మిత్రుఁ డుదాసీన మనుజపతియు
నరియునన నింతమాత్రనే యగుచు నుండు
మండలమె పతి కీరితి మండలంబు
నౌరిది గెలుచుచె మండలశుద్ధియండ్రు ॥ 14

శ్లో॥ అష్టశాఖం చతుర్మూలం షష్టిపత్రం ద్వయేస్థితం।
షట్పుష్పం త్రిఫలంవృక్షం యోజానాతి స నీతివిత్॥

గీ॥ ఆరు పర్వదియును విరు దాఖ లొప్ప
నెనిమిదియు మూఁడువలములు సునిక రెంటి
యందు వేరుల నాలుగు సమరు ద్రుమాసు
నెఱుఁగు వాఁడిట్టి నయగతి నెఱుఁగువాఁడు॥ ౧౫

వ॥ ఇందలి యభిప్రాయము ౧౬

సీ॥ అరివిజిగీషువు లిరువురు కను మిత్రు
లెనమండ్రు నను శాఖ లెనిమిదియును
మధ్యమోదాసీన మానవేంద్రులు నరి
విజిగీషువును నన ద్రేష్కు నాల్గు
మహిని ద్వాదశరాజ మండలమున రెన్ను
డై దేశ ప్రకృతుల సమరఁ గూడి
రిపుజ నర్వాది మండలము లగు సదియును
షష్టిపత్రంబులు షడ్గుణములు

గీ॥ సంధి విరులు నయానయ యత్నయుగళి
నెపుడు సునికి క్షయస్థానవృద్ధులనఁగ
నలరు త్రిఫలంబులును గలయట్టి ద్రుమాసు
నెఱుఁగు వాఁడిట్టి నయగతి నెఱుఁగువాఁడు॥ ౧౭

వ॥ ఇందుకు మఱియొక పద్యము.

సీ॥ గనుయును గృహలాదిగాఁ గలయష్టప
ర్గంబనునట్టి శాఖలును గల్గి
సామంబు మొదలైన చతురుపాయము లనఁ
దాఁజెప్పంబునట్టి వేరులును గల్గి

యల విజిగీషుమండలమున కై దేసి
ప్రకృతులతో నెనుబదియు నవియు
రమణ సర్వాది మండలము లగు నవియును
షష్టి పత్రమ్ములు షడ్గుణాము.

గీ॥ ననెడి విదుఱు నయానయ యత్నయుగళి
నెపుడు సునికి క్షయస్థానవృద్ధు లనఁగ
నలరు త్రిఫలంబులును గల యట్టి క్రమాను
నెఱుఁగువాఁ డిట్టి నయగతి నెఱుఁగువాఁడు॥ 18

వ॥ కావున నందు నీ చెప్పిన ద్వాదశరాజమండలంబుల యుష్ట్ర
క్రమంబుఁ గ్రమంబున వివరించెద. 19

మండలచరిత ప్రకరణము

సీ॥ అలవిజిగీషువై నట్టి రాజునకును
వెనుకఁ బార్ష్ణిగ్రాహుఁ డనెడి రాజు
నవలఁ బార్ష్ణిగ్రాహకాసారుఁడను రాజు
శత్రువు లగుదు రీజగతిలోన
నాక్రందుఁడను రాజు నాక్రందకాసారుఁ
డను రాజు మిత్రులై యొనరుచుండ్రు
కావున నచ్చోటఁ గలిగిన మిత్రభూ
వరులచే శత్రుభూవరుల నెపుడు

గీ॥ గదలఁగా రాక యుండఁ బో రొదవఁ జేసి
తనకు ముందరఁ గల్గు శాత్రవుల మీఁద
దండు గదలంగవలయు నుద్దండలీల
వినుతి కెక్కుచు జయముఁ జేకొనెడికొఱకు॥ 20

సీ॥ అటులనే విజిగీషువై నట్టి భూపతి
 రసికుఁడై నీతిమార్గంబు మెఱసి
తన శత్రుమీఁదటఁ దన మిత్రభూపతి
 దన శత్రుమిత్రుపైఁ దనదుమిత్ర
మిత్రుఁడై నట్టి భూమీపతిఁ గవియింప
 నగు వారి కందఱ కవలనుండఁ
దనయరిమిత్రమిత్రుని గదలకయుండ
 నటఁగృతకృత్యుఁడై యధికుఁడైన

గీ॥ యుభయమిత్రుల రేఁచి పోరాదవఁ జేసి
తనకుఁ బిమ్మటఁగల్గు శాత్రవులమీఁద
దండు గదలంగ వలయు నుద్దండలీల
వినుతి కెక్కుచు జయముఁ జేకొనెడి కొఱకు॥ 21

వ॥ మఱియు నిట్టి విజిగీషువగు రాజు దనమిత్రుఁడుం దాను నిట్లిద్దఱుఁ గూడి యెదనెదనయుండెడి తన శత్రువుల నిటుదిక్కులను జిక్కించక యుక్కడంచి జయించి మించు తెఱంగు వివరించెద. 22

సీ॥ తానును నాక్రందధారుణీపతియుఁ బా
 ర్ష్ణిగ్రాహు నొవ్వఁగాఁ జేయవలయు
నాక్రందు నాక్రందనాసారు ననికంపి
 పార్ష్ణిగ్రహాసారుఁ బఱుపవలయుఁ
దనమిత్రుండును దానుఁ గూడుక తన
 యరిరాజుఁ బెకలించి చెఱుపవలయుఁ
దనమిత్రుచేతను దనమిత్రమిత్రుచేఁ
 దనయరిమిత్రునిఁ దఱుమవలయు

ఆ॥వె॥ ఉభయమిత్రుచేత నొగి మిత్రమిత్రుచే
శత్రుమిత్రమిత్రుఁ జెఱుపవలయు
నిటుల సహితవరుల నెఱుగఁడ గదుముచు
గెలువవలయు నల జిగీషువునకు ॥ 23

కం॥ ఈరీతి రెండుగడలన్
నేరుపుతో గెలువఁగోరు నృపతి గడిమిన్
వైరుల మెత్తురు, లేదా
వారి ధనుంగొలిచి నిలిచి పత్త్రింతు రిలన్ ॥ 24

చం॥ తనకును వైరికిన్ సమతఁ దాల్చిన చుట్టపుఁబెంకవారి నే
యనువున నైనఁ గూర్చుకొని యందఱినిం దనవారిఁ జేసికోఁ
జను నటులైన చుట్టములె చాల నలంచినయట్టి శత్రునిన్
జనపతి దా జయించుటకుఁ జాలఁగ శక్తుఁడగున్ సుఖస్థితిన్ ॥

ఆ॥వె॥ కారణములచేతఁ గాదె లోకులు శత్రు
లగుచు నున్కి మిత్రు లగుచు నున్కి
ఇటులు గాన శత్రు లయ్యేటికారణం
బులను విడువవలయుఁ బుడమితేఁడు ॥ 26

కం॥ పౌరత తాఁ బ్రధాన మగుచున్
ధరఁ గలిగిన ప్రజలనెల్లఁ దనవారలుగా
బరగింపందగు నటువలెఁ
బరగిన సర్వాంగరాజ్యపదవిం జెందున్ ॥ 27

ఉ॥ దూరమునందె యుండి పరదుర్గనివాసుల మండపేశులన్
గూరిమిఁ జూపి మిత్రులుగఁ గూర్చుకొనందగు నట్లొనర్చినన్
వారలు ప్రాణబంధువులు వశ్యులునై వినయంబు పెంపునన్
దారె యొనర్చుచుందురు తక్కిన మండలముల్ వశంబుగన్ ॥

చం॥ పటుబలుఁడైన మధ్యముఁడు పైఁదగ చందాన గూడి వచ్చిన౯
కుటిలత మాని తాను నరికూటువఁ గూడుచునుండు టొప్పుఁ దా
నటువలె శక్తుఁడై నిలుచునంతటి పూనిక నూనకుండుచోఁ
దటుకున సంధిసేయఁదగు దానవిధాన నిదానలీలల౯ ॥ 29

గీ॥ అధికుఁడైన యుదాసీనుఁ డదరినపుడు
సకలమండలనాధులు నొకటి యగుచు
సంఘధర్మంబుమై నుండఁ జనునపుడును
బలిమిలేకున్న శరణొంది బ్రతుకవలయు ॥ 30

## సంఘధర్మ స్వరూపము

కం॥ ఘనముగ నాపద లొదవిన
జనపతు లందఱును గూడి స్వార్థముకొఱకై
యొనఁగూడి యవి యడంచుట
యనుపమగతి సంఘధర్మ మనఁగాఁ బరఁగు౯ ॥ 31

## శత్రుమండలమును గుఱించిన వైశేషికవర్తనప్రకారము

కం॥ సహజుఁడు కార్యజుఁడనగా
బహి నిరువురె శత్రులరయ మానవపతికి౯
సహజుఁడు దాయాదుండౌ
సహితుఁడు కార్యజుఁడు వాని యస్యుందెంచు౯ ॥ 32

గీ॥ అరియెడఁ జరింపవలసిన యట్టి నడక
లయ్యె నాలుగు నుచ్చేద మపచయంబు
గాలమునఁ జేయు పీడన కర్శనంబు
లనుచు నయవిద్య లెఱుఁగువారంద్రు ధరను ॥ 33

వ॥ అదియెట్లనిన. 34

సీ॥ ప్రకృతుల నన్నింటిఁ బరిమార్చుట దలంప
        నదియుఁ దా నుచ్ఛేద మనఁగఁ బరగు
బలిమి భండారంబు గలిమి రిత్తఁగఁ జేయు
        నదియుఁ దా నపచయం బనఁగఁ బరగు
నెరవి మహామాత్యసంహార మొనరింప
        నది కర్శనం బని యనఁగఁ బరగు
యుగ్గరాష్ట్రాదులఁ దొడరి ఖండించుట
        యది పీడనం బని యనఁగఁ బరగు

గీ॥ నట్టి నాలుగు తెఱఁగులు నెఱిఁగి యరుల
యందుఁ గావింప నేర్చిన యట్టి ఘనుఁడు
సకల ధాత్రీతలంబును బ్రకట లీల
నేలువై వల నెల్ల జయించి మించు॥ 85

గీ॥ ఆశ్రయవిహీనుఁడై యుండి యదరెనేని
హీనబలుఁ డగుపతి నాశ్రయించెనేని
యెందుఁ బలువురితో వైర మందెనేని
యెపుడు భూపతి గడి శత్రు నడపవలయు॥ 86

చ॥ ఎంచు సమాశ్రయం బనుచు నెంతురు దుర్గము మిత్రు లంతఁ దో
డెంది మహాభిమానమును జెందిన శత్రుని వేళ యందె వే
టంతగఁ జేయఁగావలయు నాతనిఁ గొల్చు నమాత్యుఁ జంపియుం
గ్రందుగ రాష్ట్ర దుర్గముల రాయిడిచేఁ గడుఁ బీడసేసియున్ ॥

కం॥ తనమర్మము తన ఛిద్రము
దన విక్రమ మెఱిఁగి చెలుచుఁ దనవాఁడగుచున్
దనరిన శత్రువు లోపల
మనికొందినయగ్ని యడ్డు మాక్రమంబోలెన్ ॥ 88

ఉ॥ మాటికి సర్వతంత్రముల మర్మముఁ దెల్పెడువాఁడు గల్గు నె
చ్చోటను శాత్రవుం డసుమఁ జొప్పడుఁ దొల్లి రఘూద్వహుండు వా
మేటి విభీషణుం డను సుమిత్రసుతుండును గల్గఁ బట్టి యె
ప్పాటును లేక రావణునిఁ బట్టి వధింపఁడె వాలిఁ ద్రుంపఁడే॥ 39

సీ॥ బలవంతుతో మతఁ గలహింపుచును దన
యరి ప్రయాసంబున సంధి నప్పు
డితని భండారంబు నతని బలంబులఁ
జెఱుపఁగాఁ దగుఁ దనుఁ జెఱుపకుండ
నొకశాత్రవునిఁ బట్టి పెకలించి పైపై
నొక బలవద్వైరి యొదవెనేని
మునుపటి పగఱనే తనవానిఁగాఁ జేసి
కొని నేర్పుతోఁ గూడికొనఁగవలయు

గీ॥ కులమువారల తోడుతఁ గూడి బలియు
చందఁ గొని యుండువైరి నాతని కులంబు
వానికొకశత్రుఁ గల్పించి వాని మిగులఁ
బెంపు సేయుచు విను దరి నొంపవలయు॥ 40

సీ॥ విసముచేతనె యెందు విసము నాశము నొందు
వజ్రంబుచేఁ దెగు వజ్ర మెపుడు
మీలు మీలనుబట్టి మ్రింగుచు నుండును
గిరియును గిరిచేతఁ గట్టుపడును
దాయాదియును దన దాయాదిచేఁ జెడు
నటుగాన రావణు నడచు నప్పు
డల విభీషణుఁ బూజ నందించి పట్టె శ్రీ
రామచంద్రుండు గౌరవము జయము

గీ॥ ఇట్టి నయరీతి నెంతయు నెఱిఁగి నృపతి
వైరిఁ జెఱిపెడికొఱకునై వైరిదుల జుఁ
దైనవానినె పట్టి తా నాప్తుఁ జేసి
కొనుచు మెలపున జయముఁ గైకొనఁగవలయు ॥ 41

కం॥ ఏకార్యముఁ జేయంగాఁ
జేకొనఁ దిన మండలంబె చెదుపా టగుఁ దా
నాకార్య ముడుగవలయుఁ
గైకొన్న ధరాతలంబుఁ గదు రంజిల్లఁ ॥ 42

కం॥ దానమున సామమున స
న్మానమున నెమ్మలగఁ జేయఁదగుఁ దినవారిం
బూనుకొని భేదదండవి
ధానమ్ములచేతఁ బదులఁ దండింపఁ దగుఁ ॥ 43

వ॥ ఇది శత్రుమండలవర్తనప్రకారం బింక మిత్రమండలవర్తన
ప్రకారంబు వివరించెద. 44

## మిత్రమండల వర్తన ప్రకారము

కం॥ త్రివిధము హితాహితుల లో
నివు నిందుచున్నందు సములు గలరే యిది ని
శ్చయముపో 'సర్వస్స్వార్థం
సమీహతే' యనఁగఁ బరగు శాస్త్రముచెల్మిఁ ॥ 45

గీ॥ భోగమునంది వికారంబుఁ బొందెనేని
యొంచి మట్టంబునైన నొప్పించవలయు
మిగులఁగ వికార మొందినఁ దెగి వధింప
వలయు నిలఁ బాపకర్మంబు వైరి గాన ॥ 46

కం॥ మిగుల నుపకారియైనను
బగవానిఁ మిత్రుఁగాఁగఁ బాటింపఁ దగుఁ
మిగుల నపకారియైనను
దగఁ జుట్టమునైన విడుపఁ దగు జనపతికిఁ ॥ 47

కం॥ తనయెడఁ దనశత్రునియెడ
ననిశంబును బక్షపాతియై మెలఁగెడు మి
త్రునిఁ గూల్పవలయు నింద్రుఁడు
కినుకఁ మును విశ్వరూపుఁ గెడపిన మాడ్కిఁ ॥ 48

గీ॥ అహితునకు హిత మొనరించునట్టి మిత్రు
నైన విడువంగఁ దగుఁ దన యహితుమాడ్కి
హితుల పట్టున నెవ్వాఁడు హితము సేయు
వాఁడెపో మంచిమిత్రుఁ డివ్వసుధలోన ॥ 49

కం॥ ఆసుర క్తుండు విర క్తుఁడు
ననపల దుపకారకారి యగుమిత్రునిఁ దా
నసుపుగఁ దెలియుచు దోషం
బునఁ జెందినమిత్రు విడువ భూపతి దొసఁగుఁ ॥ 50

కం॥ కడుదొసఁ గొందని మిత్రుని
విడిచినచో నర్థధర్మవితతియు నడఁగుఁ
బుడమిం గావునఁ బతి యె
ప్పుడు సద్గుణములను దోషములఁ దెలియఁ దగుఁ ॥ 51

కం॥ తాసె నిరంబుగ నేరమిఁ
గానక మఱియాజ్ఞసేయఁగాఁ దగ దేరిం
దానే నేరమిఁ దెలిసిన
చో నుచితపు టాజ్ఞచేతఁ జొప్పడుఁ బతికిఁ ॥ 52

కం॥ నేరము లేవియుఁ జొరయని
వారిని దండించునట్టివసుధావిభుసం
గ్రూర మగుపాముఁ జూచిన
తీరునఁ బ్రజలెల్లఁ జూచి తిట్టుదు రెపుడున్ ॥ 53

కం॥ తగ నధికమధ్యమాధము
లగుమిత్రులతారతమ్య మరయుఁగ నలయున్
దగ నధికమధ్యమాధము
లగువారలపనియుఁ దెలియనగు నధిపతికిన్ ॥ 54

సీ॥ తెలియ కెవ్వరినైన నిందింపరాదు
లేనినిందలు గట్టెడువానిపలుకు
నగిలి వినరాదు మిత్రభేదములు వ్రాసి
సేయువారలఁ బతి చేరనీయరాదు ॥ 55

కం॥ పాటించి తెలుప నోపని
మాటయు మచ్చరపుమాట మధ్యస్థంబౌ
మాటయును బక్షపాతపు
మాటయుఁ బతి లెస్సఁ దెలిసి మతి సేయఁదగున్ ॥ 56

కం॥ తనచుట్టములకుఁ బోరాం
డినవొక్కనిఁ బట్టి వాదు నెఱపక వేగం
బున వారలలో వారికిఁ
గినుకలు మాన్పంగవలయు క్షితిపతి యెందున్ ॥ 57

ఉ॥ కాలముపేర్మిఁ దా ఘనము గౌరవ మొందుచు నుండుఁ గానఁ ద
త్కాల మెఱుంగురాజు గుణకల్పన కొంత ఘటించి నీచునిన్
జాలఁగ సంస్తుతింపఁ దగు సారెకు నాతని దుర్గుణంబు లె
వ్వేళను గప్పి పెట్టుచు వివేకవిలోకనచాతురీగతిన్ ॥ 58

కం॥ తనవారిని౯ బెఱవారిని౯
దనవారినె చేసికొనఁగఁ దగు జనపతి యెం
దును దా బహుమిత్రుం డై
నను వైరులు సెప్పినట్లు నడతురు పుడమి౯ ॥ 59

కం॥ తన కాపద యగువేళను
దనమిత్రుండైన కరణిఁ దన బంధువులుం
దనతంత్రియుఁ దన యన్నలు
దనతమ్ములు హితముఁ జేయఁ దా రోపుదురే ॥ 60

కం॥ క్షితిలోపల నతులదృఢ
వ్రతులై తగుతనదుమిత్రవర్గముచేత౯
బ్రతివీరు లైనవారలఁ
జతురతమై నిగ్రహింప జనపతి కౌను౯ ॥ 61

మ॥ ఇల నీరీతుల నీతిమార్గమునఁ దా నేప్రొద్దు వర్తించి ని
శ్చలితోద్యోగమున౯ జయేచ్ఛ గలరాజన్యుండు పెంపొందు మం
డలశుద్ధిం దగి శుద్ధమండలమున౯ వర్తించు నాశారదో
జ్జ్వలచంద్రుం దన భూప్రజావితతికి౯ సంతోషముం జేయుచు౯॥

వ॥ ఇది మండలశోధన ప్రకారంబు. ఇంక సంధ్యాది షడ్గుణంబుల
స్వరూపంబుఁ గ్రమంబున వివరించెద. 63

## సంధివికల్పప్రకరణము

కం॥ బలియుఁ డగువైరి గదిమిన
బలువగునాపదలఁ జెంది ప్రతి సేయఁగ నే
ర్పులు లేనిరాజు కాలం
బలవడఁ గడపుచును సంధి యమరించఁ దగు౯ ॥ 64

వ॥ అదియు గొన్నిమతంబులవారు కపాలసంధి, యుపహారసంధి, సంతానసంధి, సంగతసంధి, యుపన్యాససంధి, ప్రతీకారసంధి, సంయోగసంధి, పురుషాంతరసంధి, యదృష్టనరసంధి, యాదిష్ట సంధి, యాత్మామిషసంధి, యుపగ్రహసంధి, పరిక్రియసంధి, యుచ్ఛిన్నసంధి, పరదూషణసంధి, స్కంధోపనేయసంధి, యనం బదునాఱు విధంబులుగాఁ బలుకుదురు. ఇవి కొన్నిమతంబుల వారు పరస్పరోపకారసంధియు, మైత్రసంధియు, సంబంధ సంధియు నుపహార సంధియు నన నాల్గు తెఱంగులే యని పల్కుచుందు రైనను నిందులో నుపహారసంధి యొక్కటియ యీ కామందక మతంబునకు సమ్మతంబు. అది యెట్లనిన నెందును తనమీఁది దండెత్తివచ్చిన బలవంతుం డగుశాత్రవుం డెందైన నొకటిఁ గానుకఁ గొనక మగుడి చనండు కావున మైత్రిచేనైన సంధి యొక్కటి దక్క దక్కిన సంధు లన్నియు నయ్యుపహారసంధిలోని భేదంబులే యగు నైన నీపదియాఱు సంధుల స్వరూపంబుఁ గ్రమంబున వివరించెద. 65

సీ॥ సమసంధియ కపాలసంధియై పొలుపొందు
నుపహార మీఁగిచే నొనరుచుండు
సంతానసంధి నాఁ జనుఁ గూఁతు నిచ్చినఁ
గడుమైత్రి నెనయ సంగతపుసంధి
కలకాల మది యొక్కగతిఁ బ్రవర్తింపుచు
సమకార్యములు గల్గి చాల మించి
యాపదలందును నధికసంపదలందు
భేదంబు చెందక పెంపుఁ జెంది

గీ॥ యలమనుష్యముఖాంతర మొందునై సఁ
గట్టి కొట్టుచుఁ గాఁకలం బెట్టునెడల
నది సువర్ణంబులీలచేఁ జెదరి కుండుఁ
గనుక కాంచనసంధి నా వినుతిఁ గాంచు ॥ 66

సీ॥ మించికార్యము నిద్ధమెంచి సేయుటకునై
యదరుట యది యుపన్యాససంధి
యితనికి నుపకార మే నొనర్చితి మున్ను
నతఁడు నా కుపకార మటులఁ జేయు
నుపకార మిపుడు నే నొనరించుచున్నాఁడ
నిఁకమీఁద నా కుపకృతి యొనర్పఁ
గలఁ డితడని రాముఁ డెలమి సుగ్రీవుని
కొనరించినట్లుగా నొప్పు నిదియు

గీ॥ నెనెడు నదియును బ్రతికార మనెడిసంధి
యిరువు రొకయాత్రఁ గూర్చి తా కింపుమీఱ
సంధి సేయుట సంయోగసంధి యనఁగఁ
బరగు నీరీతు లెఱుఁగ భూపతికిఁ దగును ॥ 67

సీ॥ మనయిరువుర యోధులును గూడి మాకార్య
మిది యొనగూర్చిన నింత ధనము
మీ కిత్తుమని తాను మేకొన్నసంధి తా
నది పురుషాంతర మనెడుసంధి
మాకార్య మిది మీర చేకూర్చినను మీకు
నిట్టివస్తువులు మే మిత్తు మనిన
నది యదృష్టపురుషమనఁ దనరెడు సంధి
దేశాంశ మియ్య నాదిష్టసంధి

గీ॥ తనదు సైన్యంబుచేతనే తగ నొనర్చు
సంధి యాత్మామిషం బనుసంధి యండ్రు
ప్రాణరక్షణమునను సర్వంబు నొసఁగి
యలసియుండుట యది యుపగ్రహ మటండ్రు ॥ ౬౮

సీ॥ భండారమును దొకపా లిచ్చి యైన నం
దిచ్చెదాఁ కినసొమ్ము లిచ్చియైనఁ
బనుదుభండార మంతయు నిచ్చియైనను
సంధించి ప్రకృతిరక్షణ మొనర్చు
నది పరిక్రయసంధి యనఁ దెలుపొందును
ధనభూమిమే తెంచి తనపగఱకు
నొసగూడి యిచ్చిన నుచ్ఛిన్నసంధి యొఁ
పద్భూమి ఫల మింత దన మటంచు

గీ॥ సమర నిచ్చిన ఫలదూషణాఖ్యసంధి
ఫలమె విభజించి కందాయముల నొసంగ
నిర్ణయించుట స్కంధోపనేయసంధి
యిట్టి మార్గంబు నరవరుఁ దెలుఁగవలయు ॥ ౬౯

సీ॥ బాలుండు వృద్ధుండు బహుదీర్ఘరోగుండు
నిజబంధుదాయాదనిందితుండు
పిఱికి యైనయతండు పిఱికిబంటై యుండు
పిఱికిబంట్ల యతండు పసిదివాఁడు
పరిసరాజ్యాంగుఁడు విషయసక్తుండును
బహుచిత్తమంత్రుండు బహువిరోధి
పురుషులు వ్యసనముల్ గలిగినయతఁడును
వ్యసనముల్ గలుగుసైన్యములవాఁడు

ఆ॥ దైవహతుఁడు సత్యధర్మహీనుఁడు లావు
విడిచినతఁడు సురల ద్విజుల నెపుడు
గడవ నాడువాఁ డకాలయోధియు దైవ
చింతకుండు సంధి సేయఁ దగరు ॥ 70

వ॥ అది యెట్లనిన నిట్టియిరువది తెఱంగులవారును సంధానార్హులు
గాకుండుటకుం గారణంబులు గలవు వివరించెద. 71

సీ॥ బాలుం డెదురుగాఁగఁ జాలనికతమున
నని సేయఁగాఁ జూన రతనిబంట్లు
తానును నని సేయ లేనివానికి నుప
కారార్థ మెవ్వండు పోరానర్చు
ముసలివాఁడును రోగములు గల్గువాఁడు ను
త్సాహశక్తులు లేమి తమజనంబు
చేతనే భంగంబుఁ జెందుడు రెండును
విరసుఁడై జ్ఞాతుల విడచినయతఁ

గీ॥ డరికిఁ గైవసమై యుండు నట్టిజ్ఞాతి
జనులచేతనె మున్నుగాఁ జంపఁబడును
గాన వీరెల్ల సుఖసాధ్యులైనవార
లట్టివారలతో సంధి నెనయరాదు ॥ 72

సీ॥ కోఁచవాఁ డని సేయఁ గొఱఁగానికతమునఁ
దనుఁ దానె వెఱచి నాశనముఁ జెందు
నెడుఁ గోఁచలంటులఁ గలధీరుఁడైన వా
ఁడంట్లచే నాతి విప్పాటుఁ బొరయు

నరిచేత లంచంబు నంది పెచ్చుతనంపు
బంటులు పతిఁ గీడుపఱతు రెపుడు
లోభి జీతము లీయ లొంగెడుకతమున
బంటులు మొగియరు బవరమునకు

గీ॥ విరసరాజ్యాంగుఁ డరులతోఁ దురమొనర్చ
విసివి రాజ్యాంగములు వాని విడిచి పెట్టు
విషయసక్తుని గడు సుఖవృత్తి గెలువ
వచ్చుఁ గావున వీరితో పలదు సంధి ॥ 73

సీ॥ బహువిచారంబులు బహుచిత్తములు గల్గు
పతిమంత్రులకు నెల్లఁ బగతుఁ డగుచు
పలచిత్త మొందుటవలనఁ గార్యంబుల
యెడ వారిచేతనే విడువఁ బడును
పెక్కుదేగలయందుఁ జిక్కుపాపుర మని
బహువైరి యనువాఁడు పదరి బెదరి
యెట్టిత్రోవలఁ బోవు నట్టిత్రోవలయందె
స్రుక్కి శాత్రవులచేఁ జిక్కువడును

గీ॥ కరువు వ్యసనంబులును జెంది కలఁగువాఁడు
కోలుకోలేక తనుఁ దానె కూలుచుండుఁ
గాన వీరెల్ల సుఖసాధ్యులైనవార
లిట్టివారలతో సంధి నెనయరాదు ॥ 74

సీ॥ వ్యసనముల్ గలిగినయట్టిబలంబులు
గలవాఁడు పోటు కెక్కఁగ లేఁడు
దైవోపహతకుఁడు తనుఁ దానె చెడుచుండు
సత్యంబు ధర్మంబు సడలినయతఁ

దనువుగా సంధి సైకొనినమీఁదట సైసి
బెదరునుఁ దా మల్లడికి కలంగి
తలము దప్పినయట్టి దంతావళము పేటఁ
గొంచెపుమొసలిచే గుదిసినట్లు

గీ॥ చెలవు దప్పినయాతండు సలఁగి శత్రు
శాత్రవునిచేతనైనను నపయుచుండుఁ
గాన వీరెల్ల సుఖసాధ్యు లైనవార
లిట్టివారలతో సంధి నెనయరాదు ॥ 75

సీ॥ దేవుళ్ళఁ బాపలఁ దిట్టునాతఁడు ధర్మ
హీనుండు గావున నీల్గుచుండుఁ
గనుఁగొనలేక చీఁకటిలోనఁ గాకంబు
ఘూకంబుచేతను గూలినట్లు
కాల మెఱుంగక కలహించునాతండు
గాలజ్ఞయోధచేఁ గూలుచుండు
నాపదలకు మఱి యధిక సంపదలకు
దైవంబె కద నిమిత్తం బటంచు

గీ॥ దైవచింతకుం డన్ని యత్నములు మాని
యూరకుండియు చెడుచుండు నుర్విలోన
గాన వీరలతో సంధి గాదు తలఁప
యిట్టి మార్గంబు నరవరుఁ దెలుఁగవలయు ॥ 76

### సంధి కర్తు లగువారు

గీ॥ ఆర్యుఁడును ధార్మికుండు ననార్యుఁ డధిక
బలుఁడు దాయాదవర్గంబు గలుగునతఁడు
సత్యవంతుండు బహుజయశాలి సంధి
కర్తలని పల్కుచుంద్రు నయజ్ఞు లెందు ॥ 77

వ॥ అది యెట్లనిన, నిట్లు సంధానార్హులైన యేడుగురి తెఱఁగును క్రమంబున వివరించెద. 78

సీ॥ ఆర్యుఁడై తగువాఁడు ప్రాణబాధలయందుఁ
దనమంచితనమె వదలక యుండు
ధార్మికుండెందుఁ దనధర్మము విడువఁ
గడుఁ బ్రజారాగంబు గలుగుకతన
నతఁ డెదిరించిన నతనికై యందఱు
నని యొనర్తురు కాన నతఁ డసాధ్యుఁ
డగు ననార్యుండైన యతఁడు గూడకయున్న
నతఁడు శత్రులఁగూడి యడఁగఁజేయు

గీ॥ మొదలు ముట్టంగఁ బరశురాముని విధమున
నిట్టివార లసాధ్యులౌ టెఱిఁగి యందు
సంధి గావించవలయు నీతిగతిలోన
నీతిమార్గం బెఱింగిన నృపవరుండు ॥ 79

సీ॥ అధికుఁడెంతయు నన్ను నాక్రమించినచోట
నెన్నియత్నంబుల నెనసియైన
నతఁడు దా బలుసింహమాక్రమించినలేఁడి
లీల నెంచును దిక్కులేకయుండు
నధికుతో నేమాత్రమైనను గినిసిన
నల్పుండు మొదలంట నపుడె చెడును
బలవంతుతోఁ బోరఁ గలహించుమని నీతి
శాస్త్రంబు బలుకు చెప్పుటనులేదు

గీ॥ మొనసి పెనుగాలి కెదురని మొగిలు కరణి
నధికుతో నల్పుఁ డెదురలేఁ డటులఁగాన

ప్రతుకవలసిన భూపతి బలియుతోడ
సంధిసేయంగవలయు నిశ్చయముగాఁగ ॥ 80

ఆ॥వె॥ అధికుఁడైనర సన్నుఁడై వేళయైనచో
విక్రమించునట్టివిభునిసిరులు
చెందివెలయు గట్టుచెంతఁనమ్రుతఁజెంది
యసలఁ బ్రబలునసులయంద మొందె ॥ 81

సీ॥ దాయాదవర్గంబు దనకుగగ్గినవాఁడు
కడుమూఁకఁజెందెన కారణమున
భేదింపరాకుండుఁ బెనుముండ్లు బలసిన
వెదురులపొదలోని వెదురుమాడ్కి
సత్యవంతుఁడు దన సత్యంబు నడుపుచు
సంధికృత్యంబుల జారకుండు
గెలుపుపెయ్యెదఁ లెక్కగలవాఁడు వీరకైనా
పరశురామునిఁ బ్రతాపమునఁ బోలి

గీ॥ యతనిశౌర్యంబుచేతనే యఖిలదిశల
మించుభూపతులెల్లఁగంపించియుండు
రిట్టివార లసాధ్యులౌ పెంటఁగెలువఁడు
సంధిసేయంగవలయు నీజగతిలోన ॥ 82

కం॥ పెక్కు జయంబులు గల దొర
నొక్కటిగా సంధిగూడు నుర్వీ విభునిం
దిక్కని గొల్తురు వైరులు
చక్కనగాఁ దత్ప్రతాప సంతాపితులై ॥ 83

ఆ॥వె॥ సంధియయ్యెననుచు సత్యవంతులనైన
నమ్మియుండఁ జనదునరవరునకుఁ

జేయరానిబాస సేసియు నింద్రుండు
వృత్రుఁ జంపినట్టి విధమెఱింగి ॥ 84

ఆ॥వె॥ తనయుఁడైన ననుఁగు దండ్రియైనను రాజ్య
మంది యొకనిపార మొందుఁ గాన
లోకజనముపద్యలోనిది గాకుంట
ధరణిపతులసడకఁ దలఁప వలయు ॥ 85

కం॥ బలవంతుఁ డెత్తివచ్చిన
నలుకక దుర్గమున నిల్చి యంతటికంటెన్
బలవంతుఁ దెచ్చి తఱుమఁగ
వలయుఁ బటాపంచముగ నవారితశక్తిన్ ॥ 86

వ॥ మఱియు భరద్వాజమతంబున. 87

కం॥ తనయుత్సాహము బలిమియుఁ
గనుఁగొని యరిమీఁద నెత్తికె కలహింపఁ దగున్
ఘనసింహ మెదిరి పిదపటు
లసు వెంటాడంగఁ బాసులాయన నెంచున్ ॥ 88

కం॥ ఉచటుగల సింహ మొక్కటి
పదగజ సంఘములఁ గెల్చుమాడ్కిఁ బగఱపైఁ
బొదలిన తనయుత్సాహము
సుదుటుం గని గమకమునన సుఱుకఁగవలయున్ ॥ 89

కం॥ కదునల్పసైన్యనైనను
బడలికఁ బడి యొక్కశత్రు భంజించినచోఁ
బొదవై నతత్ప్రతాపము
కడిమినె యఖిల నితరశత్రుగణముం బొగదున్ ॥ 90

కం॥ సముతోడ నైనసంధియు
నమరుం గెలుపోటమియును ననిలో సందే
హముగన నిట్లనె పలుకఁడె
యమరగురుఁడు నిశ్చితార్థ మది కాదంచున్ ॥ 91

చం॥ బలియుఁగఁ గోరురాజు తనబల్మికి మున్ను సమానవైరితోఁ
జలమున నోరఁగాఁ జనకసంధియె చేయుట మేలు కానిచో
నలవడఁ బచ్చికుండ మెరయంబడి రెంటఁగ ప్రీలుకై వడిన్
బొలియుటె కాక గెల్పులను బొందుట లెందును జెందనేర్చునే॥

ఆ॥వె॥ సముల మనుచు బదరి సంధిసేయక మీఱి
పోరి యిరువురొకట బొలియరైరె
పందనైనయట్టి సుందోపసుందులు
గాన సములు సంధిఁ బూన మేలు ॥ 93

ఆ॥వె॥ తనకు న్యూనమైనతఱి హీనుఁడెత్తిన
సంధిసేయఁ దేని చాలఁ గీడు
తనిసిసట్టివాని యొదలిపై నొకమంచు
బొట్టుబడిన వడఁకు పుట్టకున్నె ॥ 94

కం॥ హీనుఁ డగు వైరి యెపలం
దా నెంమను న్యూన మెదలుతఱి సంశయము
న్మానుచు నిర్దయుఁడై పతి
వానియవిశ్వాస మెఱిఁగి వధియింపఁదగున్॥ 95

సీ॥ అరి కడుబలవంతుఁడైన సంధియుఁ జేసి
చేరి విశ్వాసంబుఁ జెంద నడచి
తాను నమిత్రనయట్టివానికై చని సుంది
తనయింగితాకృతుల్ గనఁగనీక

తనుప్రియంబులె పల్కి తనదుశౌర్యము తన
కనుపైనవేళ సేయంగ వలయు
నదియటులన్న నట్లనుసరింపుచుఁ దొల్లి
విశ్వాస మందించి వేళయెఱిఁగి

గీ॥ ఘనుఁడు దేవేంద్రుఁడుం దితి కడుపుఁజొచ్చి
కడుపులోనున్న పగఱ ద్రక్కఁగఁ జీఁటి
యల మరుద్గణకర్తయై యతిశయిల్లె
నిట్టిమార్గంబు నరవరుఁ డెఱుఁగవలయు ॥ 96

సీ॥ బలవంతుఁడగురాజు చలమునఁ బైనెత్తె
నాతనియువరాజు నతనిమంత్రి
తోనైనఁ దాను సంధానంబు గావించి
వారిలో వారికిఁ బోరుఁబెట్టి
యదియును గాకున్న నతనిప్రధానున
కెంతయుఁ దా ధనమిచ్చియైన
వలయు నర్థముల లేఖల నిచ్చియైనను
బరునియత్నంబులు నెఱపవలయు

గీ॥ నిన్నిరీతులఁ గార్యంబు లెసఁగకుండఁ
జేయఁ గడుసుప్రసుఁడై వైరిచెంతనుండు
వారిపై నెల్లను గడువిశ్వాస మొంది
యతఁడు సేసిన యత్నంబు లతఁడెమాను ॥ 97

కం॥ అరియత్నము లుడుపఁగఁ దగు
నరిమిత్రుల సంధిచేసియైనను లేదా
యరిపైభృత్యుల భేదింపుచు
నరిఁ దెఱుపఁగవలయు రసవిషాదులనైనన్ ॥ 98

వ॥ ఇట్టి యత్నంబులు చేసినను బెట్టిదుండగునట్టిపగఱ మట్టుఁ బడక
బిట్టు గదిమినయేని వెండియు, 99

సీ॥ బహువేషభాషలఁ బరగినవారలై
యాభిచారికనిమిత్తాదు లెఱిఁగి
యాశత్రుదేశంబు నందె కాపుర ముండి
సంచరించెడుఁ దనచరులచేత
నొకకొన్ని ప్రశ్నలు నొకకొన్ని శకునముల్
కడు నిదర్శనములుగాఁ గాఁ దెలుపఁ
జేసి శత్రుల విశ్వసింపఁ గావింపుచు
వారిచేతనె బహువ్యసనములను

గీ॥ భీకరోత్పాతములును గల్పింపఁజేసి
యిట్లు శత్రునియుత్సాహమెల్లఁ జెఱచి
వానిఁ దోఁకోలలనలయు నవార్యమహిమ
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 100

గీ॥ పుత్రమిత్రకళత్రాప్తసహాయవిత్త
వాహనాదులు సదనంబులును సౌఖ్య
నిమిషమున వ్యర్థమగుట లో నృపతి యెఱిఁగి
మిగులఁ గలవాంఛలకుఁ బూని మెలఁగరాదు ॥ 101

కం॥ బలమును ధనమును జుట్టం
బులు నిజదేహంబు రాజ్యమునఁ గీర్తితతుల్
దలఁకుచు సంశయదోలా
కలితముగాఁగనె వివేకి కదనమొనర్చున్ ॥ 102

సీ॥ తనసరిదొరయైనఁ దనమీఁద దండెత్తి
తనతోడ సంధిగైకొనకయున్నఁ
దా నటమీఁద నాతనితోడ సంధి గా
వలసినవాఁడయై వైర ముడిగి

కాలోచితంబైన క్రమమున సామదా
నంబులచేత భేదంబుచేత
నటు మట్టుపడకుండి యామీఁదఁదా మించి
యరి కసాధ్యంబైనయపుడు నిలిచి

గీ॥ చతురగతిఁ బొల్చు సన్నాహసహితసైన్య
పటలిచేతను జీకాకుపఱుపవలయు
నతఁడెటులఁ దప్పుఁడైకూడ నెటుల విఘుఁడు
'తప్తయోస్సంధి' యనెడి శాస్త్రంబెఱుఁగి ॥ 103

కం॥ ఈరీతి సంధికార్యము
దారయ వచింపుదురు మునులు తత్సంధి బలా
త్కారమునసైనఁ గార్యము
గౌరవలాఘవము లెఱిఁగి కావింపఁదగున్ ॥ 104

వ॥ ఇది సంధిస్వరూపంబు. ఇంక విగ్రహస్వరూపంబు వివరించెద.

విగ్రహ వికల్ప ప్రకరణము

కం॥ తమలోఁ దా రెప్పుడు కో
పముల నసూయలను బెరసి పంతము లపకా
రములె యొనరించుటలచే
నమరంగాఁ బొడము విగ్రహము మహిలోనన్ ॥ 106

ఆ॥వె॥ ఫలముగోరువాఁడు పగవారిచేతను
వెతలఁ జెందువాఁడు చతురుఁడగుచు
సహితుతోడ విగ్రహము సేయవలయును
బలము దేశకాలబలము లెఱింగి ॥ 107

వ॥ ఇట్టి విగ్రహంబు స్థానాపహారంబువలనను రాజ్యాపహారంబు
వలనను, వనితాపహారంబువలనను, గ్రామాపహారంబువలనను,

సర్థవిఘాతంబువలన..., ధర్మవిఘాతంబువలనను, జ్ఞానాపహారంబువలనను, జ్ఞానశక్తివిఘాతంబువలనను, మిత్రార్థంబువలనను, నవమానంబువలనను, నభిమానంబువలనను, బంధునాశనంబువలనను, నేకార్థప్రీతివలనను, ధనాపహారణంబువలనను, గృతానుగ్రహభేదంబువలనను, దైవంబువలనను, ప్రకృతిక్షోభంబువలనను, దేశపీడనంబువలనను, బహుజనద్వేషంబువలనను, గలుగుచునుండు నిందుకు శమనప్రకారంబెట్లన్నను గ్రంథంబున వివరించెద. 108

సీ॥ స్థానరాజ్యములకు సతులకు మఱియు దే
శములకుఁ గా పెచ్చు జగడమెల్ల
పుచ్చుకొన్నవి మళ్ళ నిచ్చుటచే నొకల్
గైకొన్నదిమయుక్తిఁ గనుటచేత
నర్థంబు ధర్మంబు నడపఁబో రాదవఁదా
లుటియష్ల యిచ్చి యేర్చుటలచేత
జ్ఞానాపహారంబు జ్ఞానశక్తివిఘాత
ములనైన జగడంబు చలము కొనక
గీ॥ పట్టునర్థంబు పదలి చొప్పటుటచేతఁ
దనకొనర్చ నుపేక్షచేఁ దాల్మిచేత
మందటిలఁ జేయవలయు నెమ్మదిఁ దెలంగ
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 109

సీ॥ ద్రోహం బధర్మంబులుతోఁ గూడుమిత్రుని
కలహంబుఁ దనయుపేక్షణముచేతి
నెనసినమంచిమిత్రునికై నజగడంబుఁ
దనదిగా వహియించుకొనుటచేత

అపమానమునఁ గల్గు సావిగ్రహం బను
నయముతోఁ గూడుపూనంబుచేత
అభిమానమునఁ బుట్టినట్టి వైరంబు సా
మంబుచేతనుఁ బ్రణామంబుచేత

గీ॥ బంధునాశంబువలనఁ జొప్పడినపోరు
దగిన యట్టి రహస్యవర్తనముచేత
మందటిలఁ జేయవలయు నెమ్మదిఁ దెలంగి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 110

సీ॥ ఏకార్థమునకుఁగా నిరువుర కగుపోరు
తనకోర్కి వదలి వీడ్కొనుటచేత
ధనముఁ గైకొనుటచే నొనరినజగదంబు
క్రోధంబుఁ జాలించుకొనుటచేత
నదరి చేయుననుగ్రహము మాన నగుపోరు
మగుడి యనుగ్రహమహిమచేత
దైవికగతిచేతఁ దనకైనజగదంబు
దైవంబు గూర్చుయత్నంబుచేత

గీ॥ మండలక్షోభమున నైన మచ్చరంబు
నందుకొనఁగూడి తగునుపాయములచేత
మందటిలఁజేయవలయు నెమ్మదిఁదెలంగి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 111

సీ॥ మించి దేశంబు బాధించఁగా నైనపో
రతనిదేశముఁ గూల్చునందుచేత
బహుజనంబులతోడఁ బరగినజగదంబుఁ
దగుసామదానభేదములచేత

మానుపఁగావలె మఱి యిట్లు పొడమెడి
కలహముల్ దా మాన్పఁగడఁగఁ డేని
సర్వంబు నొకవేళఁ జాల నాశనమొందుఁ
గావునఁ గడు విచక్షణత మించి

గీ॥ యేయుపాయంబుచేఁ బీడ యెసఁగకుండ
నాయుపాయంబుచే విగ్రహంబు లెల్ల
మందటిలఁ జేయవలయు నెమ్మదిఁ దెలంగి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 112

వ॥ మఱియుఁ గొన్నిమతంబులవారు శత్రుప్రవర్తనమువలనను, గ్రహంబులవలనను, వనితలవలనను, వాగ్దోషంబువలనను, నపరాధంబువలనను, బుట్టెడి వైరంబు లైదువిధంబులే యని పల్కుచుండుదురు. బాహుదంతితనూజుండు భూమియొరు లడ్డగించుటవలనను, భూమిబాధ గలుగుటవలనను. శక్తి చెఱుచుటవలనను, గడిరాజువలననుం బొడమెడి వైరంబులు నాలుగువిధంబులే యని పలుకుచుండు. మనుమతంబువారు కులమువలనను నపరాధంబువలననుం బొడమెడి వైరంబులు రెండువిధంబులే యనియును బలుకుచుండుదు రైన నందుఁబూన రాని విగ్రహంబులు ఇవియాఱువిధంబులు గల వవి యెట్లనిన.

సీ॥ అల్పఫలంబైనయది నిష్ఫలంబును
ఫలము నిశ్చయశీలఁ బరగునదియు
నప్పుడు దోషముగల్గి యామీఁద ఫలమిచ్చు
నదియును దోషంబు లప్పుడులేక
యటమీఁద ఫలయుక్తి నలరకుండెడునది
యప్పుడు మీఁదట దోష మందునదియుఁ
దా నెఱుంగనికూరతను మించువానిది
పరుల ప్రేరేపఁ జొప్పడునదియును

గీ॥ నొరుల కొఱకై నయదియును దెఱవకొఱకుఁ
గాఁగవచ్చినయది దీర్ఘకాలముదియు
నైనవిగ్రహముల నెల్ల మానవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 114

సీ॥ బ్రాహ్మణోత్తములతోఁ బరగిన నదియును
వేళ గాకుండెడివేళ నెందు
దైవబలంబుచేఁ దగువానితోడిది
కలహంబునకె నిచ్చఁ గాలు ద్రవ్వ
నెరికాండ్రు గల్గినక్షితిపతితోడిది
తత్కాలఫలయుక్తిఁ దగుచునుండి
యామీఁది నిష్ఫలమైవచ్చునదియును
తత్కాలఫలయుక్తిఁ దగులనీక

గీ॥ యంతమీఁదట ఫలయుక్తి నమరునదియు
ననఁగఁ దగినట్టి పైపదియాఱుతెఱఁగు
లైనవిగ్రహముల నెల్ల మానవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 115

గీ॥ చేయునప్పుడు మీఁదటఁజేటులేని
విగ్రహమ్మైన. యెపుడుఁగావింపవలయు
నవియ కా వన్నిపనులందు నటులఁగాఁగఁ
దలఁచి మెలఁగంగవలయు నిచ్చలు విభుండు ॥ 116

ఉ॥ అప్పుడు మీఁదటన్ ఫలము నందఁగఁ జేయువిశుద్ధకర్మముం
దప్పక యాచరించుజననాథుఁడు నిందిలఁ జెందకుండుఁ దా
నెప్పుడు నట్లుకాపున మహీస్థలిలో నిహముం బరంబుఁ దాఁ
జొప్పడఁ గూర్చునట్టిపని సొంపునఁజేయఁగ నొప్పుఁ బ్రాజ్ఞుఁడై ॥

చం॥ ఒకయనుమంతయర్థమునసుందెఱు లోభముచేఁ బరంబుఁ జెం
దక దిగ నాడఁగావలదు తత్పరలోకవిరుద్ధకర్మలం
బ్రకటముగాఁగ దవ్వులనె పాయుట మేలగు నిట్టి లాగము
ప్రకరము నల్కఁగావున నృపాలుఁడు సత్క్రియఁ జేయుటెతగున్

సీ॥ బలము పోషణ మంది చెలఁగియుండెడివేళ
నసురక్తిమై ప్రజల్ దనరువేళఁ
దాను జూచినచూపు దైవ మీడేర్పుచోఁ
దనమిత్త్రు లతిభక్తిఁ దనరువేళ
సకలసామంతులు సంధిఁగోరెడివేళ
నాప్తమంత్రులు గలయట్టివేళ
ధనధాన్యములు చాలఁ దన కొనఁగూడుచో
నుత్సాహ మాత్మలో నుబ్బువేళఁ

గీ॥ బరుల కిటుపంటి వెల్లఁ జొప్పదనియట్టి
వేళ నొనరింపఁగాఁదగు విగ్రహంబు
ధనము మిత్త్రుండు భూమి నాఁ దగినమూఁడు
గతులఫలముల నొకటైనఁ గలుగఁదెలిసి॥ 119

ఉ॥ మేలు ధనంబు ధాత్రిపయి నుంచుసువస్తులకన్న సంతసం
మేలు దలంప మిత్త్రుఁ దలమిత్త్రునికంటెను భూమి మేలగున్
మేలగుభూమిచేతఁ గడుమేలగు సంపద గల్గు సంపదన్
జాలఁగ బంధుమిత్త్రులును సద్గుణజాలము గల్గు నెప్పుడున్॥

కం॥ తనతో సమసంపదచే
నెనువాఁడెడిశత్రుజనుల నప్రతిహతమై
తనరుసుపాయముచేతనె
జనపతి శిక్షింపవలయుఁ జతురుం డగుచున్॥ 121

కం॥ బలహీనంబైన సుపాయ
మ్ములచేతనె తాని శాంతిఁ బొందింపఁదగున్
గెలుపులు దలఁప ననిశ్చయ
ములు గావున ద్వరితగతుల మొనయకి నృపతుల్ ॥ 122

మ॥ బలవంతుండగు శాత్రవుండు గినుకన్ బైవచ్చి బాధించినన్
గలఁగన్ బాలక నిత్యసంపదల నాకాంక్షించుచున్ బుద్ధిని
శ్చలతన్ వైతసవృత్తిచే వినతుఁడై శత్రుం బ్రసన్నాత్ముఁగా
నలరింపందగు సర్పవృత్తి నటు పాయంబెట్టి నేర్పొందుగన్ ॥

ఆ॥వె॥ పాముఁరీతిఁ గ్రూరభంగిఁ జరించిన
విభుఁడు నాశ మందు వేగ జగతి
సిరులఁ జెందుచుండుఁ జిరముగాఁ బ్రబ్బళ్ళ
లీల వినయవృత్తి వాలునతఁడు ॥ 124

ఆ॥వె॥ మత్తురీతి వెఱ్ఱిమాడ్కిఁ దా నూరక
యుండివేళఁ బైకి నుఱికి సింహ
మటులఁ గ్రమముచేత నందినయది జాల
కుండఁబట్టి విజయ మొందవలయు ॥ 125

సీ॥ తాఁబేటిలీల యెంతయును ముడుంచుకి
తనమీఁదవచ్చు బాధలకుఁ దాని
గట్టుకై యవి నిల్చి కదలక యోర్చుచు
ననువుగాకుండెడియట్టివేళ
యరిని మూపునఁబెట్టియైన మోవఁగనేర్చి
ప్రియభాషణంబులఁ బేలుపఱచి
కడుఁబ్రసన్నాత్ముఁడై పుడమివార్త లెఱింగి
యరియంతరంగంబునందు నిల్చి

ఆ॥వె॥ సమయమెఱిఁగి కృష్ణసర్పంబుగతిఁ జిఱ్ఱు
మనుచు నొడిసి యగ్నియటుల భగ్గు
రనఁగ నెగసి నీతియనుచేత ముందలఁ
బట్టి తివియవలయుఁ బరులసిరుల ॥ 126

చం॥ నిలుకడఁగాంచి మేలెఱుఁగునేర్పు వహించి పరాక్రమంబునన్
గులమున మించి సత్యమొనఁగూడఁగ ధైర్యదయాతిదానస
త్కళల వరించి యూర్జితుఁడు గౌరవశాలియునైనరాజు ని
చ్చలు నిలశత్రురాజుల కసాధ్యుఁడగున్ మదినెంచిచూడఁగన్ ॥

ఉం॥ పరుసముఁబల్కి మేల్మఱచి బాసలుదప్పి భయంబుఁజెందుచున్
గరువము దుఃఖమోపమియుఁ గల్గి ప్రమాదము జాగుచందమున్
విరసముఁజెంది జూదముల వేఁటల నింతులఁ బానలీలలన్
నిరతము నాచరించు నవినీతుఁడు సంపదఁజెందనేర్చునే ॥ 128

చం॥ గెలువఁగఁ గోరునట్టి దొర కీడుగుణంబులు గల్గుశత్రుపై
నలవుమెయిం ద్రిశక్తియుతుఁడై చనఁగాఁదగు నట్లుగాక ని
శ్చలగుణశాలియై తనరుశత్రుని మీఁదట నెత్తువాఁడు నే
ర్పులఁదనుదానె చంపుకొనఁ బూనుచునుండును నిందకర్హుఁడై ॥

చం॥ ఘనమగు రాజ్యసంపదలు గైకొను నిచ్ఛఁజెలంగి బుద్ధిచే
ననువగుమండలక్రియలనన్ని యెఱింగి దృఢప్రయత్నుఁడై
పనివడి విగ్రహస్థితులఁ బాగులఁజెందుచుఁ గార్యసిద్ధికై
యనిశముఁ బూనఁగావలయు నద్భుతశౌర్యసమగ్రచర్యలన్ ॥

వ॥ ఇదియు విగ్రహస్వరూపంబు. ఇంక యానప్రకారంబెట్లనిన.

## యానప్రకరణము

గీ॥ అధికబలవిక్రమంబుల నలరి ప్రకృతు
లాత్మగుణముల ననురక్తి నంది కొలువ
విజయమందుట కలమహీవిభుఁడు రిపుల
నడఁచుటకు దండువెడలుట యానమండ్రు ॥ 132

వ॥ అరియును విగృహ్యయానంబును, సంధాయయానంబును, ప్రసంగయానంబును సంభూయయానంబును, నుపేక్ష యానంబు ననియైదు తెఱంగులయ్యె వానిస్వరూపంబులు గ్రమం బున వివరించెద. 133

సీ॥ బలవంతుఁ డరిప్రధానుల నిగ్రహించి దం
డెత్తుటయును దనహితులచేత
నరిమిత్రులను నొంచి యరిమీఁద దండెత్తు
టదియును విగ్రహయానమండ్రు
వెనుక శత్రులసంధి నొనరి యన్యుల మీఁది
కరుగుటయును దాను నడ్డకట్టు
విమతులు సంధించి వేఱొక్క యరిమీఁది
కరుగుట సంధాయయాన మండ్రు

గీ॥ ఒక్కచోటికిఁ గదలి వేఱొక్కయెడకు
నన్యరీతిఁ బ్రసంగవశంబు కతనఁ
జనినయది ధాత్రియందుఁ బ్రసంగయాన
మండ్రు నయశాస్త్రవిదులైన యార్యులెందు ॥ 134

సీ॥ శౌర్యశక్తులమించి చాల మూఁకలగూల్పఁ
గలిగిన సామంతగణము తోడఁ
గలసి శాత్రవులను గదుమ నుద్యోగించి
కదలిపోవుట చూడ నదియుఁగాక
ఫలమిత్తునని ప్రతినలు పల్కి కొంచెపు
దొరలతోఁ గూడుక యరుగునదియుఁ
సమప్రకృతుల నొంపఁ దా రిరువురు గూడి
యిరువురు శత్రుల నే పడంప

గీ॥ మనువు సూర్యాంజనేయులు సనినరీతి
నరుగుటఁ దలంప సంభూయయాన మంది
రిట్టి యానప్రకారంబు లెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 135

సీ॥ శత్రుపై దండె త్తి చనుచోట నహితున
కపుడు సహాయుఁడై యతనికంటె
బలవంతుఁడగురాజు పైనెత్తివచ్చిన
మునుపటిశత్రుపైఁ జనక తాను
వాని నుపేక్షించి వానిసహాయుపైఁ
జన నుపేక్షయాన మనఁగఁ బరగు
వాసవసూతి నివాతకవచులపైఁ
జని యుపేక్షయానమునసె త్రాల్లి

గీ॥ ప్రబలులై మించినట్టి హిరణ్యపురని
వాసులను గెల్వఁగదలిన వైపు దనర
నిట్టియానప్రకారంబు లెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 136

గీ॥ అరికి వ్యసనంబు గల్గినయట్టివేళ
నరికి దైవంబు దోడుగానట్టివేళ
నదనుఁ తెకొని దండెత్తె నర్హమంత్రు
నీతిమార్గం బెఱింగిననృపవరునకు ॥ 137

ఆసన ప్రకరణము

వ॥ ఆసన ప్రకారంబు. 138

కం॥ అరియును విజిగీషుధరా
వరు లిరువురు బలిమికలిమి వడినొండొరులన్
దెరలింపలేక యుండుట
ధర నాసన మనఁగఁ బరగుఁ దజ్జ్ఞులచేతన్ ॥ 139

వ॥ అవియును విగృహ్యాసనంబును సంధాయాసనంబును ప్రసంగా
సనంబును, సంభూయాసనంబును, ఉపేక్షాసనంబును నన నైదు
వెలుఁగులయ్యె వానిప్పటిహాసంబులు గ్రహించుని వివరించెద. 140

సీ॥ ఒక్కరొక్కరి సీమ నొండొరుల్ గైకొను
మెండొడ్డి యెత్తిపోకుండుటయును
గడు వైరితోడ విగ్రహమంద వాఁడు చ
లింపఁడై సామ్యంబు కానివేళ
ధాన్యాదికము మిత్రవితులను గట్టియల్
గన్నను తోరకుండఁ గాఁచియుండి
ముట్టడిగాఁ జుట్టుముట్టువారును మనుంట
నట్టి దానును విగృహ్యాసనంబు

గీ॥ వైరి పైనట్లు ముట్టడి వైచి యొంచి
ప్రకృతు లప్పుడు చెడఁ బాపి పగఁ జెడంగ
వైభవము దేనిపైఁ జెడఁ గాలమెఱిఁగి
నీతిమార్గం బెఱింగి నిస్పృహుఁడుండు ॥ 141

సీ॥ రాజదానులుఁదు పూర్వమున నేవాతత
నములతోఁ బోరాడి వారుఁ దాను
నలసి చతుర్ముఖ సంధి సంధి యొనర్చి
నట్టులు విజిగీషు నరియుఁ బోరి
యలసి సంధియొనర్చి కలిసియుండుటయు సం
ధాయాసనంబనఁ దనరుచుండు
నది గాక యరిమీఁద నలవునఁ గదిసె దే
తో కప్రసంగము చెంది యొరునిఁజూచి

గీ॥ కడఁగి దండెత్తిపోయి తా విడిసియుండు
నది ప్రసంగాసనం బన నమరుచుండు
నిట్టి చందంబు లెల్లఁ దా నెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 142

సీ॥ అరివిజిగీషులఁ దా నాక్రమించుటకు మ
ధ్యముఁడు పై దండెత్తఁ దలచినప్పు
డరియును విజిగీషు వన్యోన్యమైత్రిచే
నొనగూడి బల్మిచే నుండు టొప్పు
నదిగాక ఘనుఁడైన యల యుదాసీనుండు
గనిసిన నరివిజిగీషులను
పక్కనవారెల్ల నొక్కటై యున్న సం
భూయాసనం బనఁ బొలుపుమీఱు

గీ॥ నిట్టిభేదంబులెల్లను నెపుడు చిత్త
మందెఱుఁగనుండ నేర్చిన యట్టిరాజు
మదరిపుల గెల్చి సకలసంపదలఁ బొల్చి
జనులు వినుతించ మించి యిజ్జగతి నేలు ॥ 143

సీ॥ బలియుఁడై కృష్ణుండు పారిజాతముఁ దెచ్చు
చోట నుపేక్షించి సురవిభుండు
పోరకయున్నట్లు పగతుఁడు బలియుఁడై
యున్నచోఁ దా నూరకుండునదియు
నొకహేతువునఁ జేసి యొకశాత్రవుఁడు పేర్చి
తను నుపేక్షించిన దానిఁగొనుచు
మును రుక్మియుండిన యనువున నుండుట
యది యుపేక్షాసన మనఁగఁ దనరు

గీ॥ యెట్టిభేదంబు తెల్లఁ దా నెపుడు చిత్త
మం దెఱిఁగియుండ నేర్చునయట్టి రాజు
పదరిపుల గెల్చి సకలసంపదలఁ బొల్చి
వసులు వినుతింప మించి యీజగతినేలు ॥ 144

## ద్వైధీభావ ప్రకరణము

వ॥ మఱియు ద్వైధీభావంబు స్వతంత్రపరతంత్రభేదంబున రెండు తెఱంగు లయ్యె నందు స్వతంత్ర ద్వైధీభావం బెట్లనిన. 145

సీ॥ ఇరువురు ప్రబలులఁ దన కిద్దఱుశత్రువు
బలవంతులై యున్నఁ గనుఁగొంచు దక
వారివారికిఁ జూడ వారివాఁడును బోలెఁ
దన్నుఁ దక్కొకటిగా నెన్నిపల్కు
నాకాశివతి నిరుగడల వర్తింపుచు
నందుఁ జేరువదాన సంధి యత్న
మును గమపుచు నిద్ద రెనయక యొత్తిన
నందులో బలవంతు నాశ్రయించి

గీ॥ వార యిద్దఱు వదలిన వారియరులఁ
దాన బలవంతు నొక్కనిఁ బూని కొలిచి
సమయఁగా నేర్చు కాలంబు గనపెనేని
యది ద్వైధీభావగుణ మని యండ్రు బుధులు ॥ 146

కం॥ సాధారణుఁడై యిరుగడ
భూధవులకు నెనసి ధనముఁ బొరయుట యది దా
సాధారణిఁ బరతంత్ర
ద్వైధీభావం బనంగఁ దనుఁ బెద్దలచేన్ ॥ 147

## సమాశ్రయ ప్రకరణము

వ॥ మఱియు సమాశ్రయగుణంబు బలవంతుండగు విభుండైనను గాక తనశత్రువునైన నాశ్రయించుటం జేసి రెండు విధంబులై యుండుఁ దత్క్రమం బెట్లనిన. 148

సీ॥ బలవంతుచే నొంపఁబడి నిరుపాయుఁడై
ప్రతిసేయఁగా లేక బడలినపుడు
కులమును సత్యంబు బలమును గల్గిన
యార్యుని నొక్కని నాశ్రయించి
వినయంబుతో నిత్యమును దొడగని చేరి
యతనిభావం బెల్ల నాత్మ నెఱిఁగి
చెప్పినక్రైవడిఁ జేసి వినీతుల
గతి గురువులఁ గొల్చుకరణిఁ గొల్చు

గీ॥ యతనిదయచేతఁ బరిపూర్ణుఁడై స్వతంత్ర
వృత్తిఁ జెందుచుఁ గ్రమమున వెలయు టొప్పు
నట్టి యన్యసమాశ్రయం బెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 149

సీ॥ అహితులచే నొచ్చి యార్తుఁడై యాశ్రయ
హీనుఁడై తన సంధిలేనివాఁడు
ధండారమైనను బలమునైనను భూమి
మైనను బూఫలంబైన మఱియు
సకలంబునైన నిశ్చలతఁ జెందుచు నిచ్చి
యతివినయంబున నతనిఁ జేరి
తా బల్మిఁజెందినతఱి నైన శత్రువుఁ
దాపదఁ జెందిన యప్పుడైన

గీ॥ పేశ యెఱిఁగి విజృంభించి విషముఁ ద్రుంచి
మైనఁ గొలిపించికొనియైన నలుఁ బొప్పు
నట్టి శత్రుసమాశ్రయం బెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 150

చం॥ వినుఁడు పేశగానితఱిఁ దాఁ బగవారలకెంటు సర్వముం
గినియక యిచ్చి, యిచ్చలును గ్లేశము వచ్చిన నైన నోర్చి పే
యునుపునన్నైనఁ దాకొని యసూయనునైనను జేరి క్రమ్మఱన్
మనుము ధరిత్రిఁ గైకొనుట మంచిది యెంచఁగ ధర్మజుం బలెన్ ॥

ఆ॥వె॥ కారణంబు లేక కవిసి కూడఁగరాదు
ఘనునినైన నీచజనునినైన
కారణంబు లేక కలసిన క్షయమును
వ్యయము దోషములును వచ్చుఁగాన ॥ 152

మ॥ ఇలఁ దేఁ గార్యప్రకారణంబున నె తా నెవ్వారితోనైన నే
ర్పులఁ బొందం బనిఁ గూడియుండిన యెడం బోఁ బొందిచిత్తంబులో
పల సమ్యంగొలఁగాను తండ్రినియుం జంపించి దుష్టాత్మకుల్
వెలయ స్నేమిత్త్రమైయట్టి సామజానులం దారెంచి హింసించుటన్ ॥

వ॥ ఇది షడ్గుణస్వరూపంబు. వీనిం గొందఱు పండితులు ద్వైవీభావసమాశ్రయంబులు సంధిమూలంబులే కావున సంధిగుణం బొక్కటియును యానమును నాసనమును విగ్రహమూలం బగుటంజేసి యానాసనంబులు విగ్రహభేదంబులే కావున విగ్రహగుణం బొక్కటియునుంగూడ నిట్టి సంధివిగ్రహంబులు రెండుగుణంబులే యని పలుకుచుందురు. మఱియు బృహస్పతి

మొదలయిన కొన్ని మతంబులవారు శత్రువునిచేత బాధింపం
బడినవాఁ డితరుని నాశ్రయించుటం జేసి సమాశ్రయగుణంబుఁ
బ్రత్యేకంబు గావున నా సంధివిగ్రహంబులు రెంటను నెట్టి సమాశ్ర
యంబు సంగూడి మూఁడు గుణంబులే యని పలుకుచుండుదురు.
మఱియుఁ గొన్ని మతంబులవారు సంధ్యాదిగుణపంచకంబును
విగ్రహమూలంబె కావున విగ్రహగుణం బొక్కటియె న్యాయం
బని పల్కుచుండుదురైనను వీని కన్నిటికిఁ బ్రత్యేకంబైన
యవస్థాభేదంబులు గలుగుటం జేసి యీ కామందకమతంబునకు
షాడ్గుణ్యంబె సమ్మతంబు ॥ 154

కం॥ ఈరీతిషడ్గుణంబుల
నేరుపుతోఁ దెలియునట్టి నృపవరుఁ డెలమిన్
వైరులను గెలిచి పారా
వారావృతమైనధరణీవలయం బేలున్ ॥ 155

చం॥ సరసవిహార సారయుతసద్గుణ సింధుగభీర నీతి సు
స్థిరరుచికీర్తిహార సుదతీజనమన్మథ సూర్యవంశవా
స్వరతర సేవితార్యజనసైన్యవిరాజిత సోమవారిభృ
ప్ఫురనిధిదాన సౌమ్యహిత సంతతశోభన సర్వసన్నుతా ॥ 156

కం॥ మండలశోధన సాధన
పాండిత్యా షడ్గుణప్రభావజ్ఞ ధరా
మండల పాలనఖేలన
వండితమత్తారిభూప దానకలాపా ॥ 157

భుజంగప్రయాతము.

ధరాధార దోర్దండ దానప్రచండా
పరాభేద్యమంత్రప్రభావ స్వతంత్రా

స్ఫురద్గాంగ భంగాహిభూషాంగవాణీ
తురంగాబ్జ శీతాద్రితుల్య స్వకీర్తీ ॥ 158

గద్యము :- - ఇది శ్రీమన్మదనగోపాలవరప్రసాదలబ్ధ సారసారస్వత భారద్వాజగోత్ర జక్కరాజయెల్లనామాత్యపుత్ర సుకవిజనవిధేయ శ్రీరామకృష్ణభక్త వైభవభాగధేయ వేంకటనామధేయ ప్రణీతం బైన కామందక నీతిశాస్త్రంబను మహాప్రబంధంబునందు మండల శోధనప్రకారంబును షడ్గుణప్రచారంబు నన్నది చతుర్థాశ్వాసము.

# ఆంధ్రకామందకము

## పంచమాశ్వాసము

కం॥ శ్రీవినుతాలోక జగ
త్పావన రఘురామ పాదపంకజయుగళీ
సేవాధురీణ శాంత
ప్రావృత కొండ్రాజువెంకటాద్రి నరేంద్రా ॥ 1

వ॥ అవధరింపుము. 2

### మంత్రవికల్ప ప్రకరణము

గీ॥ నృపతి షడ్గుణతత్త్వంబు నిశ్చయించి
గూఢ మగుచర్యఁ దగ మంత్రకుశలుఁ దగుచు
మంత్రివర్యులతోఁ గూడి మంత్రరీతు
లమర నూహింపఁదగు రహస్యంబుగాఁగ ॥ 3

కం॥ తన కాప్తుండై తగుప్రా
జ్ఞునితో మంత్రం బొనర్పఁ జొప్పుఁ బతిన్
దస కాప్తుండౌ మూర్ఖునిఁ
దస కాప్తుఁడుగానిప్రాజ్ఞుఁ దా విడువఁదగున్ ॥ 4

కం॥ ధర యెల్ల ససుభవించును
నరనాథుఁడు మంత్ర మెఱిఁగినం గాకున్నన్
బరిభవ మొందు స్వతంత్రతఁ
బరగియు మంత్రంబునెఱుఁగుప్రాజ్ఞులచేతన్ ॥ 5

కం॥ పగతులచే దుర్మంత్రం
దగుసదార చెడు దుష్టమంత్ర మగుయజ్ఞము దై
త్యగణముచే బడెఁ గావున
జగతిన్ సన్మంత్రమునఁ బొసంగఁగవలయున్ ॥ 6

చ॥ అనిశము ధర్మమార్గములయందె చరించినవారు సిద్ధమై
యొనరినయట్టి కార్యముల నూర్జితులై తగువారు పెద్దలై
తనరినవారు నై నగుణధన్యులు చెందినశాస్త్రమార్గ మెం
దును వదలంగ రాదు నయఘుర్యులకున్ నిజకార్యసిద్ధికిన్ ॥ 7

కం॥ జనపతి శాస్త్రముతో నెడ
సినచర్యల వేగిరమునఁ జెంది మెలఁగినన్
దనశత్రునిచే ఖడ్గం
బునకున్ గ్రాసంబు గాకపోవం గలఁడే ॥ 8

కం॥ బలిమిఁ ద్రిశక్తులలోపల
నల మంత్రము మంత్రశక్తి ననువొందక కే
వలము ప్రభావోత్సాహ
మ్ములఁ గల్గియు శక్రుఁ దోడె మును గురువునకున్ ॥ 9

ఉ॥ నీతి యొకింతయుం దెలియనేరని సింగము బల్మిచేతఁ దా
నేతటియందు నేనుఁగుల నెల్ల వధింపుచు నుంతు బుద్ధియున్
నీతియుఁ గల్గినట్టిపతి నేర్పున సింగపుగుంపులం గరి
వ్రాతము నుక్కునం గెలిచి వర్ధిలకున్నె ధరాతలంబునన్ ॥ 10

గీ॥ మునుపు సామాద్యుపాయముల్ మొనపవలయు
కాల మెఱుఁగుచు వైరిపైఁ గదియవలయుఁ
గాక మఱి కేవలంబు విక్రమముఁ బూని
మెలఁగువాఁ డెందు వగఁ జెంది కలఁగకున్నె ॥ 11

చ॥ చల మెదలించి భూవిభుఁడు శక్య మశక్యమునా పనుల్ గొడుం
జెలఁగెడిబుద్ధిచే నెఱిఁగి చేసిన మే లగు నట్లు గానిచో
నలవునఁ గొండ ఢీకొనినయమ్మదదంతికి దంతభంగమా
పొలుపున హాస్యరీతులను బొందక యెందు శుభంబుఁ జెందునే ॥

కం॥ తొడరి యశక్యపుఁ బనికై
బదలినచోఁ గీడ కాక ఫలమొందునె యె
య్యెడ విస్ను సవిఁగొనంగాఁ
గడఁగెడి పెనువెఱ్ఱికందు కడిఁ గొనఁగలదే ॥ 13

ఆ॥వె॥ మిదుత యగ్నిలోనఁ బడునటు నాశంబు
వచ్చుపనులఁ బూన వలప దెపుడు
తగినపనులె పూనఁదగు నగ్నిలోఁ బడు
మిడుత కేమి కలదు చెడుటకంటె ॥ 14

కం॥ ఇలలో దుర్లభమగుపని
బలియుఁడు మోహమునుఁ జెంది పదరిన నందున్
గలిగినయాపద లతనిం
గలకాలముఁ దాప మొందఁగాఁ జేయుఁదుదిన్ ॥ 15

కం॥ అనుపమమతిచే సిరులను
జనపతి దా నాక్రమింపఁ జను నేర్పున మె
ట్టనువుగ మెట్టెడునాతఁడు
ఘనమగుగిరి శిఖర మెక్కుకై వడి మెఱయున్ ॥ 16

ఉ॥ అందగ దుర్లభంబగుచు నందఱు మ్రొక్కులు మ్రొక్క నిక్కి పెం
పొందినయట్టిరాచఱిక మొక్కఁడ నించుక దుష్టవర్తనం
జెందినయేని నాశనముఁ జెందదె యెం దపచార మింత దాఁ
జెందినబ్రాహ్మణత్వము గృశింపుచు నిందల నొందుకై వడిన్ ॥

కం॥ విమలమతు లెంచి శాస్త్ర
క్రమమున నొనరించునట్టికార్యంబులు వే
గమె మంచిఫలము లిడుఁ దా
సమరంగాఁ బ్రోదిఁగనినయల వస మనఁగన్ ॥ 18

కం॥ అనువుగ నొనరించినపను
లనిశము ఫలియింపుచుండు నది కాకున్నన్
మనమునటఁ దాప మొసఁగపు
ముసు దెలియక సేయుకార్యములుబలెఁ బతికెన్ ॥ 19

గీ॥ నేర్పు మీఱంగ లెస్స యొనర్పఁబూని
కార్య మొకరీతి సఫలంబు గానివేళ
వాఁడు నించకుం దగినట్టివాఁడు గాఁడు
తానె దైవంబు కడుఁదోడుగానికతన ॥ 20

కం॥ ఫలములకై నిర్మలమతి
గలవాఁ డుద్యోగశాలి గావలె నెందున్
ఫలవిఘ్న మడరకుండన్
బలవద్దైవంబు నెఱిఁగి ప్రార్థింపఁదగున్ ॥ 21

కం॥ తనబలిమి నెదిరిబలిమిం
గనుగొని యరిమీఁద గదలఁగాఁదగు నెదుపం
దను నెఱుఁగుటెద్ది యదివో
జనపతులకు నెఱుక నీతిచాతుర్యంబుల్ ॥ 22

కం॥ ఆర్యులు విడుదురు నిష్ఫల
కార్యము నిశ్చితఫలంబు గలుగక యెడలో
కార్యము బహువైరముఁ గల
కార్యము కడుగ్లేశమదరుకార్యముఁ బుధమిన్ ॥ 23

కం॥ తగుకార్యములె విహితములఁ
దగిలినయవి యెప్పుడు మీఁదఁ దా మంచివియై
తగు నవి తొలుతన్ సజ్జను
లగువారిక్రమాగతంబు లై నవి పతికిన్ ॥ 24

గీ॥ ఎట్టికార్యంబు దనకును హిత వొనర్చు
నెట్టికార్యంబుచే నింద లెనయకుండు
సట్టికార్యంబె పూని చేయంగవలయు
నప్పు డించుకకతిసమై యడరెనేని ॥ 25

కం॥ సులభమునఁ గార్యసిద్ధులు
గలుగుటకై బుద్ధిచేతఁ గార్యము బూనన్
వలయుఁ బతి మంచిమిత్రులఁ
గలిగినచో సింహవృత్తి కడు మేలొకటన్ ॥ 26

చం॥ తొడిఁబడ మించి పైకుఱికి దుష్టవిరోధుల వంచి సంపదన్
వడయుట లెంచ దుష్కర ముపాయబలమ్మున నెదియైనచొ
ప్పడి తగుమావటీఁడు బలభద్రగజంబుశిరంబుమీఁదటన్
దొదరియు వాయుమార్గములతోడఁ బదం బిడు టెందుఁ జూడమే॥

ఆ॥వె॥ చతురమతి కుపాయసరణిచే సాధ్యంబు
గానివస్తు వించుకయును గలదె
యినుపముద్దయైన నిలలోన నీరుగా
కఱఁపఁ బడును చెఱిపి విఱుపఁబడును ॥ 28

కం॥ జల మింగలంబు నార్చుట
యిలమీఁదటఁ గడుఁబ్రసిద్ధి యాయింగలమే
బలువగు నుపాయశక్తిని
జలచలచలఁ దెరలఁజేసి జల మిగిరించున్ ॥ 29

వ॥ మఱియు మంత్రంబునకు జ్ఞానంబును, రక్షణంబునుఁ, బ్రకాశంబునుఁ బ్రశస్తియు నంగంబులును వ్యాపారంబు నుత్పత్తిక్రమంబునుఁ బరిశుద్ధియు ఫలసిద్ధియు నావర్తనంబును, ధారణంబును, మొదలయిన యవస్థాభేదంబులు గల వందు విధుండు సాక్షాత్కారంబునం దెలియనియర్థంబు లెల్లం దెలియుట యనెడి యవిజ్ఞాతవిజ్ఞానంబును దెలిసినయర్థంబు కళ్యపూర్వకంబుగా నిర్ణయంబుఁగావించుటయనెడి విజ్ఞాతనిశ్చయంబును నందు రెండు కార్యంబులు బ్రసక్తంబులైన నొకటి గావనుట యనెడి సందేహచ్ఛేదనంబును, వెండియు సంధివిగ్రహంబులలోన పృష్ట సమ్మతంబున సంధియ మంచిదనుటఁ దెలిసి యదియును భేదపూర్వకంబైన చెప్పయని తెలిసికొనుట యనెడి శేషదర్శనంబును నను నిట్టి చతుర్విధ భేదంబులుగల జ్ఞానంబు మంత్రులవలనను సంభవించుంగావున. 30

సీ॥ మంత్రముఁ దానును మతులందు చెప్పగాఁ
బరిశుద్ధిసేయు టుత్పత్తియంద్రు
తనరు నుత్పత్తిచేఁ దనమంత్ర మది చెప్ప
తెలిసి రక్షించుట స్థితియటంద్రు
చాల దానినిఁ బ్రకాశంబుగాఁ జేయుటే
మఱి లయ మని యంద్రు మంత్రమునను
నిన్నియు నెఱుఁగుచు నిది దేశ మిది కాల
మిది యాయ మిది వ్యయం బిది బలంబు

గీ॥ దీని కిది యుక్త మంచును దెలివితోడ
మంత్రవిదులను గూడి నెమ్మదిఁ దలంగి
శాస్త్రమార్గంబు వదలక చతురుఁ డగుచు
మంత్ర మూహింపవలయును మనుజవిభుఁడు ॥ 31

కం॥ జనపతి తనమంత్రులయా
జ్ఞనె మెలఁగుచు నుండి యెట్టిజనులను దాఁ గా
వినక మఱి యన్నిపలుకులు
వినవలయును మంచిమాట వెదకెడికొఱకై ॥ 32

కం॥ తనమది మదించి పనియెడఁ
దనమంత్రుల మీఱుపతి ప్రధామంత్రుఁడు పే
దని నింద నొందు నతనిని
గనుఁగొని రిపు లాక్రమింపఁ గడఁగుదు రెపుడున్ ॥ 33

కం॥ మంత్రము రక్షింపఁగవలె
మంత్రము మూలంబు మిగుల మనుజేంద్రునకున్
మంత్రము నెడఁ దాఁ జెడుఁ ద
న్మంత్రము రక్షింప రక్షణముఁ గనుఁ దానున్ ॥ 34

కం॥ చతురుఁడయి కాల మెఱుఁగుచు
నతులితగతి సింహవృత్తి నడరెడుధరణీ
పతి కార్యము సేయుతఱిన్
హితులును నది యైన నహితు లెఱుఁగఁగవలయున్ ॥ 35

కం॥ ఫల మెవ్వేళ నొసంగన్
గలుగుచుఁ గడువేగఁ గోర్కి ఘటియింపంగాఁ
గలుగుచుఁ బశ్చాత్తాపము
గలిగింపనియట్టిమంత్రిగతి మంచిదగున్ ॥ 36

## మంత్రాంగములు

ఆ॥వె॥ దేశకాలగతులు దెలియుట, సాధనో
పాయచింతయును, సహాయవితతి,
నాపదలకుఁ బ్రతిక్రియయుఁ, గార్యసిద్ధియు
నైదు మంత్రమునకు నంగము లగు ॥ 37

కం॥ పూనినపనిఁ జేయవలెన్
బూనినపను లెల్లఁ దొడరి పూనఁగవలయున్
బూని యొనరించునాపని
దా ననువుగ విరివికొనఁగఁదగు నాయమునన్ ॥ 38

కం॥ ప్రారంభింపక యుండుట
పురుషునకుఁ బ్రథమబుద్ధి పూనికతోడం
బ్రారంభించినపని యీ
డేఱుచుట ద్వితీయబుద్ధి యీధరలోనన్ ॥ 39

కం॥ సారెకు బహుమంత్రులతో
ఘారసుణుఁడు కార్యమార్గములు దలఁపఁదగున్
వారలకును సమ్మతమగు
సారపుఁగార్యంబుఁ బూనఁ జను నేర్పునరన్ ॥ 40

గీ॥ ఎంత సజ్జనులగువారు నింద సేయ
రెంతఁ దనమది సందేహ మొందకుండు
నెంత మంత్రులు సమ్మతిఁ జెంది యుండ్రు
తలఁప నటువంటిపనిఁ బూనవలయు విభుఁడు ॥ 41

కం॥ మంత్రులచే నిశ్చితమగు
మంత్రముఁ జింతింపవలయు మదిఁ బలుమాఱున్
మంత్రజ్ఞుఁడగుచుఁ బతిఁ దన
మంత్రముచేఁ దనమపనులు మఱి చెడకుండన్ ॥ 42

కం॥ వారలు మొగియక యుండన్
దా రొనరింపుదురు మంత్రితతి దదవడరన్
బోరులు మొగియక యుండన
సారపుభోగములు దమకు సమకొనుకతనన్ ॥ 43

## కార్యసిద్ధి సూచకములు

గీ॥ పౌరుషంబు సహాయసంపద మనఃప్ర
సన్నతయు దేహదార్ఢ్యంబు సమకొనుటయు
బుద్ధి విశ్వాసమును జాలఁ బొదముటయును
గార్యసిద్ధికి గుఱుతులై కానుపించు ॥ 44

కం॥ సులభములగు యత్నంబులు
గలుగుట, తగుసాధనములు గలుగుట, విఘ్నం
బులు లేకుండుట, కార్యం
బులకున్ ఫలసూచకములు భువి నివి తెలియన్ ॥ 45

కం॥ పలుమరు మదిలోఁ దలఁపఁగ
వలయున్ మంత్రము ధరింపవలయును యత్నం
బలరఁగ నటుగాని యెడం
ఆలియింపుచు నగ్నిలీలఁ జాల దహించున్ ॥ 46

కం॥ వెలివడు మంత్రం బాప్తుల
వలనన్ రక్షింపకున్న వసుధాపతికిన్
దెలిసి యటుగాన నాప్తుల
వలనను మంత్రంబుఁ బ్రోవవలె యత్నమునన్ ॥ 47

ఆ॥వె॥ కలువరింతపలుకువలనఁ గామమువల్ల
మదమువలన మఱి ప్రమాదములను
గదిసి గుట్టుఁదెలియుఁ గామినీవితతుల
వలన మంత్ర మదియు వసుధలోన ॥ 48

గీ॥ కంబములు లేక సోరణగండ్లు లేక
నడుమ గోడలు లేక పెంపడరుచోట
మేడపైఁ గానలో నైన మెలఁకు వలర
మంత్ర మూహింపవలయును మనుజవిభుఁడు ॥ 49

మంత్రిమండల వృత్తము

సీ॥ తొలుదొల్త మంత్రిమండలముతో మంత్ర మూ
హింపఁగాఁ దగు నభివృద్ధికొఱకు
సది యెట్టు లన్న దేవాచార్యమతము వా
రఖిలసమ్మతిఁ బదియార్వు రండ్రు
మనువు పన్నిద్ద రైనను జాలు నని పల్కు
మఱియు శుక్రాచార్య మతమువార
లిరువదియగుసంఖ్య నెంతు రీమంత్రుల
నితర మతంబువా రెటులనైనఁ

గీ॥ గలిగినందఱె చాలు మంత్రు లని యందు
రెటుల మంత్రులసంఖ్యఁ దా నెఱుఁగ నేర్చి
వారిఁ దెలియంగఁదగు వేఱు వేఱ సారె
శాస్త్రమార్గంబు వదలక జనవిభుండు ॥ 50

చం॥ హితుఁడయి మంచిపక్షమున నెన్నిక కెక్కుచు నీతిశాస్త్రసం
గతముగఁ గార్యచర్యలఁ దగం జరియించినవాఁడు నాత్మస
మ్మతుఁ డగువాఁడునైన తనమంత్రిశిఖామణి పల్కునట్టి యా
మతమె యొనర్పఁగా నగును మానవనాథున కెట్టివేళలన్ ॥ 51

కం॥ మును మంత్రనిశ్చయంబున
నెనసి నృపుల్ కార్యకాల మెఱిఁగి మెలంగన్
జనుఁ గాలము మీఱినచో
ననువుగఁ గల్పింపవలయు నది మగుడంగన్ ॥ 52

కం॥ అదను మదిఁ గోరుచుం దగు
నద నొక్కొకవేళ దొరకునపుడు దనపనుల్-
కాదవయిదికొనినఁ గ్రమ్మఱ
నద నబ్బుట దుర్లభం బటండ్రు నయజ్ఞుల్ ॥ 53

కం॥ మతిమంతుఁడు సన్మార్గము
గతిచే నద నెఱిఁగి సేయఁగాఁ దగుఁ గార్యం
బతినియతి నెటులనైనన్
క్షితిలోపల మంచిఫలమె చేకొనుచుండున్ ॥ 54

మ॥ ఇది యీరీతిది దీని కిట్లనుచుఁ దా నెంతే విశుదాత్ముఁడై
యదనన్ దేశమునందు భూపతి సహాయశ్రేణితోఁ గూడి స
మ్మద మొప్పన్ బరిశుద్ధపార్శ్వుఁడగుచున్ మత్తారివీరావళిం
అడుపంగాఁ దగుఁ గాక చాపలగుణేచ్ఛన్ వర్తిలం జెల్లునే ॥ 55

చం॥ అహితములైనఁ గార్యములయందు హితంబును బుద్ధి నేర్చి యీ
మహిపయి మూఢుఁడౌనతఁడు మంత్రులమాటఁ దిరస్కరించి తా
సహితులమీఁదటం జపలుఁడై కడు వేగమె పోయి వారునున్
మహితకరాసులెత్తి పరిమాఱినచోఁ జెలియు న్మనంబునన్ ॥

చం॥ ఎదిటిబలాబలంబు లొకయింత యెఱుంగక మంచిసాహసం
బొదవ మదించి మించి బలియుండను నేనె యటంచుఁ గొంచమౌ
మదిఁ దమకించుభూపతి సమంచితచంచలవృత్తి శత్రుపైఁ
గదలి దురంబులోనఁ బడుఁగాక సుఖస్థితి నుండ నేర్చునే ॥ 57

మ॥ అమితోద్యోగముఁ గల్గినట్టిరిపురాజానీకముం గ్రూరస
ర్పములం బోలె నయప్రవర్తనలచే భాసిల్లుభూపాలకుం
డమర న్మంత్రబలంబుచేఁ దనవశ లోనై యుండఁగాఁ జేయు ట
ర్హమగున్ ధారుణి సల్లొనర్చిన నృపాలాగ్రేసరుండై తగున్ ॥

వ॥ ఇది మంత్రస్వరూపం బింక దూతచారులప్రకారం బెట్లన్నను. 59

చం॥ అనువుగ మంత్రముం దెలిసి యందలి యర్థము లాచరించు రా
జనిశము దూతకృత్యములయం దభిమానముఁ గల్గి మంత్రులౌ
జనులకు నెల్ల మంత్రమున సమ్మతుఁడై తగుదూతఁ బంపఁగాఁ
జను సమయంబుఁ ద్రొబ్బుటకు శాత్రవమర్మవిభేదశాలియై ॥ 60

కం॥ తలఁచుకొనుశక్తి ప్రౌఢిప
పలుకులనేర్పులును శాస్త్రపరిచితిఁ గార్య
మ్ములయభ్యాసము నాయుధ
ములతెలివియుఁ గలుగువాఁడు భువి దూత యగున్ ॥ 61

దూతభేదములు

సీ॥ కార్య మెంతయు-హ_త్తఁగాఁ జేయఁజాలిన
యతఁడు నిసృష్టార్థుఁ డనఁగఁ బరగుఁ
జెప్పినట్లే పోయి సేయఁగా నేర్చిన
యతఁ డరయ మితార్థుఁ డనఁగఁ బరఁగు
నేమియు నెఱుఁగక యేలినాతనికమ్మ
లందించ శాసహారకుండు
జగతిలో నీరీతిఁ దగి మూఁడు దెఱఁగులై
చరియింతు రీదూతజనులు వరుసఁ

ఆ॥వె॥ బరజనంబు లిటులఁ బలికినఁ దా నిట్లు
పలుకవలయు ననుచుఁ దలఁచికొనుచుఁ
బోవఁదగినయెడకుఁ బోవఁగా వలయును
క్షితిపవరునసుజ్ఞచేత దూత ॥ 62

కం॥ అలజడివారల నాటవి
కులఁ దనకున్ లోనుజేసికొనఁదగు మఱియున్
జలములపెక్కులు త్రోవలు
దెలియఁగఁదగు దనదు సేనఁ దెచ్చుట కొఱకై ॥ 63

కం॥ అరిపురము నతనిసభయుం
జొరవలయుఁ బ్రకారరీతిఁ జొప్పడ నరిచేఁ
బరికింప ననుమతుండై
యురవుకొనం జనఁగ నొప్పు నిల దూతలకున్ ॥ 64

ఆ॥వె॥ శత్రు నతనిరాష్ట్రసారంబు నతని దు
ర్గంబు దుర్గరక్షణంబు మిత్ర
వితతి యతనికినియువేళ భండారంబు
తెన్నఁ దెలియవలయు లీల దూత ॥ 65

చం॥ తనవిభుఁ డెట్లుపల్కు మన దా నరితోఁ దుత నట్ల వల్కఁగాఁ
జనుఁ దనమీఁదఁ గైదువలు సాఁచిన నించుక భీతి లేక చూ
పున ముఖచేష్టవల్లఁ దలపోయుచు రాగవిరాగభావముం
గనుఁగొనఁగాఁదగున్ మఱియుఁగార్యమెఱుంగఁగ దూత చాతురిన్

చం॥ తనకు ననిష్టవాక్యములు దాఁకొనన్ జనుఁ గాపమున్ పుడం
బును మఱి క్రోధము న్విడచి పోఁ దఱుమం దిగు నిద్రవోవగాఁ
జన దొరతోడఁ గూడుకొని చాలఁ బరేంగితముల్ గనుంగొనన్
జనుఁ దనభావ మెయ్యెడఁ బ్రచారము సేయఁగ రాచ దూతకున్॥

గీ॥ వైరులందు నమాత్యాదివర్గ మనెడి
ప్రకృతులకుఁ గల్గురాగాపరాగములకుఁ
దెలియఁ దగు మఱి భేదింపవలయు వారి
నరసి భేదింపఁ దగు రహస్యంబుగాఁగ ॥ 68

కం॥ తనపతిగుణములఁ బ్రకృతులఁ
దను నడిగినఁ బలుకవలదు ధరణీశులతో
డను సర్వము మీ రెఱుఁగరె
యని పల్కఁగ వలయు మంచివగుపల్కులచేన్ ॥ 69

కం॥ కులమునుఁ గరుఁ బేరెన్నిక
గలుగుట ఘనమైనయట్టి కార్యపుసేతల్
కలిమి యన నాల్గుదెఱఁగులఁ
గల వినుతులఁ బలిని రిపుని గణుతింపఁ దగున్ ॥ 70

ఉ॥ జీతము రెండుదిక్కులను జెందెడివారలచేత శిల్పముల్
చాతురి గల్గువిద్యలు విచారము సేయునెపంబుతోడఁ దా
నేతఱి శత్రురాజు ఘటియించినకార్యము భేద్యకోటి ధా
త్రీతలభర్త సేయఁ దగురీతులు మాతయెఱుంగఁగాఁ దగున్ ॥

గీ॥ తీర్థముల నాశ్రమంబుల దేవతాల
యములయందుఁ దపస్వివేషముల మెలఁగు
నట్టిచారులతో మాటలాడవలయు
శాస్త్రరీతులు దెలియువ్యాజంబుచేత ॥ 72

కం॥ తనవిభుఘనత ప్రతాపం
బును మంచితనమ్ము సత్యమును గరిమ కులం
బును దానము నుత్సాహముఁ
బెను పొందఁగఁ బలుకవలయు భృత్యులతోడన్ ॥ 73

కం॥ ఇల నిదురవోతు మత్తుఁడు
గలభావమె పలుకుచుండుఁ గని మాత యొకం
గలయక నిద్దురవోఁ దగు
వల దెప్పుడు లోనములను వనితలఁ జాలన్ ॥ 74

కం॥ తనకార్యసిద్ధికొఱకై
ఘనముగఁ దడవైనయపుడు గడు వెతఁబడఁగాఁ
జన దెపుడు దూతవర్యుఁడు
తనకార్యము పొసఁగువిధమె తలఁపఁగ వలయున్ ॥ 75

వ॥ మఱియు రాయబారియగునతండు శత్రురాజు ననుసరింపుచు
నుండునెడఁ దమయేలికరాకయును నొడంబడిక యాలస్యంబైన
యెడఁ గ్రమంబున మంచిదనంబు మించ వంచనావాక్య
ప్రపంచంబులఁ గాలంబుఁ గడపుతెఱఁ గెట్లన్నను, దనవిభునకు

నొకయించుక వ్యసనంబుఁ గలిగియున్నకతనను, నొరులతో నొకయించుక వ్యాజ్యంబుగలుగు కతనను దమబంధువులలోనఁ గలహంబుఁ బుట్టిన నీతిపరుండు గావున నివియు వారించు కతనను ఫలకాలంబు గాన ధాన్యాదిసంగ్రహంబు సేయుచుండు కతనను దుర్గంబునకు సవరణలు సేయించుకతనను దన సైన్యంబులకు క్షేమంబుఁ గోరువాఁడై వర్షాదికాలదేశవిషయంబులవలనఁ దా రాకయున్నకతనను దాన ధనాదికంబు వట్టించుకొని వచ్చువాఁడై యున్నకతనను, వెలిగుడారంబులు వేసి పయనంబునకు సామగ్రి యొనఁగూర్చుకొనుచుండుకతనను, నాలస్యం బయ్యెనని యుచితరీతులఁ గాలంబు గడుపుచు నుండి. శత్రువునకుఁ గార్యకాలంబులోనఁ గూడకయుండుట చెప్పఁదెలిసి మగుడివచ్చియైనను రాకయుండి యైనను శత్రువార్తలన్నియు చెప్పఁగాఁ దనయేలికకు నెఱింగించవలయు మఱియును. 76

సీ॥ పగఱసామర్థ్యంబు బలమును దుర్గంబు
భండారమును మిత్రబంధుతతుల
నతఁడు పూనుచునుండు నట్టికార్యంబుల
తెఱఁగులు చెప్పఁగాఁ దెలియుటయును
గడలఁగావలివారి నడవులకడవారిఁ
దనవారిగాఁ జేసికొనుట మఱియుఁ
దమ కనిసేయఁగాఁ దగుచోట మగుడి పో
వనువైనచోటుల నరయుటయును

గీ॥ దూత యొనరించుపను లింద్రు దూతఱనిని
వలన నెఱుఁగంగ వలయును వైరిచర్యఁ
దనజనమ్ములయందును ధరణినాథుఁ
డరివరులదూతచేష్టల నరయ వలయు ॥ 77

### దూతచరవికల్ప ప్రకరణము — దూతలక్షణము

చం॥ తలఁపున మించి క్లేశములు దాఁకి ప్రయాసము నోర్చి దక్షుఁడై
చెలఁగుచుఁ బోవ రాఁ గలిగి శీలముఁ జెంది పరేంగితంబు సూ
హలు దనలో నెఱింగి కఠినాత్ముఁడు గా కటు యుక్తి పెంపునన్
గలిగినవాఁడు దూత యనఁగా నుతికెక్కుచునుండు నెచ్చటన్॥

వ॥ ఇది దూతలక్షణం బగు నింకఁ జారలక్షణంబు వివరించెద. 79

### చారలక్షణము

కం॥ పసులును జారులు శిల్పులు
ననఁ దగి దిశలందు ధూర్తులై తిరుగంగాఁ
దను వేగువారు వార్తల
ననువుగఁ దెలియుచును బలికి నవి తెల్పుటకై ॥ 80

చం॥ ఇలఁ గల దూరకార్యముల నెల్లఁ గనుంగొనఁ జాలునట్టి క
న్నులు పతి కెంతు నెంచఁగ వినూతనచాతురిఁ బొల్చువేగువా
రలె కద కాన వారలు ధరాతలమందుఁ జరించుచు సర్వవా
ర్తలు దెలుపం జనుల్ బతిహితంబుగ వచ్చుచుఁ బోవుచుండఁగ

చం॥ చెలఁగెడు సూక్ష్మసూత్రములచేత బలెం దనవేగువారిచే
నిలఁ గల సర్వవార్తలు మహీపతి దా నెఱుఁగంగ నొప్పు ని
ట్లలవునఁ జారచక్షుఁడయి యందము నొందినరాజు నిద్రచే
నలరినవేళ మేల్కొనినయట్టివిధంబున మించు నెంచఁగన్॥ 82

గీ॥ కదలుటలచేత వ్యాపించు గాలిలీలఁ
గిరణములచేత వ్యాపించు తరణికరణి
నరపతికి లోకసమ్మతులైన వేగు
వారిచేతనె వ్యాపించవలయు జగము॥ 83

చం॥ కనుఁగొన వేగువారనెడి కన్నులుగల్గినవాఁడు గాఁదగున్
జనపతి వారిచేతనె దిశాతతియందుఁ జరింపుచుండఁగాఁ
జను నటు గాక మూఢుఁ డయి చారులచే నిల సంచరించకుం
డినఁ బడు నంధుఁడో యన వడిన్ సమమై తగునట్టి పట్టునన్॥

కం॥ వైరులకుఁ గలుగుసంపద
వైరులవర్తనలతెఱఁగు వైరులయవి యీ
ధారుణి జనములకోరికె
సారెకుఁ బతి దెలియవలయుఁ జారులచేతన్॥ 85

వ॥ ఇట్టి చారులు ప్రకాశుం డప్రకాశుండు నన రెండు దెఱంగులై యుండుదు రందుఁ బ్రకాశుండు దౌత్యతఁ జెప్పంబడిన దూత యనం బరఁగుచుండు, నప్రకాశుండై గూఢచారి యనం బరఁగు నండ్రు, యజ్ఞంబునందు ఋత్విజుండు సూత్రంబుచేతనే మెలఁగు చందంబున నరవరుండును జారులచేతనే ధరాతలంబునందెల్ల సంచరింప వలయు, నందుఁ దౌత్యతఁ జెప్పంబడినదూతచేతనే శత్రురాజుల సంధికార్యంబులు మొదలైనరహస్యప్రచారంబు వెల్లను దెలియ వలయును. గూఢచారులచేతనే శత్రురాజుల బాహ్యప్రచారంబు వెల్లనుదెలియ వలయు నిట్టి గూఢచారులు సంస్థులుసంచారులు నన రెండుదెఱంగులై యుండుదురు. అది యెట్లనఁ గ్రమంబున వివరించెద. 86

## సంస్థగూఢచార లక్షణము

సీ॥ ఒకరివారై వేఱె యొకరివారగువారు
దాసళ్లరూపునఁ దనరువారు
సన్న్యాసులై కడు శాంతిఁ జెందినవారు
వేదముల్ సెప్పెడి విప్రవరులు

బహువేషధారులై పరగెడివారలు
మంత్రముల్ మంత్రించు మంత్రవిదులు
గుత్తకోర్లకు దున్నికొనియెడివారలు
కోమటులై యమ్మికొనెడివారు

గీ॥ సగుచు వైరులపురములయందు నిలిచి
విభునిచేతను ధన మొంది వేగువారు
చాలసుఖలీలచేఁ దమచరుల కెల్ల
నొరిమ నాధారరీతుల నుండవలయు ॥ 87

గీ॥ ఇటుల శత్రుపురంబులం దెపుడు నిలిచి
యుండు సంస్థులయొద్దకు నొక్కచరుఁడు
పరులదేశంబునందుఁ గొందలను దఱుచు
పలయు విభునకు నవ్వార్తఁ దెలుపుటకును ॥ 88

వ॥ ఇట్లు దేశవార్త లరయం దిరిగెడివారు, వంచాదులు, తీక్ష్ణులు, ప్రవ్రజితులు శస్త్రిలు, రసదులు, ననం బరగుచుండుదురు.
వారిప్రకారం బెట్లన్నను 89

సంచారగూఢచారలక్షణము

సీ॥ అష్టఁబెట్టుచు సూళ్ళయందు గ్రాసముఁ జెంది
తీక్ష్ణులు జోగులై తిరుగుచుండ్రు
ప్రవ్రజితులపేరఁ బరగెడిచరులు స
న్యాసివేషాదుల నంది యుండ్రు
శస్త్రవైద్యముఁ జేసి చరియింపుచును గొంద
అఖిలభూముల శస్త్రి లనెడివారు
రసవైద్యములు చేసి రసికులై తగు చుండ్రు
రసదులపేరింటఁ బొసఁగు వారి

గీ॥ అవనిపతి యిట్లు తిరిగెడియట్టిచార
నొక్కొ రొక్కరిగుఱుతులు నొక్కొ రొకరు
తెలియకుండఁగఁ బంపఁగా వలయు నెపుడుఁ
బవరుకొని యంద తొకరీతిఁ బలుకకుండ ॥ 90

చం॥ తనయెడ శత్రునందు సవధానముతోఁ బ్రతఁ బూని చేయఁగా
ననువగు యత్నముల్ మనసునందు నెఱుంగని యట్టిపంపరా
అనిశము నిద్రఁబోనియతిఁ డైనను నిద్దురఁ జెందువాఁడె యై
పనఁ దను మేల్కనన్ బొరయఁ గానకు దా పుత్రిమ్మఱన్ ధరన్

సీ॥ కారణం బేమియుఁ గలుగక కోపించు
వారల దండింప వలయు నెపుడు
కారణంబులఁ గోపగతిఁ జెందువారలఁ
దనవారిగాఁ జేసికొనఁగ వలయు
పరికెఁ బ్రవేశింప నది సందు గావునఁ
దనయందుఁ గలుగు ఛిద్రమును తెలిసి
దానమానములచేఁ దా మాన్పఁగాఁ దగు
నల రాజ్యకంటకులైనవారి

గీ॥ మొగము లెంతయుఁ జెదరఁగా మొత్త వలయు
జనవిభుం డిట్లు మిగుల నెచ్చరిక గల్గి
యుపరికైనట్టి సామదానముల నందు
పడి చెడినభూమి నిండింపఁ బాడి యంద్రు ॥ 92

కం॥ ఇంచుక సం దొనఁగూడిన
మించినరిపురాజ్య మాక్రమించఁగఁ దగు రా
జించుక సం దొనఁగూడిన
మించి జలము కలము నాక్రమించినరీతిన్ ॥ 93

వ॥ మఱియు నందులలోనిభేదంబు లెనయం దగి శత్రురాజుల యంతఃపురవార్తలెఱుంగఁజేయు వేగులవారివిధం బెట్లన్నను.

సీ॥ కానవివారలకై వడి వినకుండు
వానిరీతుల మూఁగవానికరణి
మెలఁగువారు నపుంసకులు జడవేషుఁడు
గూనుబోయినవారు గుఱుచవార
లటువంటిరీతుల యాకారములు గల్గు
కాయలు పండ్లమ్ముబోయవారు
చాకలవాడు బిచ్చాలవారలు నట్టు
పలు మెఱి శిల్పముల్ గలుగువార

గీ॥ లింటి బిడ్డలు బూటంద లిచ్చువారు
వివుతరాజులయంతఃపురములలోని
వార్త లెల్లను దెలియంగ వలయు నెపుడు
వేగువారలు గుఱిఁగానివిధముతోడ ॥ 95

గీ॥ గొడుగులును గిండ్లు సురటులు గత్తములును
బట్టువారలు పల్లకీ ల్మోట్టువారు
నగుచు వేగులవారలు పొగడవార్త
వెలిని గలవార్తఁ దెలుపఁగా వలయుఁ బతికి ॥ 96

సీ॥ పంటలవారలు వైద్యులు తపసులు
జ్యోతిషికుల్ వ్రతుల్ హాస్యపరులు
నాంధ్రవారలు నీళ్ల నందించు వారలు
జెట్టులు భుజియింపఁ బెట్టువారు

వీడెముల్ సొమ్ములు విరు లొసంగెడివారు
కలపముల్ గూరిచి యలఁదువారు
సింగారములు సేయు సంగడికాండ్రును
నాపతీర్థమువారు సామువారు

గీ॥ నాదియగువారి శత్రులయంద నిలిపి
యింగితాదుల నితరు లెఱుంగనీక
దాయ కెందును రసమిడఁ జేయవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 97

చం॥ పసుపడ నింగితాకృతుల భాషల నెవ్వ లెఱుంగకుండ నే
ర్పున మును బందుకట్టినలిపుల్గల కమ్మలచేత శత్రుప
త్రనముల నొందొరుల్ గడుఁ దిరంబగురీతి నెఱింగి వేసివా
రనుపుగఁ జెల్పఁగాఁ దగు ధరాధిపవర్యున కాప్తులై తగన్ ॥

చం॥ రవికిరణంబు లెల్లెడల రాజిలి నీరముఁ బీల్చుకై వడిన్
భువిఁ గల వార్త లెల్లఁ దమబుద్ధిబలంబున సంగ్రహింపుచున్
వివరముతో రహస్యగతి వేగులవారు చరింపఁగాఁ దగున్
వివిధములైన వేషములు విద్యలు శిల్పములుం దొసంగఁగన్ ॥

కం॥ ఏరీతి నిరులకొఱకై
వైరులఁ దా నాక్రమించు వారు నటులనే
వేరి యొనర్చు నుపాయ ము
దారగతిం దెలియ వలయు ధరణీపతికిన్ ॥ 100

శా॥ లక్ష్మీసంయుతనీతివిక్రమకళాలంకార లంకారణా
సూక్ష్మప్రాభవ రామభద్రసుగుణస్తోత్రోల్లసన్మంత్ర మం
త్ర క్ష్మారక్షణదీక్ష దక్షవిమతప్రఖ్యాతశౌర్యక్రియా
లక్ష్మప్రస్తుతచార చారవరజాలజ్ఞాతవార్తోజ్జ్వలా ! ॥ 101

కం॥ శ్రీ కర్ణాటాధిపద
త్తాకలితనవీనచామరాదికనృపచి
హ్నాకల్పవరశుభాంకా!
శ్రీకరమహనీయరూపజితమకరాంకా! ॥ 102

తరలము॥ వినయహార! సనయచార విదిత ధీరమండలీ
వినుతిహార కీర్తిపూర వీజిత తారకా శర
ద్ఘనదవార! మథిత ఘోరవైరి వీరశౌర్య ఖే
లన గభీర గుణవిహార లలితశూర సేవితా॥ 103

గద్యము॥ ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాదలబ్ధ సారసారస్వత నారి
ద్వాజసగోత్ర జక్కరాజు ఎల్లనామాత్యపుత్ర సుకవిజన విధేయ
శ్రీరామపదభక్తి వైభవ భాగధేయ వెంకటనామధేయ ప్రణీతం
బైన కామందక నీతిశాస్త్రంబను మహాప్రబంధంబునందు మంత్రి
ప్రభావంబును, మాతచారస్వభావంబు నున్నది పంచమాశ్వాసము.

# ఆంధ్ర కామందకము

## షష్ఠాశ్వాసము

కం॥ శ్రీదశరథ నృపనందన
పాదాబ్జస్మరణకరణపటుమానస స
మ్మోదితసజ్జనవిదితన
యాదిక కొండ్రాజువెంకటాద్రినరేంద్రా ॥ 1

వ॥ అవధరింపుము. 2

### ఉత్సాహప్రశంసా ప్రకరణము

ఉ॥ శ్రీరమణీయుఁడై నృపతిశేఖరుఁ డన్నిట బుద్ధిమంతుఁడై
చారులచర్యచే నెపుడు శత్రులబల్మి యెఱింగి యెంతయుం
గౌరవ మెంచ దూతలముఖంబునఁ గార్యము గానిపిమ్మటన్
వైరుల ఖేదపెట్టుచు నవారితలీలల దండు పోఁ దగున్ ॥ 3

కం॥ సమకొనుప్రయత్నమును స
త్త్వము చెందుచు సూక్ష్మకారఁ దగి నిల్కడయై
యమరినమతి ఫలసిద్ధిం
గ్రమమునఁ గను నరణి యగ్నిఁ గనుచందమునన్ ॥ 4

ఉ॥ జేగురుతాలఁ గుందనముఁ జెందినమాడ్కి దధిన్మథించినన్
వేగమె వెన్నపుట్టునరణిన్ వరబుద్ధిసమేతయత్నసం
యోగముగల్గి నిల్కడల నొందుచు నుండెడు నట్టి మంచి యు
ద్యోగముచేత నెల్లపుడు నొందు ఫలంబులు నిశ్చయంబుగన్ ॥

కం॥ అల యుత్సాహము బుద్ధియుఁ
జెలఁగగ నుద్యోగియైనక్షితిపతి యిలలో
పల సిరులకు నిలుకడ యగు
జలములకును జెంకియైన జలనిధివోలెన్ ॥ 6

కం॥ జలములచేఁ బాలితమగు
జలధినిగతి బుద్ధిచేత సంపదఁ బ్రోవన్
వలయును యుత్సోత్సాహ
మ్ములచే నది యెవ్వరు ప్రబలముగఁ జేయఁదగున్ ॥ 7

మ॥ ఇల నుత్సాహగుణంబునం బొదలి తా నెవ్వేళలన్ బుద్ధిచే
మెలఁగం జాలినయట్టి రాజువలన న్మేలౌ సిరుల్ వాసి పో
కలరు న్మేనులతోడ నీడ వెడబాయం జాలకున్నట్టిలీ
లల విస్తారముఁ జెందుచుండు నవి చాలన్నిక్కి పెంపెక్కుచున్ ॥

కం॥ అలయక వ్యసనములకుఁ గడుఁ
దలఁగుచు నుత్సాహమతులఁ దనరెడువిభునిన్
బలుసిరులు తామె చెందున్
జలనిధిలో నదులు చెందుచందం బందన్ ॥ 9

కం॥ జనపతి మతిఁగలిగియు దా
ననిశము వ్యసనములచేత నలసుండైనన్
ఘనసిరులు దన్ను విడుచును
వనితలు లేపంబులేనివానిం బోలెన్ ॥ 10

మ॥ ఘనమౌ కట్టియచేత నగ్ని బలియంగాఁ జేయుచందంబునన్
దనయుత్సాహముచేత సత్త్వమభివృద్ధంబై కనం జేయఁగాఁ
జను నిద్ధారుణి నట్లుకా విలసితోత్సాహంబు నిత్యంబు జెం
దిన యామర్త్యులుఁడున్ సిరిం గని సముద్దీపించుఁ జంచద్గతిన్ ॥

మ॥ తలఁపన్ సంపద నెల్ల ధూర్తయగు కాంతంబోలె భూజాని ని
చ్చలుఁ దాఁ బౌరుషయుక్తుఁడై యనుభవించంగోరి యత్నంబు భూ
స్థలిఁ బెంపొందఁ దగు నిట్లుగాక మిఱి యుత్సాహంబుతోఁ బాయుచున్
వలదెవ్వేళ నపుంసకుండటులె సుంతంగా మహీభర్తకున్ ॥ 12

కం॥ అందంద ధూర్తయై తగు
మందగమనఁ గూడునట్లు మఱి సిరి దగుఁ బో
యెందు నల సింహవృత్తిన్
ముందల వట్టీడ్చి తెచ్చి ముదమును జెందున్ ॥ 13

ఉ॥ ధళధళమంచు మించులను దార్కొను సారకిరీటరత్నపం
క్తులఁ దులలేనిచిత్రములతోఁ దనువైరిశిరంబులంటి ని
చ్చలుఁ జలమెచ్చఁ బాద మవిషాదముగా నిడకుండెనేని కే
వలవలమానమానసుఁ దవశ్యము దా శుభ మంద నేర్చునే ॥ 14

కం॥ పసగల యుద్యోగముచే
నెసగొలిపెడు చిత్తమనెడిమేసుఁగుచే స
ప్పసుమతిఁ బరులను దరువుల
వెస గదపక నృపతి కెంత విభవము గలదే ॥ 15

ఉ॥ చెనకినవైరిపైఁ జికిలిచేసిన భాసిలుపెద్దకత్తి దూ
సిన జనియించు చాయలు విచిత్రములై మదహస్తిహస్త ఖే
లనకరదండయుగ్మమున లావునఁ బట్టినఁ జిక్కుఁగాక మిం
చిన ఘనరాజ్యలక్ష్మి దనచేతికి నూఱక చిక్కదక్కనే ॥ 16

ఉ॥ ఉన్నతమై చెలంగు పద మొందఁ దలంచినయట్టివాఁడు దా
నున్నతమై చెలంగు పదమొందుచునుండును, గాక నీచమై
యున్నపదంబుఁ గోరుకొనుచుండెడినీచుఁడు చెందు నీచమై
యున్నపదంబుఁ దాఁ బడుట నొందెడు శంకదొలంక నెల్లచోన్ ॥

మ॥ తనకంటెన్ బొడవైనయేనుఁగులమీఁదన్ విక్రమంబొప్పఁ జెం
గస సింగంబు పదంబుఁ బెట్టుగతి రాజాగ్రేసరుం డెల్లచోఁ
దన యుత్సాహముచేత విక్రమముచేత న్మించ నత్యున్నతిన్
ఘనమైనట్టిపదంబుఁ గైకొను ధరాకాంతుల్ నుతుల్ సేయఁగన్॥

క॥ భయమెదలిన పా మొరలకు
భయమూఁగఁ దనపడగఁ జూపు దాగునఁ బతియున్
భయమునఁ బొరయనివాఁడై
నయగతిఁ దేజంబుఁ జూప నాయం బెందున్ ॥ 19

వ॥ ఇది యుత్సాహ ప్రకరణం బింక స్వామ్యాది సప్తాంగంబులకుఁ గల ప్రయోజనంబులును, వ్యసనంబులునుం గ్రమంబున వివరించెద నందు రాజప్రయోజన మెట్లనిన. 20

ప్రకృతికర్మ ప్రకరణము — రాజచర్య

సీ॥ విద్యలన్నియు జెప్ప విని యర్థము లెఱింగి
వర్ణాశ్రమంబుల వరుసఁ బ్రోచి
శస్త్రశాస్త్రంబులచందముల్ గనుఁగొని
యనిసేయునేర్పుల నభ్యసించి
యలవుమై నెపుడు వాహ్యాళి వెళ్ళగ నోపి
కార్యపద్ధతుల సంగతులు దెలిసి
రథములఁ గరులఁ బోరఁగ నేర్చి యెంతయు
బాహుయుద్ధమురీతి పదిలపఱచి

ఆ॥వె॥ మాయలెఱిఁగి పరుల మనసులు గనుగొని
కైదువుల పరీక్షఁ గనఁగఁ జాలి
సకలజనులు మెచ్చ జయపెట్టె మెలఁగుట
రాజచర్యలివి ధరాతలమున ॥ 21

సీ॥ మంచివారికి నెల్ల మంచివాఁడగుటయు
ధూర్తుల యెడఁ గడు ధూర్తగుటయు
సామదానంబులచందంబు భేదంబు
దండం బుపేక్షయుఁ దగ నెఱుఁగుట
మంత్రవిచారంబు మఱవక సేయుట
మంత్రమార్గమున సమ్మతి మెలఁగుట
మంత్రంబు రక్షించి మంత్రస్థిరుం డౌట
దుష్టజనంబుఁ బోఁ దోలుటయును

గీ॥ మఱియు దళవాయు లధికార్లు మంత్రిపరు ల
మాత్యులుఁ బురోహితాదులు నిత్యలీల
మెలఁగుసగతు లన్నియును లెస్స దెలియుటయును
రాజు చరియించుచర్య ధరాతలమున॥ 22

సీ॥ అరసి యమాత్యాదు లైనట్టి సప్తాంగ
మందలివ్యసనంబు లడఁచుటయును
గోపమందినవారి కోపంబు మాన్పుట
గురువు చెప్పినబుద్ధిఁ దిరుగుటయును
పూజార్హులగువారిఁ బూజింప నేర్చుట
ధర్మాసనము వెట్టి తప్పకుంట
రాజ్యబాధకులను బ్రహరించుటయు బంట్లు
జీతముల్ చెందుట చెందకుంట

గీ॥ చేసినవి సేయనివి పరీక్షించి యుంట
యెప్పుడు పేదరికంబున నెనయువారిఁ
గలిమిగలయట్టివారిని దెలియుటయును
రాజు చరియించుచర్య ధరాతలమున॥ 23

సీ॥ మధ్యమోదాసీనమాసవేళుల మార్గ
మరసి వారల సంధియందుటయును
వచ్చువారిని బోవువారి నెఱుంగుట
హితులఁ గూర్చుట వైరితతి నడఁచుట
యాంధ్ర బిడ్డల తెన్న యరసి రక్షించుట
నలుదిక్కులకును దూతలఁ బనుచుట
తనకు జీవనమునై తగు గనుల్ పసులును
గరులును గృషులాది గాఁగఁ గల్గు
గీ॥ నట్టి వన్నియుఁ జేకూర్చి యలరుటయును
దుష్టులగునట్టివారలఁ ద్రోయుటయును
మంచివారలఁ జేపట్టి మించుటయును
రాజు చరియించుచర్య ధరాతలమున ॥ 24

సీ॥ సకలజంతువుల హింసలు చేయకుండుట
యెందు నధర్మంబుఁ జెందమియును
మంచికార్యము లొనరించగాఁ బూనుట
దుష్టవాక్యములెల్లఁ ద్రోచియుంట
యియ్యంగఁ దగుచోట నియ్యంగ నేర్చుట
పుచ్చుకోఁ దగుచోటఁ బుచ్చుకొనుట
దండించఁ దగనిచో దండించకుండుట
దండార్హులగువారిఁ జెండుటయును
గీ॥ దెలియఁ దగినవి తెలియుట, తెలియఁదగని
యర్థములు విడుచుటయు, నిరర్థకములు
మాను టర్థంబుగలయవి పూనుటయును
రాజు చరియించుచర్య ధరాతలమున ॥ 25

సీ॥ అరిఁగోర్ల నెపుడు న్యాయంబుగాఁ గొనుటయు
నెఱిఁగి న్యాయంబుగా నిచ్చుటయును
దనప్రధానజనంబు ఘనముగాఁ బ్రోచుట
వికువగాఁ దగువారి విడుచుటయును
పైరంబు లడగించి వర్తించుటయు బంట్ల
తోడి విరుద్ధంబుఁ ద్రోయుటెందు
నెఱుఁగకుండిన యర్థ మెఱుఁగఁగా నేర్చుట
యెఱిఁగి యర్థము నిశ్చయించుటయును

గీ॥ సకలకార్యంబులందును జతురుఁ దగుచుఁ
బూనిసేయుచు నుండుట, బూనినట్టి
పనులఁ గడవెళ్ళగాఁ జేసి పరగుటయును
రాజు చరియించుచర్య ధరాతలమున॥ 26

సీ॥ నీతి మించఁగఁ జెందనిది చెందఁగోరుట
చెందిన దభివృద్ధిచేసికొనుట
యభివృద్ధిచెందినయర్థంబు శాస్త్రోక్త
మగురీతి సత్పాత్రమందు నిడుట
మఱియు నధర్మముల్ మాన్పుట యనునీతి
వికువ కెవ్వేళల నడచు టెందు
నుపకారయోగ్యులై యుండెడువారికి
నుపకారములు సేయుచుండుటయును

గీ॥ ధర్మమెప్పుడు ధనముగా దాఁచికొనుట
యెంచఁదగుఁ గీర్తి మించి వర్తించుటయును
దైవమును బ్రాపు దాపుగాఁ దలఁచికొనుట
రాజు చరియించుచర్య ధరాతలమున॥ 27

వ॥ అమాత్యప్రయోజనము. 28

## మంత్రి చర్య

సీ॥ ఆదాయములు గల్గు హరువుఁ గల్పించుట
యెఱిఁగి వెచ్చంబు సేయించుటయును
పైకొని పగవారి రాకుండఁ జేయుట
క్షితిపతి నెపుడుఁ బోషించుటయును
దండనీతియును మంత్రంబు నెఱుంగుట
యెఱిఁగి మంత్రఫలంబు నెనయుటయును
వ్యసనముల్ రాకుండ వర్తింప నేర్చుట
లెస్సగాభూమిఁ గాలించుటయును

గీ॥ మీఁదట ఫలంబు గలుగఁ దా మెలఁగి చెలఁగు
టాదిగాఁ గల్గియుండెడునట్టి వెల్ల
మంత్రిజనములపనులండ్రు మహిఁ దలంప
నిట్టి మార్గంబు నరవరుఁ డెఱుఁగవలయు ॥ 29

వ॥ రాష్ట్ర ప్రయోజనము. 30

## రాష్ట్ర చర్య

కం॥ బలమును భండారము ధన
ములు వాహనములును ధాన్యములు తృణకాష్ఠం
బులు మొదిలగువస్తుతతుల్
గలిగించుట రాష్ట్రమునకుఁ గల పను లరయన్ ॥ 31

వ॥ దుర్గప్రయోజనము. 32

## దుర్గచర్య

సీ॥ ఆపద తఱిఁ బ్రజ కాశ్రయంబగుటయు
భండారమున కున్కిపట్టగుటయు

నఖిలదేశంబులయందు నుండెడివార
లేయెడ నిలుకడ నెనయుటయును
బరులకుఁ బోట్లాట బాగుగాకుంటుట
ఘనమైనవిజయంబు గనఁగలుగుట
శత్రుల మిత్రుల సమకూర్పఁ గలుగుట
బలముల రక్షించఁ గలుగుటయును

గీ॥ గడిదొరలచేత మఱి పాలెగాండ్రచేతఁ
బీడఁ బొరయక యెందును బెంపుఁగనుట
మొదలుగాఁగల్గు నివి దుర్గమునకు బనులు
నృపతి యీమార్గముల నెల్ల నెఱుఁగవలయు॥ 33

వ॥ బలప్రయోజనము. 34

బలచర్య

సీ॥ విమతులఁ జెండాడి విజయంబుఁ గనుటయు
మిత్రులఁజేకూర్చి మెలఁగుటయును
జగతి నెంతేనియు సాధింపఁగలుగుట
ధనముల నార్జించి తనరుటయును
దూరకార్యముల నెందును వేగచేయుట
చెందినదాని రక్షించుకొనుట
నిజబలతతుల నెన్నికమీఱఁ గూర్చుట
పరచక్రములఁ గీడుపఱచకుండు

గీ॥ టాదిగాఁగల్గుచుండెడు నట్టి వెల్ల
ప్రాజ్ఞులగువారు బలములపనులటందు
రిట్టి మార్గంబు లెల్లఁ దా నెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు॥ 35

వ॥ మిత్రప్రయోజనము. 36

## సుహృచ్చర్య

సీ॥ పగవారలను మట్టుపడియుండఁ జేయుట
మంచిమిత్రులఁ బ్రబలించుటయును
భండారములచేత బలములచేతను
క్షితిచేతఁ బ్రాణంబుచేతనైన
నెల నుపకారములే చాలఁ జేయుట
మిగులనెయ్యంబుతో మించుటయును
గణుతింపఁ బ్రత్యుపకారంబుఁ గోరక
మంచికార్యములు సాధించుకొనుట

గీ॥ యాపదలయందు మిగుల సహాయుఁడగుట
సంపదలు చెందియుండిన సంతసిలుట
యరయ మిత్రుని పనులంద్రు ధరణినాథుఁ
డిట్టి రాజ్యాంగముల పనులెఱుఁగవలయు ॥ 37

వ॥ వ్యసనములకు. 38

## ప్రకృతి వ్యసనములు

ఆ॥వె॥ ఎందుచేత శుభము లెప్పుడు చెడిపోవు
నదియ తలఁప వ్యసన మనఁగఁ బరగు
వ్యసనియైనవాఁడు వెస నధోగతిఁ బడు
నటులఁగాన వ్యసన మడఁప వలయు ॥ 39

కం॥ దైవంబును మానుషమును
దైవము మానుషము రెండు దగులుటచే సం
భావితమగు వ్యసనము తా
భావముఁ దిదిమాన్పి దండుపోవఁగ వలయున్ ॥ 40

కం॥ జలమును దెవులును మారియు
నల దుర్భిక్షంబు చిచ్చు ననునైదు తెఱం
గుల వెలయు నెందు దైవిక
ములై నవ్యసనంబు లితరములు మానుషముల్ ॥ 41

కం॥ పౌరుషమున శాంతులచే
సారె విభుఁడు దైవికవ్యసన ముడుపఁ దగున్
బౌరుషముచేత నీతివి
చారముచే మానుషవ్యసన ముడుపఁదగున్ ॥ 42

వ॥ రాజవ్యసనము. 43

కం॥ అతినిష్ఠురమగుమాటయు
నతిదండము వేఁట పాన మతివయు జూదం
బతిఘనమగుదుర్వ్యయమును
క్షితి నివి వ్యసనంబు లండ్రు క్షితిపతి కెంచన్ ॥ 44

గీ॥ నిరత ముద్యోగవంతుఁడై నీతి నలరు
రాజు రాజ్యాంగముల నెల్లఁ బ్రబలఁజేయు
నటులఁగాకెందు వ్యసనార్తుఁడయ్యెనేని
తనదు రాజ్యాంగములనెల్ల తలఁకఁ జేయు ॥ 45

కం॥ అలధర్మార్థంబుల నా
కులుఁడగుచో మనసు దొట్రుకొని చెదరినచో
నిలతేనికి సన్మంత్రులు
దెలుపఁగఁదగు రాజచర్య ధీరత చెందన్ ॥ 46

వ॥ మంత్రివ్యసనము. 47

కం॥ అలసత జాడ్యము గర్వము
గలహము దెచ్చుట ప్రమాదగతి యుద్ధతియున్
బలువగు సప్తవ్యసనం
బులు మంత్రుల కెందు వ్యసనములు ధరలోనన్ ॥ 48

కం॥ తనమంత్రిజనము వ్యసనము
గనినయెడ న్విభుఁడు శక్తిఁ గలిగినవాఁడై
య్యును తెక్కలు విఱిగిన పులుఁ
గనగాఁ బోదపై నపదవి నందికయుండున్ ॥ 49

వ॥ భండారవ్యసనము. 50

ఉ॥ సారమునందె యుండుటయు దొంగలచేఁ బడిపోవు టెంతయుం
దీరఁగ వెచ్చమౌట చెడదింటయుఁ దెక్కఁగుచ్చోట్లపుక్కి నిం
దారగగూడఁబెట్టమి యనాదర భావముతోడ నుక్కి భం
డారమునందునుండు వ్యసనమ్ములగున్ ధరణీ తలంబునన్ ॥ 51

కం॥ వసుధన్ భండారమునకు
వ్యసనంబులు చెందెనేని యందగు వసులుం
లొసఁగవు గన భండారము
వ్యసనము మాన్పంగవలె నవశ్యము పతికిన్ ॥ 52

కం॥ ధరభండారమె మూలము
నరపతి కని నీతిపరులనంగా వినుటన్
దొర యెప్పుడు భండారము
గరిమ మెయిం బ్రబలుచుండఁగాఁ జేయఁదగున్ ॥ 53

వ॥ రాష్ట్రవ్యసనము. 54

చం॥ ఎలుకలు చిల్కలు న్మిడుత లెచ్చగువానలు వానలేమి దొం
గలు ప్రతిమూకలుం జనవు గల్గినవారల బాధ శత్రుమూఁ

కలు బసిఁ చచ్చుటల్ దెవులు గ్రమ్మట భూపతిచేతిభంగముల్
బలువగు మారిసంతుగకుఁ బట్టుటయున్ వ్యసనంబు భూమిపా ॥

గీ॥ పాశుపాల్యంబు గృషియును బణ్య మనఁగ
బరగువార్తనె ప్రజలెల్లఁ బ్రతుకు చుండ్రు
వారు వ్యసనంబు చెందిన వారు సేయు
పనులుచేకూడ వండ్రు భూపతికి నెందు ॥ 56

వ॥ దుర్గవ్యసనము. 57

కం॥ కసవును గట్టెలు విసము
ననలేకుండుటయుఁ గోటపడుట యగడ్తల్
రసములు యంత్రాయుధములు
నెసఁగమి దుర్గమున కెల్ల నివి వ్యసనంబుల్ ॥ 58

కం॥ ధర దుర్గమునకు వ్యసనము
పరగిన దుర్గంబు పనులు పసచెడు నివిలే
కిరవగు దుర్గముగల చోర
యరులకు మిత్రులకుఁ బూజ్యుఁడగు నెవ్వేళన్ ॥ 59

వ॥ బలవ్యసనంబులు. 60

వ॥ ఇంతియు వ్యసనయుక్తంబులగు బలంబులు పరిక్షిప్తంబును, విమానితంబును, వ్యాధితంబును, దూరాగతంబును, బరిక్షీణంబును, సభాయిష్టబలంబును, నవిక్షిప్తంబును, నంతశ్శల్యంబును, భిన్నగర్భంబును, నపసృతంబును, బరిమృష్టంబును మిశ్రంబును, నుపనివిష్టంబును, శూన్యబలంబును, మిత్రవిక్షిప్తంబును, బ్రహతాగ్రజనంబును, నస్వామిసంహితంబును, భిన్నకూటంబును, దుష్పార్ష్ణిగ్రాహంబును, సంధంబును, విచ్ఛిన్నవివధాసారంబును, నుపరుద్ధంబును, నమానితంబును, శూన్య

మూలంబును, సభృతంబును, బరిశ్రాంతబలంబును, నవాగతంబును, బ్రతిహతంబును, స్వవిక్షిప్తంబును, ప్రసిద్ధమూలంబును, ననృత సంప్రాప్తియు, గళత్రగర్భంబును, నాశాసిచ్ఛేదియు, దూష్య యుక్తంబు ననునివి ముప్పదినాలుగు తెఱంగులై యుండు నందు వ్యసనంబులు పరిహరింపరానివి యిరువది యొక్కటియును, వ్యసనంబులు పరిహరించవచ్చునవి పదమూడును గలవు. తత్ప్రకారంబు వివరించెద. 61

పరిక్షిప్తాది బలలక్షణము

సీ॥ అరిచుట్టుముట్టిన నటుత్రోవఁగానక
 చిక్కియుండినఁ బరిక్షిప్తబలము
జనపతిచేఁ దిరస్కారంబు గనుఁజెంది
 మదిరోషమంది విమానితంబు
నతిరోగములచేత నలసి యేపనులకు
 నసమర్థమైనచో వ్యాధితంబు
నతిదూరగతిచేత శ్రమతఁజెందుగతి నా
 ధావళి విడుచు దూరాగతంబు

గీ॥ గట్టములు తూపులును మును గూలిపోవ
క్షీణమైయుండు నల పరిక్షీణ బలము
వ్యసనమును జెంది మునుఁగుచున్నట్టికరినిఁ
బతికినప్పటి కనిసేయఁ బనికిరాదు ॥ 62

సీ॥ అనిసేయ నిట్టట్టు చనరాక యిఱుకున
 మెలఁగఁ గూడని యభూయిష్ఠబలము
బహుదేశముల కడపటనుండి వేళకుఁ
 జేరనేరని యవిక్షిప్తబలము

విషమూఁకలోన నెంతయు శత్రులుండిన
సదరు నంతశ్శల్య మనుబలంబు
నన్యోన్య కలహంబు నంది యైక్యముగాని
భిన్నగర్భంబను పేరిబలము

గీ॥ నొక్కరి ప్రదేశము వ్వల నుండి చేర
సనుపుగానక యుండిన నపసృతంబు
వ్యసనమును జెంది ముడుఁగుచున్నట్టి కతనఁ
బతికినప్పటి కనిసేయఁ బనికిరాదు ॥ 63

సీ॥ పిఱికిపంతంబునఁ బెగడెదురశవాయి
నొనగూడుఁబరిమృష్టమనుబలంబు
విపత్తిసైన్యముగూడి విడిసియుండుటఁజేసి
మించి రానేరని మిత్రబలము
మసుశత్రుల సమీపములనుండి యేతెంచు
నుపనివిష్టంబన నొప్పుబలము
తరతరంబును గొల్చి తగు ప్రాఁతమూఁకలై
శూరత గల్గని శూన్యబలము

గీ॥ సదరిమిత్రసహాయార్థమనిపినట్టి
మిత్రవిక్షిప్తమని మొనమేటి భటులు
చాలఁగూలినఁ బ్రహతాగ్రజనబలంబుఁ
బతికి నప్పటికనిసేయఁ బనికిరాదు ॥ 64

సీ॥ అధిపులతోఁ బాసియాధారమెదలిన
యస్వామిసంహిత మనెడి బలము
నధిపుబు గూలిన యప్పు దొందొరులకుఁ
గూటమొందని భిన్నకూటబలము

వెనుక శత్రులచేత వెతఁజెందు మష్పార్ష్ణి
  కగ్రాహమును పేరఁగలబలంబు
జగడంబులోన నేచ్చరికెకాఁడెదలిన
  నటు ముందుఁ గానని యంధబలము

గీ॥ ధాన్యసంప్రాప్తి చుట్టముల్ దనకు రాక
బడియువిచ్చిన్నవివధాసారబలము
వ్యసనములయందె మునుఁగుచు న్నట్టికతనఁ
బతికి నప్పటి కనిసేయఁ బనికిరాదు ॥ 65

వ॥ ఇంక వ్యసనంబులు పరిహరించి యనికిం బనికివచ్చు బలంబు
లెవ్వియనిన. 66

## బలవ్యసన పరిహార విధానము

సీ॥ రిపులు మార్గము గట్టి నుపరుద్ధ మది పెర
  త్రోవ నేతెంచిన దుర మొనర్చు
బహుమాన మొందని బలమమానిత మగు
  నది యిచ్చి మన్నించ నని యొనర్చు
నింపఁగాఁ దాపులేనిది శూన్యమూలమౌ
  నది తావుగల్పించ నని యొనర్చు
సభృతంబు జీతంబు నందకుండినబలం
  బదిజీత మిచ్చిన నని యొనర్చు

గీ॥ నలసి యున్నఁ బరిశ్రాంత మనఁగ బరగు
నలయికలు దీర్చనదియును నని యొనర్చు
నిట్టిబలముల వ్యసనంబు లిటుల మాన్పఁ
బనికి వచ్చును మగుడ భూపాలునకును ॥ 67

సీ॥ అడిగిన నీకున్న నాళచేవెతఁజెందు
నాళావిని ర్వేదియనెడి సైన్య
మిది యడిగిన దెల్ల నప్పు డొసంగిన
నది బలంబులఁగూర్చి యని యొనర్చు
దూష్యులతోఁగూడ దూష్యయుక్త మటండ్రు
తద్దూష్యులగువారిఁ దలఁగ ననిచి
యైన నాప్తులు కూరులగువారితోఁ గూర్చి
యనికిఁ బంచినసైన నని యొనర్చు
గీ॥ సధికమగునేర్పు లీరీతి నాత్మనెఱఁగి
తనకు విజయంబు చేకూరఁ దలఁచెనేని
యిటుల బలముల వ్యసనంబు లెల్లమాన్పఁ
బనికివచ్చును మగుడి భూపాలునకును॥ 68

కం॥ బలముల వ్యసనము లీగతి
నలవునఁ దా మాన్పఁడేని యందఁపు పతులన్
గలుగఁగ నేరవు గావున
బలముల వ్యసనములు మాన్చు పతి జయమందున్॥ 69

వ॥ ఇంక మిత్ర వ్యసనము. 70

కం॥ ఇల సప్తవ్యసనంబుల
వలనం జనియించునట్టి వ్యసనంబులు పై
రులచే నొచ్చుట దైవము
వలనన్ జెడు టివ్వి మిత్రవ్యసనము లరయన్॥ 71

కం॥ మిత్రుఁడు వ్యసనము నందిన
మిత్రుఁడు చేకూర్చుపనులు మిగులఁగఁ జెడుఁ గా
విమ్మిత్రుని వ్యసనము మాన్పిన
ధాత్రీపతి యెట్టిశేఖఁ దా జయమందున్॥ 72

గీ॥ ధరణి రాజ్యాంగముల యందుఁ దగిలి నిట్టి
వ్యసనములు మాన్పఁగాఁ దగు నద నెఱింగి
యుటుల మాన్పక మదమున నెనయు భూమి
పాలుఁ డరిరాజుచేఁ బరాభవము నెందు॥ 73

వ॥ ఇట్లు రాజు మొదలుగాఁ బలుకంబడిన యంగంబులకుఁ
బ్రాప్తంబులైన వ్యసనంబులలోన మొదట మొదటఁ జెప్పం
బడిన యంగంబుల వ్యసనంబులే గురుతరంబులగుచు నుండుఁ
గావున. 74

సప్తవ్యసనవర్గ ప్రకరణము.

కం॥ నరపతి దా వ్యసనంబులఁ
బొరయనిచో రాజ్యమెల్లఁ బోపగ నోపున్
నరపతి వ్యసనము చెందిన
నరయుచు రక్షింప రాజ్య మసమర్థ మగున్॥ 75

కం॥ తన సచివుని ప్రజ దుర్గం
బును భండారంబు సైన్యమును జుట్టము నెం
దును వ్యసన మందకుండగ
మనిచిన జనపతి త్రివర్గ మహిమను జెందున్॥ 76

తే॥గీ॥ శాస్త్రదృష్టిలేని జననాయకుని నంధుఁ
డనుచు నండ్రు ప్రాజ్ఞులైనవారు
అంతకంటె నంధుఁ డగుచ దివియును గ
ర్వమున నుంచినడక వదలునతఁడు॥ 77

కం॥ జనపతి యంధుం డగుచో
ననువగు మార్గంబు మంత్రులందింతు రిలన్
మును జదివి మత్తుఁడైనన్
జనతోఁ గూడంగఁ బ్రకృతితతి చెడఁజేయున్॥ 78

కం॥ కావున నమాత్యమతమున
సేవలనను మెలఁగి శాస్త్రదృష్టి వెలయఁగా
దా విడువవలయు వ్యసనము
లావల ధర్మార్థహాని యడరక యుండన్ ॥ 79

## సప్తవ్యసనములు

చ॥ పలుకుల వెట్టి యర్థములు పొరగపైచుట యొక్క దాష్టినాఁ
గలయవి క్రోధజంబులయి కన్పడుచుండు ధరాతలంబునన్
వెలఁదియు మద్యపానమును వేఁటయు జూదముఁ గామజంబులై
నలువు దలిర్చు నిట్టి వ్యసనంబులు భూపతి మానఁగాఁదగున్ ॥

వ॥ అది యెట్లనినను దత్ప్రకారంబు గ్రమంబున వివరించెద
వాక్పారుష్యమునకు. 81

కం॥ వేఱపొసఁగి నిరర్థకమై
కఱకరిగలపలుకు బలుకగా దెప్పరితో
మఱి పగఱను మృదువాక్యమె
మఱవక దనవారిఁజేసి మనఁగా వలయున్ ॥ 82

కం॥ కారణములేకయే వా
క్పారుష్యము వెలయుఁగ్రోధగతిఁ బలికెడు నా
క్రూరునకు వెఱచులోకం
బారయ మిణుగుర్లు చల్లు నగ్నింబోలెన్ ॥ 83

కం॥ కఱగరి బలుకును గైదువ
మెఱయుచుఁ బరమర్మభేదమే చూపినచో
గుఱుతగుఁ బ్రతాపవంతుఁడు
మఱిమఱియును దెరలిదెరలి మహిఁ బగఱయగున్ ॥ 84

కం॥ ఇల జనులకుఁ బరుసనగాఁ
బలుకుచు వెఱపింపవలదు పతి తియ్యనిప
ల్కులె పలుకవలయు నటులం
బలికినచోఁ బేదనైనఁ బ్రజ సేవించున్ ॥ 85

కం॥ జగతిన్ దుర్జనసాధక
మను నాజ్ఞయె దండమనఁగ నగు దండంబున్
దగినయెడఁ జేయఁగాఁ దగుఁ
దగుదండము సేయఁ బతిని ధర నుతియించున్ ॥ 86

మ॥ తెలియ న్వక్రసమైన యాజ్ఞగల ధాత్రీపాలుఁ డెంచుం బ్రజన్
దలఁకంజేయుఁ, దలంకుచుండు ప్రజ సంతాపంబుతో నైపలం
గలయుం, దత్ప్రజఁ గూడమించునరి సంఘం బంతవేగన్ క్షయం
బలయుం గావున ఘోరప్రజం దలఁకఁ జేయంగాదు భూజానికిన్ ॥

కం॥ ప్రజలను బాధించిన భూ
భుజుఁడు కటం బ్రబలుచుండు భువి నెల్లపుడున్
ప్రజలు చెడఁ బతియుఁ జెడు నా
ప్రజలు కషం బ్రబలఁ బతియుఁ బ్రబలును సుమ్మున్ ॥ 88

కం॥ ఎంతటి యపరాధుల ప్రా
ణాంతకమగు నాజ్ఞ సేయ దనుచితమగు భూ
కాంతుఁడు రాజ్యముఁ జెఱచిన
హంతనె దండింపఁదగు నయస్థితి మెఱయన్ ॥ 89

వ॥ అర్థదూషణము. 90

కం॥ చెఱుపంగఁ దగినవారలఁ
జెఱిపెదనని కినుకఁ బ్రియముచేసిన నది తా
ధర నర్థదూషణం బనఁ
బరగున్ నీతిజ్ఞులైన ప్రాజ్ఞులచేతన్ ॥ 91

కం॥ కారణములేక కోపము
పేరినగల ధనము వెచ్చపెట్టుట కౌఱగా
దారయ నాత్మ హితంబుల
పేరుపుతోఁ గోపనట్టి నృపతికి నెంచున్ ॥ 92

వ॥ మృగయావ్యసనము. 93

సీ॥ వాహనం బెక్కుచో వచ్చిన బడలిక
వాహనంబులఁ దోలి వడఁబడుటయు
వాహనంబులు దనపైఁ బున రాక యొం
డొకదిక్కుఁ జేర్చఁ జేటొదవు టెంచు
నాఁకట దప్పిచే నలయుట ప్రజలకు
నన్నపానాదిక మమరమియును
జలిగాలి యెండచేఁ గలిగినపీడలు
ప్రతియానములచేతఁ బరగుపీడ
గీ॥ కసవుచే తెల్లుచే వెండి యిసుకచేతఁ
జెట్లచే గట్లచే ముండ్ల పట్లచేత
వేళ్ళచే నీళ్ళచే నాటవికులచేత
వెలయుపీడలు వ్యసనముల్ వేఁటలందు ॥ 94

కం॥ పుట్టల మిట్టల గుట్టల
పట్టుల మఱి మోటచెట్లపట్టున నెపుడున్
బెట్టుకొను వెతలు వేఁటన్
బుట్టెడు వ్యసనంబు లండ్రు బుధు లెచ్చోటన్ ॥ 95

వ॥ మఱియును. 96

సీ॥ కానల నదులను గట్టుల గుహలందుఁ
బొదలచెంతల దక్కి పొంచియుండి
కినుకతోఁ బాలెగాండ్లను దోడి దొరలను
దను గడంగించినఁ దగులువడుట
యెంతయుఁ గినుకతో నెడసియుండెడుఁ దన
బలముచే దాయాదకులముచేతఁ
ద్రోవలఁ గడు మోసపోవుట మఱియును
ద్రోవల భ్రమయుచుఁ దొట్రుపడుట
గీ॥ యాది యగుదోషములు వేఁటలందు నెపుడుఁ
బొదము గావున నెప్పుడుఁ బుదమిలోన
వేఁటలాడెడితపుకంబు విడువవలయు
నీతిమార్గం బెఱింగినన్నృపవరుండు ॥ 97

చం॥ ఎలుగులు సింగముల్ పులులు నేనుఁగులుం బెనుదాము లాదిగాఁ
గలిగినక్రూరజంతువులు గ్రమ్మి భయమ్ములు మీఱుఁ గాడ్చి
చ్చులుపడిఁ జుట్టుకొంటయును జూపుల దిగ్భ్రమ మావహిల్లఁ దా
నలఁగుట వేఁటయందు వ్యసనంబులు రాజున కెంచిచూడఁగన్ ॥

వ॥ వేఁటయందు షడ్గుణములు. 99

చం॥ నిలుకడ గల్గులక్ష్యములు నిల్కడలేక చలించులక్ష్యముల్
బలువిడి నేయు, టాపము కఫంబును గ్రొవ్వు నడంగిపోవుటల్
మెలఁగెడు వేళలన్ శ్రమము మించకయుండుట, జంతుజాతికిన్
గల భయ రోషముల్ దెలియఁగల్గుట, వేఁటగుణంబులెన్నఁగన్ ॥

వ॥ ఇట్లయ్యును. 101

కం॥ ఇలఁ బ్రాణహారకములై
బలసినదోషములు పెక్కు ప్రాప్తించుటచేఁ
దలఁప మహావ్యసనంబై
పొలుపొందుం గాన వేఁట పోఁదగ దెందున్ ॥ 102

వ॥ అయినను మతి యొక్కతెఱంగైన సాధన మొకటైన యుచిత
క్రియలచేతనే వేఁటయందలి మంచి గుణంబులు గలుగుటకు
నుపాయంబులు గలవు గావునఁ దత్ప్రకారంబు వివరించెద. 103

సీ॥ వేఁటాడగా నిచ్చ విభునకుఁ గల్గెనా
దనపురంబునకుఁ బ్రాంతమునఁగల్గు
మలచెంతనైన నేఱులచెంతనైనను
దగి మృగంబుల నెందు దాఁటరాని
యగడితఁజుట్టిరా నసువొంది రమ్యమై
పొదలు ముండ్లు గల్గు పొదలు లతలు
విషకారణములైన వృక్షబలములేక
జలము బచ్చికలైన్ను చాలఁగల్గి
గీ॥ యర్ధయోజన పరిమితంబైన వెళవు
నిడుపు గల్గుచుఁ దగునట్టి యడవి యొకటి
యాప్త తతిచేత నిర్మింప నర్హమండ్రు
వేఁట లాడెడుకొఱకు భూవిభున కెందు ॥ 104

సీ॥ కప్పుమబ్బుల యొప్పుఁ గప్పుచాయలు గల్గి
పలుచనై కాయలుఁ బండ్లు గల్గి
ఘనగలు కొల్పెడి తావి పూవుగుత్తులు గల్గి
గఱుతు పేరెఱుగు ప్రాఁకులునుగల్గి

భృంగీసంగీత భంగీతతులు గల్గి
శారికా కీరికా సమితిగల్గి
హరిణీ కలభజాల కరిణీకులము గల్గి
పల్లీమతల్లికావళులు గల్గి

గీ॥ చాల కోఁతులుచేక మొసళ్ళులేక
శోభితములైన కొలఁకుల చోట్లు గల్గి
మిగులఁ జెలఁగెడు వనము నిర్మింపఁజేయ
వలయు నాప్తులచేత భూవల్లభుండు ॥ 105

సీ॥ పోపఁగాఁ గొట్టిన పుట్టలు మిట్టలు
శిలలు మొద్దులు ముండ్లచెట్లు గల్గి
నిండారఁ బూన్చిన నెఱియలు బొఱియలు
గుంటలు గోదముల్ గోబలు గల్గి
పరిఖవెంటనెయుంటి పలుదెఱంగుల తీవ
లల్లిబిల్లిగ నిండ నల్లికొనిన
రాణింపంబగు వనరాజిచేఁ జుట్టిరాఁ
తెలువొంది వెలిని ప్రమాఁపుటను వేక

గీ॥ మిగుల వెడలుపు చదురమై మెఱయునట్టి
భూమియును గల్గి తన శత్రు భూపతులకుఁ
జేరఁగా రాక రమ్యమై చెలఁగు వనము
నాగుసేయించవలయు భూపాలుఁ డెపుడు ॥ 106

వ॥ మఱియు నాటవికతతుల పనంబు తెలుంగంజాలి తనకు నాప్తులుం
గ్లేశాయాస సహిష్ణువులైన జనంబులచేతఁ దద్వనరక్షణంబు
సేయింపుచునుండెడి మృగయాధ్యక్షుండైన యతండు వివిధ
జాతుల మృగంబులం బట్టితెప్పించి యందు దుష్టమృగంబులైన

వానికి గోళ్ళును గోఱలును గొమ్ములునుం గొట్టించి యందు విడి
పించఁజేయ వలయు నంత. 107

కం॥ ఇతరంబగు పని మఱుపక
చతురత లివగల్గి యాప్తజనములతోడ౯
బతి ప్రౌఢున వేఁటాడగ
నతి సన్నాహమున వనికి నరుగఁగవలయు౯ ॥ 108

కం॥ జనపతి వేఁటాడగఁ ద
ద్వనసీమను జెందు నట్టితఱి నుండంగాఁ
జను నాప్తబలము ప్రాంతం
బునఁ గడు నాయత్తపాటు పొదలుచునుండ౯ ॥ 109

కం॥ అదవుల వేఁటాడంగాఁ
దొడరెడి సద్గుణములెల్ల దొరకుం దొరకు౯
బుడమిం గల్పితవనముల
యెడలనె క్రీడించు నిచ్ఛ యెసఁగినచోట౯ ॥ 110

ఆ॥వె॥ వేఁటయందు నిట్టి విధము మంచిది యని
పలుకుదురు ధరిత్రిఁ బ్రాజ్ఞులెల్ల
నటులఁగాక వనికి నవనీశ్వరుండు దా
బోయరీతి వేఁట బోవరాదు ॥ 111

వ॥ జూదమునకు. 112

సీ॥ ఎంత ధనంబైన నిసుమంత సేపులో
పల నాశమౌటయుఁ బరుసదనముఁ
గోప మందుటయుఁ బల్కులచేత జగడంబు
నాయుధంబులచేత నగు కలహము

పెల్బులాడుట ధర్మముల్ చెరుటయుఁ
జేయంగఁ దగుపనుల్ సేయలేమి
యతిలోభ మందుట యార్యుల విడచుట
దుర్జనసంగతి దొరకుటయును

గీ॥ జేటునకుఁ గారణంబులు చేకురుటయు
వైరములు చెందుటయు సిగ్గు వదలుటయును
మొదలుగాఁ గల్గు బహుదోషములను జెందు
హాళి జూదంబు లాదెడి యాతతాయి॥ 113

సీ॥ కల యర్థములమీఁదఁ గాంక్షలు లేకుండు
టర్థంబు లేనిచో నాశపడుట
సంతోషమును మనస్తాపంబుఁ జలమును
గదుఁ బ్రతిక్షణమందుఁ గలుగుటయును
చలకంబు మొదలుగాఁ గలిగిన దేహర
క్షణములయందు భోగములయందు
నాదర మించుకయైన లేకుండుట
మెలఁగకుండుటచేతఁ గలిగినట్టి

గీ॥ దుర్బలత్వంబుచేఁ జాలఁ దూలుటయును
మంచి శాస్త్రార్థముల నుపేక్షించుటయును
మొదలుగాఁ గల్గు బహు దోషములను జెందు
హాళి జూదంబు లాదెడి యాతతాయి॥ 114

కం॥ మలమూత్ర నిరోధంబులఁ
గల పీడలు దప్పికొనుటఁ గల పీడలు నాఁ
కలిఁ గొనుటవలనఁ బొడమెడి
యలమటలుం జూదమాడు నతనికిఁ జెందుఁ॥ 115

సీ॥ నయఁదేల కోల్పది కులకాంత నడవిలో
పల దించి తా నడవాల యయ్యె
ధర్మజుం డాలిని ధర నోడి యిలనెల్ల
విడచి కంకుండన విరటుఁ గొల్చె
దంతవక్త్రుండును దా బలభద్రుచే
గుఱుతుగా బండ్లూడఁగొట్టఁ బడియెఁ
గుండినపుర మేలుచుండురుక్మవిభుండు
జయము పోనాడి నాశనముఁ జెంచె

గీ॥ జూద మాడియె కాదె యీ జూదమెంత
వాని నైనను భ్రమయించు వాసి చెఱచు
జూదము సకలగుణములఁ జూరలాడు
జూద మెంతటివానికిఁ గాదు ధరను ॥ 116

కం॥ జూద మనర్థముఁ దెచ్చుం
జూదంబున భేద మందుఁ జుట్టతికంబుల్
జూదమున నెయ్య ముడుగుల్
జూదమె పో కాని దెంచి చూడఁగఁ బతికిన్ ॥ 117

వ॥ స్త్రీవ్యసనానకు. 118

సీ॥ కార్యకాలంబులు గడచిపోవుటయును
నర్థంబు ధర్మంబు నలఁచిచెడుట
యెవ్వేళ నిలువెళ్ళ నెఱుఁగని కతన స
జ్జనులు మంత్రిజనంబు గినియుటయును
ధరణిపైఁ బక్షపాతంబునఁ జేయఁగా
రాని కార్యంబైనఁ బూనుటయును
దాల్మి లేకుండు టెంతయుఁ గోపమందుట
వైరంబు సాహసవర్తనంబు

ఆ॥వె॥ లాదిగాఁగఁ గల్గునట్టి దోషము లెల్ల
వెలఁదివలన నెపుడుఁ గలుగుచుండు
నటులఁగాన నది మహాదోషయుక్తంబు
విభుఁడు దీనిఁదెలిసి విడువవలయు ॥ 119

కం॥ చెలువల మోములె చూచుట
వలవడి వేగిరముచెందు సల్లాపమ్ములతోఁ
గల కోర్కులెల్ల జప్పన
ముంతోషంగూడ నాశముం గనుకన్నే ॥ 120

వ॥ పానమునకు. 121

సీ॥ తెలివిలేకుండుట పలుమాఱు బెగడుట
వక్కుటయును గోడు కష్టమియును
గల్లలాడుట బంధుగరిమ పోనాడుట
వలఁపు ప్రజ్ఞయు మతి తలఁగుటయును
పనిలేనితఱి పెనఁబడుట నవ్వుటయును
ప్రాణబాధయును నిద్రయును గనుట
సత్పురుషులతోడిసంగతి విడలుట
దుర్జనసంగతి దొరకుటయును
గీ॥ గడగడ వడంకుటయు జాఱిపడుట కడు న
నర్థ మొందుట స్త్రీగోష్ఠి యధికమగుట
యాదియగు దుర్గుణంబుల నందుచుండు
మద్యపానంబుఁ దగిలిన మానవుండు ॥ 122

కం॥ పానవ్యసనముఁ జెందిన
మానవుఁ డెచ్చోటనైన మదమున మెలఁగున్
దానమదంబున నెచ్చో
నైన బహిష్కార మొంది యధమతఁ జెందున్ ॥ 123

కం॥ భృగుసముఁడను యోగీశ్వరుఁ
డగణితమతిశాలి షడ్గుణైశ్వర్యయుతుం
డగు శుక్రుఁడుఁ బానముచేఁ
దగి మదమున శిష్యవరుని దింటిగఁ ద్రావెన్ ॥ 124

కం॥ కులమును బలమును వేదం
బులు శాస్త్రంబులును శీలమును సంపదలున్
గలవారైనను పానం
బలవడుటనె చెడరె యాదవాంధకవృష్ణుల్ ॥ 125

కం॥ సిరిఁ దొలఁగఁజేయు వ్యసనము
లరయంగా నేడుతెఱఁగులై యవి యెపుడున్
ధర నిది యొక్కటియె నరుఁ
చెఱచున్మతి యిన్నిగూడఁ జెఱచుట యటుపే ॥ 126

కం॥ మగువల సెంతయుఁ దగిలినఁ
దగురీతుల మద్యపాన తత్పరుఁడైనన్
దగు కొంత వేఁట జూదము
మిగులం గీడౌట విడచి మెలఁగఁగవలయున్ ॥ 127

చం॥ తలఁపఁగ మిక్కిలిన్ విషయతత్పరతన్ గనిగెంచు తెన్నగా
నిలుపకు వేదశాస్త్రముల నన్నిటి జారఁగఁజేయు సద్గుణం
బులను మహత్త్వముం జెఱుచు బుద్ధియుఁ బెద్దతనంబు సంపదన్
జలనము నందఁజేయును వెసన్ వ్యసనంబులు దాఁట యుక్తమే ॥

కం॥ వ్యసనములు గలుగు నరపతి
వసుధం బసదొఱఁగు వైరివర్గముచేతన్
వ్యసనములులేని నరపతి
యసదృశగతి మెలఁగి గెలుచు నరిసంఘములన్ ॥ 129

ఉ॥ ఇదియిది దీనికిం దగి రచించు నటంచును గోర్కె మీఱఁగా
మదిఁ దలపోసి తాఁ బ్రకృతి మండలి సత్క్రియతోడఁ గూర్చి న
మ్మదమున నీతి రీతులను మానవనాథుఁడు దా మెలంగినన్
వదలనిగౌరవంబునఁ ద్రివర్గముఁ జెందుఁ బ్రతాపశాలియై ॥ 130

చ॥ అనుపమదాన దానయుతహస్తిలసద్బలవాహచక్రపా
లనపటుసార సారసవిలాసవిలోకన లోచనద్వయ
ద్వ్యసుచి విహారి హారరుచివిశ్రుతకీర్తినివాస వాసవా
త్మసమమనోజ్ఞభోగ విభవానిశ బంధురబంధురక్షకా ॥ 131

క॥ దీప్తోత్సాహ మహోజ్జ్వల
సప్తాంగ సమానుణాక్ష సకలదిగంత
వ్యాప్తప్రతాప పరజల
జాప్తాన్వయరామభామనానాసక్తమతీ ॥ 132

కవిరాజవిరాజితము ॥

పటుల తురంగమ సంక్రమణ క్రమమైన్య విరాజితసారసమా
ద్భుటపటహప్రతి దంధణదంధణ దామణనిస్వన దారితహృ
త్స్ఫుట మదశాత్రవ భావ ప్రతాపక భూరివిభాసురభూధరజి
స్ఫుటపలయాచల భాసితసద్గుణభూషణ నిత్యవిభూత్యయుతా ॥

గద్యము :— ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాదలబ్ధ సారసారస్వత
భారద్వాజసగోత్ర జక్కరాజ యెల్లనామాత్యపుత్ర సుకవిజన
విధేయ శ్రీరామకృష్ణభక్తివైభవభాగధేయ వేంకటనామధేయ
ప్రణీతంబైన కామందక నీతిశాస్త్రంబను మహాప్రబంధంబునందు
నుత్సాహ ప్రభుశక్తియు సప్తాంగప్రయోజనంబులుఁ దివ్యాస
నంబులు నన్నది షష్ఠాశ్వాసము. 134

# ఆంధ్ర కామందకము

## సప్తమాశ్వాసము

కం॥ శ్రీమదహోబల నృహరి
స్వామిపునస్స్థాపనప్రశస్తజయాంకా
రామపదభక్తి వరవి
ద్యామహిమా రాంధ్రాజు వెంకటాద్రినరేంద్రా ॥ 1

వ॥ అవధరింపుము. 2

## యాత్రాభియోక్తృ ప్రదర్శన ప్రకరణము

కం॥ వ్యసనము విడిచి త్రిశక్తుల
బొసఁగి జయాకాంక్షియైన భూపతి దినకుం
బసగలతతిఁ గదలఁగఁదగు
వ్యసనంబులు నొందినట్టి వైరులమీఁదన్ ॥ 3

చం॥ వ్యసనము గల్గియుండురిపువర్గముమీఁదను దండు పోవఁగాఁ
దొసఁగొనరించుఁ బల్కుదురు పూర్వికు లట్టిమతంబె కాదు త
ద్వ్యసనము లేకయుండు రిపువర్గముమీఁదనటైనఁ గాని వ్య
స్యసనముగురీతి దండు చనఁగాఁదగుఁ దాను సమృద్ధుఁడైనచోన్ ॥

కం॥ ఇలతేఁడు శత్రు గెలువం
గలవేళలనైన శత్రుగణముల రాజ్యం
బుల బలిమిఁ జెఱుపనోపం
గలవేళలనైన దండు గదలఁగవలయున్ ॥ 5

ఉ॥ పైరులు పండి పుంజగలపట్టున వైరులసీమమీఁదట౯
ఘోరమహిమంబు దండు చనఁబోల్పగు నీగతి దండువెళ్ళుచు౯
పైరులు చూరఁబట్టి పరిపంథుల జీవనముల్ హరించిన౯
సారబలంబుచేఁ దనరి శత్రుల గెల్చును నిర్భయస్థితి౯ ॥ 6

చం॥ వెనుకటిపై బలం బనదు వెన్కసురాఁ గడు మట్టుపెట్టి పెం
పునఁ బరిచర్యలం దెలిసి ముందరఁగల్గుభయప్రదేశముల్
గనియు తెన్నుగా నెఱిఁగి కంటకశుద్ధి యొనర్చి రానుటో
ననుపగుమార్గమందుఁ బతి యాత్ర సనందగు నప్రమత్తుఁడై ॥

చం॥ సమమగుచోట్ల గుంటలును జాలఁగ మిట్టలునైనచోట్ల నె
య్యముగలసేన మున్నుగఁ బ్రయాణమువోవుట యొప్పు పైధన
క్రమములయందుఁ దానెఱుఁక గల్గుచు నార్తుఁడుగాక యన్నపా
నముల సమృద్ధిఁజెంది జతనంబుగ దండు పనంగఁ జెన్నగు౯ ॥

చం॥ జలము పసంబునుం గలుగు చాయనె వేసవి వైరిమీఁదఁ బో
వలయు మదేభముల్ జలమువల్ల ఘటిల్లెడు సౌఖ్యమొందఁగా
జలములు లేకయుండినను సామజపంక్తులకెల్ల వేసవిం
గలుగుచునుండుఁ గష్టములు గాటపుటెండలఁ బుట్టువెట్టచే౯ ॥

కం॥ ఒక్కయెడ నిలుచునప్పుడు
గక్కసముగ వెట్టనొంచుఁ గరి బృందముల౯
మిక్కిలిఁ బ్రయాణముల నిడి
వెక్కసమై నొంపమన్నె వేసవివేళ౯ ॥ 10

కం॥ నీరములు లేని వేసవి
సారెకు దురవస్థఁ జెంది జంతువు లెల్ల౯
వారణపంక్తుల కైనం
దీరని తాపముల నపుడె దేహము వెంచు౯ ॥ 11

ఉ॥ ఘమ్మను మంచివాసనలు గ్రమ్మమదమ్ములు గల్గి కొమ్ములం
జిమ్ముట సుగ్గుసూచములు చేసినగట్టులు గల్గి మీఱి కా
ర్గ్రిమ్ముచుఁ గప్పు మబ్బుగమికప్పులయొప్పులు గల్గుదంతి సం
ఘమ్ములయందె కా ధరణికాంతులరాజ్యభరంబు నిల్పుటల్ ॥ 12

మ॥ అవిచూడన్ సడగొండలో యనఁగ నీలాభ్రంబులో నాఁగ ని
ట్లవియం గొమ్ములఁ జిమ్మనేర్చి మదధారాసారతం బేర్చి గా
త్రపులం గోపపులాడనేర్చి తగు నుద్యద్భద్ర నాగేంద్రముల్
భువి రాజ్యాస్పదహేతువైనవి గదా భూపాలకశ్రేణికిన్ ॥ 13

ఉ॥ ఘోరతపోటునేర్పు సముజ్జోకయుఁ గల్గిన మావటీఁడు పెం
పారఁగ నెక్కి యుక్కెసఁగి యాయితపాటున మీఱు వారణం
బేరణమందుసైన జవమెచ్చినవాజుల నాలువేలఁ దా
ఁగీరతమించఁ ద్రుంచు విసుతించు సుదంచితసాహసంబునన్ ॥

కం॥ జలముల నడవుల నప్పుల
బలుదిన్నెల సమములైన పట్టుల వడిఁ గో
టలును గడపు వడియేనుం
గులు గలిగిన దొరకు దొరకుఁ గోరిన జయముల్ ॥ 15

కం॥ ఏతెరువు నీళ్ళు గలయది
యేతెరువు పరభయంబు లెసఁగక తగుఁ దా
నాతెరువునఁ జనవలయున్
భూతలపతి బలము క్రమముఁ బొందకయుండన్ ॥ 16

## దండయాత్రా విధానము

సీ॥ అధిపతి దండెత్తునట్టిచో క్షుద్రశ
త్రుండును వెనుక శత్రువుల రేఁచు
వదియు రంధ్రము గాన నహితులౌవారెల్లఁ
గడు ఘనంబుగఁ జేయఁ గడఁగుచుండుఁ

బతికి ముందఱనచ్చుపలమున కంటెను
వెనుక శత్రులపోరె ఘనము దెలియ
సరిగాక కానియర్థంబుకొఱకునై
చేకొన్నయర్థంబు చెఱుపరాదు

గీ॥ వాసఁ దనబల్మి పైబడల ఘనతఁదెలిసి
వెనుక శత్రుల పగమాన్చి విమతుమీఁద
దండు గదలంగవలయు నుద్దండలీల
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 17

సీ॥ తనకుఁ బిఱుంద శాత్రవుఁడున్నచోఁ బస
కతఁడునులోఁగక యరిగెనేని
వెనుకటి శత్రువు వేగ భేదముచెంది
యలమట నొందించు నటులఁ గానఁ
దనకుఁ బిఱుంద ముందఱఁగల్గు శత్రుల
నడఁపగా నోపినయట్టి శక్తి
గలుగు వేళలను విక్రమయుక్తిచే మించి
ఘనములౌ ఫలములు గలుగనెంచి

గీ॥ తనకు నెలవైనపట్టణంబునకు రక్ష
ణమ్ము గావింపఁదగినబలమ్ము నుంచి
దండు గదలంగవలయు నుద్దండలీల
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 18

సీ॥ అరయంగ నిఱువదియగు సంఖ్యఁ దగుభటుల్
గలుగు చేరువయు వర్గంబటండ్రు
ధరణీస్థలి నిట్టిసేరువ కొక్కొక్క
ఘనుఁడైన సేరువకానిఁ గూర్చి

పెక్కు చేయవలసిను బెక్కు చేరువకాండ్లు
గలిగిన తన యాప్తబలము సేర్చి
తన పట్టణముఁగావ నొనరింపఁగాఁ దగు
నిటుల సేరువకాండ్ర నేర్పరింపఁ

గీ॥ బరుల కెందు సభేద్యులై పరగుచుండ్రు
గాన నీరీతి నొనరించి ఘనతమించి
దండు గదలంగవలయు నుద్దండలీల
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 19

సీ॥ తనకుఁ సహాయమౌ దైవంబుచేత సు
వ్యక్తుఁడై దండెత్తుచుండు రాజు
ముందరికి నవశ్యమును జను వార్యంబు
వెనుకశత్రుని రాక మొనయు నంబు
యొక్కవేళనె కల్గియుండినఁ బదరఁ
దళవాయినైనను దనయునైనఁ
దన బలంబులలోనఁ దగినట్టి నాలవ
పాలైన మూఁడవ పాలునైన

గీ॥ బలము నొనఁగూర్చి ముందరి పగఱమీఁద
ముసుపుగా నంపి తా నిల్చివెనుక పగఱ
నుడుగఁగాఁజేసి కదలుట యొప్పునండ్రు
దండయాత్రావిధిజ్ఞు లీధరణిలోన ॥ 20

## కోపద్వైవిధ్యము

వ॥ మఱియు నాంతరకోపంబును బాహ్యకోపం బనఁగ రెండు తెఱంగుల కోపంబులు గలవు. వానియందు నాంతరకోపంబ యధికంబగు నటులైనను నయ్యిరుతెఱంగులవారి కోపంబులు వారించి

మతి యభీష్టంబుల నొనర్చి వారిం దనవెంటఁ దోడ్కొని చన
వలయు నీ యుపదెలంగులవారి కోపంబు లెట్టివనిన. 21

సీ॥ సుతమంత్రిహిత పురోహిత నిజవంశజ
సేనాధిపతులు ప్రధానజనము
అంత్రు ధారుణి వీరలందు నొక్కనికోప
మైన నాంతరకోప మనఁగఁబరగు
గడిఁగాచువారలు నడవులకడ నుండు
ప్రజయును మతియెంచ బాహ్యజనము
లరయంగ వీరలయందులో నొక్కని
కోపమైనను బాహ్యకోప మగును

గీ॥ తనకు నాప్తులు చతురులై తగినయట్టి
మంత్రిజనములచేతను మనుజవిభుఁడు
తెలియఁదగు నిట్టికోపముల్ తేటపడఁగ
మించి వారల శాంతిఁ బొందించుకొఱకు ॥ 22

గీ॥ ఎట్టిరీతినిఁ దప్పులై యెదసి పగలఁ
గూడుకొనిపోవ రటులఁ దత్కోపమడఁప
నమరు సామాదులగు నుపాయములనైనఁ
గట్టుకొని వారి విరిపోటు పెట్టియైన ॥ 23

కం॥ హయములును భటలు చచ్చుట
క్షయమగు దవసంబు లసిఁడి కడు వ్యయమైనన్
వ్యయమగు నిటులన్ క్షయమును
వ్యయమగు పయనంబు మానవలయుఁ బతికిన్ ॥ 24

కం॥ ఫలముఁ బశ్యము దనకుం
గలయది వేఁ జేతి కిచ్చుగతి వేగమె కా
గలయది వ్యయప్రయాసము
గలిగినయదియైన దండు గదలఁగవలయున్ ॥ 25

కం॥ ఏనుఁగులకు గుఱ్ఱములకు
మానుసులకు నొప్పిదాఁకి మఱి ఫలసిద్ధిం
గానక నొగిలెడు బనికిం
దా నెందును దండుపోవఁ దగ దధిపతికిన్ ॥ 26

కార్య వ్యసనంబులు

వ॥ తనకున్ శక్యముగాని వస్తువులమీఁదన్ యత్నముల్ సేయుటన్
దనకున్ శక్యములైన వస్తువులమీఁదన్ యత్నముల్ మానుటన్
దనకున్ శక్యములైన వస్తువుల వేళన్ గోరుటల్ మాఁటి నెం
డును గార్యవ్యసనంబులండ్రు నయవేదుల్ మేదినీమండలిన్ ॥

సీ॥ ఓర్పును గరుణయు నోర్పులేకుండుట
దాక్షిణ్యమును గ్రూరతయు భయము మ
దంబును సిగ్గు దుష్టత్వంబు దైన్యంబు
నతిధార్మికత్వ మహంకృతియును
దనజాతిఁ బుట్టిన జనులఁ గాదనుటయుఁ
జంపుటయు నుపేక్ష సలుపుటయును
బలువగు నెండకుఁ జలికిఁ దా నోర్వక
యుండుట వానకు నోర్వలేమి

గీ॥ యివియవేళలఁ జేసిన నెందుఁగార్య
సిద్ధులకు నెల్ల విఘ్నముల్ సేయుచుండు
ననుచు నీతిరహస్యజ్ఞు లండ్రుగాన
వీని ననుచితవేళల విడువవలయు ॥ 28

## సప్తవిధ పక్ష లక్షణము

వ॥ మఱియు మైత్రులును, నిజులును, సంబంధులును, భృత్యులును, నాశ్రితులును, గృహీతులును, గార్యజులు ననెడు నేడు దెఱంగుల వారచే పక్షంబనం బరంగుచుండుదు రిట్టి పక్షంబునంగ సహాయులనం బరగుచునుండు నిట్టి సహాయు లెట్టివారనిన. 29

సీ॥ తన తల్లిదండ్రుల యనుసంబంధులె మైత్రు,
లెనసిన ప్రాంతవారెల్ల నిజులు,
సరవి వియ్యంకులె సంబంధులనుచుండ్రు
భృతికిఁ గొల్చెడువారె భృత్యు లరయ
నాత్మరక్షణమున నాశ్రయించినవార
లాశ్రితు లుపచార మందియుండు
వారు గృహీతులు వసుధఁ గార్యార్థులై
యనువొందువారె కార్యజులు దలఁప

గీ॥ నిటుల నేడుదెఱఁగులౌ నిట్టివారి
పక్షము లటండ్రు ప్రాజ్ఞులై పరగువార
లిందు రాగాపరాగంబు లెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు॥ 30

వ॥ ఇట్టి సహాయు లనురాగిసహాయులు సద్వృత్తసహాయులు నన రెండు తెఱంగులై యుండుదు రందు ననురాగంబుగల సహాయు లెట్టివారనిన. 31

### అనురాగి సహాయలక్షణము

చం॥ అనిశముఁ జేరికొల్చి సుగుణావళిఁ గీర్తనసేసి నిందలన్
వినక తదర్థమై తనరు విశ్రుతయత్నము సల్పి శౌర్యముం
గని కనుపట్టు దోషములఁ గప్పుచు నందుట యెంచు నెంచఁగా
ననువగు నెయ్యముల్ గలుగునట్టి సహాయునిచిహ్న మిమ్మహిన్॥

వ॥ సద్వృత్త సహాయుం డెట్టివాడనిన. 33

సద్వృత్త సహాయలక్షణము

చం॥ కులమున మించి మోహమునఁ గూడక దైన్యముచేక విద్యలం
బలమును సత్యముం గలిగి పాటిలు లోభము డించి బుద్ధిచే
సలరుచు మేలెఱింగి వినయంబు వహించినయట్టిమిత్రుఁడే
పలన నుతించ మంచి తగువర్తనమొందిన పక్షమై తగున్ ॥ 34

ఆత్మగుణముల నుద్యోగాదుల శ్రేష్ఠత

గీ॥ త్యాగ ముద్యోగమును ధీరతయును బుద్ధి
నిజము మర్యాద సిగ్గు నింద్రియజయంబుఁ
బ్రౌఢియును గారవం బనురాగ మోర్పు
బలము నన ముఖ్యగుణములు పార్థివునకు ॥ 35

శక్తిత్రయ స్వరూపము

సీ॥ సారమౌ నీతిప్రచారం బెఱుంగుట
జగతిలోపల మంత్రశక్తియందు
రాత్మసంపదతోడ నలరినబలము కో
శంబు నెంచఁగఁ బ్రభుశక్తియండ్రు
ఘనమైనయట్టి విక్రమమును బుద్ధియు
సత్త్వంబు నుత్సాహశక్తియండ్రు
నీతిమంతులుగాన నృపవరుం డెల్లచో
నిట్టి త్రిశక్తుల నెనయవలయు

గీ॥ నిటులు శక్తిత్రయంబుచే నెనసి యెపుడు
నేర్పుతోడుత వర్తింప నేరకున్న
మించు శత్రుల నెటుల జయించనేర్చుఁ
జెలఁగి సంపద నేరీతిఁ దెందనేర్చు ॥ 36

సీ॥ వ్యసనమందిన దైన్య మందకుండుటయును
ఘనమైన శౌర్యంబుఁ గలుగుటయును
దక్షతయును శీఘ్రతయు మహోత్సాహ సం
పదయండ్రు జగతిలోఁ బ్రాజ్ఞులెల్లఁ
బుట్టగాఁ బుట్టిన బుద్ధియు శాస్త్రంబు
దెలియుటకతమునఁ గలుగుబుద్ధి
పెద్దలసంగతిఁ బెనుపొందుబుద్ధియుఁ
గడు విచారింపఁగాఁ గలుగుబుద్ధి

ఆ॥వె॥ జ్ఞానరూపమంత్రిసంపద యనఁదగు
నిట్టి రీతులెల్ల నెఱుఁగనేర్చి
తనదు రిపులమీఁద దండు పోవఁగవలె
నీతి నెఱిఁగినట్టినృపవరుండు ॥ 37

మ॥ అల యుత్సాహము శౌర్య మందుటయుఁ గా
ర్యం బూనుటల్ సేయుటల్
బయిపై నిల్కడ పౌరుషంబు ముదముం
బ్రాపించు టారోగ్య ముం
దలపెల్లన్ ఫలసిద్ధిచేఁ దగుటయున్
దైవానుకూల్యం బగున్
దెలివిన్ భూపతి యిట్టివేళల ధరి
త్రిం దండుపోవం దగున్ ॥ 38

కం॥ జనపతి తన భండారం
బనుపమగతి వెంటరా సహాయాదులచే
ననువొంది గెలుచుటకునై
చనఁదగు బలాదిహీనశత్రువుమీఁదన్ ॥ 39

కం॥ ఈరీతి నీతియుతుఁడై
ఘోరఘనాపరుండు దండు వోయినయేనిన్
సారోదారతఁ బారా
వారావృతమైన ధరణీవలయం బేలున్ ॥ 40

దండయాత్రాకాల దేశాదులు

చం॥ జలములు మబ్బుగల్గుతఱి సామజపంక్తికి నిండు వోఁదగున్
జలములు మబ్బులేనితఱి సైంధవరాజికి నిండువోఁదగున్
వెలువని జబ్బు మంచుఁ గడువెట్టయు లేక చెలంగ నాఁడిం
గలయఁగ సర్వసైన్యములు గైకొని భూపతి నిండువోఁదగున్ ॥

గీ॥ గూబ కాకిరేఁ గాకులఁ గొట్టి నొంచు
కాకి పగలైన గూబల గడిమిఁ జించుఁ
గాన వేళ విచారించి కదలవలయుఁ
గాల మెఱుఁగుచుఁ గదలినఁ గలుగు జయము ॥ 42

॥వె॥ కుక్కచేత మొసలి చిక్కును దరియందుఁ
గుక్క మొసలిచేతఁ జిక్కు నీట
నటులఁ గాన దనకు ననువైన చో టొంది
చెలఁగు రాజు కార్యసిద్ధిఁ జెందు ॥ 43

సీ॥ సమములై కసువట్టు చమురపునేలల
నశ్వముల్ మున్నుగా నరుగవలయు
మిట్టలు గుట్టలు గట్టులు నైనచో
నేనుఁగుల్ మున్నుగా నేఁగవలయుఁ
బొదలును ద్రోఁపులుఁ బొదలెడిచోటులఁ
గాలాళి మున్నుగాఁ గదలవలయు
జలములు లోఁతుగాఁ గనఁగినచోటులఁ
దగిన వోడలమీఁది దాఁటవలయుఁ

సీ॥ బదరములు మిట్ట గుంటలు జలముఁ బొటలు
గలుగు నటువంటి నేలల బలము డిందు
సంచుచే ముందు చనఁదగు నందుచేతఁ
దోవఁదగు దండయాత్ర మహీవిభుండు ॥ 44

చం॥ జనపతి వానకాలమునఁ జాలఁగ మిట్టలమించు త్రోవలన్
బనుపడ వేసవిన్ సలిలమార్గమునం జన నొప్పు నెండఁ బె
క్కినయెడ మిశ్రభూములను గేవల దుర్ఘటమైన మార్గముల్
గనుగొని యాత్మసేనకు సుఖంబగు రీతుల దండుపోఁదగున్ ॥

కం॥ జలములు కడుఁ గలత్రోవన్
జలములు లేనట్టి త్రోవఁ జనక సుఖగతిన్
నెలవరులఁ గూడి చనఁదగు
గలయం గట్టియుఁ గసవు గలిగినత్రోవన్ ॥ 46

మ॥ తన చుట్టంబుల యూరఁ రాకదలచే ధాన్యాదిక ప్రాప్తిచే
ఘనమై పేర్మిఁ దెలంగి నమ్మికల లోనై యుండు తన్మార్గ భూ
జనముల్ గల్గినత్రోవఁ బోవఁదగు నెంచం దీసుఁడై భంగమున్
గని వీఁకల్ చెడి వచ్చుత్రోవఁ జనఁగాఁ గాదెందు భూభర్తకున్ ॥

ఉ॥ తెలియక దూరమైన రిపుదేశము వేగిరపాటు మీఱఁగాఁ
జలమునఁ జొచ్చిపోవు దొర సంగరరంగమునందు వైరిభూ
తలపతి ఖడ్గధారల విదారితుఁడై బహు రక్తధారలం
గలగొని పొక్కుచుక్కు సెడి గ్రక్కున సూరకె చిక్కి త్రుక్కఁడే॥

వ॥ ఇట్లుపాయంబులఁ జెప్పిన యుపాయంబులం బయనంబులు
గదలివచ్చి సైన్యంబులు విడియింపందగు నిచట మఱియును. 49

చం॥ అరులకుఁ జాలరానియటు లాత్మబలంబుల నిల్పి రక్షణం
బరయుచు నీతిరీతిఁ దగి యాప్తులు శూరులునైన యోధులె

చ్ఛురికెలఁ జుట్టియుండగ నిశాసమయంబుల యోగనిద్రలం
బొరయుచు నుండగాఁ దగును భూపతియెందును జాగరూకుఁడై ॥

చం॥ కలయఁగఁ జాలి రొప్పు కరిఘంటలగల్గు ఘణంఘణ ధ్వనుల్
మెలఁకువఁజెంది గుఱ్ఱముల మించిన హేషిత ఖాంకృతిధ్వనుల్
నిలుపదఁగాంచు యోధతతి నిశ్చలవాక్య డిమండిమ ధ్వనుల్
నెలకొని వీనులంటఁ బతి నిద్దురసందున మెల్కువై తగున్ ॥

కం॥ నిదురతఱి నప్పటప్పటి
కది యెవ్వఁడు మేలుకన్న యతఁడని పతి దా
సదయుఁడయి యాదరింపుచుఁ
బదిలంబని యెచ్చరించి పలుకఁగవలయున్ ॥ 52

వ॥ అంత. 53

దండయాత్రా సమయముల రాజవైఖరి

చం॥ తెలతెల వేగలేచి నరదేవశిఖామణి నాపతీర్థమై
కల కులదైవముం గొలిచి ఘుమ్మను కస్తురి తావి తీవితోఁ
చిలుకుదళుక్కున న్మెఱుప దార్కొను రత్న విభూష జాలితోఁ
గొలువుకు వచ్చుతొప్పు నిరుగోవులగట్టిన వా రహోయనన్ ॥

సీ॥ శ్రీమంతులై మించు సామంతు లొకవంక
నుచితమంత్రులు మంత్రు లొక్కవంక
హితచర్యులగు పురోహితవర్యు లొకవంక
నుదిత సత్యు లమాత్యు లొక్కవంక
ఫలదాయులైనట్టి దళవాయు లొకవంక
నుక్కు నిక్కిన శూరు లొక్కవంక
సహకారుల జయించు నధికారు లొకవంక
నుచిత మిత్రుల మిత్రు లొక్కవంక

గీ॥ నొక్కవంకఁ గళావతు లొక్కవంకఁ
జామరగ్రాహిణులు గూఢచరులు గొలువఁ
దని ప్రతాపంబుఁ బౌరకజనము వొగడ
నింపుపేరుకఁ గొలువున నుండవలయు ॥ 55

కం॥ ఆయెడ జగతీనాథుం
డాయతపతి మెఱయ మంత్రులును వారలతోఁ
జేయఁదగు సట్టిపనులు ను
పాయంబులు నిశ్చయించి పతి గదలఁ దగున్ ॥ 56

చ॥ అలఘుసువేగముం గల హయంబులనెక్కి తనంత చేచి వా
రలు బలునై దువుల్ నిజకరంబులఁ దాలిచి వెంటఁగొల్వఁ బ
ట్టల సపథాస మెచ్చరికె సాటి యహోయని పూని సాహిణుల్
గొలువఁగఁ దేజినెక్కి నృపకుంజరుఁడంతట యాత్రపోఁదగున్॥

ఉ॥ తనయంతేసినృపాలశేఖరులు మైత్రిస్నేహసన్నాహముల్
దనరం దేజులనెక్కి యుక్కుపొడిచాలన్ గొల్వఁగా సాహిణుల్
వెనువెంటన్ జతనం బహోయనుచు సేవింపన్ గదున్నించి చ
క్కని సామ్రాణిపరాణినెక్కి కదలంగా నొప్పు రాజెయ్యెడన్॥

శా॥ రాజేంద్రుండు గజాశ్వసంఘములచర్యల్ గ్రన్నంగా జనున్
గై జీతంబును గూట మేర్పఱచి వేడ్కం గానఁగాఁ జెల్లును
దేజం బాయితపాటునుం గదుఁ బ్రసిద్ధిం జెందియున్నట్టి బ
త్తేజీలం గజపఙ్క్తిఁ జూడఁదగు హాళిన్ రేపులున్మాపులున్॥

## సర్వాపద్దనోపాయము

మ॥ సులభం బౌ పొదగాన్పుగల్గి దయచేఁ జూపట్టి పొందిస్మితం
బులఁ జెన్నొందిన పల్కుచేఁ దగఁ బ్రియంబుల్మాటికిం బల్కఁగా

వలయుం జీతముకంటె నెక్కుడుగ నిర్వక్రంబుగా నియ్యఁగా
వలయుం బ్రాణము లిత్తు రీ విహితమౌ వాక్యంబుచేతన్ భటుల్॥

ఉ॥ కరుల రథంబులందుఁ దురగంబులయం దలయోధలందుఁ దా
సరుగఁగ నేర్చి వింట నెరయం జతురత్వముఁ జెంది కార్యముల్
నిరతము నభ్యసింపఁదగు నేర్పున నీగతి నభ్యసింప దు
ష్కరమగు కార్యమైనను సుఖంబునఁ జెందు నరేంద్రుఁడున్నతిన్॥

మ॥ కడు సన్నాహముగల్గు సేన లిరువంకం గొల్వ సన్నాహముం
బొడవుంగల్గు గజంబునెక్కి రిపులౌ భూపాలకు ల్వంప వెం
బడి నేతెంచిన దూతతో భటలతుల్ పై మాటుగానుండ నె
క్కుడు నేర్పొందెడు మంచివాక్యముల పెక్కుల్మ్రొక్కుఁబో వందిసన్

గీ॥ బుద్ధిచే గుణములచేతఁ బొదలు గూఢ
చారిజనములచే దూతజనముచేత
వైరిచర్యలు దెలిసి పోవలయు వారు
లేనిపతి యెందును గన్నులు లేనివాఁడు॥ 63

ఉ॥ ఘనత దలిర్ప శత్రు గడిఁగాచుదొరం దన మిత్రుఁజేసికోఁ
జనునవు డించుకించుక యొసంగుచు నాశలు చాలఁజూపియై
నను మఱి భేరమాడునెడ న్యాయముదప్పక వైరి భూములం
బనుపడి వచ్చునెట్లు పరిపాలన మొప్పఁగ నేల్వఁగాఁదగున్॥

చం॥ అనువగుదూతఁ బంపి తనయందినకార్యము సంధిచేతఁ జ
య్యన నొనరింపఁగావలయు న ట్లొనరించిన సంధిగానిచో
దనరుచుఁ గార్యభేదమగు దాన నభేదముచెంది వారిలోఁ
గినుకలు బుట్టుచుండు నది కేవలముం బతికిన్ శుభంబగున్॥

ఉ॥ అడవులయందు దుర్గములయందు వసించినవారిఁ ద్రోవలుం
గడులును గాచువారల ఘనంబగుసామముచేత నీగచే

గడుఁ బనియించి మించి తన కైవసమై తగఁ జేసికొండుఁ
విడువక శత్రుధూములకు పేరలె త్రోవలు చూపఁజాలుటన్ ॥

ఉ॥ కారణ మొందియైన మతి కారణమే మియు లేకయైనను
వైరులయొద్దివారు తనపద్దకు వచ్చిన నాత్మసేవకుల్
వైరులఁ గొల్చియుండి తనవద్దకుఁ గ్రమ్మర వచ్చియున్న ధా
త్రీరమణుండు వారలచరిత్రలు చెప్ప నెఱుంగఁగాఁ దగున్ ॥ 67

గీ॥ వసులపై నెత్తుపతి మంత్రబలము చాలఁ
జెంది మున్నె విచారంబు సేయవలయు
బాహుబలమునకన్నను బలిమి మంత్ర
బలము నాసనె యింద్రుండు గెలిచె రిపుల ॥ 68

కం॥ మేలగు మతిచే సిరికై
కాలంబునఁ జెందవలయుఁ గార్యం బెపుడున్
గాలం బెడలినకార్యము
వాలాయము వచ్చుఫల మవశ్యము చెఱచున్ ॥ 69

చం॥ అలఘుప్రతాపముం గలిగి యుంచితకార్యములందు దక్షుఁడై
మెలఁగుచు మంత్రమార్గమున మెల్కువ చాలఁగఁ జెందియున్నతిం
జెలఁగెడు ధారుణీధవులచేష్టల నెప్పుడు దండిమండలిన్
నిలుకడఁ జెంది యెల్లపుడు నిచ్చను వైపకాల్ ధరిత్రియున్ ॥

గీ॥ ఆమని చెలఁగుఁ గార్తికమందునైన
జ్యేష్ఠయును మూలకార్తెయుఁ జెందువేళ
నైన మతి చైత్రమాసంబునందునైన
దండువెడలుట తగునండ్రు ధరణిపతికి ॥ 71

కం॥ ఈరీతిఁ బగఱమీఁదట
నారూఢిఁ దండువెడలి యాల నీతివిధిన్
ఘోరమణుఁడు వర్తించిన
వైరిసమూహముల గెలిచి వర్తిలునెంపున్ ॥ 72

## స్కంధావార నివేశనప్రకరణము

కం॥ బలిమిం దనయరిపురిచెం
తలకుం జని విడియఁదగినతావున విడియన్
వలయును బాళెముదిగునే
ప్పులుగలిగిన రాజు శత్రుభూపతులధరన్ ॥ 73

సీ॥ నాల్గువాకిళ్ళచే నలువొంది చౌకమై
ఘనమును కొంచెంబుఁగాక ఒనరి
యగడితలనుకోట నట్టళ్ళఁ జెలువొంది
విరుపులౌ వీథుల వినుతికెక్క
యర్ధచంద్రునిరీతి నైనను మఱియును
జతురస్రమైయుండు సరణినైన
విడివిగానైనను గడు వట్రువుగనైన
నాలోనఁ గల భూమియను వెఱింగి

గీ॥ విమతుపురిచెంతఁ బాళెంబు విడియుచోట
మించు *నౌకయగారంబు నిర్మించవలయు
సాధుపులు మెచ్చ నచట నెచ్చరికె తెచ్చ
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 74

సీ॥ కోటలో బలము దాకొన విడియింపుచోఁ
గోటకు జలమున్న చోటునడుసు
గయ్యసంపున వీథి పొలగోల మాత్రంబు
విడిచి యచ్చట బైలుపడక నిండి

---

* సౌక్యయరాబు.

కొనియుండి చాలమించినపార్శ్వములు గల్గి
రక్షితం బగుచును గక్షపుటము
సనుపున మూలలై యట సూర్యసోమవీ
థులు విరుపులుగాఁగ నలరఁజేసి
గీ॥ వాస్తుశాస్త్రక్రమంబుల వైపు దెలిసి
విషతుపురిచెంతఁ బాళెంబు విడియుచోట
నెట్లు బలముల విడియించ నెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 75

కం॥ పాళెమునడుచక్కి మహా
మూలబలము చుట్టుఁగలిగి ముందఱ నడుమ
మేలిమియగుభండారము
చాలఁగలుగు నగ రౌనర్పఁ జను నెచ్చోటన్ ॥ 76

కం॥ ఇలతోఁచు నగరిచుట్టును
బలియించఁగవలయుఁ బ్రాఁతప్రజఁ గైజీత
మ్ముల్ఁగూటము మిత్రబల
మ్ముల శత్రుబలంబు నడవిమూఁకను వరుసన్ ॥ 77

వ॥ తత్క్రమంబు. 78

సీ॥ నరనాథమణి తననగరికిఁ జుట్టును
మునుమున్నుగాఁ బ్రాఁతమూఁక నిల్పి
యాతదువాతఁ గైజీతంబు విడిపించి
యాకడఁ గూటపుమూఁక నిల్పి
యావల మిత్రసైన్యంబుల విడియించి
దానియవ్వల శత్రుసేన నిల్పి
యందున కవ్వల నడవిమూఁకల నిల్పి
యావల జీతంబు లంది కొల్చి

గీ॥ తొయితఁ బనులకువచ్చి యా ప్తులును గ్రూరు
లనుచుఁ గుక్కలు గలిగినయట్టి వేఁట
కాండ్రు చుట్టును విడియింపఁగా వలయును
గ్రమము దప్పక నీతివిక్రమము మెఱయ ॥ 79

రాజాభిరక్షణకై సైన్యావసానము

ఆ॥వె॥ అధిపు నగరిచేరువందు నుండఁగఁదగు
నా ప్తరక్షితంబు లగుచుఁ దనరి
పేరు గలిగినట్టి పెద్దయేనుంగులు
నధిక జవముగల్గునశ్వములును ॥ 80

కం॥ అంతఃపురపరిచారకు
లెంతయుఁ ద్రిమి విచ్చుఁగత్తు లేమఱక మహీ
కాంతుని గావఁగవలయును
సంతతమును జాలిరొప్పు సన్నాహసమునన్ ॥ 81

కం॥ మేటియగు నా ప్తుఁ డెక్కిన
పోటేనుఁగు జవము కలిమిఁ బొలిచిన హయముం
బాటించి నగరివాకిట
చోటనె యెప్పు డుండవలయు జోక చెలంగన్ ॥ 82

కం॥ దళవాయి మున్నుగాఁగల
బలమం దొక కొంత యేరుపడి యత్నముతో
వెలుపటఁ జుట్టును దిరుగఁగ
వలయును రేలందుఁ గడు నవారితశక్తిన్ ॥ 83

కం॥ వేగము బలమును గలిగిన
వేగులవా రెల్లవేళ విమతులచర్యల్
బాగుగఁ దెలియుచుఁ దా మతి
వేగమె రాఁబోవవలయు విభునకుఁ దెలుపన్ ॥ 84

చం॥ వళపుగు తాటిక్రొవ్విరులదండలు గట్టినతోరణంబులుం
బలువగు వంచనంబులును బాణము లాదిగఁగల్గు యంత్రముల్
వలపగు చెక్కెముల్ గలుగు ద్వారము లాప్తులఁ గావఁజేయఁగా
వలయు నృపాలశేఖరుఁ డవారితపూరితకీర్తిసారుఁడై ॥ 85

## జాగ్రదవస్థిత్యావశ్యకత

కం॥ పోవుచు వచ్చుచు వాకిటి
కావలివారలకు నెఱుకఁగా సకలజనుల్
పోవలయు వైరిమాతలు
ఘావిఘనసుమతినె యుండి పోవక పలయున్ ॥ 86

గీ॥ రిత్తకోలాహలంబులు రిత్తహాస్య
ములును జూదంబులును బానములును మాని
సవరణాల మించి యుత్సాహసహితు లగుచు
బలము తెవ్వేళఁ గనుగల్గి పరగవలయు ॥ 87

కం॥ వనకోటకు వెలుపలిదెసఁ
వనబలము చరించుభూమిఁ పదవక వైరుల్
మొనసి చరియించుభూములె
జనపతి చరియింపవలయుఁ జతురుం డగుచున్ ॥ 88

వ॥ అది యెట్లన్నను. 89

## కంటకాదిభూదూషణము

కం॥ ఒక్కొక్క యెడఁబరు పాఁతరం
బొక్కయెడ ముండ్లకంప యొకయెడ ముల్కుల్
మిక్కిలి గలిగించి రిపుల్
ద్రొక్కెడి చోట్లల్లఁ జెఱుప దొరకొనవలయున్ ॥ 90

కం॥ తన బలములు మెలఁగుటకై
తనబడిపనివారిచేతఁ దరువులు బుట్టన్
ఘనమగు మొద్దులు శిలలుఁ
గనుపట్టకయుండ సమము గావింపఁదగున్ ॥ 91

వ॥ అందు నుత్తమమధ్యమాధమ భూములు వివరించెద. 92

### ఉత్తమాది భూభేదములు

సీ॥ తనయిమూఁకలకు నెంతయు మెల్గఁగావచ్చి
వైరిమూఁకలకు రావైపుగాని
దేశ ముత్తమమగు దేశంబు మఱియును
బగఱకుఁ దన కొక్కభంగియైన
దేశంబు మధ్యమదేశమై చెలువొందు
వైరిమూఁకలకు రావచ్చియుండి
తనమూఁకకెల్ల నెంతయుఁ బోవఁగారాని
దేశంబె యధమప్రదేశ మటులఁ

గీ॥ గనుక నుత్తమదేశంబె తనకు వలయు
నది దొరకకున్న మధ్యమమైన దైన
వలయు నదిగాక చెఱసాలవంటిదైన
యధమదేశంబు వలదు ధరాధిపతికి ॥ 93

వ॥ మఱియు నపజయసూచక ప్రకారంబు లెట్లన్నను. 94

### నిమిత్తజ్ఞానప్రకరణము - అపజయసూచక నిమిత్తములు

సీ॥ గ్రహముసోఁకిన లీలఁ గళవళ మొందుట
తెవులుచేఁ బీడలఁ దవులుటయును
గారణంబులులేక కడుభీతి నొందుట
మంచును దుమ్మును ముంచుకొనుట

కకుదూర్ధ్వమై దొడ్డగాలి పైకొనుటయు
 సూరకై పెక్కెంబు లుర్విఁబడుట
తమలోనఁ దమకు ద్రోహములు గల్గుటయును
 వాద్యముల్ మ్రోఁగా వాఁగమియును
గీ॥ మిగుల మదిలోన సూరడ దిగులుపడుట
నేల యుఱుముట చుక్కలు రాలుటయును
దొగలు మంటలు గత్తులఁ దొడముటయును
గలుగు పాళెంబు విజయంబు గానదండ్రు ॥ 95

సీ॥ చాల దాపట నక్క యాలఁబెట్టుటయును
 ఘనమైనతాపంబు గయిగొటయును
ప్రూఁకులపై నుండి మూఁకలుగా వచ్చి
 కాకులు గ్రద్దలు గ్రమ్ముకొనుట
క్రమ్ముకో రాజసత్త్రంబులందును
 ప్రహరగ్రహంబులు గూలుటయును
గారణంబేమియుఁ గలుగక మద మింకి
 యేనుఁగుల్ గదలక మ్రానుపడుట
గీ॥ తురగచయములు గదలక లొట్రుకొనుట
సూర్యనందను మొండెముల్ చూడఁబడుట
నెరసి నెత్తురువానలుఁ గురియుటయును
గలుగుపాళెంబు విజయంబుఁ గానదండ్రు ॥ 96
వ॥ మఱియును జయసూచకంబు లెట్టివనిన. 97

విజయసూచక నిమిత్తములు

సీ॥ తేజీలు సకిలించి లోటమై చెలఁగుట
 కాంతయుఁ బురుషులు సంతసిలుట
భేరీరవంబు గంభీరమై యుండుట
 పరిపూర్ణతహింబు లగ్గలము లగుట

పుణ్యాహమంత్రముల్ పొలుపు వహించుట
పాటలు నాటలుఁ బ్రబలు టెందు
ఈతిబాధలులేక యింపొంది యుండుట
సంతతోత్సాహముల్ సంఘటిలుట

గీ॥ సారె జనులెల్ల విజయంబు గోరుటయును
వాన లటుగల్గి ధూళిచే నూనకుంట
గ్రహము లనుకూలగతులను గాంచుటయును
గలుగుపాళెంబు విజయంబుఁ గను నటంద్రు ॥ 98

సీ॥ మెల్లనితావులఁ జల్లగాడ్పులుగల్గి
సంతోషములఁజెందు జనులుగల్గి
పక్షిజాతులమంచిపల్కులు వినఁగల్గి
చెలఁగుచునుండు మిత్రులునుగల్గి
వందిమాగధశుభవాక్యచాతురిగల్గి
వలఁగొనుశిఖల వహ్నులఁజెలంగి
మదధారల నెసంగు మాతంగములుగల్గి
పలపట నక్కకూఁతలును గల్గి

ఆ॥వె॥ యలర నెందు దివిని నంతరిక్షమునందు
నవనితలమునందు నద్భుతముగ
నురక పొడమునట్టి యుత్పాతములులేక
వెలయుపాళెమునకుఁ గలుగుజయము ॥ 99

కం॥ పాళెంబున కపశకునమె
చాలంగాఁ గలిగెనేని జయములు దొలఁగున్
పాళెమున మంచిశకునమె
చాలంగాఁ గల్గెనేని జయముం గలుగున్ ॥ 100

కం॥ ఇలలోపల శకునంబులె
దెలుపును జయ మపజయంబుఁ దేటపడంగా
నిలతేఁ దటుగన శాస్త్రము
తెలివిన్ శకునంబులెల్లఁ దెలియఁగవలయున్ ॥ 101

కం॥ మునుమున్ను మంచిశకునము
లనువుంగని విమలచిత్తుఁ డగుపురుషుఁడు పూ
నినకార్యము సఫలం బగు
ననుచుం బలుకుదురు ప్రాజ్ఞు లనువా రెందున్ ॥ 102

కం॥ బలమును దైవబలంబును
సలప్రజ్ఞయు నిశ్చయంబు యత్నమును సహా
యులకలిమి నెట్టివానికి
గలుగున్ ధరనట్టివాఁడు కడు జయ మందున్ ॥ 103

గీ॥ పసపు దివాంటు నీళ్ళను గట్టియలును
జేకురకయుంట చుట్టముల్ రాకయుంట
చేలు బగలును లాచి కగ్గోయు వడుట,
విపదులకు మృత్యువగు వీని విడువవలయు ॥ 104

కం॥ ఈరీతి దండు విడియుచు
సారె శుభాశుభము లిచ్చుశకున స్థితులం
దారెఱుఁగవలయు నృపతులు
వైరులయశుభములు దెలియవలయున్ వరుసన్ ॥ 105

ఉపాయ వికల్ప ప్రకరణము

కం॥ ధృతి యుద్యోగము సత్త్వం
బతులితమతి దేవతాసహాయత గలభూ
పతి సప్తోపాయంబుల
గతు లెఱుఁగుచుఁ జొనుపవలయు గడిఁదిరిపులపైన్ ॥ 106

కం॥ చతురంగబలముకంటెను
ప్రతిభంఁదగు మంత్రబలము భండారము సు
న్నతిమించుఁ గాన వీననె
యతులితగతి నెఱవవలయు సహితుల నెల్లన్ ॥ 107

## స ప్తవిధోపాయములు

కం॥ ఇలలోన సామదానం
బులు భేదము మఱియు దండమును మాయోపే
క్షయు నింద్రజాలమనఁగాఁ
గలిగిన యీయేడుపాయగతు లంద్రు బుధుల్ ॥ 108

వ॥ అదియెట్లన్నను దత్ప్రకారంబు గ్రమంబున వివరించెద. 109

## సామ స్వరూపము

సీ॥ మనుపుగాఁ బ్రియమున మ్రొక్కి లోనర్చుట
పెద్దలసుగుణముల్ పేరుకొనుట
వారిసత్కర్మముల్ వరుసతో నెన్నుట
తొలుతటి సంబంధములు దెలుపుట
తనకుఁ జుట్టఱికంబుఁ దానె కల్పించుట
యిరువురయుపకార మెన్నికొనుట
యన్యోన్యగుణముల సందందఁ బొగడుట
మీఁదటిఫలములఁ దాఁ దెలుపుట

గీ॥ మంచితనమునఁ గల్పికోలాటలాడి
యేను నీవాఁడ నని తను నిచ్చికొనుట
యివియె సామప్రకారంబు లిట్టి వెల్ల
నెఱుకగలరాజు వేర్వేర నెఱుఁగ వలయు ॥ 110

## పంచవిధ సామప్రకారములు

వ॥ ఇట్టి సామప్రకారంబు లన్నియునుం గూడి యైదు విధంబులై యుండు నది యెట్లన్నను పరస్పరోపకార ప్రదర్శనంబును, పరస్పరగుణకీర్తనంబును, పరస్పర సంబంధకథనంబును, నుత్తమ కాలఫలప్రదర్శనంబును, నేను నీవాఁడనని తను నిచ్చకొనుట యుంగా, మఱియు నది ప్రయోగించు తెఱంగెట్లన్నను. 111

## సామప్రయోగవిధానము

గీ॥ ఎలమి నిరువుర యుపకార మెంచి మించు
గుణముఁ గొనియాడి సంబంధగణన సేసి
మీఁదటిఫలంబు గనఁ బల్కి మీకు నేను
పగు లటనుచును సామోక్తిఁ బలుకవలయు ॥ 112

గీ॥ అరసి బహుమాన మొనరించు నట్టికరణి
నాదరంబునఁ గనుఁగొనునట్టి సరణి
సమ్మృతకణములు చిలుకుచున్నట్లు నేర్పు
కులుకుచుండఁగ సామంబుఁ బలుకవలయు ॥ 113

కం॥ సామంబుగ నిజ మాడుట
ప్రేమం గొనియాడుటయును ప్రియ మాడుటయుం
దా మఱి ప్రార్థన సేయుట
యీమార్గము మనుజపతుల కెఱుఁగగవలయున్ ॥ 114

కం॥ నేమమునఁ గార్యసిద్ధికి
సామమె యొనరింప వలయు సకల మగునెడన్
సామమునఁ గార్య మగు నని
ధీమంతులు సంతతంబుఁ దెలిపెడుకతనన్ ॥ 115

కం॥ సురలసురులు మును సామ
స్ఫురణ౯ శరనిధి మథించి శుభ మొంది రిల౯
ద్వరితమున సామ మొల్లక
కురురాజకుమారు లవని( గూలరె జదులై ॥ 116

వ॥ సామసాధ్యులకు. 117

సీ॥ అలసుని శౌర్యము దల(గినవానిని
గడునుపాయంబులు చెడినవాని
క్షయముచే వ్యయముచే( బయనంబుచేత( దా
నెందు సంతాపంబు( జెందువాని
బవరంబులోపల( బాఱిపోయినవాని
మూర్ఖుని భయమున మును(గువాని(
బడుచువానిని ధర్మపరు(డైనవానిని
నతివలయందు ముందైన వాని

గీ॥ చెరుగువానిని నేస్తంబుచేయువాని
మంచిమతిగల్గువాని సాధించవలయు
మంచిమాటలచేత లాలించి యెల్ల
వారి( దనవారిగా( జేయవలయు( బతికి ॥ 118

కం॥ పలుతెఱ(గుల కార్యములకు
నిలలో సాధకములైన యిట్టియుపాయ
ములలో సామమె పేశలు
దెలియుచు నొనరింపవలయు ధీమంతులకు౯ ॥ 119

వ॥ దాన ప్రకరణము. 120

సీ॥ అధికంబు మధ్యమం బల్పంబుగా ధన
మిచ్చినట్లనె మళ్ళ నిచ్చుటయును
ధనసాహ్యమెవ్వియుఁ దానియ్యకయె మున్నె
కైకొన్న సమ్మతిఁగని యలరుట
యరుమలై మించినయట్టి పదార్థంబు
లింపు మీఱంగఁ దా నిచ్చుటయును
దా నప్పు లిచ్చిన ధనములు దక్కఁగా
నప్పుణబెట్టి తా నప్పగించు

గీ॥ టన్యులధనంబుఁ గైకొన నడరెనేని
యందులకు సమ్మతించి సహాయుఁడగుట
లిట్టు లైదువిధంబుల నెనయుదాన
రీతు లెఱుఁగంగవలయును నృపవరుండు ॥ 121

కం॥ ఘూనాఢ్యుఁడు లోభముగల
వానిఁ మఱి పేదయైనవాని నెఱుఁగుచుఁ
దానోపాయముచేతనె
తా నెంతయు వశులఁజేయఁ దగు నెచ్చోటఁ ॥ 122

కం॥ దానవసురుఁ డింద్రునిచే
దానంబున శాంతిఁజెందె ధర నటుగానఁ
దానముననె కలహంబులు
మానుపఁగావలయు బుద్ధిమంతుల కెల్లఁ ॥ 123

కం॥ తనయాతుబిడ్డకును ద
ప్పొనరించినఁ జూచి కోప మొదవినక్రమఁ
మును నృపవర్యుఁడు దానం
బున మాన్పం గాన నదియె ముఖ్యం బెందుఁ ॥ 124

కం॥ కలహము మాన్పెడుకొఱకై
బలియున కీవలయుఁ బ్రియముఁ బల్కుచునైనా
నలదుర్యోధనుఁ డీయక
చలమునఁ గులమెల్లఁగూల్చె సహియఁడె తానున్॥ 125

కం॥ జనపతి దానోపాయము
మునుగా సామంబు భేదమును గావింపం
జను దానముచేతను మిం
చినసామము భేద మర్థసిద్ధిం జేయున్॥ 126

ఆ॥వె॥ తృణముపోలె నీవి నెసఁగనిసామంబు
గార్యసిద్ధిచేయఁగాన దెందు
నీవి చూపఁదేని యిల్లాలు దనకైన
రిత్తమంచిమాట బత్తిగనునె॥ 127

వ॥ భేదోపాయప్రకరణము. 128

కం॥ అనురాగంబును నెయ్యం
బును జెఱుచుట చాలఁగినుకఁ బుట్టించుట జం
కెన చూపి తలఁక చేయుట
యన భేదము మూఁడుదెఱఁగులై చెలువొందున్॥ 129

వ॥ భేదోపాయప్రయోగము. 130

కం॥ తనువాని కమ్ముకొనుగతిఁ
దననేర్పులు చాల మెఱసి తా హితచర్యం
దనరుచు నరి భేదింపం
జనుఁ జల్లనమైన నీళ్ళు శైలముఁబోలెన్॥ 131

కం॥ తమవారు శత్రుచే భే
దము నొందక యుండఁ జేసి తా శత్రుల భే
దముఁ జెందఁ జేయవలయున్
సమకొని తమపక్షమునకు శాంతి ఘటిల్లన్॥ 132

కం॥ జననాథుండు పురోహిత
జనులన్ మంత్రుల నమాత్యజనులను యువరా
జును భేదింపం జను ని
ట్లనుపుగ భేదించెనేని యరి సెకు నెండున్ ॥ 133

కం॥ జననాథమణికి మంత్రియ
కనుఁగవ యువరా జమాత్యగణములు భుజముల్
గన పేరలయం దొకఁడై
నను భేదముఁజెంద రిపుఁడు నాశముఁ జెందున్ ॥ 134

కం॥ మును బలుచెఱఁగుల నదకల
చెనుపొందినపై రిపులను భేదింపంగాఁ
జను భేద మొంది యాతఁడు
తననెలవును వానె చెఱుచు దావాగ్నిగతిన్ ॥ 135

కం॥ తనశత్రునిదాయాదినిఁ
దనశత్రునిపనపరియును దగ నను లిటు పై
రిని భేదింపన్ వలయును
తనయంతను భేది మొందు తనలకయుందన్ ॥ 136

చం॥ చనవున మించి శత్రునెడఁజాలఁగఁగోపము రేఁచమాన్పనో
పినఁడను భేదముంబఱచి పెంపెసఁగం దెలియంగ నొప్ప స
జ్జనుఁడును దుర్జనుం డగపట సజ్జనుఁడైనను బూనుకార్యముల్
దనరఁగఁజేయు దుర్జనుఁడు దా ధనకాంక్షలుఁగూల్చు నిర్వరన్॥

చం॥ జనవిభుఁడప్పు డించుక యొనంగుచు నాశలు చాలఁ జూపుచున్
దనరఁగ నిందు నందును ఘనంబుగ జీతముఁ జెందువారిచే
ననువునఁజొచ్చినర్థిఁగుదై తగుభేద్యుల నెల్ల భేదముం
గన నొనరింపఁగావలయుఁ గాలము దేశముఁ దా నెఱుంగుచున్॥

వ॥ ఇట్టినాలుగు దెఱంగుల భేద్యులెట్టివా రన్నను విఘనిచేత శీతంబులు చెందని యుద్ధుంటుసు, సపమానంబు చెందిన యభిమానియు, వెఱపింపఁబడిన భీతుండును, గోపింపఁబడిన క్రుద్ధుండును, ననంబరగుచుండుదురు. తత్ప్రకారంబు గ్రమంబున వివరించెద.

సీ॥ అపులఁ బెట్టింప నరుగుచుండెడువాఁడు
మిగులంగఁ బేదయై నొగులువాఁడు
పతిచేతఁ జెఱుపఁగాఁబడిన ధర్మంబును
గాపంబు సర్దంబు గలుగువాఁడు
మెఱుపట సౌఖ్యంబు గలిగినవాఁడును
నధికభోగముఁ గోరునట్టి వాఁడు
వసుధ నెంచఁగ లుబ్దవర్గమై చనుచుట
రిట్టివారల మార్గ మెల్ల నెఱిఁగి
గీ॥ యర్థములయందు మిగులఁగ నాశఁ గొల్పి
మఱియు నందుకుఁ దగినట్టి మాట లాడి
భేద మొందించవలయును బెంపుఁ జూపి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 140

॥ అభిమాని ప్రకారంబు. 141

సీ॥ కలహంబుపైఁ గాంక్ష గలిగియుండెడువాఁడు
సాహసప్రవృత్తి నెసంగువాఁడు
ధనముచేఁ గులముచేఁ దనకు నీడైనవాఁ
డెంచ లేఁడంచు గర్వించువాఁడు
పూజార్హుఁడై యుండి పూజనొందని వాఁడు
నేపాటిమాపైన నెదయువాఁడు
పరిగానివానితో సాటిచేసినఁ గోప
మంది సమర్థుఁడై నట్టివాఁడు

గీ॥ వసుధలో వీరి నభిమాని వర్గ మండ్రు
క్రమముతోడుత వీరిమార్గంబు దెలిసి
భేద మొందించవలయును దెంపుఁజూపి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 142

వ॥ భీతివర్గ ప్రకారంబు. 143

సీ॥ పతితోడఁ గోపించి పగఁబెట్టుకొనువాఁడు
పిఱికిదనంబున బెగడువాఁడు
పతిచేతఁ గోపింపఁబడియుండువాఁ డెండు
నరనిదాయాది యైనట్టివాఁడు
తా నేరములు సేసి దలఁకుచుండెడివాఁడు
గడునగ్గ ప్రియమాడఁ బడినవాఁడు
వెలివేయఁగాఁబడి వెతలఁ జెందినవాఁడు
గణుతింప భీతివర్గం బటండ్రు

గీ॥ వీరిమార్గంబు దెలిసి వివేకి యగుచు
మఱియు నందుకుఁ దగినట్టిమాట లాడి
భేద మందించవలయును దెంపుఁ జూపి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 144

వ॥ క్రుద్ధవర్గ ప్రకారము. 145

సీ॥ ఇయ్యంగఁదగు నర్థ మియ్యక యెంతయుఁ
గాలంబు గడపఁగాఁ గడఁగునతఁడు
నవమాన మొందిన యభిమాని యగువాఁడు
లేనినిందలకు లోనైనవాఁడుఁ

గానుకతై యరికట్టఁగాఁ బడువాఁడుఁ
దన బంధువుల నొంపఁగనియువాఁడుఁ
గారణంబేమియుఁ గలుగక ధారుణీ
పతిచేత విడువఁగాఁ బడినవాఁడు
గీ॥ వసుధలో నెంచగాఁ గ్రుద్ధవర్గ మగుదు
రిట్టివారికిఁ గోపంబు లెచ్చఁజేసి
భేద మొందింపవలయును బెంపుఁ జూపి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 146

సీ॥ ఆదాయమునకునై వ్యవహారమోడఁగా
గెలిపింతు నని తానె పిలువఁ బంచి
యోడించినను గోప మొందియుండెడు వాఁడు
పనిలేనిపని యడ్డపాటుచెంది
మనసులో నెంతయుఁ గినిసియుండెడువాఁడు
పనిగల్గి యరికట్టఁబడినవాఁడు
* (భార్యాధనములఁ గోల్పడ్డవాఁడును నాత్మ
దోషంబుచేఁ గడుదుఃఖితుఁడును)
గీ॥ వసుధలో నెంచఁగాఁ గ్రుద్ధవర్గ మగుదు
రిట్టివారలఁ గోపంబు లెచ్చఁజేసి
భేద మొనరింపఁగాఁదగుఁ బెంపుఁ జూపి
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 147

ఉ॥ ఈవరుసన్ విరోధియొక నెంతయు భేదముఁ జెందఁజేసి తా
నావలవచ్చువారలకు నప్పుడ కోరిన వెల్లనిచ్చి సం
భావనసేయఁగా వలయు మన్ననతోఁ దనయట్టివారలన్
భూవరుఁ డెంచు భేదమునఁ బొందక యుండ నొసర్పఁగాఁదగున్

* (...... ... ......)

## భేదోపాయములు

కం॥ ఇచ్చుట యాశలు చూపుట
మచ్చిక మాటాడుటయును మన్నించుటయున్
హెచ్చినభయంబు చూపుట
నెచ్చలు భేదంబుసేయునేర్పులు జగతిన్ ॥ 149

కం॥ మునుభేదముఁ బొరయింపుచు
దనయరిపై స్వంబుమీఁద దండ మొనర్పన్
దను దానె ఱుఁగుచుండును
ఘనముగ నుసిపురుషు దినినకట్టియవోతెన్ ॥ 150

కం॥ బలవంతులతోఁ గలహం
బలవద భేదమున గెలువ నగుఁ జందాసు
ర్కుల భేదపఱచి దివిజులు
గెలువరె దానవుల నెల్ల క్షితి నుతియింపన్ ॥ 151

వ॥ దండోపాయ ప్రకరణము. 152

కం॥ అలమటఁబెట్టుట చంపుట
కలిగినధనమెల్ల నొడిచి కైకొనుటయుఁగా
నిల దండము మూఁడు దెఱం
గుల వెలయు నటంద్రు నీతికోవిదు లెల్లన్ ॥ 153

వ॥ అందు వధరూపంబగు దండంబు ప్రకాశంబు నప్రకాశంబన
రెండు తెఱంగులై యుండు నది యెట్లన్నను. 154

కం॥ జగతిని జారులు చోరులు
నగువారిని దనకు శత్రులగువారి మదిం
దగ నెఱిఁగి తాఁ బ్రకాశం
బగు దండ మొనర్పఁ జెల్లు నధిపతి కెంటున్ ॥ 155

కం॥ సేనాపతులను బురిఁగల
మానవులను దనదుసీమ ననుమానవులం
దా నొనగూర్పఁగ వలయును
దానమునటు భేదమునను ధరణీశుఁ డిలన్ ॥ 169

చం॥ కలఁకలు బుట్టఁజేసి తిరుగంబడియుండుకులంబువారి చెం
తల గడినుండురాజుల వసంబుల [1][నుండెడివారి భేదపుం
జెలువున దండవైఖరిని) చిక్కఁగఁజేయఁగ నొప్పునేటుపున్
బలియఁగ నన్యులం దగునుపాయముచేఁ జను మట్టుపెట్టఁగన్ ॥

వ॥ ఇది చతురుపాయస్వరూపంబగు నింక మాయోపేక్షేంద్రజాలంబుల
ప్రకారంబులు గ్రమంబున వివరించెద. 171

## మాయాప్రకారములు

సీ॥ జనులు కంబములలోపను దేవతాప్రతి
మలలోపలను జొచ్చి మెలఁగుటయును
గాంతాదిరూపముల్ గైకొనుటయు రాత్రు
లందుఁ జీఁకటుల మహాద్భుతముగఁ
గొరవిదయ్యముల బాగున మించుటయును భే
తాళుని చందంబుఁ దాల్చుటయును
బులుల నక్కల యెలుఁగుల రూప మొందుట
యివి మనుజులమాయ యెంచి చూడఁ

గీ॥ గామరూపంబుఁ బూను టింగలము సంప
కోలలును రాళ్ళు నీళ్ళను గురియుటయును
గాలి గట్లును మొగిలు చీకట్లు గలుగఁ
జేయుచుండుట దేవతామాయ యగును ॥ 172

1 [.. ...... ... ...... .......]

గీ॥ పడఁతిరూపున మును సహ్యాబలునిఁ జంపె
మహిని భీముండు మానవమాయచేత
నలుఁడు ప్రచ్ఛన్నరూపుఁడై కొలిచె దేవ
మాయఁగైకొని ఋతుపర్ణమనుజవిభుని ॥ 173

గీ॥ అవని నన్యాయమును బోరువ్యసనములును
నదరుచుండఁ బ్రవర్తించు నట్టివాని
నరసి మాన్పక యుండిన నగు నుపేక్ష
యిదియు మూఁడు దెఱంగులై యిటుల వెలయు ॥ 174

సీ॥ కామాంధుఁడై ముందు గానక గర్వించి
ద్రౌపదిపై కాంక్ష దసరుసింహ
బలుని భీముఁడు రేయి పట్టి వధింపుచో
విరటుఁ డుపేక్షించి విడుచుటయును
మునుపు హిడింబుఁ దా మోహించి భీముని
వరియించి యతనిపై వాంఛఁజేసి
తనతోఁడఁబుట్టిన దనుజు హిడింబుని
నురక యుపేక్షించి యుండుటయును

గీ॥ నవఁగ నీగతి నన్యాయమైన యెడల
వ్యసనములయెడ జగడంబు వచ్చునెడల
నగు నుపేక్షింపఁ దనవారినైన నెందు
నీతిమార్గం బెఱిగిననృపవరుండు ॥ 175

ఇంద్రజాలప్రకారము

సీ॥ ఘనముగా మాయచే గట్టులు చీఁకట్లు
వెనువాన లగ్నిఁగల్పించుటయును
దవ్వుల నున్నతధ్వజములు గలిగిన
సేనలఁ గన్పడఁ జేయుటయును

డినకలు మొంటెముల్ దుండంబులై పడి
సొరిగిన పూఁకలఁ జూపుటయును
నదరి సముద్రంబు లటుముంచు కై వడిఁ
బెల్లుఁగా వెల్లిఁ గల్పించుటయును

గీ॥ ననఁగఁగల యింద్రజాలంబు లద్భుతముగ
వైరిరాజులు భయ మందవలసి నేర్పుఁ
దనర నొనరించవలయు నుదారలీల
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 176

గీ॥ దైవమాయా విలాసంబు దడవు నిలుచు
నైంద్రజాల విలాసంబు లెల్ల నపుడె
గానుపించును నామీఁదఁ గానరాక
పోవు నివి దెలియందగు భూమివిభుఁడు ॥ 177

ఉ॥ నీతివిధిజ్ఞుఁడైన ధరణీపతి యీగతి నీయుపాయముల్
చాతురితోడ శత్రువులసైన్యమునందును నాత్మసైన్యమం
దాతతరీతిఁ జేయఁదగు నాగతిగాక యుపాయశూన్యుఁడై
యేతటి నూరకున్నయెడ నెందును నంధుఁడనంగఁ జేద్పుచున్॥

చం॥ అనలములోన నుండి తనరారుసువర్ణము బట్టుకొంచునం
గొని బిగఁబట్టినందునకు గొబ్బున జారక చిక్కుపూడ్కి శ
త్రునియెడ నున్నసంపదయు రూఢిమెయిందగు నీయుపాయప
ర్తనమునఁబూనిభూవిభుఁడు దా బిగఁబట్టినఁజిక్కుఁగ్రక్కునన్॥

ఉ॥ శ్రీరఘురామపాదసరసీరుహభక్తినియుక్తమానసో
దారధరాధురావహనదక్షిణ దక్షిణబాహుదండవి
స్తారయశస్సరోవరలసన్నవనీరజకోరకాకృతి
స్ఫారసరోజజాండనయచారవిచక్షణ భద్రలక్షణా ॥ 180

కం॥ విమతహరణార్ధయాత్రా
క్రమకౌశల విజయశకునగతినిర్ణయధా
గ్విమలమతి సారపటువి
క్రమ సప్తోపాయచతుర ప్రఖ్యాతజయా ॥ 181

తోటకం॥ పటుధాప్రతిఘాభరణాభరణా
పటువాక్పణనజ్జనతాభినుతా
ఘటితాంచితలక్షణలక్ష్యరసో
త్కట వాక్యకళాకరణాదరణా ॥ 182

గద్యము :— ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాదలబ్ధ సారస్వారస్వత
భారద్వాజసగోత్ర జక్కరాజ యెల్లనామాత్యపుత్ర సుకవిజన
విధేయ శ్రీరామకృష్ణభక్తివైభవభాగధేయ వేంకటనామధేయ
ప్రణీతంబైన రామందక నీతిశాస్త్రంబను మహాప్రబంధంబునందు
యాత్రాభియోక్తృపర్శనప్రకారంబును, స్కంధావారనివేశనిమిత్త
జ్ఞానంబును, సప్తోపాయ వికల్పంబునున్నది సప్తమాశ్వాసము.

# ఆంధ్ర కామందకము

## అష్టమాశ్వాసము

కం॥ శ్రీశ్రితమందిర రఘుపతి
విశ్రుతగుణవినుతిచతుర విమలరుచియశో
మిశ్రితలోక సుధీనిక
రాశ్రయ కొండ్రాజువెంకటాద్రినరేంద్రా ॥ 1

వ॥ అవధరింపుము. 2

### సేనావివరము

ఆ॥వె॥ సామదానభేదసరణులు శాత్రవ
వరులయెడల నడపవలయు వరుస
నందుఁ జిక్కఁగానియపుడు దండోపాయ
శక్తిఁ జూపవలయు జనవిభుండు ॥ 3

చం॥ తనకుఁ బ్రసన్నభావమునఁ దారకలుం గ్రహముల్ చరింపుచో
వినయముతోడ దేవతల విప్రులఁ బూజలుచేసి సంతసం
బెనయఁగ నాఱు చందముల నెన్నికకెక్కుబలంబులం గ్రమం
బున నడపింపుచున్ గదలి పోఁదగు భూపతి శత్రుమీఁదటన్ ॥ 4

### షడ్విధబలప్రకారము

సీ॥ కైజీతమగు మూఁకకంటెను గల్మితే
ములకు లోనగుప్రాఁతమూఁక మేలు
కూటంబుకంటె నెక్కుడు స్వామివశమైన
జీతంబుఁ దెందు కైజీతగాండ్రు

మిత్రసైన్యముకంటె మేలగుఁ దనసీమ
సమసుఖం బొందు కూటములమూఁక
శత్రుసైన్యముకంటె మిత్రసైన్యము మంచి
దేకార్థమతి నెయ్య మొనయుకతన

ఆ॥వె॥ మిగులఁ జెఱుగు లగుచు మెలఁగి నిల్కడలేని
యడవిమూఁకకంటె నరయ మేలు
శత్రుసైన్య మిట్టిచందంబు బలముల
తారతమ్య మెఱుఁగఁ దగు విభుండు॥ 5

వ॥ అది యెట్లనినను మఱియు విభునిచేత సత్కారంబులు చెందుట, యతనియం దనురాగంబు గలిగియుంటుట, సహాలాపంబులు గలిగి పర్తించుట, బహుకాలంబునుండి యతనితోఁడంగూడి కలిమిలేములకు సుఖదుఃఖంబులకు లోనైనవారగుటం జేసి ప్రాఁతవారలు కైజీతంబుమూఁకలకంటెను మేలు. ఆసన్న వర్తులై యుంటుచుఁ జెప్పినపని జెప్పినట్ల సేయుచుండుకతనను తమ జీవనంబులు భూవిభునియధీనంబులగుటం జేసి కైజీతంపు మూఁక కూటపుమూఁక కంటెను మేలు. సమంబుగా సంతోష రోషంబులం జెందుట విభునకు సుఖంబుగలిగినం దాము సుఖవృత్తిఁజెందుట, యతనిదేశంబుననే నిచ్చలు మెలంగుటం జేసి కూటపుమూఁకలు మిత్రబలంబుకంటెను మేలు. సమంబుగా దేశకాలంబుల నొనఁగూడి వర్తించుట, యిరువురు నేకప్రయో జనంబున నాసక్తిమెలంగుట, పరస్పర స్నేహంబు గలుగుటం జేసి శత్రుబలంబుకంటె మిత్రబలంబు మేలు. స్వభావంబున ధర్మపరులై పరధనంబులయందె లోభంబుగలవారై దుర్జనులై మాటపట్టుఁదప్పెడివారలైన యడవిమూఁకలకంటెను దను గొల్చు శత్రుబలంబులె మే లిదియునుం గాక. 6

సీ॥ అరిబలంబులు మఱి యాటవికులు విభు
సీమఁ దా మెప్పుడు జెఱుతు మంచు
సదను గోరుకయుండునట్టివారగుటను
దండయాత్రలు గల్గుతఱిని దెలిసి
తనవెంట వీరిఁ దోడ్కొని పోవఁగాఁదగు
నటులఁగాకున్న రాజ్యంబు నెల్ల
జెఱుపుచుందురు రందుచే శత్రువులకును
జయము నిశ్చయ మెట్టి సరవినైన
గీ॥ సరియుఁగాకున్నచో భేదమైనఁ గలుగుఁ
గావునను దండయాత్రలు గదలు నపుడు
వారివెంటనె తోడుకపోవలయు నెందు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ ౭

వ॥ ఇట్టి షడ్విధబలంబుల చందంబు లెఱింగి యుంచి గడయునప్పుడు
విభుండు దనవెంటనే తోడుకపోవువిధం బెల్ల నిపుడు త్ప్రకారంబు
క్రమంబున వివరించెద. ౮

సీ॥ వ్యయమును దడవును క్షయమును గలయాత్ర
తనమూలబలముతోఁ జనగవలయుఁ
దడవును నాశంబుఁ దగులనియది యైనఁ
గైజీతములతోడఁ గదలవలయు
నరిమూఁక కడుఁగొంచెమై తడ వందని
యెడఁ గూటములతోడ నెత్తవలయుఁ
దనకులోనై ఫలం బొనగూర్చుమిత్రుతో
సమకార్యములయందె చనఁగవలయు
గీ॥ దుర్గములచెంతఁ గంటకాదులకు నెదుర
శత్రుబలములు మున్నుగాఁ జనగవలయు

సరులఘామములఁ జొచ్చుచో నడవులందు
నాటవికసేనతోఁ జన నర్హ మండ్రు ॥ 9

వ॥ ప్రాంతమూఁకలకు. 10

సీ॥ కడుసేవ యనురక్తి గలిగిన ప్రాంతమూఁ
కలఁజెంది శత్రుండు బలిసి యున్న
నతనికి సమబలంబై యుండునట్లుగా
క్షయము వ్యయంబును జాల నోర్చు
ప్రాంతమూఁకలఁగూడి పైనెత్తఁగాఁ దగుఁ
గడుదూరమగుఁ ద్రోవగలదియైన
దడవువట్టెడు నట్టిదండైనఁ దనచేత
బహుమాన మొందినప్రాంతమూఁక
గీ॥ లిలఁ గడలజెంది యాటికి నిలుచుఁగాన
ప్రాంతమూఁకలె ఘనమైనబలముతోడ
వైరిమీఁదట దండెత్తవలయు నెందు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 11

సీ॥ తడవు వట్టెడునట్టి దండైన మిగులంగ
దండఁగల్గినయట్టిదండునందు
బలములు బహువిధంబుల నుండు కతమున
వ్యయము క్షయం బోర్వనట్టి కతన
గమనప్రయాసము గల్గినకతమునఁ
దనప్రాంతమూఁకలు దక్క నితర
బలములయం దెల్లఁ గలుగును భేదంబు
లటుగాన నిట్టిచో నన్యమైన
గీ॥ బలము నమ్మక నమ్మిక గలిగి కలిసి
బలిసి వర్తించు ప్రాంతమూఁకలనె కూడి

వైరిమీఁదట దండెత్తవలయు నెందు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 12

సీ॥ కదనంబులకు నోర్చుకై జీతమగుమూఁక
ఘనముగాఁ దనకును గలిగెనేని
తనప్రాఁత మూఁక లెంతయుఁ గొంచెమై బల్మిఁ
గొనఁగూడఁగా లేక యుండెనేని
పగతు మూలబలంబు మిగులంగఁ గొంచెమై
చేవయు బలిమియుఁ జెందరేని
యతనిచేఁ గైజీత మందెడి మూఁకయు
నల్పమై యనురాగ మందెనేని

గీ॥ చాలఁ గల్గియు నని సేయఁ జాలదేని
యపుడు కైజీతమొందు సైన్యంబుఁగూడి
వైరి మీఁదట దండెత్తవలయు నెందు
దండయాత్రా విధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 13

సీ॥ కడుఁదడవందక కనుపట్టు దండైన
నరయ దూరముగాని యట్టిదైన
నెవ్వేళ నమ్మిక నెనసి చేకూడుచుఁ
దనమూఁక భేదంబుఁ గనకయున్న.
నసమర్థభావంబు నందుచు నరిరాజు
దన కెందు లోఁకువై దనరియున్న
నప్రయాసమున మంత్రాజులచే గెల్వ
దనకుఁ గల్గెడు లీలఁ దనరియున్న

గీ॥ క్షయము వ్యయమును మిగులంగఁ గలుగదేని
యపుడు కైజీతమైన సైన్యంబులోడ

వైరిమీఁదట దండెత్తవలయు నెందు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 14

వ॥ కూటపుమూఁకలకు. 15

సీ॥ కడు నధికంబుగాఁ గలిగిన యదియైనఁ
దనవెంటఁ దొడుకపో నానరెనేని
చెలఁగుచు బడలికల్ చెందని యదియైన
బహుముఖంబులుగాక పరగియున్న
వేరువదండైన చేకొర్దియై కార్య
ప్రయాసంబున నగుచున్న
శత్రుఁడు కొంచెపుసైన్యంబుతో నున్న
నేమరుపాటున నెసఁగియున్న

గీ॥ నెట్టిచోటున మోసంబు నెనయకుండు
జాడఁ గూటపు మూఁకలతోడఁగూడి
వైరిమూఁకల దండెత్త వలయు నెందు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 16

వ॥ మిత్రసైన్యమునకు 17

సీ॥ తనమిత్రసైన్యంబు ఘనమైనయదియైన
ననికిఁ దెచ్చుటకుఁ దా నర్హమైనఁ
దడవుగాకుండెడి దండైనమాత్రంబు
వలననే దాడియుఁ గలహములును
దఱచుగా గలుగక తనకుఁ జేకూడిన
కార్యంబు సమమైనఁ గలుగు ఫలము
మిత్రునధీనమై మెఱసి చేరెడిదైన
నరిసీమ చెఱిపెడు నట్టిదైనఁ

గీ॥ బగఱచేతను గానుకల్ పట్టి మగుడు
నట్టిదైనను మిత్రసైన్యంబుఁ గూడి
వైరిమీఁదట దండెత్తవలయు నెంచు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 18

సీ॥ కుక్కఁగ్రొవ్వను బందిగ్రొవ్వఁ గోరెడు బోయ
వెసఁగుక్కఁ బందిపై విడిచినట్లు
తనుఁగొల్వవచ్చు శాత్రవులసైన్యంబులఁ
బగవారిపైఁ బోరఁ బంపవలయు
నదిగాక వారు బాహ్యంబైన కోపంబు
సేసినచోఁ దనచేరువలనె
నిలుపఁగాఁ దగుఁ జెంత నిలిచిన నాంతర
కోపంబు బుట్టింప గుట్టు దెలిసి

తే॥ యపుడు గనుమలలోపల సడవులందు
గలుగునల కంటకాదుల గదుమఁ బనిచి
వారిచేతనె నొప్పించపలయు నెందు
దండయాత్రావిధిజ్ఞుఁడౌ ధరణివిభుఁడు ॥ 19

కం॥ కనుమలఁ గంటకలతులం
బనివడి శోధించునపుడు బరసీమలకుం
జనునప్పు డడవిమూఁకను
దనసేసకు మునుపె పనుపఁ దగు జనపతికిన్ ॥ 20

వ॥ ఇట్లు చెప్పిన షడ్విధబలంబులును రథగజతురగ పదాతులతోడం గూడఁ బ్రత్యేకంబులుగాఁ జతురంగబలంబు లనఁబడుచునుండు. కలసన్నాహంబుల నిదియ కోశమంత్రంబులతోడంగూడి షడంగంబు లనం బరగుచునుండు, నిట్టిబలంబుల చందంబు

ఎన్నియు మనంబున నిశ్చయింపుచు వైరియోధపతికిం దగినట్లు
ప్రతివ్యూహంబులు గల్పించు విజిగీషువైనరాజు దండయాత్ర
గదలందగు నందు. 21

కం॥ బలముల సేనాపతియును
తెలు పలరగఁ జేయుపనులు జేయని పనులుం
దెలియం దగు వారలకుం
గల సన్నాహంబు తెలుఁగఁగాఁ దగుఁ బతికిన్ ॥ 22

వ॥ దళవాయికి. 23

సేనాపతి ప్రభావము

సీ॥ కులజుఁడై తనసీమ నెళవరియై తగి
మంత్రిసమ్మతుఁడునై మంత్ర మెఱిఁగి
దండనీతి యొకింతఁ దప్పక యుండంగఁ
జదివి ప్రయోగించుచంద మెఱిఁగి
నిజము సత్త్వము నోర్పు నిలుకడయును గల్గి
మాధుర్యగుణగణమహిమఁ జెంది,
తనప్రభావ ముత్సాహసంపదఁ గల్గి
తనుగొల్చువారి కాధార మగుచు
గీ॥ నెంతొ నధికుల మిత్రుల పొందుఁ గల్గి
చాల దాయాదులును బంధుజనులు గల్గి
యన్ని వ్యవహారములు నేర్చి యెన్నఁగలుగు
ఘనుని దళవాయిగాఁ జేయఁ జనును బతికి ॥ 24

సీ॥ రాజ్యాంగములకుఁ బురంబువారలకును
సమ్మతుండై మించి చాలఁ జదివి
కారణంబులు లేని కలహంబులకుఁ బోక
కలఁగక శుభకర్మకలితుఁ డగుచు

నెంధును మోసంబుఁ జెందక శూరుఁడై
వ్యాధులఁ బొరయక త్యాగియగుచు
కడుమంచిపనిఁబూనఁ గలిగి కాల మెఱింగి
సజ్జను లెల్లను జాల మెచ్చ

గీ॥ విక్రమముచేత నెంతయు వినుతికెక్కి
బడలికల గెల్చి తేరుల భద్రకరుల
నశ్వముల నెక్కునేర్పుల నలరి మించు
ఘనుని దళవాయిగాఁ జేయఁ జనును బతికి॥ 25

సీ॥ మల్లయుద్ధములందు మఱికైదువులఁ జేయు
జగడంబులందును జడుపు లేక
కడువేగదాఁటి పైఁబడెడు పీఁక లెఱింగి
బవరంపునేల తేర్పఱుప నేర్చి
సింహవిక్రమమునఁ జెలఁగి యాలస్యంపుఁ
బనివాఁడుఁగాక కోపంబుఁగలిగి
జాడ్యంబు నొందక చాల నుద్ధతి లేక
యెపుడు ఆనాంతరం బెఱుఁగ నేర్చి

గీ॥ కరితురగరథచయములఁ గైదువులను
గలుగు లక్షణములు లెస్సఁగా నెఱింగి
చక్కదనమునఁ జెలువొందు చతురుఁడైన
ఘనుని దళవాయిగాఁ జేయఁ జనును బతికి॥ 26

సీ॥ మే లెఱుంగఁగ నేర్చి చాలంగ దయఁగల్గి
నేర్పరులను గూడి నేర్పుఁ జెంది
జోదులు ధరియించు జోక లెల్ల నెఱింగి
యన్ని యుద్ధమ్ముల యను వెఱింగి

జగదంపు సవరణచందంబు లెఱుఁగుచుఁ
గరులచిత్తంబులు నరులమనసు
హయములహృదయంబు లనువొంద నెఱుఁగుచు
వానిగుర్తులఁ బేరుపరుస నెఱిఁగి

గీ॥ వానిబనిగొను నేర్పులు దా నెఱింగి
సకలదేశస్వభావముల్ సకలరిపులు
సకలభాషల నెఱుఁగుచు సరసుఁడైన
ఘనుని దళవాయిగాఁ జేయఁ జనును బతికి॥ 27

సీ॥ పులుపును వెలుపును మది నెఱుంగక రేయిఁ
జరియింపఁగా నేర్చి శకునగతుల
పరవులు దెలిసి నక్షత్రగ్రహంబుల
యస్తమయం బుదయంబు నెఱిఁగి
దిక్కులు దేశముల్ దెఱువులు నెఱుఁగుచు
వాని నెఱింగిన వారి నేలి
యధికభయార్తుల కభయంబు లిచ్చి
గాలికి వాన కాఁకలికి నోర్చి

గీ॥ దప్పిదగలకు నెండకుఁ దాళఁగలిగి
మిగుల దూరంబు పయనముల్ మెలఁగ నొప్పి
పరులమూఁకలఁ జీకాకు పఱుప నేర్పు
ఘనుని దళవాయిగాఁ జేయఁ జనును బతికి॥ 28

సీ॥ కడు నసాధ్యంబులై కనుపట్టు పనులైన
సాధించునేర్పు నిశ్చయముఁగల్గి
తనమూఁక విఱిగిన ననికి నిల్వఁగ నేర్చి
గగ్గోలు జగడంబుగతు లెఱింగి

బలములు గావించు పను లెఱుంగఁగ నేర్చి
పరుల దూతలచర్య లరయ నేర్చి
ఘనమైనయుద్యోగ మొనరించి వేగమె
యందు ఫలంబులఁ జెంద నేర్చి

గీ॥ పట్టి యాడేర్చుకొనునట్టి పనులు గల్గి
యటుల మెలఁగెడువారల నరసి నిలిపి
పరిభవంబైనయెడఁ గ్లేశపడక యుండు
ఘనుని దళవాయిగాఁ జేయఁ జనును బతికి॥ 29

ఆ॥వె॥ ఇట్టి లక్షణముల నెంతయుఁ జెలువొంది
పతిహితంబునందె భక్తి గల్గి
చెలఁగు సంపదలను జేకూర్చు ఘను దళ
వాయిఁ జేయ మెలపవలయుఁ బతికి॥ 30

వ॥ ఎడయక రాత్రులుం బవలు నెచ్చరికం దళవాయి మేటులం
బడవులఁ గొండలం గడు భయంకరమైతను దుర్గసీమలఁ ద
ల్లడపడకుండునట్లుగ బలంబుల వ్యూహమొనర్చి తాను ము
క్కుడుజతనంబునన్ మెలఁగి చూడుచు సేనలఁ గావఁగాఁ దగున్

ప్రయాణ వ్యసనరక్షణ ప్రకరణము

సీ॥ మేటియౌనొకదారి మిక్కిలి శౌర్యంబు
గలమూఁకతో ముస్నుఁగదలవలయు
రమణీసమూహంబు రాజుభండారంబు
చదలంబునడుమగాఁ జనగవలయు
వానికి రెండుపార్శ్వములందు హయములు
హయములపజ్జల నరదములును
వానిపార్శ్వంబుల నేనుగుల్ వానిపా
ర్శ్వంబుల గదియంగ వనబలంబు

గీ॥ లరుగవలయును వీరల కన్నిటికిని
వెనుక దళవాయి బడలినజనముఁ దేర్చి
కాచుచు నాయత్తపాటుతోఁ జనఁగఁ జేయ
వలయు దండెత్తునట్టి భూవల్లభుండు ॥ 32

సీ॥ భయము ముందర గల్గఁ బటుమకరవ్యూహ
ముననైన తెక్కలు దనర విచ్చి
రహి మించునట్టి గృధ్రవ్యూహముననైన
వీరముఖంబైన తీరుబడిన
సూచికావ్యూహంబు సూటిచేసైనను
బలముల నడిపింప వలయుఁ దెలిసి
భయము పిఱుందనౌ పట్టున శకటరూ
పంబునమతి పార్శ్వభయములందు

గీ॥ వలదు వజ్రాయుధమురీతి నన్నిదిశల
భయము గల్గిన సర్వతోభద్రరీతి
బలము వ్యూహంబుగాఁ బన్ని బలవిభుండు
నడుపగాఁ జేయవలయు యత్నంబుతోడ ॥ 33

వ॥ బలప్రయాణ వ్యసనములకు. 34

సీ॥ గుహలందు నెఱులందుఁ గొండల నడిత్రోవ
నడవుల నిఱుకటమైన యెడల
బడలిన నాకొన్నఁ గడు దప్పిఁజెందినఁ
గఱవుచేఁ దెవులుచేఁ గలిగియున్న
దొంగలు మాఱియుఁ దోలుక తిరిగిన
నడుసు నీళ్ళను ధూళి యలముకొనినఁ
జెదరిన సందడిఁ జెందిన నిద్దుర
నందినయెడఁ గూడి హాళిసున్న

గీ॥ కొంచెమైనను సవరణ గూడకున్న
గాలివానల నగ్నులఁ దూలియున్నఁ
దనదు సైన్యంబు రక్షించుకొనఁగవలయు
శత్రుసైన్యంబు లటులున్న జరుపవలయు ॥ 35

గీ॥ దేశకాలవిశేషముల్ దెలిసి యరుల
బలము భేదంబు నందించి బలసి చెలఁగు
బలియునకుఁ గూటయుద్ధంబు గలుగదేవి
యేయెడఁ బ్రకాశయుద్ధంబు చేయవలయు ॥ 36

కం॥ అడవులు గనుమలు మొదలగుఁ
గడు నిఱుకటమైనచోట్లఁ గళవళపడుచుం
డెడి శత్రుఁ దునుమ వలయును
విడువక గగ్గోలువడెడి వేళలయందున్ ॥ 37.

కూటయుద్ధ ప్రకారము

సీ॥ అహితుండు పోట్లాడ ననువైనచోటుఁ దాఁ
గైకొని యచ్చోటఁ గదలకున్న
నతనిమంత్రులు మొదలయిన వారల భేద
మొందించి యచ్చోట నునికిఁ జెఱచి
మైన నాటవికసైన్యంబు పేరిటిత్రాళ్ళ
చేఁ జుట్టి పోరికిఁ జెదరఁదీసి
తనమూఁక విఱిగిన యనువున నలయించు
కొనివచ్చి యొక యిఱుకునకుఁ దెచ్చి

గీ॥ వలనెఱుఁగు వీరభటులకు సెలవుఁ బెట్టి
చేరి చుట్టుక జగడంబు చేసియైనఁ
గూటయుద్ధంబుచే శత్రుఁ గూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 38

సీ॥ జనపతిముందరఁ గనుపట్టుగా నిల్చి
తన కెదు రెక్కుడాశాత్రవునిమీఁద
వెసుకచక్కికి మేటివీరయోధుల నంపి
పొడిపించి స్రుక్కించి కెడపియైనఁ
గాక పిఱిందిభాగంబున మొనసూపి
ముందర నలయించి మొత్తియైన
నొకటి ప్రక్కఁ దా నెదిరించి శూరుల
నవ్వలి ప్రక్కది క్కంపియైన

గీ॥ నటుల నవ్వలిపార్శ్వంబులందు మొనపి
యిప్వలికి శూరతతి నంపి యెంచియైనఁ
గూటయుద్ధంబుచే శత్రుఁ గూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 39

సీ॥ మునుచక్కి విషమమై మొనుపరాకుండిన
వెనుకటిదిక్కునఁ జెనకియైన
వెనుచక్కి మునుచక్కి మొనుపరాకుండినఁ
దొడరి ప్రక్కలఁజేరి పొడచియైన
నదిగాక మఱి తన యడవిమూఁకల శత్రు
బలముల దూష్యులఁ బనిచి మొదట
జగడంబు చేయించి మిగులఁ దా బడలించి
సన్నమై కూఁతలు సడలియున్న

గీ॥ వైరితతిమీఁదఁ బడుచును వాహనములు
గలఁగఁ దనరౌతులను బంపి కడిమియైనఁ
గూటయుద్ధంబుచే శత్రుఁ గూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 40

సీ॥ మూష్యల సరిమూఁకఁ దొలుదొల్త నళికించి
విఱిగి రా నళికించి విఱిగి రనుచు
విశ్వాసమునఁ జెంది విమతు నేమఱినచోఁ
దనదు బల్మి చెలంగఁ దఱిమియైనఁ
డాడింబు దిగుచోటఁ బట్టణంబులచోటఁ
బైరుల నూళ్ళను బ్రజలయందు
గొల్లకాసులుచూపి గొల్లలు చాలఁగాఁ
బట్టినచోఁ జుట్టు ముట్టియైన

గీ॥ వేఁటలాడఁగ నడవికి వెడలి బడలి
యుండుతఱిఁ జుట్టు ముట్టి చెండియైనఁ
గూటయుద్ధంబుచే శత్రుఁగూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 41

సీ॥ మునుపుగా నొకకొద్ది మూఁకల మొనసేసి
కడు గట్టి మూఁకలకడను దాఁచ
నరిమూఁక సరకుసేయక మీఱి గర్వించి
తనమూఁకపైఁ బేర్చి యని యొసర్ప
మునుపు తాదాఁచిన మూకఁచే శత్రులఁ
జేరి చుట్టుక నొంపఁజేసి యైన
నదిగాక పగవారి యావులఁ బట్టించి
వార లందుకుఁగూయవచ్చుచోట

గీ॥ నడుమతెరువున నరికట్టి నడికియుండి
కడిమియై చుట్టుముట్టుక పొడిచియైనఁ
గూటయుద్ధంబుచే శత్రులఁ గూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 42

సీ॥ గగ్గోలుచే భీతిగలిగి రాత్రులయందు
నిద్రఁగానక పగల్ నిద్రఁ జెంది
యలసి యేమఱినచో నదరిపాటుననైనఁ
బగ లెల్ల నాయత్తపాటు చెంది
బడలినచోట మాపటిజామునందైన
నపు రేయిఁగడు నిద్ర దాదరువేళ
చేతిరిజగడంబు రీతి దానెఱుఁగుచుఁ
బయిజోళ్ళ కొమ్మకత్తులను గల్గి

గీ॥ పనులచేనైన వేగంబు గలిగినట్టి
సూరతతిచేతనైనను జుట్టుముట్టి
పాటయుద్ధంబుచే శత్రుఁ గూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 43

సీ॥ ఎండకుగాలికి నెదురెక్కి కనుమోడ్చి
సుడివడి తడఁబడుచోటనైన
నదిగాక క్షుద్రంబు లగునట్టియడవుల
మంచున మబ్బుల మలలఁ బొపల
వాఁగుల ద్రంతలఁ దీఁగెల గుంతల
తాలు నేఱులను బోరానియిఱుకు
తెరవుల నరికట్టి తిరుగువారుచునైన
మిగులఁ దా నచ్చిద్రుఁ డగుచు నుండి

గీ॥ యదనుఁ జేకొని పైఁబడి చరిపి యైనఁ
బదరి తనమూఁక బడలిక పడఁగనీక
పాటయుద్ధంబుచే శత్రుఁ గూల్పవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 44

గీ॥ ప్రాణములయందుఁ గడు నాసపాటు లేక
వెఱఁగి లజ్జించి తిరిగిన వీరవరుడు
మొక్కలంబునఁ బైఁబడి మొత్తుఁగాన
మిగుల పెఱిగినఁ బఱుషుగాఁ దగదు పతికి॥ 45

గీ॥ ఇటులఁ గపటంబు జగడంబు లెఱిగెనేని
గడు ననాయాసమున గెల్వ గల్గుచుండుఁ
గాన భూమీశుఁడగువాఁడు గపటయుద్ధ
సరణిచేతనే శత్రులఁ జదుపవలయు॥ 46

వ॥ క్షయస్థాన వృద్ధులకు. 47

కం॥ వెచ్చము నాయము సమమై
వచ్చిన స్థానంబు మఱియు వ్యయ మధికంబై
వచ్చిన క్షయ మం దాయమె
హెచ్చిన నది వృద్ధి దీని నెఱుఁగఁగ వలయున్॥ 48

మ॥ దొరయుత్సాహము గల్గి మోసగతులెందుం జెందఁగా నీక యే
సరణిన్ వైరుల గెల్చునట్లు రిపులన్ సాధింతు నన్ శంకఁదా
నిరతంబున్ మది నిల్పి చారతతిచే నేర్పున్ బగన్ శత్రులం
దరయంగాఁదగు సర్వకార్యములు నూహాపోహసన్నాహియై॥ 49

ఉ॥ మోసపుపోరిచే రిపులమూఁక నవశ్యము నొంచఁగా నగున్
వేసటలేకయుండుపృథివీపతి యీగతి శత్రు గెల్చుటల్
దోసముగాదు మున్నిటుల ద్రోణసుతుండును ద్రౌపదేయులం
ద్రాసముఁ బూని యేమఱినపట్టున నొంపఁడె నిద్రవేళలన్॥ 50

### చతురంగబల ప్రయోజన ప్రకారము-గజకర్మ

సీ॥ పంచయాత్రలను ముందఱఁగాఁగ నడచుట
పసదుర్గములు చొచ్చి చనుట మఱియుఁ
వెఱపుచు దేసిచోఁ దెఱపులు వెట్టుట
కొలఁకుల నదుల లోఁతులును దెలిసి
బలసమూహంబుల జలముఁ దాటించుట
యసహాయగతి జయ మందుటయును
దూరరాని పూఁకలఁ జొచ్చి భేదించుట
పేర్చి వేఁగిసపూఁకఁ గూర్చికొనుట

తే॥ పౌడపుల వెఱపుచూపుట పౌడవురైన
కోటయును గోటవాకిళ్ళ గూల్చుటయును
చాల ధండారములు మోపఁ జాలుటయును
భయము దీర్చుట గజముల పను లటండ్రు ॥ 51

### రథకర్మ

కం॥ చనసేనల రక్షించుట
యనిఁ జెదరినఁ గూర్చికొనుట యరిసేనలఁ దా
కొనియుండిన భేదించుట
యును నరికట్టుటయు రథము లొనరించుపనుల్ ॥ 52

### అశ్వకర్మ

సీ॥ కొండలదండ దిక్కుల మార్గములయందు
విమతులమూఁకల వెదకుటయును
ధాన్యాదులను మిత్రతతుల రాఁ జేయుట
వేగంపుఁబనులు గావించుటయును

బరుల వెంటాడుట తిరుగుచో విఱుగుట
విఱిగియుఁ గ్రమ్మఱ వెంటఁబడుట
మునుచక్కి నడుచక్కి వెనుచక్కిఁ బ్రక్కల
పొదివి పొంకమెఱింగి పొడుచుటయును
గీ॥ వైరి యచ్చాళువై మీఱి పోర జూచిఁగి
పోయి పాళెంబుపైఁబడి పొడుచుటయును
దీసు లసవారిఁ దోడ్కొని తెచ్చుటయును
వాడివెడలుట గుఱ్ఱపుదళముపనులు ॥ 53

## పదాతికర్మ

సీ॥ ఎపుడుఁ గైదువులు దా మేమఱకుండుట
త్రోవల బావుల రేవులందు
నేఱుల విడిదలయెడఁ గపటంబులు
తెలియుచుఁ దిరిగి శోధించుటయును
తృణకాష్ఠజలములు తెచ్చుచోటులయందు
మిగుల నెచ్చరికతో మెలఁగుటయును
రేయును బగలు భూపాలుఁ గాపాడుట
చెప్పిన యట్లనె చేయుటయును
గీ॥ నివియ మొదలుగఁ గలిగిన యిట్టి వెల్ల
బలము లొనరించు పను లంద్రు తెలిసి చూడ
నిటులఁ జతురంగములపను లెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగినన్నృపవరుండు ॥ 54

సీ॥ మంచిజాతియుఁ బరిమాణంబు వేగంబు
స్థానంబు వయసును సర్వములును
విలుకడ పనులందు నేర్పును దేశంబు
చెప్పినకై వడిఁ జేయుటయును

ఘనతయు భద్రలక్షణముల నాయువుఁ
గలిగి యెన్నికమీఱ మెలఁగుటయును
సద్దంటులను నేనుఁగులకును మఱియును
గాలిపంది కని లక్షణములెందు

గీ॥ నితుల బలముల లక్షణం బెఱిఁగి యెపుడు
వాని వానిఁ జేయఁగా వలయు పనుల
యందు నియమింపఁగాఁ దగు హరుపు లెఱిఁగ
నీతిమార్గం బెఱిఁగిననృపవరుండు ॥ 55

వ॥ చతురంగ బలముల నేలలకు. 56

గీ॥ గుంటలను మిట్టలను జెట్ల గొప్పతాళ్ళఁ
బుట్టలను మోటుచెట్లు బొదలుగల్గి
మెలఁగఁగా వచ్చి ముందుయ గలుగదేని
కాల్బంటుల పనిసేయు నేల యండ్రు ॥ 57

వాజిభూమి

కం॥ జలమును నతుసును నెఱియలు
గలుగక ద్రాకులును తాలుఁగతు లేక సమ
స్థలమై మెలఁగఁగ వచ్చుచు
నలరిన గుఱ్ఱములనేల యగు నండ్రుబుధుల్ ॥ 58

రథభూమి

సీ॥ ఇసుకలు మొద్దులు నెందెందె యుందక
బలుగుండ్లు నడుసు గుంటలును లేక
చేలును మళ్ళును జెట్లుఁ దీగలు లేక
గుంటలుఁ బొదలు వాఁగులును లేక

నెఱియలు నొడ్డులు బొఱియ లేమియు లేక
పది దాఁట గొరిపెఱాఁకుడుల కోర్చి
కఱిఁగట్టియై బండికండులు గలఁగక
చదరమై మిగుల విశాల మగుచు
గీ॥ నిసుడ మగుడంగఁ దగునట్టినేలలందు
సరదములు జగడము సేయ నమరుచుండు
నిట్టిజగడంపునేలల నెఱుఁగవలయు
నీతిమార్గం బెఱింగిననృపవరుండు ॥ 59

నాగభూమి

సీ॥ తివిచివేయఁగవచ్చుతీవియల్ గలయది
పట్టి విఱువవచ్చుచెట్టు గలది
యిసుకలు నసలును నెసఁగనియదియును
సేనల కెందు రాఁబోనియదియు
ఘనములై కనుపట్టు గట్టులు గలయది
కడు గుంట మిట్టలు గలుగునదియు
గలయంగ నుదుసువేరులుగలయదియును
నని సేయఁ గరులకు సహ్యమైన
గీ॥ నేల యదిగాక యెటువంటి నేలయైనఁ
గపుల కగు వాని కెందు నగమ్యభూమి
గలుగకుండుట గాదె నాగంబు లయ్యె
నిట్టిభూముల నరవరుఁ డెఱుఁగవలయు ॥ 60

సీ॥ అనిమొన విఱిగినయశ్వాదిబలముల
నిలుపఁగా నోపుచు బలము రాజు
వెనుకదిక్కునందు నిల్చిన ప్రతిగ్రహ మండ్రు
రదియు నిమ్నాఖ్యవిండ్లంతదవ్వు

సరిగిన వెనుచక్కి నిలుకడగా నిల్చి
జగడంబు సేయింప జయము గల్గు
పటువదె వేకయు యనిసేయు నేబలం
బవిచెప పిఁగినబలం బనఁగఁ బరఁగు

గీ॥ ఇట్లు గావున జగడంబు లెఱుఁగురాజు
వెనుకదిక్కునఁ దా నిల్చి విఱిగివచ్చు
వారిఁ గడు నాదుకొని నిల్పవలయు నెంచు
వెనుక సనిరేక పోఁప గావింపరాదు ॥ 61

వాసకల్పన ప్రకరణము

మ॥ సరి యూథంబుల ముందఁ బెట్టుకొని వేగం బొప్పు తేజీల నుం
డియ స్వల్పడఁ గాపుగా నిలిపి యోగ్యంబైన యుద్ధంబుతో
ధనాఘం బెట నిల్పు నప్పటికి భండారంబును స్వల్పఁగాఁ
బవిసేజా రాచజీకింబు నిల్పు నడెగా భండార మెంతయుం భరీ ॥

కం॥ రాయవోయితఁ వాడిని గెలిచిన
భళి భళి యని పిలిచి యొసఁగఁ బతి సంసేవ్యా
గరిగన నెవ్వఁడు వాడువఁడు
బలమునఁ బై కుఱికి శత్రుసంఘముల నిలఁ ॥ 63

సీ॥ పోరిలోఁ బగరాజుఁ బొడిచినవానికి
దాక్షిణ్య మొనరఁగా లక్షసంఖ్య
నతనికుమారుని నతనిసేనాపతి
సైన్యఁ జంపినవాని కందుసగము
శత్రుసేనలలోన సన్నుతి కెక్కిన
వీరుఁ జంపినఁ బదివేలమాళ్ళు
పోలేసుఁగను గడు మేటిప్రధానుని
ననిఁ గూల్చునతనికి నయిదువేలు

గీ॥ సహితుచనవరిసై నను హయమునైన
వెనుకఁ దియ్యక చంపిన వెయ్యిమాళ్ళ
బంటుతలఁగొట్టి తెచ్చిన బంటునకును
బతి యొసంగఁగఁదగు రెండు పదులమాళ్ళ ॥ 64

కం॥ పరబలముల కెదిరింపుచు
నురువడి శౌర్యంబుఁజూపు యోధుల కెందున్
నరవరుఁ డినుమడి జీతం
బరయుచుఁ దా నియ్యవలయు నందఱు మెచ్చన్ ॥ 65

గీ॥ ధరణినాథుల కర్హమై తగినయట్టి
కరితురంగాదివస్తువుల్ గాక యన్య
వస్తువుల నాజి గెల్చి యెవ్వార లెందు
నేమి దెచ్చినఁ బతి వారి కియ్యవలయు ॥ 66

కం॥ అనిలోన గెలిచి వచ్చిన
తనభటులకుఁ దగిన వస్తుతతి నొసఁగుచు ని
మ్మనముల సంతోషమ్ములఁ
గనఁ జేయఁగవలయు ధరణికాంతుం డెపుడున్ ॥ 67

## వ్యూహవికల్ప ప్రకరణము

ప॥ బారులు తీర్చుటకు, 68

సీ॥ మొనకు ముందఱ విలుమూఁకల నిల్పుచో
బారులసందున వారలకును
ధనువంతనేల యంతయ నెడఁగా నిల్పి
యచటికి మూఁడు విండ్లంతనేల

*(ఒండొంటికిని నెడ నొప్పునట్టుల గుఱ్ఱ
ములబారు నిల్పఁగావలయు దాని)
వెనుక నేనుఁగుబారులను నిల్పఁగాఁ దగు
వానికి వెనుచక్కి వరుసతోడ

గీ॥ సటుల సరదంబు బారుల నమర నిల్ప
నగు ధనుర్మాన మనఁగ నీ యవనిలోన
నైదు మూరలపొడవగు నది యెఱింగి
వారు నిటు తీర్పవలయు భూపాలవరుఁడు ॥ 69

సీ॥ ఇట్టి వారులలోన నెడనెడ విలుకాండ్ర
కును వాజులకు నేనుఁగులకు మఱియు
సరదంబులకును బార్శ్వాంతర భూముల
క్రమ మొప్పుచుండు నొక్కటియు మూఁడు
నైదు నైదగు సంఖ్య నమరిన శమముల
యంతరవ్వల నిల్పి యర్థ మొందు
నట్టి శమంబును నమరఁ జతుర్దశాం
గుళసంఖ్య ధరణిలోఁ దెలిసి చూడ

గీ॥ నిన్నియు నెఱింగి బారుల నిటులఁ దీర్చి
పోరగాఁడను నిదిగాక పోరఁ దనకు
నెటులఁ బొడకంబుసందడి యెసఁగ రెటులఁ
జేరువగు నెటు లటులైనఁ బోరవలయు ॥ 70

## వ్యూహరచనా ప్రకారము

వ॥ మఱియు బలంబులు దొట్రుకొనకయుండ ననేక ప్రకారంబు లెఱింగి వ్యూహంబులు బన్ని ఆగడంబు చేయించవలయు నవ్విధం బెట్లనిన గజానీకంబును, రథానీకంబును, మిశ్రానీకంబు

* [.... .. . . .. ....]

నన ననీకంబులు మూఁడు దెఱంగులై యుండు నందు గజంబులు తొమ్మిదియును, నందొక్కొ గజంబునకు ముందర జగడంబు సేయు గుఱ్ఱంబు లేనింటిచొప్పున నలువదియైను గుఱ్ఱంబులును నందొక్క గుఱ్ఱంబునకు ముందర జగడంబుసేయు వీరభటులు ముగ్గురి లెక్కను నూటముప్పదియైనుగుడు వీరభటులును నిట్లు పాదసంరక్షణార్థంబు పార్శ్వంబులయందుఁ గాచికొనియుండు గుఱ్ఱంబులు నలుపదియైనను, వీరభటులు నూటముప్పదియైన గురుసుం గూడి తొమ్మిది గజంబులును, దొంబది గుఱ్ఱంబులును నిన్నూటడెబ్బది సంఖ్యగల వీరభటులునుం గలయది గజానీకం బనం బగు, నీ ప్రకారంబునఁ దొమ్మిది రథంబులును, దొంబది గుఱ్ఱంబులును, నిన్నూటడెబ్బది సంఖ్యగల వీరభటులునుం గలయది రథానీకం బనం దగు. తొలుదొల్త వీరభటులును, వారల వెనుక గుఱ్ఱంబులును వాని పిఱుందన రథంబులును, వాని వెనుకొక్క నేనుంగులునుం గలయది మిశ్రానీకం బన నొప్పు నిట్టి యనీకసమూహంబే వ్యూహం బనం బరగు, నదియు దండవ్యూహంబును, భోగవ్యూహంబును, మండలవ్యూహంబును నసంహతవ్యూహంబును నన నాలుగు దెఱంగులై యుండు.మఱియు నేతద్భేదంబులైన వ్యూహంబు లనేకంబులు గల వది యెట్లంగ వ్యూహంబులు నన్నియు ననీకానీకమధ్యంబున నైదేసి విండ్లంత దవ్వుగలుగఁ బన్నవలయు, నం దసంహతవ్యూహంబున ననీకంబులు దూరంబున నిల్చునట్లుగాఁ బన్నవలయు, నిట్టి వ్యూహంబునకు శుక్రమతంబువార లురోభాగం బొకండును బార్శ్వభాగంబులు రెండును, మధ్యపుచ్ఛభాగంబులు రెండునుం గూడి పంచాంగంబులుంగలవందురందునకుఁ దనకుంగల బలంబు మూఁడుపాళ్ళుగ నేర్పఱచి యురోభాగంబున నొకపాలును, బార్శ్వభాగంబుల నొకపాలును, మధ్యపుచ్ఛభాగంబుల నొక

నాలుగుసుంగా నిలుపవలయు నంద్రు. మఱియుఁ గొన్ని మతంబుల వారి పంచాంగవ్యూహంబునకే యంగంబున కొక్కొక్క యనేకంబు లెక్క నకేకంబులై దంటికి ముందర జగడంబుసేయు వారలు నాలుగుపోట దెబ్బదియైదునుగు వీరభటులును, నిన్నూట యిరువదియైన గుఱ్ఱంబులును, నలుపదియైదేనుంగులును నిట్టివె పాదసంరక్షణార్థబలంబులుంగూడి వేయునిన్నూట యేబదిసంఖ్య గల వీరభటులును, నన్నూటయేబది గుఱ్ఱంబులును, డెబ్బది యేనుంగులునుం గలిగి యుండవలయు నంద్రు. వెండియు బృహస్పతిమతంబు వారలు పంచాంగవ్యూహంబునకు పక్షభాగం బులు రెండునుంగూడి యగ్రాంగంబులం బ్రసిద్ధిసంఖ్యంబునకుం గల బలంబు నాయిరువదాఱ్వానరించి యురోభాగంబుల నొకపాలును, కక్షభాగంబుల నొకపాలును, పార్శ్వభాగంబుల నొకపాలును, మధ్యపుచ్ఛభాగంబుల నొకపాలునుంగాఁ బన్ని జగడంబు సేయింపవలయు నంద్రు. 71

సీ॥ తమలోనఁ దాము సందడిపడి వలయుఁ
 జని యొసర్పఁగఁ దగు నదియుఁ గాక
కలిసి పోరాడి సంకుల సమరంబగు
 నట్టి సంచడికయ్యమందు నెల్లఁ
దమయేనుఁగుల దండఁ దాఁగొని జగడంబు
 సేయఁగావలయు సజేయలీలఁ
దమమూఁకమీఁద గుఱ్ఱములు పైకొన్నచో
 నొండొరుల్ చెదరక యుండి పోర

గీ॥ వలయు బాణంబులును చుప్పాకులును విండ్లు
మూఁక ముందర నిడికొని మొనకు నడచి
యెట్టి మూఁకలు పైకొన్న నట్టిమూఁక
చేతఁ బోరింపవలయును క్షితివరుండు ॥ 72

## ప్రకాశ యుద్ధ ప్రకరణము

వ॥ సేనాంగాలకుఁ బ్రత్యేకనాయకులకు, 73

చం॥ కులమున మించువారిఁ దమకుం దగులై తగువారిఁ బోరిలో
నలవడి తత్ప్రతిక్రియల నన్నియుఁ జేయ నెఱుంగువారిఁ గ్రే
వల దమమూఁకఁ గావఁ గలవారల నేనుఁగు లాదియైన మూఁ
కలకును వేఱువేఱ నధికారులఁగా నియమింపఁగాఁ దగున్॥ 74

కం॥ ఈరీతి వ్యూహములుగా
నేరుపుతోఁ బన్నినట్టి నిజబలములచే
వైరిబలంబుల మీఁఱి వి
దారింపఁగవలయుఁ గదిసి దళవాయి తగన్॥ 75

కం॥ బలిమిగల వైరిబలముల
బల మినుమడి గలిగినట్టిబలములచేతన్
గెలువఁదగుఁ దెలిపి చూపని
బలముల నేనుఁగులఁ బఱపి పఱపఁగవలయున్॥ 76

### గజబలప్రశంస

లయగ్రాహి॥ మెండగు జిరాలురము దండ బలుకేడెములు
నిండుకొను గుమ్మెలును చండితలరాణన్
గండపుర బూనుచుఁ బ్రచండమదమత్తులగు
దండిమగ లేమఱక ఖండనములో ను
ద్దండగతి లోహమయదండములు బూనుకొని
నిండుపమఱోకఁదగుచుండు పరసేనం
జెండఁ జనునందుఁ గలగుంపుపడ వాద్యముల
డిండిమ డిమండిమ డిమండిమ లెసంగన్॥ 77

చ॥ ఘనుఁడగు మావటీఁడు మొనగాలునఁ గేలున నంకుశంబునన్
దను బురిగొల్పఁ దొండము ముదంబునఁ జాపుచు వాలమెత్తుచున్
గనుగవయుం జెవుల్ నిగుడఁగాఁ దనసేన నెఱింగి శత్రుసే
నను నురుపాడి గెల్పు నరనాథున కిచ్చుఁగదా గజం బనిన్॥ 78

ఉ॥ ఏనుఁగు లున్నచోనె వసియించును శ్రీహరిరాణి సంతతం
బేనుఁగు పోఁజుగల్గు దొర యేమిట నోటమిఁ జెందఁ డెట్టిచోఁ
గాన మదేభయూథ మధికంబుగఁ గొల్వఁగ దంతి నెక్కి సం
గ్రామముతోడి దుర్గము నృపాలకుఁ డెక్కిన యట్ల పోరిలోన్॥

చ॥ పొడవు భయప్రదేశముల దుర్గములై పడిఁ బాఱు సేతులన్
గడవఁగ నోడలై రణముఖంబున రాక్షసులై ప్రయాణముల్
వెడల గృహంబులై మనసు వెచ్చఁగఁ జూడను గారణంబులై
యురుమద మెచ్చు నేనుఁగులె రా జయసాధనముల్ దలంపఁగన్॥

చ॥ బలిమి మదంబునుం గలుగు భద్రగజంబుల రాజు శత్రుమూఁ
కల నురుపాడి చెండుగఁ గరాపికచేసి జయించు నేనుఁగుల్
బలువుగ గల్గినన్ జయము బ్రాఁతియె కావున వానిఁ బ్రోవఁగా
వలయు నృపాలశేఖరుఁ డవశ్యముఁ దా జయలక్ష్మి నెంచఁగన్॥

సీ॥ పొగడపువ్వులతావి పొదివి ఘుగుల్కొన
వెదజల్లు సంతతమదముఁ గల్గి
తేనెవన్నియ గల్గి దీప్తమై పొడవులై
వలుదలై పొలుచు కొమ్ములును గల్గి
బొరయుచు సమములౌ తుంటి దిక్కులుగల్గి
యొద్దికై కూడి పెన్నుద్దు లనఁగ
బెరయుచుండెడునట్టి బృంహితస్వనములు
సమములైనట్టి యంగములుగల్గి

గీ॥ సకలశుభలక్షణంబులు చక్కఁదనము
చెలువు గంభీరగమనము గలిగినట్టి
భద్రగజముల నేలుభూపాలకుండు
సకలసంపదఁ బెంపొందు జగతిలో బాగుగ ॥ 82

చం॥ గజములు గల్గు భూవిభుఁడు గా నొకదిక్కున గాక యెల్లెడన్
గజములు గల్గువాఁడు ధరఁగల్గదు కావున నెంతకోటులన్
గజముల లీల సత్త్వములఁ గన్గొని బంటులఁ జేసి నేర్పునన్
విజయము తేజమున్ సిరులు విశ్రుతకీర్తులు గల్గు ధాత్రికిన్ ॥

రథబల ప్రశంస

ఉ॥ హారతగల్గు సారథులు చొక్కపు తేజులు కింకిణీయుతా
త్కారమహారవంబు బిరుదధ్వజకోటులు మెఱఁ దోరలో
వైరిమనోరథంబులను వారిరథంబులఁ గూల్చి పోవు బల్
తేరులవారు గల్గునరదేవున కెద్ది యసాధ్యమే ధరన్ ॥ 84

అశ్వబల ప్రశంస

కం॥ ఏటికిఁ గరు లేటికి నరు
లేటికి మఱి రథచయంబు లీధరలోనన్
మేటగు జయము నొసంగెడి
ఘోటకములె చాలఁగలఁ గువలయపతికిన్ ॥ 85

సీ॥ నిలిచెనా యడుగులోనే నిల్చి చిత్రమై
కదలెనా బాణవేగము దెరల్చి
యనినిఁ గైదువుల సాధనకానిగతిఁ బొల్చి
దాఁటెనా లేఁడిచందం బదల్చి

గమకించెనా సింహగమనంబు గమకించి
యదఁగెనా తాఁబేటియనువు మించి
చుట్టెనా వేదెంబు సుడిగాడ్పు నదలించి
బెళికెనా బేడిసబెళుకు బెళికి

గీ॥ మొదమ కుడి వాగెబాగుల నెత్తిఁగి తిరుగ
నిరుదెఱఁగుమోము లనఁదగి హరువు మురుపు
వెఱవు నొఱపును గడుమించు నరుదుబిరుదు
నదుటు నుదుటొందు తేజి రాజార్హమంద్రు ॥ 86

చం॥ తలఁప నవేళలన్ మిగులఁ దాఁ బగులై తగునట్టి చుట్లపై
యల రణభూమి పేరఁదగు సంబుధి దాఁటగ మేటితేఁపపై
సలరగఁ గ్రీడలన్మెలఁగు నప్పుడు దా వెలలేని రత్నపై
జెలఁగెడు గుఱ్ఱ మేహితము సేయడు నాయకుఁ డైన వానికిన్ ॥

ఉ॥ బలువగు కందముం బిరుదు బంగరుచాయహసించు సంపదన్
గల పరిపూర్ణదేహము విలాసముఁ జక్కఁదనంబు నోజయుం
గళలును జెల్వు తేటతెలిగన్నులు లక్షణముం జవంబునుం
గలిగిన తేజులన్ సిరులు గైకొను భూభుజుఁ డేలఁగాఁ దగున్ ॥

కం॥ ఏ నరపతి గుఱ్ఱంబుల
సేనలచే మిగులఁ బ్రబలు క్షితిలో నెపుడున్
వానిది సిరి వానిది ధర
వానిదె జయలక్ష్మి కీర్తి వానిదె సుమ్మీ ॥ 89

చం॥ ఈగతి నీతిమార్గమున నెంతయు సుస్థిరుఁడైన రాజు దా
ధీగరిమన్ వహింపుచును దిగ్విజయంబును సర్వసంపదల్
భోగము గల్మియుం గలిగి భూవిభులెల్లను జేరికొల్వ సు
ద్యోగము లెల్లఁ దేకుర సుఖోన్నతి రాజ్యముసేయు నిచ్చలున్ ॥

ఉ॥ శ్రీరఘురామపాదసరసీరుహభృంగదనూనమానసో
దార మదారివీరవరదర్పవిమర్దన దుర్దమక్రియా
స్ఫారభుజాబలాధిక విసారిత పూరితలోక సద్యశో
హారవిహారమానితమహాకరివాజివిరాజితాంగణా ॥ 91

మంగళమహాశ్రీ ॥

శ్రీమహితధామనుత సింధువృతభూస్థలివిశిష్టహితభాసిత గుణశ్రీ
కాముకకథాకృతినికాయకృతివర్జిత ప్రకాశిత నయాధిక జయశ్రీ
రామ హిమధామ శరరాజి సురరాజ తరురాజిత విశాలసుయశశ్శ్రీ
ధామరమణీయనిజభూజనసుఖప్రదప్రభుత్వయుతమంగళమహాశ్రీ

గద్యము :— ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాదలబ్ధ సారసారస్వత భారద్వాజసగోత్ర జక్కరాజు యెల్లనామాత్యపుత్ర సుకవిజన విధేయ శ్రీరామకృష్ణభక్తివైభవభాగధేయ వేంకటనామధేయ ప్రణీతంబైన కామందక నీతిశాస్త్రంబను మహాప్రబంధంబునందు సేనావివరంబును, సేనాపతిప్రభావంబును గూటయుద్ధప్రకారంబును చతురంగబలప్రయోజనంబులును దద్వ్యూహములును వ్యసనంబులును బారితోషికంబును జతురంగబలప్రశంసయు నున్నది సర్వంబు నష్టమాశ్వాసము.

మ॥ రమణీయంబుగ శాలివాహశకవర్షంబుల్ గతంబైన సహ
స్రము నేనూటను నాలునై వెలయఁగా బ్రౌఢిం దెనింగించె రా
ర మహిం దిమ్మయ వెంకటాద్రి విభుపేరన్ వేడ్కఁగామందకీ
యము శ్రీవేంకటరామకృష్ణులు స్వభావ్యబ్దంబునన్ రూఢిగన్॥

శ్రీ శ్రీ శ్రీ

Rathna Press, Tirupati — 1950.